


- ఎంఆర్ టీకాల కార్యక్రమం ప్రారంభం
- 10,40,555 మందికి వ్యాక్సిన్ వేయాలని లక్ష్యం
- కలెక్టర్ కోన శశిధర్ వెల్లడి

20

## ఆరోగ్యవంతమైన పిల్లలు జాతి సంపద


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు
బుధవారం 2 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★

# బడిలీలలు!

ఈ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు తీసుకువచ్చి బదిలీల్లో ప్రాధాన్యం పొందినవారివల్ల ప్రధానంగా దాచేపల్లి, వినుకొండ, బొల్లాపల్లి, అచ్చంపేట, పల్నాడులోని మారుమూల ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులు నష్టపోయారు.

నిన్నమొన్నటి వరకు దృష్టి బాగానే ఉన్న ఓ మాస్టారికి ప్రస్తుతం తాటికాయంత అక్షరాలు కూడా కనపడడం లేదు.. వినికిడి చక్కగా ఉన్న ఓ ఉపాధ్యాయురాలికి తాజాగా పెద్దగా అరిచినా వినిపించడం లేదు.. ఇదంతా ఏంటనుకుంటున్నారా..? బడి'లీలల' మహత్యం అంటే అదే మరి! తాజాగా ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 50లో 40శాతం అంగవైకల్యాన్ని అడ్డం పెట్టుకుని అడ్డదారులు తొక్కుతున్న వైనం ఇది. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ప్రిఫరెన్షియల్ కేటిగిరీలో స్థానం పొంది కోరిన ప్రాంతానికి బదిలీ చేయించుకునే ఎత్తులివి..! ఒకరు కాదు ఇద్దరు కాదు జిల్లాలో ఏకంగా 300 మందికి పైగా ఇలా అడ్డదారులు తొక్కారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### 1500 మంది సిండికేట్..?

పెదకాకాని, తాడికొండ, తుళ్ళూరు, అమరావతి, వట్టిచెరుకూరు, తాడేపల్లి, మేడికొండూరు, చేబ్రోలు, పత్తిపాడు, గుంటూరు రూరల్ ప్రాంతాల్లోని 1,500 మంది ఉపాధ్యాయులు సిండికేట్‌గా మారి ఇతర ప్రాంతాల నుంచి ఉపాధ్యాయుల్ని గుంటూరు చుట్టుపక్కల మండలాలకు రాకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

7

- కనిపించడం లేదు.. వినిపించడం లేదట !
- మా తల్లిదండ్రులు మానసిక వికలాంగులు..!
- 40 శాతం అంగ వైకల్యాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ బదిలీలు
- ప్రిఫరెన్షియల్ కేటగిరి కోసం ఉపాధ్యాయులు తప్పుడు పత్రాలు
- సర్టిఫికెట్లు పుట్టించిన 300 మంది!
- గుంటూరు సమీపంలోని ఉపాధ్యాయులే అక్రమాలకు ఆద్యులు!
- లబోదిబోమంటున్న పల్నాడు ప్రాంత ఉపాధ్యాయులు

## నగదు కొట్టు.. రేషన్ పట్టు

- నగదు రహిత కొనుగోళ్ళకు మంగళం
- చౌక ధరల దుకాణాల్లో ఇక నగదే

19

# బెట్టింగ్..టింగ్



- పట్టుపడినా పట్టించుకోని ఖాకీలు
- కేసుల్లో ముందుకు సాగని విచారణ
- తీగ దొరికినా కదలని డొంకపై అనుమానాలు
- కానిస్టేబుల్ నుంచి పై స్థాయి వరకు సంబంధాలు
- నెల్లూరు ఎస్పీ చర్యలతోనైనా స్పందించేనా..

క్రికెట్ బెట్టింగ్స్.. వాటిని నిర్వహించే బుకీల కారణంగా జిల్లాలో ఎన్నో కుటుంబాలు రోడ్ల పాలవుతున్నాయి. ఇలాంటి బుకీల విషయంలో పోలీసులు ఉదాశీన వైఖరి అవలంబిస్తున్నారనే విమర్శలున్నాయి. బుకీలు ఇచ్చే ముడుపులకు కక్కుర్తిపడి చట్టానికే పోలీసులు బేడీలు వేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

10,11



## ఆదివాసీల ఆరోగ్యానికి రక్ష

- గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించడమే లక్ష్యం
- 565 గిరిజన పాఠశాలలో హెల్త్ వాలంటీర్ల నియామకం
- సాంఘిక, గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు

8

## పోస్టాఫీసులో గోల్‌మాల్

- రూ. 20 లక్షల నుంచి 50 లక్షల వరకు స్వాహా..?

3

అన్నదాతలకు పాలకులు ఇస్తున్న హామీలు అమలు కావటం లేదు. రుణ మాఫీ సొమ్ము చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోంది. కరువు, అధిక వర్షాలు, నష్ట పరిహారంతో పాటు రుణ మాఫీకి సంబంధించిన మూడో వాయిదా సొమ్ము చెల్లింపు నిలిచి పోవటంతో రైతులు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



# మాఫీపై.. మీనమేషాలు

19

- రైతులకు రుణమాఫీ చెల్లింపులో జాప్యం
- మే నుంచి విడుదల కాని మూడో విడత వాయిదా
- పంట నష్ట పరిహారం పంపిణీలోనూ తీవ్ర నిర్లక్ష్యమే
- ఖరీఫ్ పంటల పెట్టుబడుల కోసం ఆర్థిక ఇబ్బందులు



## విదేశీ విద్యకు ప్రోత్సాహం

● జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి షేక్ అషిరి



ఆఫీసర్స్ వాయిస్

**ఆంధ్రజ్యోతి, గుంటూరు :** రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు విదేశీ విద్యా పథకం ద్వారా విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ఈ పథకం ద్వారా ఒక్కో విద్యార్థికి రూ.10లక్షల స్కాలర్‌షిప్ అందజేస్తారు. జూలై 1 నాటికి 35 సంవతసరాలు మించని విద్యార్థులందరూ అర్హులే. విద్యార్థి చెల్లించాల్సిన ఫీజు రెండు వాయిదాల్లో చెల్లిస్తారు. మొదటి విడతగా రూ.5లక్షల మొత్తాన్ని ల్యాండింగ్ పర్మిట్, ఐ-94 కార్డు (ఇమిగ్రేషన్ కార్డు) సమర్పించిన తరువాత చెల్లిస్తారు. రెండో విడతగా మరో రూ.5 లక్షలు ఫస్ట్ సెమిస్టర్ ఫలితాల తరువాత చెల్లిస్తారు. ఎంపికైన అభ్యర్థులు జాతీయ బ్యాంకుల నుంచి రూ.5లక్షల వరకు రుణం పొందవచ్చు. పోస్టుగ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ (ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, కంప్యూటర్ సైన్స్, అగ్రికల్చర్ సైన్స్, మెడిసన్, నర్సింగ్, సోషల్ సైన్సెస్ హ్యూమానిటీస్)లతో పాటు 1సంవత్సరం కాలపరిమితి కలిగి ఉండే పీజీ డిప్లమో విభాగాల విద్యార్థులకు ఈ పథకం ద్వారా సహాయం పొందవచ్చు. ఒరిజినల్ పాస్‌పోర్టు, కులపుట్టిన రోజు ధ్రువపత్రాలు, ఆధార్‌కార్డు, ఇ-షాప్ ఐడీ సంఖ్య, బ్యాంక్ పాస్‌బుక్ కాపీ, తదితర పత్రాలు జతపరచాలి. అర్హులైన వారుwww.apepass. egg. gpv. inలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని ఆ కాపీని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలి.

# చట్టం.. కార్పొరేట్లకు చుట్టం

- స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల చట్టం ముసాయిదాపై విమర్శలు
- కార్పొరేట్లకు కొమ్ము కాసేందుకేనంటున్న తల్లిదండ్రులు, విద్యావేత్తలు
- పేద విద్యార్థులు చదువుకోలేని పరిస్థితి ఎదురవుతుందని ఆందోళన
- ప్రభుత్వం నిర్ణయం మార్చుకోవాలని విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల సూచన




**సత్తెనపల్లి:** స్వయంపోషక స్వతంత్ర్య పాఠశాలలు చట్టం తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుంది. ప్రజాభిప్రాయాల సేకరణ కోసం ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ఇండిపెండెంట్ స్కూల్స్ యాక్ట్ 2017 ము సాయిదా చట్టాన్ని పాఠశాల విద్యా డైరెక్టరేట్ వెబ్‌సైట్‌లో ఉంచారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనంతగా మన రాష్ట్రంలో కార్పొరేట్ సంస్థలు విద్యావ్యవస్థను శాశిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికే తల్లిదండ్రుల నుంచి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూ లు చేస్తున్నారు. ఈ దోపిడీ చాలదన్నట్లుగా కార్పొరేట్‌కు మరింత స్వేచ్ఛ కల్పించేలా అ డుగులు వేయటం ఆందోళన కలిగిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాల నేతలు, ప్రజా సంఘాల నేతలు, అభిప్రాయ పడుతున్నారు. ముసాయిదా చట్టం యథావిధిగా అమలైతే ప్రభు త్వం ప్రైవేటు పాఠశాలలపై పూర్తి స్థాయి లో నియంత్రణ కోల్పోతుందంటున్నారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించటకుండా చట్టం రూపొందించటం శోచనీయమని పలువురు అంటున్నారు.

### విద్యారంగానికి గొడ్డలిపెట్టు

ఈ చట్టం విద్యా రంగానికి గొడ్డలిపెట్టు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్య దూరమవుతుంది. ప్రభుత్వం ప్రజలకు ఉచిత విద్యను అందించే బాధ్యత నుంచి తప్పుకుంటుంది. డ్రాపౌట్స్ పె రుగుతాయి. ప్రభుత్వం మేధావులు, విద్యార్థి ఉపాధ్యాయ సం ఘాలతో చర్చించకుండా ఏకపక్ష నిర్ణయాన్ని తీసుకుంది.

కంభాల ఆనంద్ (ఏఐఎస్‌ఎఫ్)



### కార్పొరేట్ పెత్తనం కోసమే..



కార్పొరేట్ యాజమాన్యాల పెత్తనం కోసమే కొత్త చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. కార్పొరేట్ సంస్థలకు అపరిమిత స్వేచ్ఛ ఇవ్వటం విద్యను వ్యాపార వస్తువుగా మార్చటమే. కార్పొరేట్ విద్యాసంస్థలు ఇప్పటికే లాభార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నాయి. పుస్తకాలు, యూనిఫాం, వివిధ రకా ల ఫీజుల పేరిట దోపిడీకి పాల్పడుతున్నాయి. పిల్లలకు స్థాయికి మించిన చదువు చెప్పటం వల్ల శారీరకంగా, మానసికంగా దెబ్బతింటున్నారు.

**- దేగల రాంబాబు(ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం)**

### అపరిమిత స్వేచ్ఛ ఇవ్వటం సరికాదు



కార్పొరేట్ పాఠశాలలకు అపరిమిత స్వేచ్ఛ ఇవ్వటం సరైన విధానంకాదు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు భారీ స్థాయిలో ఫీజులు వసూలు చేస్తున్నాయి. నియంత్రణ కొరవడిందని ఇప్పటికే ఫిర్యాదులు ఉన్నాయి. అయినప్పటికి మరింత స్వేచ్ఛ కల్పించేలా ప్రభుత్వం నిర్ణయించటం దురదృష్టకరం. అనేక ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించటంలేదు.

**- చొప్పర కమలాకర్(పీఆర్‌టీయూ)**

### పునరాలోచించాలి



విద్యా హక్కు చట్టాన్ని ప్రభుత్వం నీరుగార్చేలా వ్యవహరిస్తుంది. కొత్త చట్టం వల్ల పేద, మధ్య తరగతి విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చదివే అవకాశం లేకుండా పోతుంది. కొత్తచట్టం ముసాయిదా నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించాలి.

**- సదాశివరెడ్డి(ఎస్టీయూ)**

## గుంటూరు వైద్య కళాశాల ఖ్యాతి నిలపాలి

● నూతన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఉద్బోధ

**గుంటూరు (మెడికల్):** వైద్య విద్యలో గుంటూరు మెడికల్ కాలేజీకి దేశ, విదేశాల్లో చక్కటి పేరు, ప్రఖ్యాత్తులు ఉన్నాయని, నూతన విద్యార్థులు ఈ పేరును నిలబెట్టాలని ప్రిన్సిపల్ డాక్టర్ జీ సుబ్బారావు ఉద్బోదించారు. జీఎంసీలో 2016-17 బ్యాచ్ నూతన విద్యార్థులకు మంగళవారం కాలేజీ అనాటమీ విభాగంలోని ధన్వంతరీ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైద్య వృత్తిలోకి ప్రవేశించే వారికి మానవత్వంతో పాటు సేవా ధృక్పధం ఉండాలని డాక్టర్ సుబ్బారావు తెలిపారు. కొత్తగా ఎంబీబీఎస్‌లో చేరిన విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నతమైన వైద్యులుగా సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. గుంటూరు వైద్య కళాశాలలో ప్రవేశం లభించడం అదృష్టంగా భావించాలని, ఎందరో గొప్ప వైద్యులను సమాజానికి అందించి ఘనత జీఎంసీకే దక్కుతుందన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ నల్లూరి మురళీకృష్ణ (అకడమిక్) వైద్య విద్య సబ్జెక్టులు, విద్యా విధానం గురించి, డాక్టర్ ఎం ఫర్నీకుమార్ (అడ్మినిస్ట్రేషన్) ఆధునిక మెడిసిన్ ఆవిర్భావం గురించి వివరించారు.






## దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

## శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

**ప్రత్యేక దర్శనం :** ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 22వరకు ఖాళీలు ఉన్నాయి.

**ఆర్జిత సేవలు :** కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి సెప్టెంబర్ 20వ తేదీలకు శనివారం జారీ చేస్తారు.

**కాటేజీలు:** సెప్టెంబర్ 7 నుంచి 22వరకు ఖాళీలు ఉన్నాయి. రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకు వెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

**ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు :** సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

**- చిలకలూరిపేట టౌన్**

## మినీ లోకం



# వంగిపురం పోస్టాఫీసులో గోల్‌మాల్!

● పోస్టల్ శాఖకు జమకాని ఆర్‌డీ సొమ్ము ● రూ. 20 లక్షల నుంచి 50 లక్షలు స్వాహా?




పోస్టాఫీసు వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న ఖాతాదారులు, పోస్టుమాస్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దృశ్యం

**ప్రత్తిపాడు:** మండలంలోని వంగిపురం పోస్టాఫీసులో భారీస్థాయిలో అవినీతి జరిగింది. ఎన్నో ఏళ్లుగా జరుగుతున్న ఈ అవినీతి బాగోతం ఎట్టకేలకు బయటపడింది. ఎంతమేర డబ్బులు బొక్కారో... ఎంత లెక్క తేల్చాలో కూడా అర్థంకాని పరిస్థితి నెలకొంది. రూ. 20 లక్షల నుంచి 50 లక్షల మేర పోస్టల్ నిధులు స్వాహా అయినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాలిలా ఉన్నాయి...

ప్రత్తిపాడు మండలం వంగిపురంలో పోస్టాఫీసు ఒక ప్రైవేటు గృహంలో నిర్వహిస్తునారు. ఈ ఇంటి యజమాని విశ్రాంత పోస్టుమాస్టర్. ప్రస్తుతం ఆయన కుమార్తె ఆరుమళ్ల సరోజిని ఇక్కడే ఉంటోంది. ఇక్కడ బ్రాంచ్ పోస్టుమాస్టర్‌గా డి.సుమాంజలి పనిచేస్తున్నారు. ఈమె ఇక్కడ పోస్టు మాస్టర్ అని గ్రామంలో ఎవరికీ తెలియని పరిస్థితి. పింఛను సొమ్ము, ఉపాధిహామీ పథకం సొమ్ము ఇవ్వడానికి వచ్చే మేడమ్ అని మాత్రమే గ్రామస్థులకు తెలుసు. పోస్టాఫీసులో ఎక్కువ పనులు ఆరుమళ్ల సరోజిని చూస్తుండేదని గ్రామస్థులు తెలియజేస్తున్నారు. ఈక్రమంలో ఉదయం, సాయంత్రం సమయంలో ఆర్‌డీలు చెల్లించేవాళ్లంతా ఆమెకు తెచ్చి డబ్బులు ఇచ్చేవారు. కొందరికి వెంటనే పోస్టల్ స్టాంపు వేసి బుక్‌లో రాసిఇచ్చేది. ఎక్కువ మంది పుస్తకాలు ఆమె వద్దనే వున్నాయి. అగ్రిగోల్డ్, పెరల్స్ వంటి సంస్థల్లో డబ్బులు కట్టి మోసపోయిన సంఘటనల నేపథ్యంలో ఎక్కువమంది గ్రామీణులు ప్రస్తుతం పోస్టల్‌పైనే మక్కువ చూపుతున్నారు. ఈ క్రమంలో వారి అమాయకత్వాన్ని, నిరక్షరాస్యతను ఆసరా చేసుకున్న వీరు ఏకంగా పంగనామాలు పెట్టారు. ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి కూడబెడుతున్న సొమ్ము పుస్తకాలలో కనిపించక పోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన మహిళ హైదరాబాద్‌లో వుంటూ తన మనవళ్ల పేరుతో ఆర్‌డీ కట్టింది. హైదరాబాదు నుంచి వచ్చిన ఆమె తన పాస్‌పుస్తకాలు కావాలంటూ సరోజినిని కోరింది. నాలుగు రోజులుగా పుస్తకాలు అడుగుతున్నా వివిధ కారణాలు చెపుతూ దాటవేస్తున్నారు. దీంతో అనుమానం వచ్చిన ఆమె ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటపడింది. ఇంకేముంది అందరూ వచ్చి పుస్తకాలు చూసుకుని ఘొల్లుమన్నారు.

### పోస్టల్ ముద్ర వేసినా...

పాస్‌పుస్తకాల్లో పోస్టల్ ముద్రవేసినా పోస్టల్ శాఖకు జమకాని వైనం కూడా వెలుగులోకి వచ్చింది. పోస్టుమాస్టర్ వద్ద వుండాల్సిన పోస్టల్ ముద్ర బయటవ్యక్తుల చేతికి రావడం అనుమానాలకు తావిస్తోంది. డబ్బుల గోల్‌మాల్ వ్యవహారంలో ఇద్దరి పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది.

### సౌత్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ విచారణ

సొమ్ము గోల్‌మాల్ విషయమై సౌత్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ డి.హని మంగళవారం విచారణ చేపట్టారు. ఖాతాదారులు అందరూ తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఎక్కువ కాలం నుంచి క్రమం తప్పకుండా చెల్లిస్తున్న ఖాతాలు ఎక్కువగా ఉన్నాయి. కొత్తగా తెరిచిన ఆర్‌డీ ఖాతాలు ఉన్నాయి. పూర్తిస్థాయిలో విచారణ చేపడితే రూ. 20 లక్షల నుంచి 50 లక్షల వరకు స్వాహా చేసి ఉంటారని తెలుస్తోంది.

# న్యాయం చేయండి

● తండ్రి పొలాన్ని సమానంగా పంచాలి
● పట్టాదారు పాసు పుస్తకం ఇప్పించాలి
● సెల్‌టవర్ ఎక్కి రైతు నిరసన
● అధికారుల హామీతో దిగివచ్చిన రైతు

**వట్టిచెరుకూరు:** పట్టాదారు పాస్ పుస్తకం కోసం కాళ్లరిగేలా తిరిగినా ప్రయోజనం లేకపోవటంతో మనస్థాపంతో సన్నకారు రైతు సెల్‌టవర్ ఎక్కిన సంఘటన సంచలనం రేకెత్తించింది. వివరాల్లోకి వెళితే .. వట్టిచెరుకూరు మండలం చెమళ్లమూడి గ్రామానికి చెందిన పెరుగు రాఘవ రాజుకు ఇద్దరు కుమారులు పెరుగు శివరామ కృష్ణయ్య, అంకమ్మరావు. రాఘవరాజు తన కున్న రెండెకరాల ఐదు సెంట్ల భూమిని చెరి సమానంగా పంచుతున్నట్లు అగ్రిమెంట్ రాశారు. రెండు సంవత్సరాల క్రితం వట్టిచెరుకూరు మండలం తహసీల్దార్ కార్యాలయంలో తమ్ముడు అంకమ్మరావు పట్టాదారు పాసుపుస్తకాలు కోసం దరఖాస్తు చేసుకోగా అతనికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చారు. విషయం తెలుసుకున్న అన్న శివరామకృష్ణయ్య తనకు పాసుపుస్తకం ఇవ్వాలని అప్పటి చమళ్ల మూడి గ్రామ వీఆర్వోకి దరఖాస్తుచేసుకున్నాడు. తన తండ్రి ఆస్తి తనకు సమానంగా రావాలని అతనికి ఎక్కువ, నాకు తక్కువగా రావడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. దీంతో అధికారులు ఎవరూ సమాధానం చెప్పకపోగా మీ తమ్ముడికి ఇచ్చిన పాసు పుస్తకంలో ఉన్న భూమి పోను మిగిలిన భూమికి మాత్రమే పాస్ పుస్తకం ఇస్తామని చెప్పారు. దీంతో శివరామకృష్ణయ్య మనస్థాపానికి గురై మంగళవారం తెల్లవారు జామున 5 గంటలకు మండలంలోని కాట్రపాడు గ్రామంలోని సెల్ టవర్ ఎక్కాడు. దీనిని గమనించిన గ్రామస్తులు వట్టిచెరుకూరు ఎస్‌ఐకు సమాచారం ఇచ్చారు. వెంటనే చేబ్రోలు సీఐ రవికుమార్, వట్టిచెరుకూరు ఎస్‌ఐ అశోక్, డీటీ రమేష్ బాబు, సిబ్బంది, గ్రామ రైతులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అంకమ్మరావు తన వద్ద ఉన్న స్టాంపులు, పాసు పుస్తకాలను సీఐ రవికుమార్‌కు అందజేశారు. మీ సమస్య పరిష్కారానికి ఆర్డీవో వస్తున్నారని మీరు టవర్ దిగి వస్తే సమస్యను దగ్గరుండి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో శివరామకృష్ణయ్య టవర్ దిగి రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



టవర్ నుంచి కిందకు దిగి వస్తున్న శివరామకృష్ణయ్య



బాధితుడితో మాట్లాడుతున్న ఎస్‌ఐ

### సమస్యను తక్షణమే పరిష్కరిస్తాం... ఆర్డీవో

బాధితుడు శివరామకృష్ణయ్య, అతని సోదరుడు అంకమ్మరావులకు తండ్రి ఆస్తి సమానంగా ఉండాల్సిన మాట వాస్తవమేనని ఆర్డీవో శ్రీనివాసరావు తెలిపారు. సమస్య పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులను, రైతు శివరామకృష్ణయ్యను భూమి వద్దకు పంపించడం జరిగిందని, సమస్యను పరిశీలించి ఇద్దరికి ఆస్తిని సమానంగా పంపిణీ చేస్తామని, శివరామకృష్ణయ్యకు పాస్‌పుస్తకం ఇప్పిస్తామని ఆర్డీవో శివరామకృష్ణయ్యకు వివరించారు.

## భర్త రెండో పెళ్లి చేసుకున్నాడని ఆత్మహత్యాయత్నం

**వినుకొండ :** భర్త తనకు తెలియకుండా రెండో పెళ్లి చేసుకోవడంతో వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పట్టణంలోని కొత్తపేటలో నివాసముంటున్న స్నేహకు వినుకొండకు చెందిన కొత్త మాధవ్‌తో ఆరు సంవత్సరాల క్రితం వివాహమైంది. అయితే గత రెండు సంవత్సరాలుగా భార్యాభర్తలు మనస్పర్థలతో విడివిడిగా ఉంటున్నారు. అయితే భర్త పట్టించుకోకపోవడం, తనకు తెలియకుండా మూడు నెలల క్రితం రెండో పెళ్లి చేసుకున్నాడని తెలియడంతో సురేష్‌మహల్ రోడ్డులోని అతని తమ్ముడి షాపు వద్దకు వెళ్లి బాధపడింది. అక్కడే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో స్థానికులు హుటాహుటిన ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు ఆమె నుంచి వాగ్మూలాన్ని తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య కేసులో నిందితుల అరెస్టు

**యడ్లపాడు :** ఇద్దరు పిల్లలతో కలసి జూలై 25న బావిలో దూకి మృతి చెందిన భూలక్ష్మి ఆత్మహత్య కేసులో ఆమె భర్త, అత్త, మామలను డీఎస్పీ కె నాగేశ్వరరావు అరెస్టు చేశారు. భూలక్ష్మి ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని భర్త సుబ్బారావు, అత్త అరుణ, మామ బాబులు చంపి బావిలో పడవేసి ఉంటారని అక్క జేష్ట రామలింగమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. నిందితులను చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో హాజరుపరచగా ఆగస్టు 11 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చినట్టు ఎస్‌ఐ పి కోటేశ్వరరావు పేర్కొన్నారు.

## అత్యాచారంపై కేసు నమోదు

**పెదనందిపాడు:** అత్యాచారం చేశాడంటూ కొర్నెపాడుకు చెందిన మహిళ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్‌ఐ సి.హెచ్.సింగయ్య తెలిపిన వివరాల మేరకు.. పెదనందిపాడు పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసే కొర్నెపాడుకు చెందిన కె.నాగార్జున అదే గ్రామానికి చెందిన ఓ మహిళను ఎనిమిది సంవత్సరాలుగా ప్రేమించి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి అత్యాచారం చేశాడని మహిళ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మహిళ ఇచ్చిన ఫిర్యాదును కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పొన్నూరు సీఐ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య

**పిడుగురాళ్ల రూరల్:** పిడుగురాళ్ల పట్టణం లెనిన్‌నగర్‌లో నివిసిస్తున్న షేక్ షాహిద అనే వివాహిత మంగళవారం ఉదయం ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కారంపూడికి చెందిన షేక్ షాహిద(34) 2005లో వివాహం చేసుకొంది. కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త నుంచి విడాకులు తీసుకుంది. అనంతరం మరో వ్యక్తిని పెళ్లిచేసుకుంది. వారికి ఒక పాప పుట్టింది. రెండో భర్తతో కూడా మనస్పర్థలు తలెత్తడంతో అతనితో కూడా దూరంగా ఉంటూ పిడుగురాళ్లలోని ఓ ప్రైవేటు హాస్పటల్‌లో నర్సుగా పనిచేస్తూ నిత్యం కారంపూడిలో ఉన్న తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లివస్తూ ఉండేది. ఈక్రమంలో కొద్దికాలంగా గుళ్లపల్లికి చెందిన తాపీ మేస్త్రి తాండా సైదాతో సహజీవనం సాగిస్తోంది. ఎప్పటిలాగానే సోమవారం కారంపూడి వెళ్లివచ్చిన షాహిద లెనిన్‌నగర్‌లోని తాను అద్దెకు తీసుకున్న ఇంట్లో మంగళవారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తండా సైదా పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రవీంద్రబాబు తెలిపారు.

## ఎంపీటీసీల గౌరవ వేతనం విడుదల

**రెంటచింతల:** మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కోఆప్షన్ సభ్యుల గౌరవ వేతనాలు విడుదలైనట్లు ఎంపీడీవో శివ కామేశ్వరీ తెలిపారు. మొత్తం 14 మంది ఎంపీటీసీల్లో తుమ్మకోట-2 ఎంపీటీసీ ఆలేటి ఏసమ్మ ఏప్రిల్లో మృతి చెందింది. ఏప్రిల్, మే, జూన్లకు రూ.1,21,601 విడుదలయ్యాయన్నారు. ఎంపీటీసీలకు నెలకు రూ.3000 కాగా , ఎంపీపీకి రూ.6000 గౌరవ వేతనమని తెలిపారు. ఈ నిధులను బ్యాంక్లో జమ చేసినట్టు వివరించారు.


గ్రామానికి చేరుకునే రహదారి దుస్థితి


సీసీ రోడ్లకు నోచుకోని అంతర్గత రహదారులు


గ్రామంలో అధ్వాన పారిశుధ్యం


మూతపడ్డ పాఠశాల

# అభివృద్ధికి దూరంగా ముత్యాలంపాడు

(మాచర్ల రూరల్)

మండలంలోని ముత్యాలంపాడు గ్రామం కనీస వసతులు లేక కొట్టుమిట్టాడుతోంది. బుగ్గవాగు రిజర్వాయర్ పక్కనే ఉన్నా గ్రామస్థులకు చుక్క నీరు అందని పరిస్థితి. మాచర్ల పట్టణానికి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్నా అభివృద్ధికి ఆమడదూరంలోనే ఉంది. సుమారు అర్ధ శతాబ్దం క్రితం ఏర్పడిన ఈ గ్రామంలో ఇప్పటికీ మట్టి రోడ్లే దర్శనమిస్తున్నాయి. గోపాలపురం నుంచి మూడు కిలోమీటర్లమేర కొండరాళ్లతో పాటు అక్కడక్కడ గుంతలమయంగా ఉండటంతో వాహనదారులు అష్టకష్టాలు పడుతూ గ్రామానికి చేరుకోవాల్సి ఉంటుంది. వర్షం కురిస్తే రాకపోకలు నిలిచిపోవాల్సిందే. లేదంటే రెంటచింతల మండలం మంచికల్లు మీదుగా సుమారు 20 కి.మీ.మేర ప్రయాణించి గ్రామానికి చేరుకోవాలి. విద్యార్థులు కూడా బడి మానుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో గ్రామస్థుల వెతలు అంతాఇంతా కాదు.

### పక్కనే బుగ్గవాగు ఉన్నా..

గ్రామాన్ని ఆనుకొని బుగ్గవాగు రిజర్వాయర్ ఉంది. అక్కడి నుంచి చుక్క నీరు కూడా గ్రామానికి చేరడం లేదు. ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న బోర్ల నుంచి నీటిని పట్టుకోవాల్సిన పరిస్థితి. రిజర్వాయర్ నుంచి పైపులైన్లు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో రిజర్వాయర్ బ్రిడ్జికి ఉన్న గ్రిల్స్ను తొలగించారు. పశువులు మేతకు వెళ్లి తిరిగి గ్రామానికి చేరుకునే క్రమంలో బ్రిడ్జి మీదుగా రిజర్వాయర్లో పడిపోయిన సంఘటనలూ ఉన్నాయి.


గ్రామానికి ఆనుకొని బుగ్గవాగు రిజర్వాయర్

### బడెప్పుడో మూతపడింది

గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను విద్యార్థులు లేరనే సాకుతో రెండేళ్ల క్రితమే మూసివేశారు. మూసివేసిన సమయంలో 15 మంది విద్యార్థులున్నట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం 60 మంది మాచర్ల పట్టణానికి వెళ్లి చదువుకుంటున్నారు. ప్రస్తుతం మూసివేసిన పాఠశాలను ఎవరూ పట్టించుకోకపోవడంతో క్రమేణా శిథిలావస్థకు చేరుకుంటుంది. ముళ్లకంపలు పెరిగి అధ్వానంగా తయారైంది.

### పారిశుధ్యంతో ఇక్కట్లు

సుమారు 500 జనాభా కలిగిన ఈ గ్రామంలో అరకొరగానే సీసీ రోడ్లు ఉన్నాయి. అధికశాతం మట్టి రోడ్లు కావడంతో రాళ్లు బయటకు పొడుచుకువచ్చాయి. సైడు డ్రెయిన్లు ఊసే లేదు. వర్షం పడిన సమయంలో ఇంటి ముందరే నీరు చేరి దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు వృద్ధి చెంది గ్రామస్థులు రోగాల బారిన పడుతున్నారు.

### గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి



వర్షం వచ్చినప్పుడు వీధుల్లో మురుగు నీరు చేరి నడిచేందుకు ఇబ్బందిగా ఉంటుంది. గ్రామానికి వచ్చే రహదారి అధ్వానంగా ఉండటంతో ఏదైనా శుభకార్యం సమయంలో సరుకులు తీసుకురావాలంటే తలకు మించిన భారంగా మారుతోంది. ఆటో వాలాలు రూ. 500 వరకు కిరాయి అడుగుతున్నారు. అధికారులు గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి.

**- ముత్తన కోటిరెడ్డి, గ్రామస్థుడు**

### నీటి ఎద్దడి అధికం



గ్రామంలో నీటి ఎద్దడి అధికంగా ఉంది. బుగ్గ వాగు రిజర్వాయర్ నుంచి పైపులైన్లు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులను కోరినప్పటికీ పట్టించుకోవడం లేదు. గ్రామానికి వచ్చే రహదారి అధ్వానంగా ఉంది. వర్షకాలం వస్తే ఇంటికి చేరాలంటే అష్టకష్టాలు పడుతున్నాం.

**- బొల్లిగొర్ల వెంకటేశ్వర్లు, గ్రామస్థుడు**

## జడ్పీహెచ్ఎస్ హెచ్ఎంగా నాగమణి



**మాచర్ల రూరల్:** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్ఎంగా ఐవీ నాగమణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె కంభంపాడు జడ్పీహెచ్ఎస్ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన నాగరాజు రిటైర్డ్ అయ్యారు. గతంలోను నాగమణి హెచ్ఎంగా ఇక్కడ పనిచేశారు.

## తహసీల్దారుగా వెంకటేశ్వర్లు



**గురజాల:** మండల తహసీల్దారుగా వెంకటేశ్వర్లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఒంగోలు సీసీఎస్లో పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన రాములునాయక్ క్రోసూర్కు వెళ్లారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.

## జూదాలను నిరోధించాలని ఆర్డీవోకు వినతి

**మాచర్ల:** పట్టణ, మండల పరిధిలో సట్కా మట్కా, బ్రాకెట్, నంబర్లాట వంటి చట్ట వ్యతిరేక జూదాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని, వాటిని నిరోధించాలని కోరుతూ బీజేపీ నేతలు గురజాల ఆర్డీవో మురళిని మంగళవారం కోరారు. పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్డీవోతో మాట్లాడుతూ జూదాల వల్ల పేద, మధ్య తరగతి, కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కొందరు ఈ వ్యసనాలకు బానిసలై దొంగతనాలకూ పాల్పడుతున్నారన్నారు. సంబంధితులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మొగిలి అద్దెయ్య, ఆంజనేయశాస్త్రి, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.


ఆర్డీవోకు జూదాలపై మాట్లాడుతున్న బీజేపీ నేతలు

## సమస్యలపై ఎంపీడీవోకు పల్లెగుంతవాసుల వినతి

**గురజాల:** మండలంలోని పల్లెగుంత గ్రామ మసీదు బజారు నివాసితులు మంగళవారం ఎంపీడీవో మేరికమలమ్మకు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందించారు. నెల రోజులుగా తాగునీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మోటారు మరమ్మతుల పేరుతో పంచాయతీ అధికారులు కాలయాపన చేస్తున్నారన్నారు. కూలీ పనులకు వెళ్లి జీవనం సాగించే తాము ఇంటికొచ్చిన రాత్రివేళ చాలా దూరం వెళ్లి నీటిని మోసుకొని తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. వీధిదీపాలు ఏర్పాటు లేకపోవడంతో రాత్రివేళ విషసర్పాల బారిన పడుతున్నట్టు వివరించారు. వినతిప్రతం అందించిన వారిలో నాసర్సైదా తదితరులు ఉన్నారు.


ఎంపీడీవోకు వినతిప్రతం అందిస్తున్న పల్లెగుంత గ్రామస్థులు

### జూలైలో అధిక వర్షపాతం

**రెంటచింతల:** జూలైలో సగటుకన్నా అధిక వర్షపాతం నమోదైనట్లు అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారి మాబు తెలిపారు. సాధారణ వర్షపాతం 114 మి.మీలు కాగా, 180 మి.మీలు కురిసిందన్నారు. ఆగస్టులో సాధారణ వర్షపాతం 100 మి.మీ అన్నారు.

### కంప్యూటర్లు, ప్రొజెక్టర్ వితరణ

రెంటచింతలలోని సుబ్బన్న తోట ఎంపీయూపీ స్కూల్కు ప్రవాస భారతీయురాలు కిలారి వెంకట పద్మజ రెండు కంప్యూటర్లు, ప్రొజెక్టర్, ఇన్వర్టర్ అందించినట్లు ప్రధానోపాధ్యాయులురాలు డాక్టర్ చిన్నమ్మ తెలిపారు. వీటి విలువ రూ.1.70 లక్షలు దాకా ఉంటుందన్నారు.

### అన్నదానం

**గురజాల:** పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదానం జరిగింది. మాగంటి నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు నాగభూషణం, అతని స్నేహితులు పల్నాడు టీవీ ఎండీ బడేజా, జక్కా సత్యం, షేక్ నాగులు, జక్కా ప్రకాష్, షేక్ జానీ ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. ఆశ్రమ వ్యవస్థాపకుడు చింతకాయల యేసయ్య పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల హెచ్‌ఎంగా కిరీటిరెడ్డి

**మాచర్ల రూరల్:** పట్టణంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా గాదె కిరీటిరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కంభంపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన హెచ్‌ఎం అహ్మద్ రిటైర్డ్ అయ్యారు. ఈ మేరకు కిరీటిరెడ్డి పాఠశాలలో ఎంఈవో నాగయ్య నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బాయమ్మ, అన్వర్‌ఖాన్, స్వాతి చౌదరి, బి వెంకటేశ్వర్లు, అంకమ్మ, శివపార్వతి, టీడీపీ నేతలు మోరా భాస్కర్‌రెడ్డి, బాదన్‌బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల వేతనాలు పెంచాలి

**రెంటచింతల:** ఆశ వర్కర్లకు వేతనం రూ.6 వేలు అమలు చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి తిక్కా నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణాలోని ప్రభుత్వం వేతనాలు పెంచి అమలు చేస్తుందన్నారు. పారితోషికాల పేరుతో ఆశ వర్కర్ల చేత ప్రభుత్వం గొడ్డు చాకిరి చేయించుకుంటూ వేతనాలు మాత్రం పెంచడం లేదన్నారు.

### దుర్గి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| తహసీల్దారు | 9949096527 |
| ఎంపీడీవో | 7032983490 |
| ఎస్ఐ | 9440796242 |
| విద్యుత్ ఏఈ | 9440812340 |
| వ్యవసాయాధికారి | 8886614203 |
| హౌసింగ్ ఏఈ | 9701451764 |
| ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ | 9100121471 |
| పంచాయతీరాజ్ ఏఈ | 9948646684 |
| హార్టికల్చర్ అధికారి | 8187890522 |
| మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ | 9160717540 |
| ఎంఈవో | 9000769334 |

### సినిమా గైడ్

| | |
|---|---|
| వెంకటేశ్వర | గౌతమ్‌నంద |
| నాగార్జున | డీజే |
| శ్రీరామ | ఫిదా |

### మాచర్ల — కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.100, పచ్చిమిర్చి: రూ.80, బెండ:రూ.30, దొండ:రూ.20, బంగాళదుంప: రూ.30, దోస:రూ.20, వంకాయలు: రూ.40, బీర:రూ.40, క్యారెట్:రూ.80, బీట్‌రూట్:రూ.60, ఉల్లిగడ్డలు:రూ.30 కీర: రూ.40, కాకర:రూ.60, క్యాబేజి రూ40, మునక్కాయ(1):రూ.6, సొరకాయ:రూ.20.

### హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

**సమయం :** ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
**ఫోన్ నెంబర్** : 08642 224949




కొత్తపల్లిలో ఎంఆర్ వ్యాక్సిన్ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ పార్వతమ్మ, మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్

# ఎంఆర్ వ్యాక్సిన్ విధిగా వేయించాలి

### ఎంపీపీ పార్వతమ్మ

**విజయపురిసౌత్:** తల్లిదండ్రులు 9 నెలల నుంచి 15యేళ్లలోపు పిల్లలకు మీజిల్స్-రూబెల్లా(ఎంఆర్) వ్యాక్సిన్ వేయించాలని ఎంపీపీ ఓరుగంటి పార్వతమ్మ జయపాల్‌రెడ్డి సూచించారు. మంగళవారం మాచర్ల మండలం కొత్తపల్లి ఎంపీపీ పాఠశాలలో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 70మంది చిన్నారులకు వ్యాక్సిన్ అందించారు. అలాగే, మండలంలోని తాళ్లపల్లి, కొత్తూరు, విజయపురిసౌత్‌లలో జడ్పీటీసీ శేర్రెడ్డి గోపిరెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజయపురిసౌత్‌లోని సోషల్‌వెల్ఫేర్, పీటీజీ, కొప్పునూరు జడ్పీహెచ్‌ఎస్‌లలో ఈ కార్యక్రమం జరిపారు. తాళ్లపల్లిలో సర్పంచ్ మహంకాళి శ్రీదేవి ఆధ్వర్యాన ర్యాలీ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో డాక్టర్ వెంకయ్య, రామానాయక్, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ లక్ష్మీరాజ్యం, పీటీజీ ఇన్‌చార్జి పిన్సిపాల్ విజయకుమారి, బొల్లా వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రమావత్ పార్వతి, ఏఎన్‌ఎం ప్రియదర్శిని, హెచ్‌ఏ శ్రీనివాసరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు వసుమతి, శివపార్వతి, రాజ్యం, వెంకమ్మ పాల్గొన్నారు.

### పట్టణంలో 955 మందికి..

**మాచర్లటౌన్:** ఎంఆర్ వ్యాక్సిన్ అందించే కార్యక్రమం పట్టణంలో మంగళవారం విజయవంతంగా జరిగింది. జడ్పీగరల్స్ హైస్కూల్, శ్రీచైతన్య, ప్రభుత్వ ఆసుపత్రిలలో ఏర్పాటు చేసిన మూడు కేంద్రాల్లో 955 మంది చిన్నారులకు వ్యాక్సిన్ వేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వ్యాక్సిన్ కేంద్రాన్ని టీబీ యూనిట్ డిప్యూటీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ టీ రమేష్ పర్యవేక్షణలో పురపాలక సంఘ ఛైర్‌పర్సన్ నెల్లూరి మంగమ్మ, టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పార్వతయ్య, ఆసుపత్రి అభివృద్ధి కమిటి ఛైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు సుభాని, రంగా సత్యనారాయణ, వేములదుర్గా, లూర్థు మోహన్‌రెడ్డి, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ శిరీషా, రాజ్యలక్ష్మి, టీఎస్ ప్రసన్న, శ్రీనివాసరావు, రసూల్, సుబ్బాచారి, రవికుమార్, జడ్పీ గరల్స్ హైస్కూల్ హెచ్‌ఎం ఐవి నాగమణి, నాగేశ్వరరావు, ఏఎన్‌ఎంలు సునీత, పుష్పకుమారి, హేమలత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

### 2969 మందికి..

**గురజాల:** పట్టణంలోని జీఐసీ కాలనీ ఎంపీయూపీ పాఠశాలలో మంగళవారం మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని టీడీపీ సీనియర్ నాయకుడు పులుకూరి కాంతారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాడుగుల పీహెచ్‌సీ వైద్యాధికారిణి పద్మావతి మాట్లాడుతూ 11 పాఠశాలల్లోని 2969 మంది చిన్నారులకు వ్యాక్సిన్ అందించామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మేరికమలమ్మ, సూపర్‌వైజర్లు ఎ శ్రీనివాసరావు, ఆర్ శ్రీనివాసరావు, వై నాగమణి, సరస్వతి, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

### 2228 మందికి అందజేత..

**రెంటచింతల:** రెంటచింతలలోని వివిధ పాఠశాలలకు చెందిన 2228 బాల బాలికలకు మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ వేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణా గురుకులం, సెయింట్ జోసఫ్, వివేకా టెక్నో స్కూల్‌ల ప్రధానోపాధ్యాయుడు ఏపీవీ నాగిరెడ్డి, కరస్పాండెంట్లు జక్కిరెడ్డి కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, ఆత్మకూరి నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన వీ విజయమ్మ, సౌబాగ్యవతి, మార్తమ్మ తదితరులున్నారు.

● **దుర్గి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 541 మంది, ముటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 456 మందికి ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ బీమా లక్ష్మికుమారి, పీహెచ్‌సీ డాక్టర్ రమణమూర్తి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటి ఛైర్మన్ కటకం గోపాల్, డాక్టర్ సాయిప్రసన్న, హైస్కూల్ హెచ్‌ఎం సుంకర మస్తాన్‌రావు, స్కూల్ యాజమాన్య కమిటి ఛైర్మన్ శెట్టిపల్లి కోటేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది శ్రీనివాసులు, విజయరాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆఫీసర్స్ వాయిస్

## నీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయాలి

**ఈవోపీఆర్డీ గంగామోహన్**



**మాచర్ల రూరల్:** గ్రామాల్లోని నీటి ట్యాంకులను 15 రోజులకోసారి క్లోరినేషన్ చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించాం. గ్రామంలో ప్రతి ఇంటిని సర్వే చేసి ఇంటి, ఖాళీ స్థలం, డ్రైనేజీని కొలతలు వేసి ఆన్‌లైన్ చేస్తున్నాం. పారిశుధ్యంపై దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించాం. పారిశుధ్య సమస్యలు తలెత్తితే మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చు.

## నెలాఖరుకు నూతన ఓటరు జాబితా

**రెంటచింతల:** నూతన ఓటరు జాబితా ఈ నెలాఖరుకు విడుదల చేస్తామని తహసీల్దార్ గర్నేపూడి లెవి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల నమోదులో మొబైల్, ఆధార్ నెంబరును అనుసంధానం చేస్తున్నామన్నారు. దీనివల్ల ఒకరి ఓటును మరొకరు వినియోగించుకునే అవకాశం ఉండదన్నారు. బూత్ లెవల్ ఆఫీసర్లు ఏదైనా సమాచ

## ఇళ్ల స్థలాల కోసం భూమి పరిశీలన

**ఆత్మకూరు (దుర్గి):** ఆత్మకూరులో ఇళ్ల స్థలాల కోసం ఆర్డీవో మురళి మంగళవారం భూ పరిశీలన చేశారు. సర్వే నంబరు 584 రెవెన్యూ భూమిలో ఇళ్ల స్థలాలివ్వించాలని ఆ గ్రామస్థులు ఇటీవల చేసిన విజ్ఞప్తికి ఆర్డీవో స్పందించారు. ఈ నేపథ్యంలో ఆయన అక్కడకు చేరుకొని నివేశన స్థలాల పంపిణీ కోసం భూపరిశీలన చేశారు. ఆయన వెంట తహసీల్దారు శ్రీమన్నారాయణమూర్తి, వీఆర్వో దాసు, మస్తాన్‌వలి ఉన్నారు.

## డిజిటల్ ద్వారా సులభంగా బోధన: ఎంఈవో

**రెంటచింతల:** డిజిటల్ ద్వారా బోధన సులభంగా చేయవచ్చని, విద్యార్థికి కూడా ఆసక్తి పెరుగుతుందని ఎంఈవో గండ్రకోట వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక సుబ్బన్నతోట ఎంపీయూపీ స్కూల్లో డిజిటల్ క్లాసులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ చిన్న నాటి నుంచే నైపుణ్యాలను పెంచుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం డాక్టర్ చిన్నమ్మ, బిచ్చిరెడ్డి, పోలా గౌరిశంకరయ్య, మల్లిఖార్జున, లింగారెడ్డి, బిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు తెలుగు పండిట్ల రాక

**రెంటచింతల:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ముగ్గురు తెలుగు పండిట్లు మండలానికి వచ్చినట్లు ఎంఈవో గండ్రకోట వెంకటేశ్వరరావు తెలిపారు. చెరుకుపల్లి మండలం రాంబొట్లవారిపాలెం నుంచి జయశ్రీ జెట్టిపాలెం ఎంపీయూపీ పాఠశాలకు, మాచర్ల మండలం గన్నవరం నుంచి ఎస్‌వీఆర్‌కే జ్యోతి ప్రవీణ, గోలి ఎంపీయూపీ పాఠశాలకు, కే యామిని మేడికొండూరు జిల్లాపరిషత్ నుంచి మంచికల్లు ఎంపీయూపీ స్కూల్‌కు, రెంటాలలో సోషల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కే నాగేశ్వరరావు గోలికి, చర్లగుడిపాడు నుంచి ఎస్‌కే ఆదాం మహబూబ్ పశర్లపాడుకు, ఎస్‌కే అహ్మద్ పశర్లపాడు నుంచి మల్లవరం ఎంపీయూపీ స్కూల్‌కు బదిలీ అయినట్లు తెలిపారు.

## ఆదివాసులు ఆరోగ్యంగా జీవించాలని ర్యాలీ

**విజయపురిసౌత్:** ఆదివాసులు ఆరోగ్యంగా జీవించాలని స్థానిక పీటీజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విజయకుమారి అన్నారు. మంగళవారం విజయపురిసౌత్‌లో ఆదివాసులు, గిరిజనులు ఆరోగ్యంగా ఉండాలంటూ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమారి మాట్లాడుతూ ఆదివాసులు అడవులకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దయాకర్, ఉపాధ్యాయులు ప్రభాకరరావు, వీరేష్, అమరనాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పీడీ రాజేంద్రబాబు, పీఈటీ లింగయ్య, రూప, రమాదేవి, పద్మజ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు సన్మానం

**మాచర్లటౌన్:** ఎంపీడీవో దేవళ్ల వెంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ సభ మంగళవారం పట్టణంలోని మండల వనరుల కేంద్రంలో జరిగింది. ఎంపీడీవో దంపతులను కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓరుగంటి పార్వతమ్మ జయపాల్‌రెడ్డి, ఈవోపీఆర్డీ గంగామోహన్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేషన్ సరుకుల గోల్‌మాల్

## డిప్యూటీ తహసీల్దార్లే సూత్రదారులు .. మాఫియాతో ఎక్కడికక్కడ లింకులు

**ఆంధ్రజ్యోతి, గుంటూరు:** ఎంఎల్ఎస్ పాయింట్లలో తనిఖీలు చేసిన కొద్ది అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తోన్నాయి. వాటికి ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరిస్తోన్న డిప్యూటీ తహసీల్దార్లు రేషన్ మాఫియాతో లింకులు పెట్టుకొని పేద ప్రజలకు అందాల్సిన సబ్సిడి బియ్యం, పంచదార, గోధుమపిండిని బహిరంగ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకొంటున్నారు. ఈ-పోస్ విధానాన్ని పక్కన పెట్టేసి మాన్యువల్ ఆర్‌వోలు రాసి లెక్కలు తేలకుండా చేస్తోన్నారు. జీపీఎస్ యంత్రాలను తొలగించి వాహనాల రూటు మార్చి జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖకు చెందిన ఏఎస్‌వోలు ఒక బృందంగా ఏర్పడి నేరుగా ఎంఎల్ఎస్ పాయింట్లకు వెళ్లి రిజిష్టర్లను లోతుగా పరిశీలిస్తుండటంతో అక్రమాలు వెలుగులోకి వస్తోన్నాయి. వారం క్రితం గుంటూరు ఎంఎల్ఎస్ పాయింట్‌లో 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం తక్కువగా ఉంటే మంగళవారం 2 వేల కేజీలకు పైగా గోధుమపిండి మాచవరంలో వ్యత్యాసం వచ్చింది. పంచదార, నెయ్యి ప్యాకెట్లలో కూడా వ్యత్యాసాలు కనిపించడం అవకతవకలను తేటతెల్లం చేస్తోంది.

ఇటీవలకాలంలో పౌరసరఫరాల శాఖ అధికారులు ఏ రేషన్‌షాపునకు వెళ్లినా బియ్యంలో రెండు నుంచి మూడు క్వింటాళ్ల నిల్వలు తక్కువగా ఉంటోన్నాయి. అదేమంటే ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి తమకు తక్కువగా వచ్చాయని డీలర్లు గట్టిగా వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో డీలర్లపై చర్యలు తీసుకోలేని పరిస్థితి. మెజార్టీ డీలర్ల వద్ద ఇదే పరిస్థితి ఉండటంతో ఏఎస్‌వో విలియమ్స్ ఆధ్వర్యంలో ఏర్పడిన బృందం ఎంఎల్ఎస్ పాయింట్ల తనిఖీలను ప్రారంభించింది. గుంటూరు అర్బన్ ఎంఎల్ఎస్ పాయింట్‌ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నెల క్రితం సందర్శించారు. అప్పట్లో అన్ని సవ్యంగా ఉన్నట్లు కనికట్టు చేశారు. గత వారం తనిఖీకి వెళితే ఏకంగా యాభై క్వింటాళ్ల బియ్యం వ్యత్యాసం కనిపించింది. తాజాగా పిడుగురాళ్ల, మాచవరం, దాచేపల్లి మండలాలకు సంబంధించిన ఎంఎల్ఎస్ పాయింట్లను తనిఖీ చేశారు. ఒక గ్రామంలో మొత్తం 400 కార్డులుంటే అక్కడ 2,700 కేజీల గోధుమపిండి పంపినట్లుగా పత్రాలు సృష్టించారు. అలానే 600 కేజీల పంచదార, 300 ప్యాకెట్ల నెయ్యి వ్యత్యాసం కనిపించింది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని ఎంఎల్ఎస్ పాయింట్లను తనిఖీ చేయాలని అధికారులు యోచిస్తోన్నారు.

ఇదిలావుంటే ఈ-పోస్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత ఒక్క కేజీ రేషన్ సరుకు కూడా దారి మళ్లి పోవడానికి అవకాశం లేదని ఉన్నతాధికారులు చెబుతోండగా ఎంఎల్ఎస్ పాయింట్లలోనే అంతా తతంగం జరుగుతోన్న నేపథ్యంలో టెక్నాలజీలోని లోపాలను సరిదిద్దాల్సిన పరిస్థితి ఏర్పడింది. మాన్యువల్ విధానాన్ని ఎత్తివేయకపోతే అక్రమాలకు అడ్డుకట్ట పడదు. అలానే జీపీఎస్ ట్రాకింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలి.

# పేదల బియ్యం రీసైక్లింగ్ కేంద్రంగా రేపల్లె

## సిండికేట్‌గా మారిన డీలర్లు .. గుట్టుగా ఇతర జిల్లాలకు తరలింపు



విజిలెన్స్ అధికారులు పట్టుకున్న రేషన్ బియ్యం (పాతచిత్రం)

**రేపల్లె :** పట్టణంలోని డీలర్లు, ఉన్నత స్థాయి రెవెన్యూ ఉద్యోగులు కుమ్మక్కై ప్రతి నెలా లక్షలాది రూపాయల పేదల బియ్యాన్ని చెక్‌పోస్టులను మేనేజ్ చేస్తూ గుట్టుచప్పుడు కాకుండా ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు. రేపల్లె ప్రాంతంలో గత సంవత్సరకాలంగా సుమారు రూ.6 లక్షల విలువ చేసే రేషన్ బియ్యాన్ని పోలీసులు, విజిలెన్స్ ఎన్‌ఫోర్సు మెంట్, రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. రేపల్లె రెవెన్యూ కార్యాలయంలో ఓ ఉన్నతాధికారి, పట్టణంలోని కొందరు డీలర్లు సిండికేట్‌గా మారి ప్రజాపంపిణీ బియ్యాన్ని ఆయా డీలర్ల వద్ద, పేద విద్యార్థుల హాస్టల్స్ బియ్యాన్ని కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేస్తున్నారు. రేషన్ డీలర్లు, కార్డుదారులు వద్ద నుంచి బియ్యం కొనుగోలు చేస్తూ వేలిముద్రలు పడని వారివి ఆ డీలర్లే వేలిముద్రలు వేసి బియ్యాన్ని బొక్కేస్తున్నారు. దీనికితోడు బాపట్ల, చీరాల, పొన్నూరు, రేపల్లె ప్రాంతాల్లో డీలర్లు ఒక టీంగా ఏర్పడి ప్రజాపంపిణీ బియ్యాన్ని పెద్ద ఎత్తున స్మగ్లింగ్ చేస్తూ లక్షలాది రూపాయల ప్రజల సొమ్మును కాజేస్తున్నారు. రేషన్ బియ్యం తీసుకునే వారి వద్ద నుంచి రూ.10కి కొనుగోలు చేస్తూ బయటకు రూ.15 కు అమ్మకాలు జరుపుతున్నారు. జిల్లాలను దాటించే క్రమంలో మధ్యలో చెక్‌పోస్టులు ఉన్నా మాముళ్ల మత్తులో ఆ వాహనాలను ఆపే పరిస్థితి లేదు. పట్టుకున్న సమయంలో ఓ గంట హడావుడి చేసి సంబంధిత అధికారులకు మామూళ్లు ముట్టాక ఏ రాత్రివేళల్లోనే ఆ పట్టుకున్న బియ్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా పంపించి వేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని తీరప్రాంత వాసులు కోరుతున్నారు.

## నేడు వర్సిటీలో జీఎస్టీ కోర్సు ప్రారంభం

**ఏఎన్‌యూ :** మాసిక ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులో భాగంగా జీఎస్టీ కోర్సును వర్సిటీలో బుధవారం ప్రారంభిస్తున్నట్లు వీసీ ఆచార్య ఎ రాజేంద్ర ప్రసాద్ మంగళవారం తెలిపారు. నాన్ కోడ్ పేపర్ల స్థానంలో వచ్చే ఏడాది నుంచి మూక్స్ కోర్సును అందుబాటులో తెస్తున్నామన్నారు. మూక్స్ కోర్సులో ప్రప్రథమంగా వస్తు సేవల పన్ను కోర్సును ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.

## దూర విద్య నకిలీ చలానాల కుంభకోణంపై కమిటీ

వర్సిటీ దూర విద్యా కేంద్రంలో వెలుగు చూసిన నకిలీ చలానాల కుంభకోణంపై శాఖాపరమైన కమిటీతో విచారణ చేపట్టనున్నట్లు వీసీ ఆచార్య ఎ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. విశ్రాంత న్యాయమూర్తితో గతంలో విచారణ జరిపించినట్లు తెలిపారు. మరిన్ని నిజాలు నిగ్గు తేల్చే విధంగా శాఖా పరమైన కమిటీని నియమించామన్నారు. ఆ కమిటీలో వర్సిటీ విశ్రాంత రిజిస్ట్రార్లు ఆచార్య ఎన్ రంగయ్య, ఆర్ సాంబశివరావులు ఉన్నారన్నారు. విచారణ అనంతరం బాధితులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## పీఎఫ్ స్వాహాపై మరో విచారణ కమిటీ

వర్సిటీ ఇంజనీరింగ్ విభాగంలో చోటు చేసుకున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు చెందిన పీఎఫ్ స్వాహా సంఘటనపై శాఖాపరమైన కమిటీని నియమిస్తున్నట్లు వీసీ ఆచార్య రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. గతంలో జిల్లా విశ్రాంత న్యాయమూర్తి హజరత్‌రావుతో విచారణ చేపట్టామన్నారు. త్వరలో కమిటీ సభ్యుల వివరాలను వెల్లడిస్తామన్నారు. ఆర్థికపరమైన అంశం కావున దోషులపై కఠినమైన, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## దూర విద్య పరీక్ష ఫలితాల విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రం పరిధిలో మేలో నిర్వహించిన పీజీ, పీజీ డిప్లమో పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు డిప్యూటీ రిజిస్ట్రార్ భవనం ఆంజనేయ రెడ్డి తెలిపారు. ఎంహెచ్‌ఆర్‌ఎం, ఎంఏ జర్నలిజం, పీజీ డిప్లమో కోర్సుల ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు. రివాల్యూయేషన్‌కు దరఖాస్తులను ప్రతి పేపర్‌కు రూ. 960 చొప్పున ఈ నెల 16లోగా ఫీజు చెల్లించాలన్నారు.

## బీఈడీ స్టాఫ్ అప్రూవల్ ప్రక్రియ ప్రారంభం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ కళాశాలల స్టాఫ్ అప్రూవల్ ప్రక్రియ ప్రారంభమైనట్లు ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య టి స్వరూపారాణి తెలిపారు. గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలో 159 కళాశాలలు ఇప్పటికే రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వెబ్‌సైట్‌లో తమ కళాశాలల అధ్యాపక సిబ్బంది అప్రూవల్ వివరాలను పొందుపరిచారన్నారు. ఆన్‌లైన్‌లో సమర్పించిన పత్రాలు, ఒరిజనల్ పత్రాల పరిశీలన రెండు రోజుల నుంచి కొనసాగిందన్నారు. రోజుకు 20 కళాశాలల చొప్పున ఈ ప్రక్రియలో పాల్గొంటున్నాయన్నారు. పరిశీలన కమిటీ సభ్యులుగా వర్సిటీ అధ్యాపకులు డాక్టర్ జి చెన్నారెడ్డి, డాక్టర్ ఎస్ మురళిమోహన్, డాక్టర్ సోమశేఖర్, డాక్టర్ బ్రాహ్మాజీలు ఉన్నట్లు ఆచార్య స్వరూపరాణి తెలిపారు.

## రేపు లైఫ్ స్కిల్స్‌పై అవగాహన

వర్సిటీ దూర విద్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న లైఫ్ స్కిల్స్ సర్టిఫికెట్ కోర్సులపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దూర విద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య పి శంకర పిచ్చయ్య తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎ రాజేంద్ర ప్రసాద్, రెక్టార్ ఆచార్య సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె జాన్‌పాల్‌లు హాజరవుతారన్నారు.

## పరిపూర్ణతకు క్రీడలు దోహదం

### - ఎంపీ గల్లా జయదేవ్

**ఆంధ్రజ్యోతి, గుంటూరు:** విద్యార్థి పరిపూర్ణత సాధించేందుకు క్రీడలు దోహదం చేస్తాయని ఎంపీ గల్లా జయదేవ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పార్లమెంట్ సమావేశంలో మాట్లాడుతూ చదువు విజ్ఞానాన్ని పెంచితే, ఆటలు సంస్కారాన్ని పెంచుతాయని అన్నారు. విభజన ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషిని సభలో ప్రస్తావించారు. ప్రతి విద్యార్థికి చదువుతో పాటు, ఆటలు కూడా అందించే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. అయితే రాష్ట్రంలో ఆర్థిక వనరుల కొరత ఉందని ఎంపీ తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో స్పోర్ట్స్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన విభాగాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ అంశమై ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర క్రీడల శాఖ మంత్రికి లేఖ రాసిన విషయాన్ని సభలో గుర్తుచేశారు. మూడు సం వత్సరాలు గడుస్తున్నా స్పోర్ట్స్ ఎడ్యుకేషన్ విభాగాన్ని ప్రారంభించేందుకు కావాల్సిన అనుమతులు మంజూరు కాలేదని వెంటనే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర క్రీడల శాఖ మంత్రిని ఎంపీ గల్లా జయదేవ్ కోరారు.

### మంత్రి లోకేష్‌ను కలిసిన పుష్పరాజ్



ఫుడ్ కమిషన్ ఛైర్మన్ పుష్పరాజ్ మంగళవారం మంత్రి లోకేష్‌ను వెలగపూడి సచివాలయంలో మర్యాదపుర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ ఆహార భద్రతా చట్టాన్ని రాష్ట్రంలో కఠినంగా అమలయ్యేలా చర్యలు తీసు కోవాల్సిందిగా పుష్పరాజ్‌కు సూచించారు.

(ఆంధ్రజ్యోతి-గుంటూరు)



కౌన్సెలింగ్‌కు హాజరైన ఉపాధ్యాయులు

## కొనసాగుతున్న బదిలీల కౌన్సెలింగ్

● లాంగ్వేజ్ పండిట్స్, పీడీలకు పూర్తి

**గుంటూరు(విద్య):** ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ కొనసాగుతోంది. పాత బస్టాండు వద్ద గల పరీక్షా భవన్‌లో మంగళవారం సీరియల్ నంబర్ 1801 నుంచి 2600 వరకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆయా క్యాడర్స్‌లో దాదాపు వెయ్యిమంది ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. ఎస్‌జీటీ (సెకండరీ గ్రేడ్ టీచర్స్) క్యాడర్‌లోని భాషా ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఇన్‌చార్జి డీఈవో ఎన్‌రఘుకుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్‌జీటీ తెలుగు, ఉర్దూ, హెడ్మామాస్టర్స్ హెడ్‌హక్ ప్రమోటీలకు, స్కూల్ అసిస్టెంట్ తెలుగు, హిందీ, ఉర్దూ, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బుధవారం 2601నుంచి 3600 నెంబర్స్‌కు కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రిఫరెన్షియల్ కేటగిరి ఉపాధ్యాయులు అవసరమైన సర్టిఫికెట్లు తీసుకుని కౌన్సెలింగ్‌కు రావాలని సూచంచారు. ఆర్‌జేడీ కేవీ శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డీఈవో పిల్లి రమేష్, రామారావు తదితరులు పర్యవేక్షించారు.



టెంట్ల కింద వేచి ఉన్న ఉపాధ్యాయులు



- ఒక మీటరెక్కిన 'జలం'
- భూగర్భ జలాల్లో 1.51 మీటర్ల పెరుగుదల
- సాధారణ స్థాయి దాటిన వర్షపాతం
- 20.40శాతం అదనపు వర్షం
- ఫలిస్తున్న ప్రణాళికలు



# ఆశా'జల'కం..

| ఎన్ని మీటర్లు | భూగర్భ జలాలు ఉన్న ప్రాంతాలు |
|---|---|
| 0 - 3 మీటర్ల లోపు | 19.60 శాతం |
| 3 - 8 మీటర్ల లోపు | 37.30 శాతం |
| 8 మీటర్లకు పైబడి | 43.10 శాతం |

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

ఇటీవల కురిసిన వర్షాలు, పట్టిసీమ నుంచి పరుగులు తీసుకుంటూ వస్తున్న గోదారమ్మ ప్రభావంతో 'కృష్ణా'లో భూగర్భ జలాలను ఒక మెట్టు పైకి ఎక్కించాయి. వేసవిలో బావురమన్న బోర్లలో ఇప్పుడు కాస్తోకూస్తో జల కళ కనిపిస్తోంది. కృష్ణా జిల్లాలో భూగర్భ జలాల మట్టం సరాసరిన 9.87 మీటర్లకు చేరింది. భూగర్భ జలశాఖ అధికారులు మంగళవారం రీడింగ్ తీసేసరికి ఇది నమోదైంది. జూలై నెల కంటే 1.51 శాతం పెరుగుదల భూగర్భ జలాల్లో కనిపించింది. నల్లగొండ, ఖమ్మం జిల్లాలోని వాగుల్లో గడచిన నెల విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతోపాటు జిల్లాలో వర్షాలు బాగా పడ్డాయి. దీంతో కృష్ణా నదికి ఇన్‌ఫ్లో పెరిగింది. అదే సమయంలో పట్టిసీమ నుంచి జూన్ 11వ తేదీ నుంచి 8500 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేశారు. ఈ నీటిని రైవస్, ఏలూరు, బందరు కాలువలకు వదిలారు. దీంతో కాలువలన్నింటిలోనూ 'గోదావరి' పుష్కలంగా కనిపించింది. ఈ సమయంలోనే కృష్ణా నదికి ఎగువ ప్రాంతంలో వర్షాలు బాగా కురిసి, ఇన్‌ఫ్లో పెరగడంతో పట్టిసీమ జలాలను కొద్దిరోజులపాటు నిలిపివేశారు. ఇన్‌ఫ్లో తగ్గిన తర్వాత మళ్లీ పట్టిసీమ పంపింగ్ మొదలుపెట్టారు. వర్షాకాలం వచ్చినా కాలువల్లో తగినంత నీరు లేకపోవడంతో విలవిలలాడిన రైతాంగం పట్టిసీమ నీరు రావడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

కృష్ణా జిల్లాలో 2016 ఆగస్టులో భూగర్భ జలాలు 9.18 మీటర్లకు చేరాయి. అదే సంవత్సరం నవంబర్ నెలలో ఇది 8.34 మీటర్లుగా నమోదైంది. ఈ ఏడాది మే నెలలో భూగర్భ జలాల స్థాయి 11.38 మీటర్లుగా నమోదైంది. అంటే గడచిన ఏడాది కంటే నాలుగు మీటర్ల దిగువకు జలాలు పడిపోయాయి. జూలైలో ఇది కాస్తంత మెరుగుపడి 9.59 మీటర్లకు చేరింది. మంగళవారంనాటికి జిల్లాలో భూగర్భ జలాల స్థాయి 9.87 మీటర్లుగా నమోదైంది.

## గతం నష్టం... ప్రస్తుతం అధికం

జిల్లాలో అట్టడుగుకు పడిపోయిన భూగర్భ జలాలు ఒక మీటరు పైకెక్కడానికి వర్షపాతమూ దోహదపడింది. ఈసారి జిల్లాలో సాధారణ స్థాయికి మించి అదనంగా వర్షపాతం నమోదైంది. గడచిన ఏడాదితో పోల్చి చూస్తే ఈసారి



వర్షపాతం ఆశాజనకంగానే కనిపిస్తోంది. జిల్లాలో సాధారణ వర్షపాతం 312.90 మిల్లీమీటర్లు. 2016 ఆగస్టులో 0.69శాతం వర్షపాతం తక్కువగా నమోదవ్వగా, నవంబర్‌లో 1.53శాతం తక్కువగా నమోదైంది. ఈ ఏడాది కురిసిన వర్షాలు ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేశాయి. కొంతలో కొంత వరకు ఉత్తమం అనిపించాయి.

ఈ ఏడాదిలో జూలై నెలాఖరు నాటికి జిల్లాలో 376.80 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అంటే సాధారణ వర్షపాతం కంటే ఇది 20.40 మిల్లీమీటర్ల ఎక్కువ. దీంతో కాలువలు, చెరువుల్లోకి నీరు చేరింది. దీనికితోడు జిల్లాలో ఇంకుడుగుంతలను విరివిగా ఏర్పాటు చేయడంతో చాలా వరకు వర్షపునీరు భూమిలోకి చేరింది. వీటి ఫలితంగా భూగర్జ జలాలు 1.51 మీటర్లకు చేరాయి.

## ముసునూరుకు (చింత)లపూడి


జిల్లాలో భూగర్భ జలాల విషయంలో దారుణమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది ముసునూరు మండలం. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో వంద ప్రాంతాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పడిపోయాయి. వాటిలో ముసునూరు మండలం ఒకటి. ఇక్కడ భూగర్భ జలాలు 100 నుంచి 200 అడుగుల కిందికి పడిపోయాయి.

ఇక్కడ గుక్కెడు నీళ్ల కోసం వందల అడుగుల లోతుకు బోర్లు వేసుకుంటేనే గానీ నీళ్ల చుక్కలు పైకి రాని పరిస్థితి. ఈ మండలానికి కృష్ణా జలాలను ప్రవహింప చేయడానికి వేంపాడు మేజర్ కాలువను ముప్పై ఏళ్ల క్రితం తవ్వారు. నాగార్జునసాగర్ నుంచి నీరు రాకపోవడంతో ఈ కాలువ తవ్వకాలకే పరిమితమైంది. ముసునూరు మండలంలోని జలాల చింతకు చింతలపూడి ఎత్తిపోతల పథకమే పరిష్కారమని ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా గోదావరి జలాలను తీసుకొస్తే చాలా వరకు సాగు, తాగునీటి సమస్య పరిష్కారమవుతుందని ప్రజలు చెబుతున్నారు. ఆగస్టు నెలలో చింతలపూడి ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

---

# బదిలీలలు!

- కనిపించడం లేదు.. వినిపించడం లేదట!
- 40శాతం అంగవైకల్యాన్ని అడ్డుపెట్టుకుని అక్రమ బదిలీలు
- ప్రిఫరెన్షియల్ కేటగిరి కోసం ఉపాధ్యాయులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు
- తప్పుడు సర్టిఫికెట్లు పుట్టించిన 300 మంది!
- గుంటూరు సమీపంలోని ఉపాధ్యాయులే అక్రమాలకు ఆద్యులు!



గుంటూరు(విద్య):

● ఆయన రోడ్డు మీద బండి మీద వెళ్ళేటప్పుడు 60 కిలో మీటర్ల వేగంతో వెళ్తాడు. బదిలీ విషయానికి వచ్చేసరికి తనకు దీర్ఘదృష్టి లోపం ఉందంటూ పత్రాలు తీసుకువచ్చారు.

● మరో ఉపాధ్యాయుడుకి నిన్న మొన్నటివరకు రెండు చెవులు బాగానే పనిచేశాయి.. బదిలీల విషయం వచ్చేసరికి మాత్రం తనకు 40శాతం వినికిడి లోపం ఉందంటూ ఉందంటూ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు తీసుకువచ్చారు.

● మరో ఉపాధ్యాయుడు తన తల్లిదండ్రులకు మానసిక సమస్యలు ఉన్నాయంటూ సర్టిఫికెట్ తెచ్చారు.

ఇలా ఒకటి కాదు రెండు కాదు.. వందల సంఖ్యలో ఉపాధ్యాయులు తమకు దృష్టి, చెవుడు అంటూ సర్టిఫికెట్లు తీసుకుని వచ్చి ప్రిఫరెన్సియల్ కేటగిరిలో బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం జీవో నెంబర్ 50 ద్వారా 40శాతం అంగవైకల్యం ఉన్న వారు ప్రిఫరెన్షియల్ కేటగిరిలోకి వస్తారని జారీ చేసిన ఉత్తర్వులు అత్యధిక మంది దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. మూడు రోజుల నుంచి జరుగుతున్న ఎస్జీటీ( సెకండరీ గ్రేడ్ టీచర్స్) బదిలీల్లో ఈ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏకంగా 300 మందికిపైగా ఉపాధ్యాయులు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో సూదర ప్రాంతాల్లో ఎన్నో సంత్సరాల నుంచి పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కోరుకున్న ప్రాంతంలో పోస్టింగ్ రాక మానసిక వేదన అనుభవిస్తున్నారు. జిల్లాలో 3,500పైగా ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఆయా స్కూల్స్‌లో పనిచేసే దాదాపు 4,500మంది ఉపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీ కావాల్సిఉంది. బదిలీలకు ముందే ప్రత్యేక కేటగిరీ సర్టిఫికెట్లపై కలెక్టర్ స్థాయిలో ఫిర్యాదులు రావడంతో ఆయన వెంటనే స్పందించి 70శాతం అంగవైకల్యం ఉన్న వారి సర్టిఫికెట్లపై విచారణకు ఆదేశించారు. దీంతో అనేకమంది తమ ధ్రువీకరణ పత్రాలను వాసస్ తీసుకున్నారు. దీని తరువాత వచ్చిన జీవో నెంబర్ 50ని అడ్డుపెట్టుకుని పలువురు భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

## ప్రాధాన్యం ఎందుకంటే..

ప్రిఫరెన్సియల్ కేటగిరిలో ఉన్న ఉపాధ్యాయుల్ని ముందుకు కౌన్సెలింగ్‌లో పిలుస్తారు. దీంతో వారు మంచి ప్రాంతాల్లోని స్కూల్స్‌లో పోస్టులు కోరుకుంటారు. తరువాత వచ్చే వారికి ఇటువంటి అవకాశం ఉండదు. ఈ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పెట్టినవారివల్ల ప్రధానంగా దాచేపల్లి, వినుకొండ, బొల్లాపల్లి, అచ్చంపేట, పల్నాడులోని మారు మూల ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులు నష్టపోయారు.

## ఆ పది మండలాల వారే చక్రం తిప్పుతున్నారా?

బదిలీ కౌన్సిలింగ్‌లో ప్రతిసారి గుంటూరు సమీపంలోన పది మండలాల ఉపాధ్యాయులు చక్రం తిప్పుతారనే ఆరోపణలు ఉన్నాయి. వారు ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బందిని మేనేజ్ చేసి తప్పుడు ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వాటిని కౌన్సెలింగ్ చూపి గుంటూరు సమీపంలోని పెదకాకాని, తాడికొండ, తుళ్ళూరు, అమరావతి, వట్టిచెరుకూరు,తాడేపల్లి, మేడికొండూరు, చేబ్రోలు, పత్తిపాడు, గుంటూరు రూరల్ ప్రాంతాల్లోని స్కూల్స్‌కు బదిలీ అయ్యేలా ముందస్తు ప్రణాళిక చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలా ఆ పది మండలాల్లో మొత్తం 1,500 మంది ఉపాధ్యాయులు సిండికేట్‌గా మారి ఇతర ప్రాంతాల నుంచి ఉపాధ్యాయుల్ని ఆయా మండలాలకు రాకుండా అడ్డుకుంటున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కొసమెరుపు ఏమిటంటే ఓ ఉపాధ్యాయ సంఘం నేత తనకు చూపు బాగా లేదని, మరొక ఉపాధ్యాయ సంఘం నాయకురాలు తనకు వినపడటం లేదని సర్టిఫికెట్లు తెచ్చుకుని ప్రిఫరెన్షియల్ కేటగిరిలో బదిలీ అయినట్లు ఆరోపణలు ఉన్నాయి.

## సంఘాల ఆందోళనను పట్టించుకునే వారేరి.....

ఉపాధ్యాయుల బదిలీ కౌన్సిలింగ్‌లో భాగంగా ప్రత్యేక కేటగిరి(ప్రిఫరెన్షియల్ కేటగిరి బదిలీపై ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరావు వ్యక్తం చేశాయి. ప్రిఫరెన్షియల్ కేటగిరిలో చేరడానికి 40శాతం అంగవైకల్యం కలిగి ఉండవచ్చు అని ఇచ్చిన సడలింపు కారణంగా నిజమైన అర్హులు నష్టపోయారని సంఘాల నేతలు ఇప్పటికే ఫిర్యాదు చేశారు. కౌన్సిలింగ్‌కు సిద్ధం అయిన సమయంలో జీవో నెంబర్ 50 విడుదల చేసి ఈ అవకాశం కల్పించారని పేర్కొన్నారు. దీన్ని అదనుగా చేసుకుని కొంతమంది దళారులు సర్టిఫికెట్లు ఇప్పించారని ఆరోపించారు. ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.10వేల నుంచి రూ.15వేలు వసూలుచేశారని పేర్కొన్నారు. ప్రాధాన్యం సర్టిఫికెట్లులో ఉన్న లోపాలను నిగ్గుతేల్చాలని, అనర్హతలు ఉండి నష్టపోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆదివాసీల ఆరోగ్యానికి రక్ష

● గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించడమే లక్ష్యం

● 565 గిరిజన పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను నియామకం ● సాంఘిక, గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, యాప్‌ను విడుదల చేస్తున్న మంత్రి నక్కా ఆనందబాబు, చిత్రంలో ఎమ్మెల్యే మోదుగుల, ఎమ్మెల్సీ రామకృష్ణ

**ఆంధ్రజ్యోతి, గుంటూరు :** రాష్ట్రంలో ఆదివాసీల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సాంఘిక, గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గిరిజన గురుకుల పాఠశాలలో 'ఆదివాసీల ఆరోగ్యం' ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గుంటూరులోని ఏటీ అగ్రహారం 13వలైనులోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన 'స్పర్శ్' మొబైల్ యాప్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరైన వైద్యం, పోషకాహారం, పరిశుభ్రమైన పరిసరాల అందజేయడం ఆదివాసీ ఆరోగ్యం కార్యక్రమం లక్ష్యమన్నారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపి వారిలో తీవ్రమైన వ్యాధులు, జబ్బులు ఉన్న వారికి ఆసుపత్రులలో మెరుగైన సదుపాయాలు అందజేయడం, పౌషకాహార లోపంతో బాధపడే విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం, రోజు మందులు అందజేస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో సుమారు 565 గిరిజన పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను నియమించి వారి ద్వారా విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు, పోషక విలువలతో కూడిన ఆహారం అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

రోజు సంబంధిత హెల్త్ వాలంటరీ పర్యవేక్షించి వారి యొక్క సమాచారాన్ని 'స్పర్శ్' అను మొబైల్ యాప్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేస్తారని మంత్రి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కోన శశిధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేటు పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వం సంక్షేమ గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్యనందించడంతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆదీవాసిలు మౌలిక సదుపాయాలకు దూరంగా పేదరికంలో జీవనం గడుపుతున్నారని, వారిలో చదువు, ఆరోగ్య సూత్రాలపై అవగాహన పెంపొందిచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ మేధస్సు, ఆరోగ్యం రెండూ ఉంటేనే దేశం బాగుపడుతుందన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ కమిషనర్ పద్మజ, గిరిజన గురుకుల పాఠశాలల సెక్రటరి వాసు, డీఎస్పీ సరిత తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

## నేడు వర్సిటీ పాలక మండలి సమావేశం

**ఏఎన్‌యూ:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పాలక మండలి సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు పరిపాలన భవన్‌లో జరుగుతుందని వీసీ ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ తెలిపారు. విద్య, విషయక, పరిశోధన, ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైన అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

### సమావేశంలో చర్చించే అంశాలు

పాలక మండలి సమావేశంలో చర్చించే అంశాలు ఇలా ఉన్నాయి. అందులో ప్రధానంగా గత ఏడాది మే నెలలో ఆంధ్రజ్యోతి ప్రధాన సంచికలో ఏఎన్‌యూపై ప్రచురించిన అవినీతి కథనాలపై విచారణ కమిటీ ఇచ్చిన నివేదికపై పాలక మండలి సభ్యులు చర్చించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన అప్పటి కమిటీ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ చక్రపాణి, తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య విజయలక్ష్మి, ఉన్నత విద్యామండలి డిప్యూటీ డైరెక్టర్ కృష్ణమూర్తిలు నివేదికను వర్సిటీకి అందజేశారు. ఈ నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. నూటా, వికాస వినతి మేరకు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ జీవోలను వర్సిటీలో అమలు చేసేందుకు నిర్ణయం తీసుకోనున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వెలువరించిన జీవో నెంబరు 41 ప్రకారం విశ్వవిద్యాలయంలో 97 అధ్యాపక పోస్టుల భర్తీకి సంబంధిత జీవోను అడాప్ట్ చేయనున్నారు. ఆర్కిటెక్చర్, హిస్టరీ విభాగంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ పి.సుధాకర్, కిరణ్‌కుమార్‌లపై ఇచ్చిన ఆచార్య జయశ్రీ నివేదికను పాలక మండలి ముందు ఉంచనున్నారు. ఇటీవల వర్సిటీలో విధులు నిర్వర్తిస్తూ మరణించిన ఉద్యోగుల స్థానంలో వారి కుటుంబసభ్యులతో కారుణ్య నియామకాలు పాలక మండలి ఆమోదం తెలుపనుంది. వైద్యాధికారి కాంట్రాక్టు ప్రాతిపదికన వేతనాలు చెల్లింపు, వర్సిటీకి అవసరమైన వాహనాల కొనుగోలు, అనుబంధ ఒంగోలు కేంద్రంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సమావేశంలో వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య కేఆర్‌ఎస్ సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్, పాలక మండలి సభ్యులు హాజరుకానున్నారు.

## నేడు సీఆర్డీయే ఈసీ సమావేశం

**ఆంధ్రజ్యోతి, అమరావతి:** ఏపీసీఆర్డీయే ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఈసీ) సమావేశం బుధవారం జరగనుంది. వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయ సముదాయంలో నిర్వహించనున్న ఈ మీటింగ్‌లో రాజధానికి సంబంధించిన వివిధ కీలక ప్రాజెక్టులపై నిర్ణయాలు తీసుకుంటారని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగే సీఆర్డీయేపై సమీక్షా సమావేశం అనంతరం ఈ భేటీ జరగనుంది.

దుర్గగుడి అభివృద్ధికి

## రూ.రెండు కోట్ల విరాళం

ప్రకటించిన అజ్ఞాత భక్తుడు

**ఆంధ్రజ్యోతి, విజయవాడ:** విజయవాడ దుర్గగుడి అభివృద్ధి పనులకు ఒక అజ్ఞాత భక్తుడు రూ.రెండు కోట్ల విరాళాన్ని ప్రకటించినట్లుగా దేవస్థానం వర్గాలు మంగళవారం తెలిపాయి. ఈ భక్తుడు తన పేరుగాని, ఊరుగాని చెప్పలేదంటున్నారు. ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలించి, దేనికి ఎంత వ్యయం అవు తుందన్న దానిపై అంచనా వేసి సుమారు రూ.రెండు కోట్లు తన వంతు విరాళంగా ఇస్తానని ప్రకటించినట్లుగా సమాచారం.

## ఎన్నికలలోపు జగన్ జైలుకే..

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న

**ఆంధ్రజ్యోతి, విజయవాడ:** ఎన్నికలలోపు వైఎస్ జగన్ జైలుకు వెళ్ళడం ఖాయమని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న స్పష్టం చేశారు. విజయవాడలోని ప్రభుత్వ అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్‌కు అధికార దాహం ఎంత ఉందో అర్థమవుతోందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఎవరైనా ప్రజల బాగుకోరి వర్షాలు పడాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటారని, కానీ జగన్ తాను సీఎం కావాలని రెండు సంవత్సరాలపాటు యాగాలు చేయించనుండడం చూస్తే హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ సీఎం కావాలని పగటి కలలు కంటున్నారని, ఆ కల నెరవేరకముందే ఎన్నికల నాటికి ఆయన జైలు ఊచలు లెక్కించనున్నారని తెలిపారు. ఓట్ల కోసం బైబిల్ పట్టుకోవడం, సీఎం కావడం కోసం యాగం చేయడం చూస్తుంటే ఎంతో హాస్యంగా ఉందని తెలిపారు. రోజా కూడా అవగాహన లేకుండా ఇష్టానుసారం మాట్లాడుతున్నారని తెలిపారు. ప్రజలను మభ్యపెట్టడానికి అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. తండ్రి చనిపోతే కన్నీళ్ళు పెటుకోని జగన్, పట్టిసీమ నీళ్ళు వస్తుంటే కంటినీరు పెట్టుకుంటున్నారని తెలిపారు. జగన్‌పై ఉన్న కేసులపై త్వరగా తీర్పు ఇవ్వాలని కోరుతూ, సుప్రీంకోర్టు ముఖ్య న్యాయమూర్తికి త్వరలో లేఖ రాస్తామని తెలిపారు. జగన్‌కు రాజకీయ గురువు కేసీఆర్ అని, ఆయన ఎన్ని సర్వేలు చేయించినా టీడీపీ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రిని తప్పుదోవ పట్టిస్తున్నారు

● ఒకటి అర క్రీడలు, క్రీడాకారులకే ప్రోత్సాహకాలు

● పూజారి శైలజ, నీలంశెట్టి లక్ష్మిని ప్రభుత్వం ఆదుకోవాలి

● గోపీచంద్, ఎల్వీ సుబ్రహ్మణ్యం మాటకే ప్రాధాన్యం

● ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ కేపీ రావు



కేపీ రావు

**ఆంధ్రజ్యోతి, విజయవాడ/లబ్బీపేట స్పోర్ట్స్:** క్రీడా రంగంపై తప్పుడు సమాచారంతో ముఖ్యమంత్రిని తప్పుదోవ పట్టిస్తున్న వారి ఆటలు చెల్లవని, ఇదే కొనసాగితే ప్రత్యక్ష పోరాటానికి కూడా సిద్ధమేనని ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ట్రెజరర్ కేపీ రావు అన్నారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు. రాష్ట్రంలోని పలు క్రీడల్లో ఎంతోమంది క్రీడాకారులు ప్రతిభను చాటుతున్నా.. కేవలం ఒకటీ, అర క్రీడలకు సంబంధించిన వారికి మాత్రమే ప్రోత్సాహకాలు అందిస్తున్నారని, అందుకు పూజారి శైలజ, నీలంశెట్టి లక్ష్మీలే నిదర్శనమని పేర్కొన్నారు. గోపీచంద్ అకాడమీకి రూ. 15 కోట్ల స్థలాన్ని ప్రభుత్వం అందిస్తుందని, వారికి స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రహ్మణ్యం క్షేత్రస్థాయిలో సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. మిగిలిన క్రీడలకు రూ.3 కోట్ల చొప్పునయినా సహకారం అందిస్తే మరిన్ని పతకాలు సాధిస్తారని అభిప్రాయపడ్డారు. గోపీచంద్ కంటే సీనియర్ శిక్షకులు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నారని, వారందరినీ ప్రోత్సాహించాలని కోరారు. కబడ్డీ క్రీడ నేడు ఈ స్థాయిలో ప్రచారం పొందడానికి తానే కారణమన్నారు. అన్ని క్రీడా సంఘాల్లో వయసు మళ్లిన వాళ్లు కూడా స్వచ్ఛందంగా పదవుల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఒలింపిక్ అసోసియేషన్ పేరున కొంతమంది వ్యక్తులు చేసిన మోసాలపై తాను హైకోర్టుకు వెళ్లగా, నకిలీ పాన్ కార్డులను రుజువులుగా చూపించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. దానిపై హైకోర్టు సీరియస్ అవుతూ పది రోజుల్లో పూర్తి నివేదికను అందించాల్సిందిగా ఇన్‌కం ట్యాక్స్ శాఖను ఆదేశించింది. అలాంటి అసోసియేషన్‌కు ఎంపీ గల్లా జయదేవ్ సహకారమందించడం దురదృష్టకరమన్నారు.

### కృష్ణా జిల్లా నూతన ఒలింపిక్ కమిటీ ఎన్నిక

సమావేశంలో భాగంగా జిల్లా ఒలింపిక్ కమిటీ ఎంపిక జరిగింది. కమిటీ సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. అధ్యక్షుడిగా యలవర్తి శ్రీనివాస్, సెక్రటరీగా బి.శివరావు, ట్రెజరర్‌గా బి.సుగుణరావు, ఉపాధ్యక్షుడిగా జె.వెంకటేశ్వర్రావు తదితరులను ఎంపికచేశారు.

## సమస్యలను పరిష్కరించండి

లింగాయపాలెం రైతుల డిమాండ్

**తుళ్లూరు:** రైతుల సమస్యలు పరిష్కారం అయ్యాకే భూసేకరణపై సదస్సులు నిర్వహించాలని లింగాయపాలెం రైతులు కోరారు. మంగళవారం లింగాయపాలెం లాండు పూలింగ్ కార్యాలయంలో భూ సేకరణపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గ్రామ కంఠాలు, భూ విస్తీర్ణ సమస్యలు తేల్చాలన్నారు. లాండ్ పూలింగ్‌కు రెండు సర్వే నెంబర్లలో భూమిని తీసుకొని ఒక సర్వే నెంబర్ భూమికే కౌలు ఇస్తామంటున్నారని చెనుమోలు శ్రీనివాసరావు అనే రైతు వాపోయాడు. రైతుల అభ్యంతరాలను మినిట్‌బుక్‌లో నమోదు చేయాని డీసీ ఉమాదేవిని రైతులు కోరారు. అభ్యంతరాలను నమోదు చేసుకొని తర్వాత మినిట్‌బుక్‌లో నమోదు చేసి ఉన్నతాధికారులకు విన్నవిస్తామని ఆమె రైతులకు చెప్పారు. రైతులు పట్టుపట్టడంతో సమావేశాన్ని వాయిదా వస్తున్నట్లు ప్రకటించారు. రైతు నాయకులు అనుమోలు గాంధీ, చంద్రశేఖర్, వెంగళరెడ్డి, తహసీల్దార్ శివరామమూర్తి పాల్గొన్నారు.

## ఎల్‌వీ ప్రసాద్ ఆస్పత్రికి దుర్గగుడి స్థలం!

**ఆంధ్రజ్యోతి, విజయవాడ:** విజయవాడకు సమీపంలోని తాడిగడపలో ఉన్న ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థాన దత్తత దేవాలయానికి సంబందించిన సుమారు ఐదెకరాల భూమిని లీజుకు ఇచ్చే విషయాన్ని త్వరగా పరిష్కరించాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించినట్లుగా తెలిసింది. క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఓ సమావేశంలో ఈ విషయంపై అధికారులను ఆరా తీశారు. దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి పోరంకిలో సీతా రామచంద్రస్వామి దత్తత ఆలయానికి చెందిన ఐదు ఎకరాల భూమిని 33 ఏళ్లపాటు ఏడాదికి ఒక ఎకరాకు రెండున్నర లక్షల చొప్పున లీజుకు ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నారు. దీనికి సంబంధించిన డాక్యుమెంట్లలో సాంకేతికంగా ఇబ్బంది తలెత్తడంతో చాలా నెలలుగా ఇది పెండింగులో పడింది.

# శిశువులకు తల్లిపాలను మించిన ఆహారం లేదు



బ్రెస్ట్ ఫీడింగ్‌పై బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ సుబ్బారావు

## ● జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు

గుంటూరు (మెడికల్): శిశువులకు తల్లిపాలు అమృతంతో సమానమని, ప్రకృతిలో తల్లిపాలను మించిన పౌష్టికాహారం శిశువులకు లేదని గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల ప్రోత్సాహక వారోత్సవాలు పురస్కరించుకొని కళాశాల సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం బ్రెస్ట్‌ఫీడింగ్‌పై ప్రత్యేక బ్యానర్‌ను ఆయన ఆవిష్కరించారు. శిశువులకు ఆరునెలల వరకు పాల్లి పాలే ఇవ్వాలని, అనంతరం రెండేళ్ల వరకు అనుబంధ ఆహారంతో తల్లిపాలు కొనసాగించాలని డాక్టర్ సుబ్బారావు సూచించారు. ఈ విషయంపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో ఎస్‌పీఎం విభాగాధిపతి డాక్టర్ ఆర్ నాగేశ్వరరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సయ్యద్ అమీనా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎస్‌పీఎం విభాగం తరపున ప్రభుత్వ మహిళా కళాశాలలో తల్లిపాల ప్రోత్సహక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ అమీనా ముఖ్య అతిథిగా హాజరై వివిధ అంశాలను వివరించారు.

# ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

## ఉద్యోగావకాశాలు

➻ **గుంటూరు సిటిలోని** పట్టాభిపురం మెయిన్ రోడ్డు నందు ఉన్న గిఫ్ట్స్ & టాయ్స్ షాపు నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్ & బాయ్స్ కావలెను. సంప్రః 9440262626
AJG-400304

➻ **అద్దెకు వాహనములు** 2 No's కావలెను. వివరాలకు EE APTIDCO, Guntur ఫోన్ : 9701687755, 08-08-2017 లోపల సంప్రదించగలరు.
AJG-387954

➻ **గుంటూరులోని** నిరుద్యోగులకు, ఉద్యోగులకు మా Wellness Solutions నందు 42 మందికి P/T, F/T అవకాశాలు. సంప్రః 9705258014, 8143888150
AJG-387955

➻ **గుంటూరు అరండల్‌పేట** మెయిన్‌రోడ్ 5,6 లైన్ల మధ్య డ్రస్ కోడ్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన హెల్పర్స్ కావలెను. సంప్రః 9848923363
KC-836

➻ **ఆఫీస్‌గర్ల్/ బాయ్** కావలెను. 9th/10th చదివి, 18సంః నిండిన గుంటూరు లోకల్ వారు గుంటూరులో పని చేయుటకు కావలెను. సంప్రః కళ్యాణియాడ్స్, 5/1 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్ : 98489 13116
KC-830

➻ **ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో** పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, లిక్కర్ బాయ్స్, హెల్పర్స్, సప్లయిర్స్ కావలెను. భోజనం + వసతి సదుపాయం కలదు. సంప్రః 70327 84260
AJG-400260

➻ **గుంటూరులోని ప్రముఖ** బ్యూటీ స్పా నందు పని చేయుటకు అనుభవం కలిగిన మసాజ్ ట్రైనర్స్ మరియు మార్కెటింగ్ కంపెనీకి మార్కెట్ రిలేటెడ్, House wifes & retired employees కు అవకాశం కలదు. ఫోన్ : 8019584171
AJG-387952

➻ **గణపవరం, లింగంగుంట్ల** నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్సు కావలెను. ఉచిత వసతి+ సబ్సిడీ భోజనం. విద్యార్హత : 10th - డిగ్రీ, 8 గంటలు డ్యూటీ. జీతం : 6500/-. ఫోన్ : 7396347376
AJG-387947

➻ **Required** Marketing executives for Startup software Company - వెబ్‌సైట్ డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్, మొబైల్ యాప్ డెవలప్‌మెంట్, Cont : Sriranga Sarada Sadom Apartments, 2/3 Brodipet, Guntur. Ph : 7989565851, 0863-2232277. www.appgeek.in, అతి త్వరలో మీ ముందుకు "www.xploor.in" (ఫ్రీ బిజినెస్ లిస్టింగ్)
AJG-387797

➻ **Wanted Executives** for airtel postpaid office. Contact : Delta communications, airtel relationship centre, Naaz Centre, Guntur. Ph : 9959148193, 9849970950
AJG-387945

➻ **Looking for** Domestic Software HR-Recruiters to work US based company for Day timings (9:00 AM to 6:00 PM), Mobile : 7842694383. Email : srinivas@samprasoft.com.
AJG-387932

➻ ప్రముఖ కాల్ సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ / పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG. జీతం: 9000/- (P.M.) సంప్ర. Dial Institutions. సెల్ : 94947 86411
AJB-0007

➻ **పై జాబ్స్ 100%** పొందుటకు (C.A.) ప్రత్యేకమైన కోచింగ్, హాస్టల్, గ్రౌండ్, ఆన్‌లైన్ అప్లికేషన్ చేయు వసతులు కలవు. వ్యవధి చాలా తక్కువ కలదు. వెంటనే సంప్ర: WIN Defence Academy, కడప, సెల్ : 8499868703,9515471598
AJC-397117

➻ **నూతనంగా ప్రారంభిస్తున్న** మా బ్రాంచిలలో ట్రైనీ మేనేజర్స్‌గా పని చేయుటకు 26 సంఃలోపు యువతీ, యువకులకు అవకాశం కలదు. Q : 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమ, నో ఫీజు, ఫ్రీరూమ్. సెల్ : 7674959546
AJC-397115

➻ **SP Sunrise (R)** కంపెనీ ఆఫీసులో తెనాలి, పిడుగురాళ్ళ, వినుగొండ, సత్తెనపల్లి, మాచర్ల మండలాల్లో పర్మినెంట్ జాబ్ చేయటకు 9th- ఇంటర్, ITI, 17-24 సంఃలోపు యువకులు కావలెను నోఫీజు, రూం ఫ్రీ. సంప్ర: 9177109449
AJW-5932

➻ **ప్రైవేట్ బ్యాంకు** నందు పనిచేయుటకు అకౌంట్స్ క్యాషియర్స్, కంఃఆపరేటర్స్, క్లర్క్స్, డేటా ఎంట్రీ సెక్యూరిటీ గార్డ్స్ టెలీకాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీః రూం+మీల్స్ ఫ్రీ. Q:10th-డిగ్రీ Age 18-42 ఫోన్: 9700273952
AJH-11502

## LV 9 న్యూస్ ఛానెల్

➻ **LV9 న్యూస్ ఛానెల్** నందు పనిచేయుటకు ప్రోగ్రామ్ ఎడిటర్, రిపోర్టర్స్, కెమెరామెన్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, లేడీ యాంకర్స్ కావలెను. ఆసక్తి గలవారు సంప్రః వాసవి క్లాత్ మార్కెట్ ఎదురు, మసీదు వెనుక, గుంటూరు. ఫోన్ : 7842042009
AJG-387944

## WANTED

➻ **అన్నపూర్ణ మ్యారేజెస్** గుంటూరు హెడ్ ఆఫీస్ నందు టీమ్ లీడర్‌గా మరియు PRO గా వర్క్ చేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. Q: డిగ్రీ/B.Tech/PG. సంప్రః 9640633359
RK-930

## అమ్మకము

➻ **కొల్లూరులోని 180లోతు** X 90 వెడల్పు గల మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న మోడరన్ రైస్ మిల్ & ఖాళీ స్థలం కలిపి 40 సెంట్లు అమ్మబడును. స్థలం డెవలప్‌మెంట్‌కు మిల్లు విడిగా గాని అమ్మబడును. సంప్రః 8500513758
AJG-387498

## రియల్ ఎస్టేట్

## స్థలం కావలెను

➻ **అమరావతి రాజధానికి** దగ్గరలో 40 అడుగుల రోడ్డు మార్గం కలిగిన 1 ఎకరం నుండి 20 ఎకరాల పొలములు అమ్మదలచిన. డైరెక్ట్ పార్టీ మరియు మీడియేటర్లు. సంప్రః 8367244499
RK-931

## బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్

➻ **ఇల్లు, గోడౌన్స్,** ప్రహరిగోడలు, ఐరన్ షెడ్స్ మెటీరియల్ (లేదా) వర్కర్సు కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టించబడును. మాకినేని ప్రాజెక్ట్, సెల్ : 9963335577
RK-933

## PLOT FOR SALE

➻ **నరసరావుపేట - కోటప్పకొండ** - JNT ఇంజనీరింగ్ కాలేజి - సమీపములో మిన్నికల్లు గ్రామానానుకొని- హౌసింగ్ ప్లాట్లు -3 నెలల్లో రిజిస్ట్రేషన్- 2సంః తరువాత - రెట్టింపు డబ్బు, ప్లాటు వద్దంటే. 9494418351.
NV-65

➻ **చిలకలూరిపేట** - నర్సరావుపేట జాతీయ రహదారిని ఆనుకొని, అమరావతి - అనంతపురం X ప్రెస్ హైవే జంక్షన్, కావూరు వద్ద DTCP అప్రూవల్ ప్లాట్లు స్పాట్ / వాయిదాలలో అమ్మకమునకు కలవు. సంప్రః9441636794.
NAM-265

## ఓంకారేశ్వర్ హౌసింగ్

➻ **ఓంకారేశ్వర్ హౌసింగ్** రాజధాని అమరావతి గుంటూరు సమీపంలో గృహ నిర్మాణానికి అనువుగా అందరికి అందుబాటు ధరల్లో ఫ్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రః 8367033399
RK-929

## స్థలం అమ్మకము

➻ **గుంటూరు సిటిలోని చౌత్రాసెంటర్‌లో,** రామాలయం దగ్గర నూకవారి వీధిలో శ్రీ సత్యసాయి ఐడిల్ స్కూల్ ఎదురు తూర్పు ఫేసింగ్ 220 గజాలు (30X66) అమ్మకానికి కలదు. సంప్రః 9290144299, 8328030353
AJG-387017

## FLAT FOR SALE

➻ **గుంటూరు** గుజ్జనగుండ్ల పాలిటెక్నిక్ కాలేజి ఎదురు 1500Sq. Feets తూర్పు ఫేసింగ్ 3 బెడ్‌రూమ్ అపార్టుమెంట్ అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించండి. ఫోన్ : 9948155989
AJG-387794

## అద్దెకు

➻ **A.T. అగ్రహారం** 7వ లైను చివర నూతనంగా నిర్మించబడిన 3 అంతస్థుల భవనంలో 1వ మరియు 2వ ఫ్లోర్‌లో (2BHK) నార్త్ ఫేసింగ్ అద్దెకు కలదు. ఫోన్ : 9866260557
AJG-387935

## కమర్షియల్

➻ **గుంటూరు అమరావతిరోడ్డు** భారత్‌పేట 1వ లైను మానసక్లీనిక్ ప్రక్క బిల్డింగ్ నందు 1వ ఫ్లోర్ మరియు 2వ ఫ్లోర్ (each 1000sft) కమర్షియల్ పర్పస్‌లకు అద్దెకు ఇవ్వబడును. సంప్రః 8790247403, 9701220603
AJG-387949

## లోన్స్

➻ **DHILLON HIRE** PURCHASE PVT.LTD నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు. బ్యాంక్స్ రిజెక్ట్ చేసిన/ సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. ఫోన్: 9115151517
AJH-384722

## గోల్డ్ ఫైనాన్స్

➻ **బంగారం బ్యాంకులలో,** ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 81421 30517
AJB-385927

➻ **బంగారం బ్యాంకులలో ఇతర** ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సంప్ర. సెల్ : 93999 82777
AJB-392163

## సర్వీసెస్

➻ **రొయ్యలు,చేపలు ఆరోగ్యవంతమైన** పెరుగుదలకు కావలసిన అన్ని పోషక విలువలు కలిగిన "మల్లిఖార్జున గ్రోత్ ప్రమోటర్" కొరకు సంప్ర : డి.పాపారావు సెల్ : 94419 54675 ఇది 33 సం. కృషి ఫలితం.
AJB-392453

## ఎగ్‌డోనర్ కావలెను

➻ **28 సం.లలోపు పిల్లలు కలిగిన స్త్రీలు** IVF ఎగ్‌డోనర్ గా కావలెను. కమ్మ దంపతులు మాత్రమే. 80వేలు వరకు ఇవ్వబడును. సంప్రదించండి. సెల్ : 70937 93174
AJB-385896

## మ్యారేజ్ సర్వీసెస్

➻ **రాధాకృష్ణ మ్యారేజ్ లైన్స్,** 22 సంః అనుభవం వున్న సంస్థ కమ్మవారికి మాత్రమే. రిజిస్ట్రేషన్ ఫీజు లేదు. తెనాలి. నాగళ్ళ రాధాకృష్ణ చౌదరి, సెల్ :9347635086. nagallarkm@gmail.com
AJG-387500

## వధువు కావలెను

➻ **కమ్మ కన్వర్టెడ్,** 27 సంః, Hyd ఫార్మా కంపెనీలో జాబ్, 2 కోట్లు ఆస్థి గల వరునకు కమ్మ కన్వర్టెడ్ వధువు కావలెను. సంప్రః 9701499767, 08644-252310
AJG-387494

## ఎడ్యుకేషన్

➻ **ఆగస్టు 13 నుండి** ఇంటర్ పాస్/ఫెయిల్/పూర్వ విద్య లేకుండా - ఒకే సంః/ 2 1/2 సంఃరాలలో జరిగే B.Sc, B.Com, BA, B.Tech, MBA లను మార్చి 18కి 1 సంఃలో ఇంటర్, 10th లను పాస్ గ్యారంటీతో అత్యధిక ఫైన్‌తో (7-8-17 లోగా పొందుటకై సంప్రః 9346446079
AJG-387796

## స్పోకెన్ ఇంగ్లీష్

➻ **ఛాలెంజ్ !** ఇంగ్లీషు 50 గట్లతో సులభంగా మాట్లాడండి. రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు హాజరుకండి. 50 Boxes of Spoken English 5/1 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్ : 9440539029
RK-932

## సెల్‌ఫోన్ శిక్షణ

➻ **సొంతంగా షాపు పెట్టుకునే విధంగా** సెల్‌ఫోన్ రిపేరు 2, 3 నెలల్లో తెలుగులో నేర్పబడును. సచిన్ సెల్ టెక్నాలజీ, 3/1, బ్రాడీపేట, గుంటూరు. 9849807659.
AJG-387488

## యోగ

➻ **యోగ విద్య** ద్వారా ఉద్యోగ అర్హత సంపాదించుటకు యోగ ఇన్‌స్ట్రక్టర్ కోర్సు (YIC) Vyasa బెంగుళూరు వారి ఆధ్వర్యంలో గుంటూరు నందు సర్టిఫికెట్ కోర్సు కలదు. సంప్రః 9848510752, 9390548025
PAA-1895

## సినిమా ఛాన్స్

➻ **6 చిత్రాలు నిర్మించిన** మా సంస్థ 7వ చిత్రం కొరకు నూతన నటీనటులు, క్యారక్టర్, ఆర్టిస్టులు, హీరో, హీరోయిన్, ఫ్రెండ్స్ కావలెను. ఇంట్రస్ట్ ఉన్నవారే కాల్ చేయండి ఫోన్: 7032399111
AJH-11645

**పాఠకులకు సూచన:**
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

# సోలార్‌తో.. సొమ్ములు



## యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వ ప్రోత్సాహం

## గృహ అవసరాలు పోను మిగులు విద్యుత్ విక్రయించొచ్చు

## యూనిట్ స్థాపనకు అయ్యే ఖర్చులో కేంద్రం 40 శాతం రాయితీ

సౌరశక్తితో సొమ్ములు రాబట్టుకోవచ్చు. ఇంటిపైనే సౌర పలకలు ఏర్పాటు చేసుకుని గృహ అవసరాలు పోను మిగిలిన విద్యుత్‌ను ట్రాన్స్‌కోకు విక్రయించుకునే అవకాశం ఉంది. సోలార్ యూనిట్ స్థాపనను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం 40 శాతం రాయితీ కూడా అందిస్తోంది. ఇలా ఉత్పత్తి అయిన విద్యుత్‌కు యూనిట్‌కు ట్రాన్స్‌కో రూ.3-53 పైసలు చెల్లిస్తుంది.

**చిలకలూరిపేట అర్బన్:** విద్యుత్ అవసరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. బొగ్గు, గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి కష్టతరమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ వనరులపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఇందులో భాగంగానే సౌరశక్తి వినియోగానికి ప్రాధాన్యమిస్తోంది. గృహస్తులు కూడా సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేసి.. తమ అవసరాలు పోనూ మిగులును ట్రాన్స్‌కోకు విక్రయించుకునే వెసులుబాటును కల్పిస్తోంది. అవసరమైన యూనిట్ ఏర్పాటు కూడా 40 శాతం రాయితీ ఇస్తోంది.

### ఇలా ఏర్పాటు చేయవచ్చు....

ఆసక్తి ఉండాలే కానీ... కాస్త విశాలమైన ఆవరణ ఉన్న ప్రతి ఇంటి నుంచి సౌర విద్యుత్‌ని ఉత్పత్తిని చేయవచ్చు. మినిస్ట్రీ ఆఫ్ న్యూ రెన్యుబుల్‌ఎనర్జీ(ఎంఎన్‌ఆర్‌ఈ) ద్వారా కేంద్ర ప్రభుత్వం దీనిని ప్రోత్సహిస్తోంది. యూనిట్ ఏర్పాటు భారీ రాయితీలను సైతం ఇస్తోంది. యూనిట్‌ను నెలకొల్పేందుకు అయ్యే ఖర్చులో 40 శాతాన్ని కేంద్రమే భరిస్తోంది. కిలో వాట్ విద్యుత్ వినియోగం దాటని ప్రతి వినియోగదారు డు ఈ తరహా విద్యుత్ ఉత్పత్తికి అర్హులు. కిలోవాట్ విద్యుత్ ఉత్పత్తి సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చువుతుంది. ముందు గృహస్తుడే పెట్టుబడి పెట్టాలి. తరువాత రాయితీలు వారికి అందుతాయి. ఆసక్తి ఉన్న వారు ముందుగా ట్రాన్స్‌కో ఎడీఈ కార్యాలయాల వద్ద ఉన్న కాల్ సెంటర్‌లలో దరఖాస్తు చేసుకోవాలి. రూ. 1,000 రుసుము చెల్లించి పేర్లు నమోదు చేసుకుంటే సరిపోతుంది. అధికారులు పరిశీలన అనంతరం సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారు.

### విధానం ఇలా....

రూట్ ఆఫ్/నెట్ మీటరింగ్ పద్ధతిలో దరఖాస్తు చేసుకునే వారికి కనీసం 12/20 అడుగుల స్థలం ఇంటిపై ఉండాలి. ఇంటి మీటరు బిల్లు నకలు, సౌరఫలకాలు బిగించాలనుకున్న స్థలం ఫొటో, సెల్ నంబర్, వివరాలను కాల్ సెంటర్‌లో నమోదు చేసుకోవాలి. రూ.1,000 రుసుముతో నమోదు చేయించిన తరువాత సంబంధిత దరఖాస్తులు డీఈ కార్యాలయానికి చేర్చాలి. డీఈ, ఏడీఈ, ఏఈల సంయుక్త విచారణ అనంతరం సాధ్యాసాధ్యాలపై తుది నివేదిక ఇస్తారు. అన్ని విధాల అనుకూలమైతే వినియోగదారులు ప్రైవేటు ఏజన్సీ ద్వారా పూర్తి స్థాయిలో సోలార్ యూనిట్ పెట్టుకోవచ్చు.

### ఎన్నో ఉపయోగాలు

నెట్ మీటరింగ్ పద్ధతి వల్ల ఎవరి ఇంటికి వారే విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవచ్చు. వేసవిలో విద్యుత్ కోతలు, లోఓల్టేజీ సమస్యను అధిగమించవచ్చు. సౌరఫలకాలపై దుమ్ముధూళి లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. ఇతరత్రా మరమ్మత్తులకు గురయితే పరికరాలు ఏర్పాటు చేసిన సంస్థే ఐదేళ్ళ వరకు బాధ్యత వహిస్తోంది. కాగా ఈ విద్యుత్‌ను బ్యాటరీల ద్వారా నిల్వ చేసుకునే అవకాశం ఉండదు. అయ్యే ఉత్పత్తి.. సదరు గృహయజమాని వినియోగించుకోవడం లేదా ట్రాన్స్‌కోకు ఇవ్వడం మాత్రమే జరుగుతుంది.

ఆ నివేదిక అందుకున్న ట్రాన్స్‌కో అధికారులు 40 శాతం రాయితీ కోసం కేంద్ర ఇంధన వనరుల మంత్రిత్వశాఖ వారికి సిఫార్సు చేస్తారు. అక్కడి నుంచి వినియోగదారులకు ప్రణాళికల ప్రకారం రాయితీ అందుతుంది. ఇది నిరంతర ప్రక్రియ.

### ఉత్పత్తి.. వినియోగం... అమ్మకం..

ఇంటిపై సోలార్ యూనిట్ ఏర్పాటు పూర్తయ్యాక సౌరశక్తి ఆధారంగా విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. దానిని వినియోగదారుడు నేరుగా వినియోగించుకోవచ్చు. మిగులును ట్రాన్స్‌కో వారికి బదలాయించవచ్చు. ఇందు కోసం ప్రత్యేకంగా టు అండ్ ప్రో అనే పరికరాన్ని ఏర్పాటు చేస్తారు. ట్రాన్స్‌కో వారికి చేరిన విద్యుత్‌కు సంబంధించి యూనిట్‌కు రూ.3-53 పైసలు చెల్లిస్తోంది. ఈ మొత్తాన్ని ప్రతి ఆరు నెలలకొకసారి సదరు ఉత్పత్తిదారు బ్యాంకు ఖాతాకు జమచేస్తారు. వినియోగదారుడు వాడుకున్న విద్యుత్, చేసిన సౌరవిద్యుత్ ఉత్పత్తి మధ్య తేడాను బట్టి బిల్లు చెల్లింపు విధింపు ఉంటాయి.

### ఇప్పుడిప్పుడే దరఖాస్తులు

**ఏడీఈ ఏడుకొండలు**

చిలకలూరిపేట పరిధిలో ఇప్పటి వరకు పదికిపైగా సౌర యూనిట్లు ఏర్పాటు చేశారు. దరఖాస్తులు ఇప్పుడిప్పుడే వస్తున్నాయి. వాటిని పరిశీలించి వెంటనే అనుమతిస్తాం. సౌరవిద్యుత్ ఉత్పత్తి పెంపే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ తరహా విద్యుత్ ఉత్పత్తిపై మరింత అవగాహన పెరగాల్సి ఉంది. యూనిట్లకు సంబంధించి వినియోగదారుల అవసరాలు పోను మిగులు ఉత్పత్తిని ట్రాన్స్‌కో స్వీకరించి సరిపడా మొత్తం చెల్లిస్తుంది.

# బెట్టింగ్.. టింగ్





- పట్టుపడినా పట్టించుకోని ఖాకీలు
- కేసుల్లో ముందుకు సాగని విచారణ
- తీగ దొరికినా కదలని డొంకపై అనుమానాలు
- కానిస్టేబుల్ నుంచి పై స్థాయి వరకు సంబంధాలు
- నెల్లూరు ఎస్పీ చర్యలతోనైనా ఇక్కడి అధికారులు స్పందించేనా

**గుంటూరు:** ఏదైనా కేసులో పోలీసులకు చిన్న ఆధారం లభిస్తే దాని ఆధారంగా మొత్తం కేసునే తవ్వి తీస్తారు. అటువంటిది క్రికెట్ బెట్టింగ్స్ కేసుల్లో తీగ దొరికినా పోలీసులు ఎందుకు డొంక కదిలించలేకపోతున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది. పట్టుపడిన క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులను స్టేషన్‌కు తీసుకువచ్చినంత సమయం కూడా స్టేషన్‌లో ఉంచకుండా స్టేషన్ బెయిల్ ఇచ్చి గౌరవంగా సాగనంపుతున్నారంటే బుకీలు పోలీసులను ఏ స్థాయిలో ప్రసన్నం చేసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. వారికి దొరికే ఫోన్లు, అందులో లభ్యమయ్యే నెంబర్ల ఆధారంగా తీగ లాగితే బెట్టింగ్స్‌కు సంబంధించిన గుట్టు రట్టవుతుంది. కానీ పోలీసులు ఆ దిశగా విచారణ సాగించకపోవడం వల్లే బెట్టింగ్‌లు యథేచ్ఛగా సాగుతున్నాయనేది నగ్నసత్యం. అదేమంటే ఆయా కేసుల్లో విదేశాల్లో ఉన్న బెట్టింగ్ మాఫియాతో లింకులు ఉంటాయని ఆ స్థాయిలో విచారణ ఎలా సాధ్యమంటూ తప్పించుకోవడం పోలీసులకు పరిపాటిగా మారింది.

### ముడుపులే ముడుపులు

గతంలో గుంటూరు విద్యానగర్‌లోని ఓ ఇంట్లో క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్టు చేసిన సమయంలో పెద్ద మొత్తంలో పోలీసులు నగదు సీజ్ చేసినప్పటికీ కొంత మొత్తమే అధికారికంగా చూపినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ సమయంలో పట్టుపడిన వారు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు అధికార పార్టీకి చెందిన పలువురు బుకీలను కేసులో నిందితులుగా చేర్చారు. అంతేకాక త్వరలోనే అరెస్టు చేస్తామంటూ ప్రకటించారు. అయితే ఆ తరువాత ఈ వ్యవహారం ఏమైందనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంలో పోలీసులకు పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టినట్లు ప్రచారం జరుగుతుంది. జిల్లాలో క్రికెట్ బుకీల నుంచి పలువురు పోలీసులకు స్వయంగా నెలవారీ మామూళ్ళు అందుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో క్రికెట్ బెట్టింగులకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ జరిపితే కాని స్టేబుల్ స్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు ఉన్న సంబంధాలు వెలుగు చూసే అవకాశం ఉంది. ప్రధాన బుకీలు ఎక్కడికక్కడ స్థానిక



పోలీసులను ప్రసన్నం చేసుకుంటున్నారు. తద్వారా జిల్లా వ్యాప్తంగా యదేశ్చగా క్రికెట్ బెట్టింగ్స్ సాగిపోతున్నాయి.

### కబడ్డీని వదలడంలేదు..

బెట్టింగ్స్‌కు కాదేది అనర్హం... అన్నట్లుగా సాగుతోంది బెట్టింగ్ రాయుళ్ళ వ్యవహారం. కేవలం క్రికెట్ మ్యాచ్‌లకే పరిమితం అనుకున్న బెట్టింగ్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటముల నుంచి అమెరికా అధ్యక్ష ఎన్నికల వరకు సాగింది. తాజాగా జరుగుతున్న కబడ్డీ మ్యాచ్‌లను సైతం బెట్టింగ్ రాయుళ్ళు వదలడం లేదు. త్వరలో జరుగనున్న నంద్యాల ఉప ఎన్నిక పై ఇప్పటి నుంచే గెలుపోటములపై పందేలు ప్రారంభించారు.

### రోడ్డున పడుతున్న కుటుంబాలు

బెట్టింగ్ కారణంగా జిల్లాలో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనేక మంది విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకున్నారు. చివరకు క్రికెట్ బెట్టింగ్స్ కోసం చైన్‌స్నాచింగ్స్, దొంగతనాలు తదితర నేరాలకు పాల్పడ్డారు. నేటికీ ఏ రోజుకారోజు ఎంతో మంది విద్యార్థులు గాడి తప్పుతున్నారు. జిల్లా వ్యాప్తంగా వందలాది మంది బుకీలు, వేలాది మంది ఫంటర్‌లు నిత్యం బెట్టింగ్ పర్వం సాగిస్తునారు. ఏ చిన్న అవకాశాన్ని వదలకుండా పందేలు కాస్తూ వ్యసనపరుల జీవితలను చిన్నాభిన్నం చేస్తున్నారు. పలువురు భార్యల పుస్తెలు, ఆస్తులు తనఖా పెట్టి బెట్టింగ్‌లకు పాల్పడుతూ కుటుంబాలను రోడ్డుకు ఈడుస్తున్నారు. గతంలో పట్టణాలకే పరిమితమైన బెట్టింగ్స్ పర్వం నేడు గ్రామ స్థాయికి చేరడం గమనార్హం. కిళ్లీ బంకులు, టీస్టాల్స్, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ఆటో స్టాండ్‌లు సైతం ఫంటర్స్‌కు స్థావరాలుగా మారాయి. ఎంతో మంది బెట్టింగ్ రాయుళ్ళు యథేచ్ఛగా కోట్లు పోగేసుకుని సంఘంలో పెద్ద మనుషల్లా చెలామణి అవుతున్నారు. మరికొందరు వైట్ కాలర్లు, అలాగే రాజకీయ నాయకులు ఖద్దర్ వేసి సమాజ సేవకుల్లా కనిపిస్తూ జిల్లాలో ఎంతోమంది ఉసురు పోసుకుంటున్నారు.

### చేతనైతే చైన్‌స్నాచింగ్స్... లేకపోతే ఆత్మహత్యలు

క్రికెట్ బెట్టింగ్స్ కారణంగా జిల్లా వ్యాప్తంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, యువకులు బెట్టింగ్స్‌కు దాసోహం అవుతున్నారు. అందిన కాడికి అప్పులు తేవడం, ఇంట్లో చేతికి వచ్చిన వస్తువు తాకట్టుపెట్టడం చేస్తున్నారు. అవన్ని అయిపోయిన తరువాత చివరగా బెట్టింగుల కోసం చైన్‌స్నాచింగ్స్, దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉంటే పెద్ద మొత్తంలో అప్పులు చేసి బెటింగ్స్ ఆడిన వారు అవి తీర్చలేక రాత్రికి రాత్రే ఇల్లు వదిలి పారిపోతున్నారు. మరికొందరైతే గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్స్ కారణంగా ఇప్పటి వరకు ఆత్మహత్యలకు పాల్పడిన వారి సంఖ్య వందకు పైగానే ఉంటుందని అంచనా. ఎక్కడైన కుటుంబ సభ్యులు ఆరోపణలు చేసినా పోలీసులు వాటిని కొట్టి పారేస్తున్నారు.

### నాడు జిల్లాలో... నేడు నెల్లూరులో...

ఒక వైపు బెట్టింగుల పర్వం జోరుగా సాగుతుండగా మరో వైపు నెల్లూరు జిల్లాలో క్రికెట్ బెట్టింగులపై అక్కడ ఎస్పీ రామకృష్ణ ప్రారంభించిన చర్యలు బెట్టింగ్ రాయుళ్లలో వణుకు పుట్టిస్తున్నాయి. బెట్టింగుల్లో ఆరితేరిన నెల్లూరుకు చెందిన అంతర్జాతీయ బుకీని ఎస్పీ రామకృష్ణ అదుపులోకి తీసుకుని విచారించడంతో సీఐ, డీఎస్పీ నుంచి గతంలో పని చేసిన ఓ పోలీస్ అధికారి సహ టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ నేతల పేర్లు బయటకు వచ్చినట్లు తెలిసింది. గతంలో రామకృష్ణ గుంటూరు రూరల్ ఎస్పీగా పని చేశారు. ఆ సమయంలో క్రికెట్ బెట్టింగ్స్, ఇసుకమాఫియాపైఉక్కుపాదం మోపారు. ఆయన చేపట్టిన ఆపరేషన్‌కు అప్పట్లో బుకీలు రాష్ట్రం వదిలి పరారీ అయ్యారు. ఆ సమయంలో బెట్టింగ్స్ నిర్వహించడానికే బుకీలు వణికిపోయారు. ఈ క్రమంలో ఆయన అర్ధాంతరంగా బదిలీ అయ్యారు. ఆయన బదిలీతో జిల్లాలో క్రికెట్ బెట్టింగ్స్ వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ప్రస్తుతం జిల్లాలో బెట్టింగ్స్ జోరుగా సాగుతున్నాయి. ఇందులో అన్ని పార్టీల నాయకులు పాత్ర పోషిస్తున్నప్పటికీ అధికార పార్టీ నాయకుల హవానే ఎక్కువగా ఉంది. ప్రస్తుతం నెల్లూరులో క్రికెట్ బెట్టింగ్స్‌లో ముడుపులు అందుకున్న ఇరువురు డిఎస్పీలపై వేటు పడింది. మరో ముగ్గురు సీఐలపై కూడా వేటు వేయనున్నట్లు తెలుస్తుంది. ఈ వ్యవహారం జిల్లాలోని పోలీసు, రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. ప్రధాన బుకీలను, వారికి పైస్థాయిలో సంబంధం ఉన్న వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తే జిల్లాలో గొలుసుకట్టు బెట్టింగ్ రాయుళ్లను కట్టడి చేయడంతో పాటు అనేక మంది పోలీసు అధికారులు, రాజకీయ నాయకుల గుట్టుకూడా రట్టు కానుంది. ఈ నేపథ్యంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు జిల్లాలో క్రికెట్ బెట్టింగ్స్‌పై నెల్లూరు ఎస్పీ తరహాలో ఉక్కుపాదం మోపాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.

# మాతృత్వం.. మధురం

మాతృత్వం అనేది మహిళల జీవితంలో ఎంతో మాధురమైన వరంలాంటిది. అమ్మను కాబోతున్నామన్న ఊహలు మనసు చుట్టూ అల్లుకుంటుంటే కొన్ని శారీరక ఇబ్బందులు కూడా మానసిక ఒత్తిడికి గురి చేస్తాయి. ఈ సమయంలోనే శరీరంలో వచ్చిన మార్పులపై అవగాహన ఉంటే ప్రసవంలో వచ్చే ఇబ్బందులను అధిగమించవచ్చని వైద్యులు చెబుతున్నారు. అందుకోసం కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సుఖ ప్రసవానికి సిద్ధమైపోవచ్చంటున్నారు. గర్భాధారణ నుంచి ప్రసవం వరకు ఎలాంటి సమస్యలు ఉంటాయి, వాటిని ఎలా అధిగమించాలో తెలిపేందుకు ఆంధ్రజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం.

**సత్తెనపల్లి:** గర్భాధారణ ప్రకృతి సిద్ధంగా జరిగే శారీరక ప్రక్రియ. ఈ సమయంలో గర్భంలో శిశువు పెరిగే కొద్ది శరీరంలో అనేక మార్పులు వస్తాయి. కొన్ని సార్లు ఇవి ప్రమాదకరం కావచ్చు. కొన్ని సార్లు అనుకోని ఉపద్రవాలు వచ్చి ప్రాణపాయస్థితి ఎదురుకావచ్చు. అప్రమత్తత, అవగాహన ఉంటే ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. హైరిస్క్ ప్రెగ్నెన్సీలో ప్రమాదకరమైన కారణాలను ముందే గుర్తించి వాటి నివారణ కోసం వైద్యుల సలహాలు పాటిస్తే నూటికి 99 శాతం తల్లి బిడ్డా ఇద్దరూ సురక్షితంగా ఉంటారు. గర్భాధారణ నుంచి ప్రసవానికి గడువు 9 నెలలు, 40 వారాలు దానిని మూడు త్రైమాసికాలుగా విభజించారు.

### గర్భిణీకి వైద్య పరీక్షల వ్యవధి

20 వారాల వరకు ప్రతి నెలకు ఒకసారి 28 నుంచి 35 వారాల వరకు ప్రతి 15 రోజులకు ఒకసారి, 30 నుంచి 40 వారాల వరకు ప్రతివారం పరీక్ష చేయించాలి. ఈ పరీక్షలో బీపీ పరీక్ష, బరువు పెరుగుదల, కాళ్ళకు నీరు, పిండం ఎదుగుదల వంటివి పరిశీలిస్తారు. చివరి వారాల్లో మందులు వాడితే బిడ్డ సైజు బాగా పెరిగి కాన్పు కష్టతరం అనే అపోహతో స్త్రీలు చివరి వారాల్లో నిర్లక్ష్యం చేస్తే సమస్యలు పెరుగుతాయి.

### హైరిస్క్‌ప్రెగ్నెన్సీ ఎప్పుడు

గర్భిణీ మామూలుగా కాకుండా ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రమాద సూచికలు కనబడగానే వాటిని పరిష్కరించటం వంటి అవసరాలు ఉన్న కేసులను హైరిస్క్ అంటారు. మధుమేహం, అధిక రక్తపోటు, క్యాన్సర్, లివర్, మూత్రపిండాల వ్యాధి, మూర్చరోగం ఉన్న గర్భిణీలు ఎంతో జాగ్రత్తలు తీసుకోవాలి. గర్భిణీ వయస్సు 15 సంవత్సరాల కన్నా తక్కువ, 35 సంవత్సరాల కన్నా ఎక్కువ ఉంటే వైద్యుల సూచనలు, సలహాలు పాటించాలి. బిడ్డ చుట్టూ ఉమ్మనీరు ఎక్కువగా ఉన్నా, తక్కువగా ఉన్నా కామెర్లు, హెపటైటిస్-బీ, హెచ్‌ఐవీ, చికెన్ ఫాగ్స్, జ్వరం వంటి లక్షణాలు గుర్తిస్తే వైద్యులు ఎక్కువసార్లు పరీక్ష చేసి అల్ట్రాసౌండ్ పరీక్ష ద్వారా బిడ్డ పెరుగుదలను గమనిస్తారు.



### బరువు పెరుగుదల

గర్భిణీ 10 నుంచి 12 కిలోల బరువు పెరగాల్సి ఉంటుంది. మొదటి త్రైమాసికంలో ఏమి ఉండదు, రెండు, మూడు త్రైమాసికాల్లో 5, 6 కిలోల బరువు పెరుగుదల ఉంటుంది.

### విశ్రాంతి, శారీరక శ్రమ అవసరం

గర్భిణీలకు విశ్రాంతి, నిద్ర సరిపడే విధంగా ఉండాలి. నిద్ర రోజుకు రాత్రిపూట 8 గంటలు, పగటిపూట రెండు గంటలు అవసరం. వ్యాయామం కూడా చేయవచ్చు. పూర్తిగా విశ్రాంతి తీసుకోవటంతో నెలలు నిండిన తర్వాత నొప్పులు రాకపోవటం, వచ్చిన సుఖప్రసవం కాకపోవటం వంటి సమస్యలు ఉంటాయి. అందువల్ల అంతకుముందులాగే దైనందిన కార్యక్రమాలు కొనసాగించటం శ్రేయస్కరం.

### పరిశుభ్రత ప్రదానం

కలుషిత వాతావరణానికి దూరంగా ఉండాలి. స్వచ్ఛమైన గాలి, నీరు తీసుకోవాలి. దుమ్ము, ధూళి ఉండే పరిసరాల్లో ఉండకూడదు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ ఎంతో ముఖ్యమైనది.


### ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేయించుకోవాలి

గర్భవతి అని తెలిసిన తర్వాత వెంటనే ఆరోగ్య కేంద్రంలో పేరు నమోదు చేయించుకోవాలి. హిమోగ్లోబిన్ టెస్ట్, హెచ్‌ఐవీ టెస్ట్, బీపీ, షుగర్ టెస్ట్‌లు చేయించుకోవాలి. ఇందులో ముఖ్యంగా గర్భవతి అని తెలిసిన తర్వాత మూడో వారం నుంచి గుడ్లు, పాలు, ఆకుకూరలు, బెల్లం, శెనగ ఉండలు ఎక్కువగా తినాలి. ఇవి తినడం వల్ల ఐరన్ ఎక్కువగా పెరుగుతుంది. బిడ్డ, తల్లి ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం.

జాగ్రత్తలు తీసుకుంటే సుఖ ప్రసవం

శరీరంలో వచ్చే మార్పులపై అవగాహన అవసరం

హైరిస్క్‌ప్రెగ్నెన్సీలో ప్రమాదకర కారణాలను ముందే గుర్తించాలి



## సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



# వావ్.. చార్లెస్ వంతెన



స్విట్జర్లాండ్‌లోని ఆల్ప్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.

ఆల్ప్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్'. గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతెన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరితలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.


ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్-ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.


ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

## రంగులు వేయండి



## బొమ్మ గీయండి



## టంగ్ ట్విస్టర్స్

1. I would if I could, and if I couldn't, how could I?You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association

## ఒకే అక్షరం

| | | |
|---|---|---|
| 1. TOTAL | మొ | |
| 2. BUD | మొ | |
| 3. PLANT | మొ | |

## నవ్వుల్ నవ్వుల్

**రాహుల్ :** కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?
**రోహిత్ :** దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.

## చుక్కలు కలపండి



## దారి కనుక్కోండి



## చెప్పగలరా?


జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

## ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

## మీకుతెలుసా?



మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.

## జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ...........
2. సందనపా ▸ ...........
3. పిగూడుట్ట ▸ ...........

- పత్తిపాక అంకిత, కోరుట్ల

## జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ...........
2. IDWE ▸ ...........
3. DMBU ▸ ...........

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

## జవాబులు

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క
చెప్పగలరా? : జాబిలి
జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు
జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB

# ‘ద లైఫ్ డివైన్’ గ్రంథ రచయిత ఎవరు?

## హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం

2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్

3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్‌పీస్ ఉద్యమం

4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్

5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ

6. ‘న్యూ ఇండియా’ పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్

7. ‘ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ

8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్‌దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్

9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899

10. బెనారస్‌లో ‘కేంద్రీయ హిందూ కళాశాల’ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

11. ‘భగవద్గీత’ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్

12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్

13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్

14. ‘ద లైఫ్ డివైన్’ అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్

15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్

16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ

17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా

18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా


కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

19. ‘న్యూ ఇండియా’ డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916

20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్

21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914

22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి

23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాభాయి దేశ్‌ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్

**పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ**


బాలగంగాధర్ తిలక్


అనిబిసెంట్

24. ‘బాయ్ స్కౌట్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్

25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా

26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో ‘థియోసాఫికల్ కళాశాల’ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి

28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్

29. బ్రిటిష్ సారథ్యం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్

30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరాం మోహన్‌జీ డి) పైవారందరూ

31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్

32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్డ్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా

33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి

34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్

35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి

36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ

37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా

38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందర్
సి) అరుండేల్ డి) వాడియా

39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్‌సర్ డి) లాహోర్

40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918

41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ

42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు

43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42

44. భారతదేశ వైశ్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్

45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917

46. ‘వందేమాతరం’ అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్

47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్

48. ‘సావిత్రి’ అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్

49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) బి | 8) ఎ | 15) డి | 24) బి | 33) డి | 42) సి |
| 2) ఎ | 9) బి | 16) ఎ | 25) ఎ | 34) ఎ | 43) ఎ |
| 3) సి | 10) సి | 17) బి | 26) సి | 35) డి | 44) బి |
| 4) బి | 11) డి | 18) సి | 27) డి | 36) డి | 45) సి |
| 5) ఎ | 12) బి | 19) డి | 28) ఎ | 37) సి | 46) బి |
| 6) డి | 13) ఎ | 20) బి | 29) బి | 38) బి | 47) సి |
| 7) సి | 14) ఎ | 21) సి | 30) డి | 39) ఎ | 48) డి |
| | | 22) ఎ | 31) సి | 40) బి | 49) బి |
| | | 23) డి | 32) బి | 41) డి | |

## JOBS ఉద్యోగాలు

### నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 173
**పోస్టులు - ఖాళీలు:** అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
**అర్హత:** పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
**వయసు:** 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
**ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 25, 2017
**వెబ్‌సైట్:** www.niti.gov.in

### సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 58
**కాంట్రాక్ట్ వ్యవధి:** ఏడాది
**అర్హత:** ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
**ఎంపిక:** రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
**దరఖాస్తు ఫీజు:** రూ.500 (ఒబిసిలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 10, 2017
**చిరునామా:** The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
**వెబ్‌సైట్:** www.vmmc.sjh.nic.in/

### ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
**లా గ్రాడ్యుయేట్స్**
**ఖాళీలు:** 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
**అర్హత:** 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
**వయసు:** 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 23, 2017
**ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)**
**ఖాళీలు:** 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
**అర్హత:** ఎన్‌సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలకైతే ఎన్‌సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
**వయసు:** 19 నుంచి 25 ఏళ్లు
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 23, 2017
**కంబైన్డ్ రిక్రూట్‌మెంట్** **ఖాళీలు:** 142
**ట్రేడ్స్ వారీ ఖాళీలు:** మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్(మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
**అర్హత:** పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
**వయసు:** పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
**ఎంపిక:** ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 16, 2017
**చిరునామా:** Commandant 21 Field Ammunition Depot - 909721
**వెబ్‌సైట్:** https://joinindianarmy.nic.in

# ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

## పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..
1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

## Competitive Exams Special

### మోడల్ - 1

**1. చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక**
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: సి
**వివరణ:** నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

**2. విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్**
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: సి
**వివరణ:** విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

**3. పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----**
ఎ) కెరోటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: సి
**వివరణ:** పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

**4. థర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : -------**
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : ఎ
**వివరణ:** ఉష్ణోగ్రతను కొలిచే సాధనం థర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

**5. రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: -------**
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: సి
**వివరణ:** రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

**6. పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------**
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్‌టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: బి
**వివరణ:** పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

**7. రైతు : నాగలి :: సైనికుడు: ---------**
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: ఎ
**వివరణ:** నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

**8. పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---**
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: డి
**వివరణ:** పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

**9. బలం: వాట్ :: విద్యుత్ : --------**
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: సి
**వివరణ:** బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

**10. ముఖేష్: హాకీ :: చెస్ : -------**
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: బి
**వివరణ:** ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

**11. కొలంబో : శ్రీలంక :: ------ : ఆఫ్ఘనిస్థాన్**
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: బి
**వివరణ:** శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

**12. హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----**
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: ఎ
**వివరణ:** హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

**13. భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------**
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: సి
**వివరణ:** తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

**14. న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : --------**
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: ఎ
**వివరణ:** న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

**15. చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:-------**
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: బి
**వివరణ:** చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

**16. ఇండియా : రూపాయి :: జపాన్ : -------**
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యన్ డి) దీనార్
సమాధానం: సి
**వివరణ:** ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యన్

**17. గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------**
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: డి
**వివరణ:** గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

**18. ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: --------**
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: బి
**వివరణ:** ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

**19. స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------**
ఎ) గధాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: బి
**వివరణ:** స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్. దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

**20. మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------**
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: ఎ
**వివరణ:** మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

**21. పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------**
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: ఎ
**వివరణ:** పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

**22. కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------**
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

**23. హాంకాంగ్: చైనా:: వాటికన్: --------**
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్‌లాండ్ డి) రోమ్
సమాధానం: డి
**వివరణ:** చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

**24. ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------**
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: ఎ
**వివరణ:** ఇన్సులిన్ అనేది హార్మోన్. అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

**25. వినడం: చెముడు:: మాట్లాడడం: --------**
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: బి
**వివరణ:** వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

**26. భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------**
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: డి
**వివరణ:** భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

**27. హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------**
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: ఎ
**వివరణ:** మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

**28. తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----**
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: బి
**వివరణ:** తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

**29. సత్యజిత్ రే: సినిమా:: పికాసో: ------**
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: సి
**వివరణ:** సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

**30. రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----**
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: డి
**వివరణ:** మెను అనేది ఐటెమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

**31. ఓనం: కేరళ:: బిహు: ------**
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అసోం డి) ఒడిశా
సమాధానం: సి
**వివరణ:** కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అసోం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

**32. ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------**
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: ఎ
**వివరణ:** అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

**33. శిల్పం: రూపం:: పాట ------**
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: బి
**వివరణ:** శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

## అడ్మిషన్స్

### ఐఎన్ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్ఏ) సంస్థల్లో పిహెచ్‌డి చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
**విభాగాలు:** ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
**అర్హత:** ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బిఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
**ఎంపిక:** ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
**పరీక్ష కేంద్రం:** ఐయుసిఏఏ, పుణె
**ఇంటర్వ్యూ:** డిసెంబరు 7, 8
**వేదిక:** ఎన్‌సిఆర్ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
**దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 15, 2017
**వెబ్‌సైట్:** http://inat.ncra.tifr.res.in/inat

### పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
**కోర్సు వ్యవధి:** ఏడాది
**అర్హత:** డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
**ఎంపిక:** ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
**ఎంట్రెన్స్ ఎగ్జామ్:** ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
**వెబ్‌సైట్:** www.gppuneamc.org

### ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
**ఎగ్జామినేషన్ తేదీ:** సెప్టెంబరు 8
**పరీక్ష కేంద్రం:** ఢిల్లీ/ ఎన్‌సిఆర్
**ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం:** ఆగస్టు 3, 2017
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 17, 2017
**వెబ్‌సైట్:** www.aiimsexams.org

### డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్(డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
**అర్హత:** డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 7, 2017
**వెబ్‌సైట్:** www.dsc.edu.in/

### డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
**అర్హత:** హయ్యర్ సెకండరీ
**క్యాంపస్‌లు:** తిరునల్వేలి. చెన్నై, మధురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
**అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ:** ఆగస్టు 30, 2017
**హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31, 2017
**చిరునామా:** The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
**వెబ్‌సైట్:** www.tnhealth.org

# ఎండుతున్న పత్తి పంట

● దయచూపని వరుణుడు
● ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు


జూలకల్లు సమీపంలో గిడసబారుతున్న పత్తి పంట

**పిడుగురాళ్ల టౌన్:** ఖరీఫ్ సీజన్ ఆరంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ పిడుగురాళ్ల వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో అధిక శాతం మంది రైతులు మెట్ట భూములకు తోడు, మాగాణి నేలల్లోనూ పత్తి పంట అధికంగా సాగు చేశారు. జూన్‌లో తొలకరి వర్షాల పులకరింపుతో రైతులు పత్తి, కంది పంటలను సాగుచేశారు. జూన్ నెల వరకు అరకొరగా, ఓ మోస్తారుగా అప్పుడప్పుడు వర్షాలు పడ్డాయి. జూలైలో ఒక్క రోజు కూడా చినుకు వర్షం కూడా పడకపోవటంతో రైతులు సాగుచేసిన పత్తి పంట గిడసబారిపోతుంది. వరుణుడు కరుణించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పిడుగురాళ్ల మండలంలో 6,053 హెక్టార్లు, మాచవరంలో 7,285, దాచేపల్లి 4,560, కారంపూడి 2,475, నెకరికల్లు మండలంలో 1,162 హెక్టార్లలో రైతులు పత్తి పంటను సాగుచేశారు.

### ఎదగని పైర్లు

పిడుగురాళ్ల ప్రాంతంలో జూన్ మొదటివారంలో కురిసిన తొలకరి జల్లులకు రైతులు వేసిన పత్తి విత్తనాలు మొలకలెత్తాయి. ఆ తరువాత కొన్నాళ్ల వరకు బాగానే పత్తి ఎదుగుదల ఆరంభించింది. జూలై నెల మొత్తం చినుకు రాలక పోగా పగటి పూట ఉష్ణోగ్రత 32 డిగ్రీలకు చేరుకుంది. జూలకల్లు, గుత్తికొండ, పందిటివారిపాలెం, కోనంకి గ్రామాల్లో రైతులు సాగు చేసిన పత్తి పంట ఎదుగుదల లేక గిడసబారిపోతుంది. బోర్లు, బావుల సౌకర్యం ఉన్న రైతులు మాత్రమే కొద్దికొద్దిగా పత్తి పంటకు నీళ్లపెడుతూ పంటలను కాపాడుకుంటున్నారు. మిగిలిన రైతులు వరుణుడి దయకోసం ఎదురుచూడక తప్పటం లేదు.

**కన్నీళ్లొస్తున్నాయి...**

నాలుగు ఎకరాల్లో పత్తి సాగు చేశా. వర్షాలు లేక పైర్లు ఎండిపోతున్నాయి. జూలై నెలలో చినుకు రాలలేదు. ఇప్పటికే ఎకరాకు రూ.10 వేలకు పైగా ఖర్చుచేశా. బోరు సౌకర్యం లేకపోవటంతో పక్క రైతు పొలంలో నుంచి నీళ్ల పెట్టుకొని పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నా. ఈ నెలలోనైనా వర్షాలు పడకపోతే నష్టపోతాం.

**- షేక్ మాబూవలి, రైతు**

# ఆర్టీసీకి తగ్గుతున్న నష్టాలు

● ఏడాదిలో రూ.5 కోట్లపైగా తగ్గుదల
● ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి


ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి

**సత్తెనపల్లి:** గుంటూరు ఆర్టీసీ రీజియన్ పరిధిలో 2016 జూలై కంటే, 2017 జూలై నాటికి నష్టాలు తగ్గాయని ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి పేర్కొన్నారు. స్థానిక బస్టాండ్‌లో మంగళవారం డిపో అభివృద్ధిపై చేపట్టాల్సిన అంశాలపై ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రీజియన్ పరిధిలో 2015-16లో జూలై నాటికి రూ.9 కోట్ల 46 లక్షల 84వేల వరకు నష్టాలు ఉండగా 2016-17 జూలై నాటికి 4 కోట్ల 6లక్షల 67 వేల రూపాయలు మాత్రమే నష్టాలు ఉన్నాయన్నారు. సత్తెనపల్లి డిపో 49 లక్షల 29 వేల రూపాయల నష్టాల్లో ఉందని ఆయన చెప్పారు. ఆర్టీసీ బస్‌పాస్‌లు తీసుకుంటున్న విద్యార్థుల తల్లి దండ్రులు తప్పనిసరిగా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని ఆర్ఎం కోరారు. వనిత, క్యాట్ కార్డులను వినియోగించుకోవాలని సూచించారు. ఆర్టీసీ మార్కెటింగ్ పథకాలకు సంబంధించి జిల్లాలో 49వేల మేర వివిధ కార్డుల విక్రయాలు జరిగాయన్నారు.

### డిపో అభివృద్ధికి కృషిచేయాలి

డిపో అభివృద్ధికి కార్మికులు కృషిచేయాలని ఆర్ఎం శ్రీహరి అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో డీఎం, వివిధ కార్మిక సంఘాల నాయకులు, అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆర్ఎం మాట్లాడారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాలను నిర్దేశించుకొని డిపోను లాభాలబాట పట్టించేందుకు కృషిచేయాలని కోరారు. సమయపాలన ప్రకారం బస్సులు నడపాలని సూచించారు. ఆర్టీసీ మార్కెటింగ్ పథకాలను విజయవంతం అమలు చేసినందుకు కార్మికులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కార్మికులు పలు సమస్యలను ఆర్ఎం దృష్టికి తీసుకురాగా.. వాటి పరిష్కారానికి కృషిచేస్తానని హామీఇచ్చారు. ఆర్ఎంతో పాటు డిప్యూటీ సీటీఎం వెంకటేశ్వరరావు, డిపోమేనేజర్ మంత్రూనాయక్, యూనియన్ నాయకులు శ్రీరాములు, రమణారెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై ఆరా

● లింగారావుపాలేన్ని సందర్శించిన పంచాయతీరాజ్ జేసీ


జడ్పీహెచ్ స్కూల్ భవనాలను పరిశీలిస్తున్న జాయింట్ కమిషనర్ వరప్రసాదరావు

లింగారావుపాలెం(యడ్లపాడు) : మండలంలోని లింగారావుపాలెం గ్రామాన్ని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ వరప్రసాదరావు మంగళవారం సందర్శించారు. గ్రామంలో ఇప్పటివరకు జరిగిన పలు అభివృద్ధి పనుల గురించి స్థానిక గ్రామస్తులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీసీరోడ్లు, డ్రెయిన్లు, పంచాయతీ కార్యాలయం, శ్మశానవాటికలను ఆయన పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డిజిటల్ క్లాస్‌రూంను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ మాట్లాడుతూ మోడల్ గ్రామంగా లింగారావుపాలేన్ని తీర్చిదిద్దేందుకు గల అవకాశాలను, చేపట్టాల్సిన పనులను పరిశీలించడం జరిగిందన్నారు. ఆయన వెంట ఎంపీడీవో సీహెచ్ సువార్త, స్థానిక టీడీపీ నాయకులు ఆలోకం సత్యన్నారాయణ, వీరనారాయణ, కట్టా కోటేశ్వరరావు, నంబూరి కృష్ణారావు, ఎంపీటీసీ నంబూరి రాజేశ్వరి, సర్పంచ్ ఆలోకం మల్లేశ్వరి, ఎస్ఎంసీ ఛైర్మన్ తోకల రాజేష్ తదితరులు ఉన్నారు.

# వెల్దుర్తిలో ట్రైనీ కలెక్టర్ దినకర్ పర్యటన

పండ్ల తోటలను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ దినకర్



**వెల్దుర్తి:** వెల్దుర్తి మండలంలో ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మంగళవారం పర్యటించారు. శిరిగిరిపాడు పంచాయతీ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమావేశమై మండలంలో జరుగుతున్న పనుల వివరాలపై అధ్యయనం చేశారు. గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉండడాన్ని ఆయన గమనించారు. గ్రామ పంచాయతీలో జరుగుతున్న పనుల వివరాలపై పంచాయతీ కార్యదర్శిని మాచర్లయ్యను ప్రశ్నించారు. మంజూరైన నిధులు, వాటి ఖర్చుల వివరాల రికార్డులను అడగగా అవి మాచర్ల పట్టణంలో ఉన్నాయని సమాధానమిచ్చారు. గ్రామంలో జరుగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులపై ఏపీవో పద్మజను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండ్ల తోటలను పరిశీలించారు. చెరువులు, కుంటలలో జరిగిన పనులు, వాటికి ఏ విధంగా చెల్లింపులు జరుగుతాయో వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెల్దుర్తి రెవెన్యూ కార్యాలయానికి వెళ్లిన ఆయన రెవెన్యూ సేవలపై తహసీల్దారు మువ్వా వెంకటేశ్వరరావు నుంచి వివరాలు సేకరించారు. ఆయన వెంట ఏఈలు శ్రీనివాసరెడ్డి, నాగశ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఈసీ నాయక్, ఎంపీటీసీ దిర్శినాల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ వీరయ్య తదితరులు ఉన్నారు.

# బియ్యం అక్రమ నిల్వల గుర్తింపుపై విచారణ

**రామకృష్ణాపురం (సత్తెనపల్లి రూరల్):** రామకృష్ణాపురం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల (ఎస్సీ) జిల్లా కన్వీనర్ హేమలత విచారణ చేపట్టారు. కొద్దిరోజుల క్రితం పాఠశాలలో రెవెన్యూ అధికారులు సోదాలు చేసి 18.5 క్వింటాళ్ల బియ్యం నిల్వలను గుర్తించటం, ఉన్నతాధికారులు ప్రిన్సిపాల్ సీహెచ్ శివలీల, వార్డెన్ రత్నకుమారి, వాచ్‌ఉమెన్ చిట్టెమ్మలను సస్పెండ్ చేసిన విషయం విదితమే. దీంతో ఆమె శాఖపరమైన విచారణ చేశారు. సస్పెండైన ప్రిన్సిపాల్, వార్డెన్, వాచ్ ఉమన్‌లను వేర్వేరుగా విచారించారు. అనంతరం బోధనాసిబ్బందిని, ఫుడ్‌కమిటీ సభ్యులను కూడా విడివిడిగా విచారించి పలు విషయాలు రాబట్టారు. వారి వద్ద నుంచి వివరాలు సేకరించారు. అనంతరం బాలికలను కూడా వ్యక్తిగతంగా విచారించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా హేమలత విలేకరులతో మాట్లాడుతూ అందరితో మాట్లాడి రూపొందించిన నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు చెప్పారు.


బాలికల గురుకుల పాఠశాలలో విచారణ చేస్తున్న జిల్లా కన్వీనర్ హేమలత

# మండలాలకు మినీ ల్యాబ్‌లు

## రైతులకు అందుబాటులో భూసార పరీక్షలు

**బాపట్ల:** ఆరోగ్యవంతమైన భూమితోనే అధిక ఫలసాయం లభిస్తుంది. భూమి ఆరోగ్యంగా ఉంటేనే మొక్కలు ఏపుగా పెరిగి మంచి దిగుబడులు సాధించటానికి అవకాశం ఉంటుంది. వివిధ రకాల భూముల్లో లోపించిన న్యూట్రియన్స్‌ను గుర్తించేందుకు రైతులు కొంత ఇబ్బంది పడాల్సి వచ్చేది. భూమిలోని సారాన్ని గుర్తించకుండానే ఎరువులు, పురుగుమందులు వినియోగించి రైతులు సాగుచేస్తున్నారు. దీంతో నాణ్యమైన ఉత్పత్తులు సాధించలేకపోతున్నారు. ఇలాంటి సమస్యలను అధిగమించాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా వినూత్న కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. ప్రతి మండలానికి రెండు మినీ ల్యాబ్‌లు ఇచ్చి రైతులు కోరిన వెంటనే భూసార పరీక్ష చేసి ఫలితాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే మండల వ్యవసాయాధికారులకు మినీ ల్యాబ్‌లు పనిచేసేవిధానంపై శిక్షణ కూడా ఇచ్చారు. శిక్షణ పొందిన వ్యవసాయాధికారులు మినీ ల్యాబ్ ఉపయోగించే విధానంపై ఏఈవోలు, ఎంపీఈవోలకు తెలియజేయనున్నారు. మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో ప్రతిరోజూ రైతులకు అందుబాటులో భూసార పరీక్ష చేసే అవకాశం ఉంది.

రైతు పంట విత్తుకునే ముందు భూసార పరీక్ష చేయించుకొని ఎరువులు వినియోగిస్తే మంచి దిగుబడులు వస్తాయి. ఎప్పుడు అవసరమైతే అప్పుడు భూసార పరీక్ష చేసేందుకు మినీల్యాబ్‌లు ఉపయోగపడుతాయి. ఒక్కొక్క ల్యాబ్‌లో రోజుకు 20 శాంపిల్స్ చేయవచ్చు. ఈ మినీ ల్యాబ్‌లో లవణ సాంద్రత, ఎలక్ట్రికల్ కండక్టివ్, సేంద్రియ కర్బనం, నత్రజని, భాస్వరం, పొటాష్, జింకు, సల్ఫర్, బోరాను, ఐరన్, కాపర్, మాంగనీస్, కాల్షియం పరీక్షలు చేయవచ్చు.

## నేటి నుంచి గృహ లబ్ధిదారుల గుర్తింపు సభలు

**మాచవరం:** మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం నుంచి ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఏఈ రాము మంగళవారం తెలిపారు. 2న మల్లవోలు, పిల్లుట్ల, 3న మోర్జంపాడు, 4న కొత్తపాలెం, తురకపాలెం, 5న మాచవరం, 7న గంగిరెడ్డిపాలెం, 8న చెన్నాయపాలెం, వేమవరం, 9న కొత్తగణేశునిపాడు, ఎస్సీ తండా, 10న పిన్నెల్లి, ఎన్‌పీ తండాల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు. ఈ గ్రామసభల్లో తహసీల్దారు, ఎంపీడీవో, హౌసింగ్ అధికారులతోపాటు ఆయా గ్రామాల జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొని, లబ్ధిదారులను గుర్తిస్తారని తెలిపారు.



పిడుగురాళ్ల, కారంపూడి, మాచవరంలలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేయిస్తున్న వైద్యాధికారులు వెంకటరెడ్డి, ప్రియాంక, అనూష

# ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరాలు ప్రారంభం

**పిడుగురాళ్ల రూరల్:** పిడుగురాళ్ల మండలంలో ఎంఆర్ వ్యాక్సిన్ వేసేందుకు శిబిరాలను ప్రారంభించినట్టు వైద్యాధికారులు శ్యామల, వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీ, రసూల్‌పేట సబ్ సెంటర్‌లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం జరిగింది. 9నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు రవీంద్రబాబు, హరిబాబు, కౌన్సిలర్లు భవనాశియల్లారావు, ప్రభావతి, హెల్త్ సిబ్బంది రత్నం, సీతామహాలక్ష్మి, దీన ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### కారంపూడి పీహెచ్‌సీ పరిధిలో 2090 మందికి..

**కారంపూడి:** మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ అందజేసే కార్యక్రమాన్ని మంగళవారం నుంచి పీహెచ్‌సీ వైద్యాధికారులు ప్రారంభించారు. 9నెలల నుంచి 15ఏళ్ల వయసు కలిగిన బాలబాలికలకు కారంపూడి పీహెచ్‌సీ పరిధిలో 12వేల మంది ఉన్నట్లు నిర్ధారించారు. వారికి పాఠశాలల వారీగా వ్యాక్సిన్ అందజేయడానికి శ్రీకారం చుట్టారు. తొలుత బ్రహ్మనాయుడు జిల్లాపరిషత్ హైస్కూల్లోనూ, అనంతరం డిస్కవరీ పాఠశాలలో, మోడల్ స్కూల్లో ఎంఆర్ వ్యాక్సిన్‌ను ఎంపీపీ రామావత్‌నాగులేనాయక్, వైద్యాధికారి ఆంజనేయులు ప్రారంభించారు. తొలివిడతగా ఈ వ్యాక్సిన్ అందజేస్తున్నామని అన్ని పాఠశాలలకు ఈ నెల 9వ తేదీ వరకు వ్యాక్సిన్ అందజేసి చిన్నారులను వ్యాధులకు దూరంగా ఉంచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన లక్ష్యాన్ని చేదిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వలపా బాలస్వామి, ఎంఈవో కె. వీరయ్యచౌదరి, జడ్పీహైస్కూల్ హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ డి.పట్టాభి పాల్గొన్నారు.

### గాదెవారిపలెలో..

గాదెవారిపల్లె పీహెచ్‌సీ పరిధిలోని పేటసన్నెగండ్ల గ్రామంలో దివ్యసాయి పబ్లిక్ స్కూల్లో ఎంఆర్ వ్యాక్సిన్‌ను మంగళవారం డాక్టర్ ప్రియాంక చిన్నారులకు అందజేశారు. తొలి రోజు 675 మందికి ఈ వ్యాక్సిన్ అందజేసినట్లు ఆమె తెలిపారు. బాలచంద్రానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోనూ, కాకానివారిపాలెం ఎంపీయూపీ స్కూల్లోని చిన్నారులకు ఈ వ్యాక్సిన్ అందజేశామన్నారు. శిక్షణ పొందిన మహిళా ఆరోగ్య కార్యకర్తలు అన్ని పాఠశాలలకు తిరిగి పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ ఇస్తారని అన్నారు. అయితే, అనారోగ్యంతో బాధపడే పిల్లలకు ఈ వ్యాక్సిన్‌ను వేయించవద్దని ఆమె సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, దివ్యసాయి స్కూల్‌కరస్పాండెంట్ కొర్రపాటి ప్రసాద్, వైద్య సిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

### దాచేపల్లిలో..

**దాచేపల్లి:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో మంగళవారం మీజిల్స్ రూబెల్లా వాక్సిన్ శిబిరాన్ని ప్రారంభించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ టీకాలు వేశారు. దాచేపల్లి ఉన్నత పాఠశాలలోని వైద్యశిబిరంలో ముఖ్యఅతిథులుగా జడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వలి, శ్రీనివాసులు, హెచ్‌ఎం యడ్లూరి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

### కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు..

**బెల్లంకొండ:** బెల్లంకొండ క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు చంద్రాజుపాలెం పీహెచ్‌సీ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. 200 మంది విద్యార్థినులకు ఈ వ్యాక్సిన్ వేశామన్నారు. ఈ వ్యాక్సిన్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, పాఠశాల ప్రిన్సిపాల్ అస్రిఫున్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### మొదటి రోజు విజయవంతం

**మాచవరం:** మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం మీజిల్స్- రూబెల్లా నివారణ టీకా వేశారు. మొదటి రోజు కార్యక్రమం విజయవంతమయిందని వైద్యాధికారి అనూష తెలిపారు. మొత్తం 1894మంది విద్యార్థులకు గానూ 1914 మందికి ఈ టీకాలు వేశామన్నారు. అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు వంటపాత్రల అందజేత

**దాచేపల్లి:** మండలంలోని తంగెడ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలకు మంగళవారం వంటప్రాతలను సర్పంచ్ ముజావర్ హుస్సేన్ అందజేశారు. పంచాయతీ కార్యాలయంలో డీసీ చైర్మన్ చింతపల్లి అసాన్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రూ.30వేల విలువగల వంటపాత్రలను అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేశారు. పంచాయతీ నిధులతో వాటిని కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపో అనురాధ, పంచాయతీ కార్యదర్శి నాగెండ్ల రత్నం, సూపర్‌వైజర్ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 'జీవో నెం.27940ని ఉపసంహరించుకోవాలి'

**పిడుగురాళ్ల రూరల్:** పారిశుధ్య కార్మికుల పొట్టగొట్టె జీవో నెం.27940ని వెంటనే ఉపసంహరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్మికులకు పని భద్రత లేని ఆ జీవోని వెంటనే రద్దుచేయాలని, ఆన్‌లైన్‌లో టెండర్ల నమోదు నిలిపివేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు తెలగపల్లి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులకు వెంటనే స్కిల్డ్, సెమిస్కిల్డ్ ప్రకారం వేతనాలు పెంచాలని, 151జీవో ప్రకారం మున్సిపల్ కార్మికులకు రూ.12వేల వరకు వేతనం పెంచాలని, పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ వెంటనే ఇవ్వాలని కోరారు. ధర్నాలో మున్సిపల్ కార్మికులు కె.చిన్నవీరమ్మ, కె.కొండలు, వర్లా చిన్న వెంకటేశ్వర్లు, నాగయ్య, ఎ. రామారావు, బి.శివపార్వతి, లక్ష్మీ, పరమేశ్వరరావు, పద్మజా, తదితరులు పాల్గొన్నారు.

### పిడుగురాళ్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో


టమోటా: 80, వంగ: 30, బెండ: 25, దొండ: 15, క్యారెట్: 60, క్యాబేజి: 20, దోస: 18, పచ్చిమిర్చి: 60, బంగాళదుంప: 20, చిక్కుళ్లు: 20, గోరుచిక్కుళ్లు: 40, బీట్‌రూట్: 50, బీర: 20, మునగ (3): 10, ఆకు కూర కట్ట: 5.

## విద్యార్థులకు స్వైన్‌ఫ్లూ నివారణ మందు పంపిణీ

**మాచవరం:** మండలంలోని వేమవరం ప్రాథమిక, పీడబ్ల్యూ పాఠశాలల్లో మంగళవారం స్వైన్‌ఫ్లూ నివారణకు మందులు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలోని హోమియో వైద్యుడు పి. రత్నరాజు విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్‌ఎంసీ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## 9 గ్రామాల్లో డంపింగ్ యార్డుల నిర్మాణం

ఆఫీసర్స్ వాయిస్



బత్తుల శంకరరావు, ఈవోపీఆర్డీ

మండలంలోని నరమాలపాడు, చిన్నకొదమగుండ్ల, గాదెవారిపల్లె, చింతపల్లి, పేటసన్నెగండ్ల, భట్టువారిపల్లె, ఇనుపరాజుపల్లె, కాచవరం, గ్రామాల్లో డంపింగ్ యార్డుల నిర్మాణం ప్రారంభించాం. నెల రోజుల్లో పూర్తి చేస్తాం. కారంపూడిలో షెడ్ నిర్మాణం పూర్తి చేశాం. మిగిలినవి ఈ నెలలో పూర్తిచేస్తాం. చెత్తాచెదారాలు వీధుల్లో వేయవద్దు. యుద్ధప్రాతిపదికన మురుగు కాల్వలన్నీ శుభ్రం చేయించాం. ఇంటింటి సర్వే(పీఆర్‌ఐఎస్)ని 80శాతం పూర్తిచేశాం. **(కారంపూడి)**

## బెల్టుషాపుల నిరోధంపై నెలకి రెండు రోజుల సమీక్ష

- పిడుగురాళ్ల ఎక్సైజ్ ఎస్‌ఐ వెంకట రమణ

**కారంపూడి:** మండలంలో బెల్టు షాపులు పూర్తిగా నివారించేందుకు రెవెన్యూ అధికారులు, గ్రామ కార్యదర్శులు, సర్పంచులు, డ్వాక్రా సంఘ సభ్యులు ప్రతి నెలా రెండు రోజులు సమావేశమై సమీక్ష జరపాలని పిడుగురాళ్ల ఎక్సైజ్ ఎస్‌ఐ ఎన్.వెంకట రమణ అన్నారు. మంగళవారం రెవెన్యూ కార్యాలయంలో జరిగిన సంయుక్త సమావేశానికి ఆర్‌ఐ పి.కొండారెడ్డి అధ్యక్షత వహించారు. బెల్టుషాపులు పూర్తిగా తొలగించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు మనందరం కలసి కృషి చేయాలని సూచించారు. రహస్యంగా మద్యం అమ్మినా, సారా అమ్మకాలకు తెర లేపినా సమాచారం ఇస్తే, వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామన్నారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌శర్మ, పిడుగురాళ్ల ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌ఐ, వీఆర్వోలతో సమావేశమైన వెంకటరమణ

## జూదరుల అరెస్టు

**పిడుగురాళ్ల రూరల్:** మండలంలో పేకాట ఆడుతున్న 8 మందిని మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తుమ్మల చెరువుచెట్టు వద్ద ఉన్న ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న 8మందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.13,870లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్‌ఐ ఆవుల హరిబాబు తెలిపారు. దాడిలో ఏ.గోపాల్, కరిముల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

### సినిమా గైడ్

| | |
|---|---|
| అశ్వని డీలక్స్ | నిన్ను కోరి |
| జయలక్ష్మీ | దండుపాళ్యం-2 |
| గంగామహల్ | ఫిదా |

### హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

**సమయం :** ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
**ఫోన్ నెంబర్** : 9908622915

# కస్తూర్బా పాఠశాలలో జీసీడీవో ఆకస్మిక తనిఖీ



విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలిస్తున్న జీసీడీవో చంద్రకారాణి

**బెల్లంకొండ:** స్థానిక క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో గుంటూరు జీసీడీవో చంద్రకారాణి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ఆఫీసురూంలోకి వెళ్లిన ఆమె రికార్డులు పరిశీలించి ఆరు నుంచి పది తరగతుల్లో ఎంత మంది విద్యార్థులున్నారు, ఏయే గ్రామాల నుంచి విద్యార్థులను పాఠశాలలో చేర్చుకున్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనాన్ని పరిశీలించారు. ప్రతి రోజు ప్రభుత్వ నియమానుసారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థుల వద్దకు వెళ్లి గత ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఈ పాఠశాలకు మండలంలో ప్రథమ స్థానం వచ్చిందని, ఈ ఏడాది కూడా అలాంటి ఫలితాలే రావాలని ఆమె సూచించారు. సమస్య లుంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి, ఆవరణలోని ముళ్లపొదలను తొలగించాలని ఎస్‌వోకు సూచించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

### కారంపూడిలో సర్వశిక్షా అభియాన్ అధికారులు

**కారంపూడి:** స్థానిక కస్తూర్బా పాఠశాలను సర్వశిక్షా అభియాన్ ఏఈ కోటేశ్వరరావు మంగళవారం సందర్శించి స్పెషల్ ఆఫీసర్ శిరీషకు పలు సూచనలు అందజేశారు. పాఠశాల గదుల నిర్వహణ, అదనపు గదుల నిర్మాణంపై ఎస్‌వోతో చర్చించారు. విద్యార్థినుల సంఖ్య పెరగడం వలన పాఠశాలకు అదనపు గదుల అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న తరగతి గదులనే విద్యార్థులకు కేటాయించాల్సి వస్తున్నదని తెలిపారు. పాఠశాల ప్రాగణంలో మొక్కలు నాటి పచ్చదనాన్ని అందించినందుకు ఎస్‌వోను ఏఈ అభినందించారు.

## నేటి కార్యక్రమాలు

● రాజాపాలెం గ్రామానికి సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు మంగళవారం రానున్నట్లు టీడీపీ మండలాధ్యక్షుడు అంచుల నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు.



రైతులకు సూచనలిస్తున్న ఏవో శ్రీనివాసనాయక్

# నేలలో తేమ తగ్గకుండా చూసుకోవాలి : ఏవో

**లక్ష్మీపురం (కారంపూడి):** బెట్ట కారణంగా నేలలో తేమను సంరక్షించుకునేందుకు గొర్రు, గుంటకలతో అంతర కృషి చేపట్టాలని వ్యవసాయాధికారి బి. శ్రీనివాసనాయక్ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని లక్ష్మీపురం, మిర్యాలలో 'పొలం పిలుస్తోంది'లో భాగంగా క్షేత్రప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పత్తి పొలంలో మొక్క వయస్సును బట్టి 1.2శాతం యూరియా, ఒక శాతం మెగ్నీషియం, 1.2శాతం పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని పిచికారి చేయాలని తెలిపారు. రైతులందరూ పంటను ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. కందిలో పెసర, మినుము, పాలిక్రాపింగ్‌గా సాగుచేయడం వలన అధిక దిగుబడి సాధించవచ్చునని తెలిపారు. పత్తిలో బోర్డర్ క్రాప్‌గా కంది, జొన్న సాగుచేయాలన్నారు. రైతులందరూ సాగు ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సర్పంచ్ అమరా నాగేశ్వరరావు, ఏఈవోలు షేక్ ఆరిఫ్, షేక్ సైదా, ఎంపీఈవోలు బి.అన్నపూర్ణ, రైతులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

**పిడుగురాళ్ల రూరల్:** ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ పట్టణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో కొనసాగుతున్న రిలే దీక్షలు మంగళవారం 8వ రోజుకు చేరాయి. ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు మీసాల బాబు, ప్రధాన కార్యదర్శి పి.హనుమయ్య, గంగాధర్, మంద ఇస్రాయిల్, వి.కోటేశ్వరరావు తదితరులు దీక్షలో పాల్గొన్నారు. దేగల అబ్రహం, రామా ఇస్రాయిల్, దీక్షను ప్రారంభించగా, తాళ్లూరి నాగేశ్వరరావు, రాజు, రమేష్, పున్నారావు, ప్రభుదాసులు నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. కె.జార్జి, చిన్నా, పుల్లారావు, పుల్లయ్య పాల్గొన్నారు.

### మాచవరంలో ఆరో రోజు..

**మాచవరం:** స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకుల రిలే దీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ దీక్షలు కొనసాగిస్తున్నట్లు రాష్ట్ర నాయకుడు వర్ల అగస్టిన్ మాదిగ తెలిపారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన వాగ్దానాలను ఇప్పటికైనా నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం దీక్షలో యేండూరి సాంబయ్య తదితర నాయకులు కూర్చున్నారు.




వృద్ధులకు పరీక్షలు నిర్వహిస్తున్న ఆయుష్ వైద్యాధికారి మేఘమాల

# ఆరోగ్య విషయంలో జాగ్రత్త తీసుకోవాలి

• వైద్యాధికారి మేఘమాల

**పిడుగురాళ్లటౌన్:** శీతాకాలంలో వృద్ధులు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటిస్తే మంచిదని ఆయుష్ వైద్యాధికారి మేఘమాల తెలిపారు. మంగళవారం స్థానిక పిల్లలగడ్డలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దగ్గు, ఆయాసం ఉన్నవారు వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ, కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. 50 మంది కిపైగా వృద్ధులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కౌన్సిలర్లు భవనాశి యల్లారావు, ఖాదర్ వలీ, చిలకా చిన్నా, బత్తుల శ్రీను, శ్రీరాం శ్రీధర్, కొలిశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వేప కషాయంతో తామర పురుగు నివారణ

ఏడీఏ రామాంజనేయులు




**మాచవరం:** ప్రస్తుతం వర్షాలు లేక పత్తి పంట బెట్టదశలో ఉందని, అందువల్ల తామర పురుగు ఆశించిందని, నివారణకు వేపకషాయం ఉపయోగించాలని ఏడీఏ రామాంజనేయులు రైతులకు సూచించారు. మండలంలోని మల్లవోలు, పిల్లుట్ల గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని పత్తి, మిర్చి పంటలను పరిశీలించి, రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. సూక్ష్మ పోషకాల కోసం పార్మూలా 4 పిచికారి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏవో కృష్ణయ్య, ఏఈవో మణికంఠ, అరుణ, ఎంపీఈఓలు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

### శాస్త్రీయ విధానంలో పంటలు సాగుచేయాలి

• ఏవో వెంకటేశ్వరరావు

**దాచేపల్లి:** శాస్త్రీయ విధానంలో పంటలను సాగుచేయాలని వ్యవసాయ శాఖ ఏవో ఆర్.వెంకటేశ్వరరావు రైతులకు సూచించారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు సాగు విధానంపై సూచనలు, సలహాలిచ్చారు. విత్తనాలు నాటడం, మొక్కలకు మందులు పిచికారి చేయడం, ఎరువుల వాడకం వంటి విధానాలను ఆధునిక పద్ధతుల్లో అవలంబించాలన్నారు. ప్రతి ఏటా పంట పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించాలన్నారు. భూసారంలో తగ్గిన లోపాలకు అవసరమైన ఎరువులను ఉపయోగించాలని తెలిపారు. సేంద్రియ ఎరువులను వాడాలని, కాంప్లెక్స్ ఎరువులను తగ్గించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ శంకరరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

### అధికారుల సూచనలు పాటించాలి

• ఏవో పాపకుమారి

**బెల్లంకొండ:** రైతులందరూ అధికారుల సూచనలు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని ఏవో పాపకుమారి పేర్కొన్నారు. మంగళవారం బెల్లంకొండలోని పత్తి పొలాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులందరూ పంట బీమా తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. అనంతరం పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో రామ్మోహన్, ఎంపీఈవోలు సైదావలి, రహంతుల్లా, కోటేశ్వరమ్మ, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని దినాల పెంపునకు అంగీకారం

• ఏపీవో వీర వెంకటరాజు

**కారంపూడి:** ఉపాధి హామీ పనిదినాలు పెంచడానికి జిల్లా అధికారులు అంగీకారం తెలిపారని ఏపీవో ఎం.వీరవెంకటరాజు అన్నారు. మంగళవారం పేటసన్నెగండ్లలో జరిగిన గ్రామసభకు ఎంపీడీవో కె. హీరాలాల్ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ కూలీలకు కావాల్సిన వేతనం త్వరలోనే బ్యాంకు ఖాతాలో జమవుతుందన్నారు. ఆధార్ అనుసంధానం చేసుకోనివారు మీ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా మీ బ్యాంకు అకౌంట్ కాపీతో ఆధార్ నకలు కాపీని జతచేసి బ్యాంకులో ఇవ్వాలన్నారు. హౌసింగ్ ఏఈ జె.కోటయ్య మాట్లాడుతూ మంజూరైన ఎన్టీఆర్ గృహాలు త్వరితగతిన పూర్తిచేసుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రత్నబాబు మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయాలని, బిల్లులు అందరికీ అందుతాయన్నారు. గతంలో గ్రామంలో మొక్కలు నాటినవారికి కూడా బిల్లుల సొమ్ము అందజేస్తామని తెలిపారు. అనంతరం మండల అధికారులంతా గ్రామంలో పర్యటించారు. ఈకార్యక్రమంలో ఉప ఎంపీపీ చావా వీరాంజనేయులు, టీడీపీ మండలాధ్యక్షుడు రాము, నూతన సర్పంచ్ పూర్ణయ్య, మాజీ సర్పంచ్ వల్లెపు ఏడుకొండలు, ఎంపీటీసీ వేముల దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్‌లు వెంకటనారాయణ, నర్సింగ నాగేశ్వరరావు, మక్కెన సింహచలం, నేలపాటి సాంబయ్య,ఎన్ ప్రసన్నాంజనేయులు, పంచాయితీ సభ్యులు పాల్గొన్నారు.

### 'పనులకు ఎక్కువ మంది హాజరుకావాలి'

**పిడుగురాళ్లటౌన్:** పిడుగురాళ్ల, మాచవరం మండలాలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు ఎక్కువ మంది కూలీలు హాజరయ్యేలా చూడాలని డివిజనల్ మస్టర్ ట్రైనీ సురేష్ తెలిపారు. సోమ, మంగళవారాలు మండల పరిషత్ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, ఉపాధి పనుల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈవోపీఆర్డీలు స్వామినాయక్, శేషగిరిరావు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దినఫలాలు

## అదృష్టసంఖ్యలు : 2, 5

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**మిథునరాశి:(మే21-జూన్21):** శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

**కర్కాటకరాశి:(జూన్22-జూలై23):** విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

**సింహరాశి:(జూలై24-ఆగస్ట్23):** పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి.

**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. బదిలీలు, మార్పులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. సంస్మరణలు, ఆధ్మాత్మిక కార్యక్రమాలు సాంత్వన కలిగిస్తాయి.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో అదనపు ఆదాయం అందుకుంటారు. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో పెద్దల నుంచి మంచి సలహాలు లభిస్తాయి.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** అంచనాలు ఫలించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుంది. కొత్త పనులు ప్రారంభిస్తాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం నిధుల సేకరణకు ప్రయత్నిస్తారు. ప్రయాణాలు, సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు. పెట్టుబడులు ప్రోత్సాహకరం. బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. భాగస్వామి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

**మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20):** వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

## గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

# ఉత్కంఠంగా చాలెంజర్స్ చెస్ పోటీలు



పోటీలో నిమగ్నమైన చెస్ క్రీడాకారులు

**గుంటూరు (విద్య):** భాష్యం విద్యాసంస్థల సౌజన్యంతో స్థానిక చంద్రమౌళినగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏపీ స్టేట్ చాలెంజర్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు మంగళవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఆద్యంతం క్రీడాకారులు ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ఆటను రక్తి కట్టిస్తున్నారు. స్విస్ లీగ్ పద్ధతిలో నాలుగు రౌండ్లకుగాను ఎన్.కృష్ణతేజ (ఐఎం, పశ్చిమగోదావరి), ప్రణవానంద (విశాఖ జిల్లా), కె.వెంకటకృష్ణకార్తిక్ (విజయవాడ), కేఎన్ గోపాల్ (ఆంధ్రాబ్యాంక్, గుంటూరు)లు 4 పాయింట్లతో ముందంజలో ఉన్నారు. వై.గ్రహేష్ (తూర్పుగోదావరి), వి.తొషాలి (విశాఖ), డి.అష్రఫ్‌సుభాని (కడప), కె.వీరభద్ర (కర్నూలు), జె.మల్లేశ్వరరావు (విజయవాడ), బి.మౌనిక అక్షయ, ఆర్.చైతన్య (విశాఖ)లు 3.5 పాయింట్లతో కొనసాగుతున్నారు. కార్యక్రమాన్ని ఏపీ చెస్ అసోసియేషన్ కోశాధికారి, జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ సీహెచ్ రవీంద్రరాజు పర్యవేక్షించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా జీవీ కుమార్ (ఫిడే ఆర్బిటర్) వ్యవరిస్తున్నారు. భాష్యం గుంటూరు అర్బన్ జడ్‌ఈవో శివ, జీఎస్‌ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి గ్రూపు- బి క్రికెట్ పోటీలు

**నరసరావుపేట టౌన్ :** స్థానిక ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో ఈనెల 3వ తేదీ నుంచి అంతర్ జిల్లాల గ్రూపు-బి క్రికెట్ పోటీలు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమవుతాయని గ్రౌండ్ కో-ఆర్డినేటర్ కేవీ పురుషోత్తం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16 సంవత్సరాలలోపు వారికి క్రికెట్ పోటీలు ఈనెల 29 వరకు జరుగుతాయన్నారు. పోటీలలో శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల జట్లు పాల్గొంటాయని ఆయన తెలిపారు.

# కిక్ బాక్సింగ్‌లో ప్రథమ స్థానం



విద్యార్థిని అరుణను అభినందిస్తున్న ప్రిన్సిపల్ శశిబాల తదితరులు

**గుంటూరు(విద్య):** విశాఖపట్నం గాజువాకలో జరిగిన రాష్ట్రస్థాయిలో కిక్‌బాక్సింగ్ పోటీల్లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.శశిబాల పేర్కొన్నారు. డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గోదా అరుణ గత నెల 29న జరిగిన పోటీల్లో పాల్గొని కిక్‌బాక్సింగ్, కుంఫూలో ప్రథమ స్థానం సాధించినట్లు వివరించారు. అక్టోబరులో జరిగే జాతీయ స్థాయిపోటీల్లో అరుణ పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.శశిబాల, జంతుశాస్త్రం అధ్యాపకురాలు సీహెచ్ తులసి, కోచ్ ఎస్‌కె మహ్మద్, అథ్లెటిక్ కోచ్ శివాజి తదితరులు అభినందించారు.

## బ్రాయిలర్ ధరలు

**అమరావతి**

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 73.00,80.00,90.00 |
| చికెన్ విత్ స్కిన్ | 144.00 |
| చికెన్ స్కిన్‌లెస్ | 154.00 |

## బ్రాయిలర్ ధరలు

**వెన్‌కాబ్**

| | |
|---|---|
| రైతు ధర | 70.00 |
| రిటైల్ లైవ్ | 84.00 |
| విత్‌స్కిన్ | 118.00 |
| స్కిన్‌లెస్ | 139.00 |

## జిల్లాలో నేటి వాతావరణం

**గుంటూరు :** జిల్లాలో బుధవారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 37 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 28 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 38-28, తెనాలి 37-28, మాచర్ల 36-25, బాపట్ల 37-29, నరసరావుపేట 37-27 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

## ఆర్టీసీ సమాచారం

**గుంటూరు :** ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి బుధవారం రాత్రి బయలుదేరే దూరప్రాంత సర్వీసుల్లో సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 99590 61597లో సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ- గరుడ(ఏసీ) 42, 10.50- గుంటూరు - కేపీహెచ్‌బీ-అమరావతి (ఏసీ)- 36, 10.15- గుంటూరు- కేపీహెచ్‌బీ- ఇంద్ర (ఏసీ)- 33, 9.45 - గుంటూరు- కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ)- 0, 8.30 - గుంటూరు-చెన్నై - సూపర్ లగ్జరీ - 33 ఖాళీలు ఉన్నాయి.

## సాగర్‌లో 500.70 అడుగుల నీటిమట్టం

**విజయపురిసౌత్:** నాగార్జున సాగర్ నీటి మట్టం మంగళవారం నాటికి 500.70 అడుగులు ఉంది. ఇది 116.41 టీఎంసీలకు సమానం. ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 400 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 400 క్యూసెక్కుల నీటిని విడుదలచేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 400 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 777.90 అడుగులుంది. ఇది 19.50 టీఎంసీలకు సమానం.

**సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం**

**రెంటచింతల:** సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.7 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు

## పులిచింతలలో 3.23 టీఎంసీలు..

**అచ్చంపేట:** పులిచింతల ప్రాజెక్టులో మంగళవారం 3.23 టీఎంసీల నీటినిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు డీఈఈ రఘునాథ్ చెప్పారు. స్లూయిజ్‌లను మూసివేసి దిగువ కృష్ణకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

## పశ్చిమ డెల్టాకు 3007 క్యూసెక్కుల నీరు

**దుగ్గిరాల:** కృష్ణా పశ్చిమ డెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 3007 క్యూసెక్కులనీరు మంగళవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజివద్ద ప్రస్తుతం 9.7 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 120 క్యూసెక్కుల నీరు, తూర్పు కాల్వకు 368, పశ్చిమకాల్వకు 214, నిజాంపట్నం కాల్వకు 270, రేపల్లెకాల్వకు 962, కొమ్మమూరు కాల్వకు 720క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

## 60,089 టిక్కీల మిర్చి విక్రయం

**ఆంధ్రజ్యోతి, గుంటూరు:** గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి మంగళవారం 62,070 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి ఎం. దివాకర్ తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 60,089 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 31,437 టిక్కీలు నిల్వవున్నట్లు వెల్లడించారు. యార్డులో మంగళవారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటా ధర కనిష్ఠంగా రూ. 1,500, గరిష్ఠంగా రూ. 7,800, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 1,500, రూ. 10,600, తెల్లకాయలు రూ. 800, రూ. 5,000, ఏసీ కామన్ వెరైటీ రూ. 2,400, రూ. 8,200, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 3,500, రూ. 9,000, ఏసీ తెల్లకాయలు రూ. 1,100, రూ. 4,800 ధర లభించినట్లు తెలిపారు.

## 1105 బస్తాల పసుపు విక్రయం

**దుగ్గిరాల:** స్థానిక పసుపు మార్కెట్ యార్డులో మంగళవారం ఈ-నామ్ ద్వారా 1105 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ట ధర రూ. 6001, గరిష్ట ధర రూ. 7011, మోడల్ ధర రూ. 6775 పలికింది. కాయ క్వింటాల్‌కు కనిష్ట ధర రూ. 6001, గరిష్ట ధర రూ. 6830, మోడల్ ధర రూ. 6800 పలికింది.

## రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

**తుళ్ళూరు:** రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో మంగళవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావు రకం టిక్కీ రూ. 500 నుంచి రూ.550, పండుకాయ, సన్న రకం రూ. 300 నుంచి రూ. 400 ధరలు పలికాయి.

# నగదు కొట్టు.. రేషన్ పట్టు

**నగదు రహిత కొనుగోళ్ళకు మంగళం ● చౌక ధరల దుకాణాల్లో ఇక నగదే**
**● జిల్లాలో 14 లక్షల మందికి పైగా కార్డుదారులకు లబ్ధి**
**● మంత్రి పుల్లారావు ఆదేశాలతో జీవో జారీ**

**(ఆంధ్రజ్యోతి - గుంటూరు)**

చౌక ధరల దుకాణాల్లో నగదు రహిత విధానం నిర్భందంగా అమలు చేయవద్దని.. ఏ డీలర్ అయిన దీనిని ఉల్లంఘిస్తే కేసు నమోదు చేస్తామని సాక్షాత్తు పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పత్రికాముఖంగా హెచ్చరించినప్పటికీ కొంతమంది డీలర్లు నగదు రహితం పేరుతో కార్డుదారులను ఇబ్బందులు పెడుతూనే వచ్చారు. ఆ వంకతో కొన్నిచోట్ల రేషన్ ఎగవేసిన ప్రబుద్ధులు కూడా ఉన్నారు. కొన్ని జిల్లాల్లో ఇతర శాఖల మంత్రుల దృష్టికి కూడా ఈ సమస్య రావటంతో పౌరసరఫరాల శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న పుల్లారావుకు డీలర్ల తీరు గురించి వివరించారు. ఈ నేపథ్యంలో ఆయన పూనుకొని జీవో జారీ చేయించారు. దీంతో నగదు రహితలావాదేవీల మూలంగా కార్డుదారులు పడిన కష్టాలు తొలగిపోనున్నాయి. జిల్లాలో మొత్తం 14 లక్షల 27 వేల 643 మంది రేషన్ కార్డులు కలిగి ఉన్నారు. ఇందులో తెలుపు కార్డులు 13 లక్షల 51వేల 998కి ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 2వేల 741 మంది డీలర్లు ఉన్నారు.

**నిన్నటి వరకు నానా తిప్పలు ....**

లబ్ధిదారులు రేషన్ షాపుల నుంచి సరుకులను ఇంటికి పట్టుకు వెళ్లాలంటే నిన్న మొన్నటి వరకు నానా తిప్పలు పడాల్సి వచ్చింది. యాభై రూపాయల సరుకులు కూడా నగదు రహితం తప్పని సరి చేశారు. దీంతో సామాన్యులు ఎంతో ఇబ్బంది పడ్డారు. ఇది ప్రభుత్వ వ్యతిరేకతకు దారి తీస్తుందని గ్రహించిన ఆ శాఖ మంత్రి పుల్లారావు నగదు రహిత విధానాన్ని నిర్బంధంగా అమలు చేయవద్దని అధికారులను హచ్చరించటం జరిగింది. మౌఖిక ఆదేశాల వల్ల ఆశించిన ప్రయోజనం చేకూరలేదు. అసలుకే రేషన్ షాపుల ద్వారా ఇచే సరుకుల సంఖ్య పడిపోయింది. ఇచ్చే మూడు సరుకులకే నగదు రహితమా అంటూ విరుచుకుపడిన వారూ ఉన్నారు. గ్యాస్ కనెక్షన్‌ల పేరుతో తెలుపు రంగు కార్డుల ద్వారా ఇచ్చే కిరోసిన్ కోటాకు సగంకు పైగా తగ్గించేశారు. సబ్సిడీపై ఇచ్చే పంచదారను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. ఇక మిగిలింది రూపాయికి కిలో చొప్పున ఇచ్చే బియ్యం మాత్రమే. దీని కోసం ఇంకా నగదు రహితమంటూ జనాలను పీడించటం మంచి దికాదనే అభిప్రాయం వ్యక్తమైంది. అయితే అధికారుల ఆదేశాలతో కొంత వరకు జిల్లాలో నగదు లావాదేవీలు అమలు జరుగుతున్నాయి. అయితే ఇంకా అక్కడక్కడా కార్డుదారులు పడుతున్న కష్టాలు ప్రభుత్వ ఉత్తర్వులతో తొలిగిపోనున్నాయి. ఇక సోమవారం (ఆగస్టు 1 ) నుంచి పూర్తిగా నగదు చెల్లింపు ద్వారానే చౌక ,దరల దుకాణాలో లావాదేవీలు ప్రారంభమయ్యాయి. దీంతో ఈ నెల నుంచి కార్డుదారులు నేరుగా నగదు చెల్లించి సరుకులు తీసుకోవచ్చు.

# మాఫీపై.. మీనమేషాలు

- రైతులకు రుణమాఫీ చెల్లింపులో జాప్యం
- మే నుంచి విడుదల కాని మూడో విడత వాయిదా
- పంట నష్ట పరిహారం పంపిణీలోనూ తీవ్ర నిర్లక్ష్యమే
- ఖరీఫ్ పంటల పెట్టుబడుల కోసం ఆర్థిక ఇబ్బందులు

**నరసరావుపేట:** పాలకులు అన్నదాతలకు ఇస్తున్న హామీలు అమలు కావటం లేదు. రుణమాఫీ సొమ్ము చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతున్నది. రుణమాఫీ మూడో విడత వాయిదా రైతుల బ్యాంక్ ఖాతాలకు మే నెలలో జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రెండు నెలలు గడిచినా ఈ డబ్బు చెల్లింపుపై ప్రభుత్వం మీనమేషాలు లెక్క పెడుతున్నది. ఖరీఫ్ పంటల సాగు ప్రారంభమైనా ప్రభుత్వం నుంచి మూడో విడత కింద రూ.30 వేలు వాయిదా సొమ్ము చెల్లించక పోతుండటంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని రుణ విముక్తి పథకం కింద లబ్ధి దారులైన రైతులందరికీ సంబం. దిత పత్రాలను గత ఏడాది పంపిణీ చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది జూన్‌లో రెండో విడత రుణమాఫీ సొమ్ము రైతుల బ్యాంక్ ఖాతాలలో ప్రభుత్వం జమ చేసింది. ప్రతి ఏటా రూ.30 వేలు చొప్పున వడ్డీతో కలిపి రైతుల ఖాతాలలో రుణమాఫీ వాయిదాలను చెల్లిస్తామని పాలకులు చెప్పారు. ఖరీఫ్ పంటల సాగుకు రుణమాఫీ డబ్బు అందుబాటులోకి వస్తుందని రైతులు ఆశిస్తున్నా ఈ దిశగా ప్రభుత్వం స్పందించటం లేదు. జిల్లాలో 6.67 లక్షల మంది రైతులకు రుణ విముక్తి ప్రభుత్వం కల్పించింది. ఇందుకోసం రూ.2876.19 కోట్లు చెల్లించాల్సి ఉంది. సదరు రైతులందరికీ మూడు, నాలుగ, ఐదు విడతల రుణమాఫీ సొమ్ము చెల్లించేందుకు సంబంధిత పత్రాలను పంపిణీ చేసింది. వెంటనే మూడో విడత సొమ్ము వడ్డీతో కలిపి బ్యాంక్ ఖాతాలకు జమ చేయాలని రైతులు కోరుతున్నారు.

**పంట పరిహారం చెల్లింపులోను నిర్లక్ష్యమే**

రుణమాఫీకి సంబంధించిన వాయిదా సొమ్మును చెల్లించటంలో జాప్యం జరుగుతుండగా మరో వైపు ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్ట పోయిన పంటలకు పరిహారం అందజేయటంలో కూడా పాలకులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. సుమారు రూ.69 కోట్లు పంటల పరిహారం కింద రైతులకు చెల్లించాల్సి ఉంది. వేలాది మంది రైతులు కరువు పరిహారం కోసం రెండేళ్ళుగా ఎదురు చూస్తున్నారు. గత ఏడాది సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు వేలాది ఎకరాలలో పంట దెబ్బతిన్నది. ఇందుకు సంబంధించిన పరిహారం కూడా నేటి వరకు అందలేదు. కరువు పరిహారం పంపిణీ నరసరావుపేట, వినుకొండ వ్యవసాయ సబ్ డివిజన్‌ల పరిధిలో నిలిచి పోయింది. సుమారు రూ.15 కోట్లు ఆయా ప్రాంతాలలోని రైతులకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది.

**రుణమాఫీ చెల్లించి ఆదుకోవాలి**



రైతులకు ప్రభుత్వం రుణమాఫీ పత్రాలను పంపిణీ చేసింది. ఇందుకు సంబందించిన మూడో విడత వాయిదా సొమ్ము జూన్ లోపు చెల్లించాలి. అయినా నేటి వరకు ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాలకు సొమ్ము చెల్లించలేదు. దీంతో పంటల సాగు పెట్టుబడులకు ఇబ్బందికర పరిస్థితులు నెలకున్నాయి. **- కనుమూరి రామారావు**

**పెద్ద మనస్సు చేసుకోవాలి**



రైతులకు రుణమాఫీ డబ్బును చెల్లించే విషయంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద మనస్సు చేసుకోవాలి. మూడో విడత సొమ్ము వాయిదా ఇప్పటికే విడుదల చేసి ఉంటే పంటల సాగుకు ఉపయోగ పడేది. మూడేళ్ళుగా సాగు నీరు లేక సాగర్ ఆయకట్టులో పంటల సాగు కావటం లేదు. దీంతో రైతులు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్వరగా రుణమాఫీ డబ్బును చెల్లించి రైతులను ఆదుకోవాలి. **- మైనీడి శివ రామకృష్ణయ్య**

# కొండవీడు ఘాట్‌రోడ్డు విస్తరణ



- సెంట్రల్ రోడ్డు ఫండ్‌తో జిల్లా వ్యాప్తంగా 320 కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధి
- రూ. 21 కోట్లతో ఎనిమిది హైలెవల్ బ్రిడ్జీలకు పరిపాలన అనుమతులు
- హరితహారంలా గుంటూరు వరకు ఎన్‌హెచ్-16
- ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈతో ప్రిన్సిపల్ సెక్రటరీ సుమితాదావ్రా సమీక్ష

**ఆంధ్రజ్యోతి - గుంటూరు:** చారిత్రక కొండవీడు కోటకు ఘాట్‌రోడ్డు విస్తరణ పనిని రోడ్లు, భవనాల రాష్ట్ర శాఖ మంజూరు చేసింది. గతంలో రూ.34 కోట్ల అంచనా విలువతో ఘాట్ రోడ్డు శాంక్షన్ కాగా కొండ పైభాగం నుంచి గెస్టుహౌస్ వరకు సుమారు 650 మీటర్ల రోడ్డు పెండింగ్‌లో ఉండగా దానికి రూ.11,80 కోట్లను అదనంగా విడుదల చేసి పనిని పూర్తి చేయాల్సిందిగా జిల్లా శాఖని ఆదేశించింది. మంగళవారం ఆర్‌అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రెటరీ సుమితా దావ్రా జిల్లా ఎస్‌ఈ కేవీ రాఘవేంద్రరావుని విజయవాడకు పిలిపించి జిల్లాలో రోడ్ల అభివృద్ధిపై సమీక్షించారు. ఆ సమావేశం వివరాలను ఎస్‌ఈ జిల్లా కేంద్రంలో మంగళవారం మీడియాకు వివరించారు.

సెంట్రల్ రోడ్డు ఫండ్(సీఆర్‌ఎఫ్) కింద 2016-17 ఆర్థిక సంవత్సరానికి 150 కిలోమీటర్ల పొడవునా రోడ్లు అభివృద్ధి చేసేందుకు రూ. 170 కోట్లు, 2017-18లో రూ. 150 కోట్లతో 170 కిలోమీటర్ల అభివృద్ధికి పరిపాలన అనుమతులు వచ్చాయి. ఈ నిధులతో ప్రస్తుతం ఉన్న రోడ్లను ఏడు నుంచి 10 మీటర్లకు విస్తరించి అభివృద్ధి చేస్తాం. దీంతో రోడ్లకు ఒక రూపు వస్తోందని ఎస్‌ఈ వివరించారు. సత్తెనపల్లిలో దశాబ్దాల క్రితం శిథిలమైన ఆర్‌అండ్‌బీ గెస్టుహౌస్‌ని పునరుద్ధరించేందుకు రూ.రెండు కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో 4 సూటెడ్ గెస్టుహౌస్‌లను నిర్మిస్తామని చెప్పారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో ఎనిమిది హైలెవల్ బ్రిడ్జీల నిర్మాణానికి రూ.21 కోట్లు, ఎస్సీ సబ్‌ప్లాన్ కింద 5 రోడ్ల అభివృద్ధికి రూ.18 కోట్లు మంజూరయ్యాయి.

గన్నవరం విమానాశ్రయం నుంచి విజయవాడ వరకు సెంట్రల్ డివైడర్‌ని సీఆర్‌డీఏ సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసింది. ఆ సంస్థ విజయవాడ నుంచి గుంటూరు వరకు పచ్చదనాన్ని అభివృద్ధి చేసేందుకు నిర్ణయం తీసుకొన్నది. ఇవికాక జిల్లాలో 150 కిలోమీటర్ల పొడవునా ఆర్ అండ్‌బీ రోడ్లను సామాజిక అటవీ శాఖ పర్యవేక్షణలో పచ్చదనం అభివృద్ధి చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఎస్‌ఈ తెలిపారు.

కృష్ణ పుష్కరాల సమయంలో మంజూరై వివిధ కారణాల వల్ల అసంపూర్తిగా నిలిచిపోయిన నాలుగు రహదారుల పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం అంచనాలను సవరించింది. గుంటూరు - అమరావతి, గుంటూరు - పర్చూరు, గుంటూరు - చీరాల, చుట్టుగుంట - కార్పొరేషన్ ఆఫీసు రోడ్లను నగర పరిధిలో అభివృద్ధి చేసేందుకు రూ. 42.31 కోట్లతో అంచనాలను సవరించింది. అలానే ఆటోనగర్ నుంచి నగరపాలకసంస్థ కార్యాలయం వరకు రోడ్డు అభివృద్ధికి రూ. 5.51 కోట్లను తాజాగా మంజూరు చేసింది. నగరపాలకసంస్థ త్వరితగతిన ఆయా రోడ్లలో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులను పూర్తి చేసినట్లు అయితే తాము మూడు నెలల వ్యవధిలో నగర రహదారుల రూపురేఖలే మార్చేస్తామని తెలిపారు.

## కులాలను అడ్డుపెట్టుకొని సీఎం కావాలని జగన్ కలలు

**ఆంధ్రజ్యోతి - గుంటూరు:** వైసీపీ అధినేత జగన్ కులాలను అడ్డుపెట్టుకొని ముఖ్యమంత్రి కావాలని కలలు కంటున్నాడని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాల్ వజీర్ ఆరోపించారు. మంగళవారం ఆయన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనను దించడానికి జగన్ తండ్రి రాజశేఖర్‌రెడ్డి హైదరాబాద్‌లో 400మంది ముస్లింలను చంపించిన చరిత్ర ప్రజలందరికి తెలుసన్నారు. నంద్యాల ఎన్నికలలో ముస్లింలను మాయచేయడానికి వైసీపీ ప్రయత్నిస్తుందంటూ ధ్వజమెత్తారు. టీడీపీ ప్రభుత్వం ముస్లీంల అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు హనుమంతరావు, మొక్కపాటి అనిల్, కార్యనిర్వాహక కార్యదర్శి బొబ్బిలి రామారావు, కొల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

## రైల్వే సీనియర్ డీవోఎం సేవలు నిరుపమానం

రైల్వే గుంటూరు సీనియర్ డీవోఎంగా పని చేసి రిటైర్డు అయిన సత్యన్నారాయణ ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహించారని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజనల్ సెక్రెటరీ బీకే విశ్వేశ్వరరావు అన్నారు. మంగళవారం సంఘ్ కార్యాలయంలో సత్యన్నారాయణకు వీడ్కోలు సభ జరిగింది. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గుంటూరు రైల్వే డివిజన్‌లో సబ్ వేల నిర్మాణం, ఇతరత్రా పనులు నిర్వహించేందుకు చేపట్టిన బ్లాక్‌లలో డీవోఎం శక్తివంచన లేకుండా పని చేసి డివిజన్‌కు పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టారని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్ఎం వీజీ భూమా, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ సైమన్ పాల్గొన్నారు.

## త్రికోటేశ్వరుని దర్శించుకున్న రూరల్ ఎస్పీ



**నరసరావుపేట రూరల్:** ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వరుని రూరల్ ఎస్పీ వెంకట అప్పల నాయుడు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అధికారులు ఎస్పీని శాలువాతో సత్కరించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రూరల్ సీఐ బీ ప్రభాకర్, టూటౌన్ సీఐ సీహెచ్ సాంబశివ రావు, రూరల్ ఎస్ఐ ఏవీ బ్రహ్మం ఉన్నారు.

**డీఆర్‌డీఏ టీటీడీసీ కేంద్రాన్ని సందర్శన**

మండలంలోని డీఆర్‌డీఏ టెక్నికల్ ట్రైనీ డెవలప్‌మెంట్ సెంటర్ కోటప్పకొండలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం రూరల్ ఎస్పీ సందర్శించారు. నెహ్రూ యువ శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో ఎంపిక చేసిన యువతకు గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన వారికి శిక్షణా కార్యక్రమం జరుగుతుంది. పింఛన్‌లు, స్వచ్ఛ భారత్, సోషల్ మీడియా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు తదితర అంశాలలో యువతకు శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న యువకులతో ఎస్పీ ముచ్చటించారు. అగ్నిమాపక శాఖ అధికారులు ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యల గురించి శిక్షణ పొందుతున్న యువకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కో-ఆర్డినేటర్ సీతారామ్, శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన పిల్లలు జాతి సంపద

● ఎంఆర్ టీకాల కార్యక్రమం ప్రారంభం

● 10,40,555 మందికి వ్యాక్సిన్ వేయాలని లక్ష్యం

● కలెక్టర్ కోన శశిధర్ వెల్లడి

**గుంటూరు (మెడికల్):** ఆరోగ్యవంతమైన పిల్లలు జాతి సంపద అని కలెక్టర్ కోన శశిధర్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 9నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు మీజిల్స్ రూబెల్లా టీకాల కార్యక్రమం గుంటూరు ఏటీ అగ్రహారంలోని ఎస్‌కేబీఎం ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభమైంది. కలెక్టర్ శశిధర్, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ షేక్ జానీమూన్, శాసనమండలి సభ్యుడు డాక్టర్ ఏఎస్ రామకృష్ణ, గుంటూరు పశ్చిమ శాసనసభ్యుడు మోదుగుల వేణుగోపాలరెడ్డి తదితరులు ఎంఆర్ వ్యాక్సినేషన్ శిబిరం ప్రారంభించారు. పిల్లలకు టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు జాయింట్ కలెక్టర్-2 ముంగా వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రాణాంతకవ్యాధులైన తట్టు, రూబెల్లా తమ పిల్లలకు సోకకుండా ఎంఆర్ వ్యాక్సిన్ ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఎంఆర్ టీకా కార్యక్రమం విస్తృతంగా చేపట్టాయని తెలిపారు. మీజిల్స్ వల్ల చిన్నపిల్లలకు న్యూమోనియా, మెదడువాపు వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. గర్భంతో ఉన్న మహిళలకు రూబెల్లా సోకితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. దృష్టి లోపం, వినికిడి లోపం, మెదడు, గుండె సంబంధిత లోపాలు కలుగుతాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న మీజిల్స్, రూబెల్లా మరణాల్లో 40 శాతం మన దేశంలోనే సంభవించడం ఆందోళనకరమన్నారు. ఇకపై అలాంటి పరిస్థితి ఎదురుకాకూడదని ప్రభుత్వాలు ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. జిల్లాలో 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వయస్సు ఉన్న 10 లక్షల 40 వేల 555 మంది పిల్లలకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు కలెక్టర్ పునరుద్ఘాటించారు. భవిష్యత్తులో జిల్లాలో మీజిల్స్ రూబెల్లా వ్యాధులతో మరణాలు సంభవించకూడదన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది, ఇళ్లల్లో, బడుల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, ఉన్న ప్రతి పిల్లవానికి టీకా వేయించాలని ఆయన సూచించారు. బడి బయట ఉన్న పిల్లలకు కూడా ఎంఆర్ టీకాలు వేయించాలని కలెక్టర్ ఆదేశించారు.



విద్యార్థినికి టీకా వేస్తున్న ఆరోగ్య సిబ్బంది, చిత్రంలో కలెక్టర్ శశిధర్, జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్, ఎమ్మెల్యే మోదుగుల, ఎమ్మెల్సీ రామకృష్ణ, వైద్యాధికారులు

### ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే ధ్యేయంగా...

రాష్ట్రప్రభుత్వం ఆరోగ్యాంధ్రప్రదేశ్, ఆనందాంధ్రప్రదేశ్ దిశగా అడుగులువేస్తున్న తరుణంలో పిల్లలకు తట్టు, రూబెల్లా నివారణకు టీకాల కార్యక్రమం ప్రవేశపెట్టడం మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ ఏఎస్ రామకృష్ణ తెలిపారు. జిల్లాలో అర్హులైన ఏ ఒక్క పిల్లాడిని విడిచిపెట్టకుండా ఎంఆర్ వ్యాక్సిన్‌వేయాలని ఆరోగ్యసిబ్బందికి విజ్ఞప్తి చేశారు. ఈ టీకాల కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ రెడ్డి శ్యామల మాట్లాడుతూ గతంలో పిల్లలు టీకాలు తీసుకున్నప్పటికీ ప్రస్తుత శిబిరాల్లో మరోసారి పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ఎంఆర్ టీకా మందు పూర్తి సురక్షితమైనదన్నారు. టీకావేసిన తర్వాత దానిపై రుద్ద కూడదని ఆమె సూచించారు. జిల్లా పరిషత్ ఛైరపర్సన్ షేక్ జానీమూన్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఆరు నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులు అందరికీ ఎంఆర్ టీకాలు వేయించేలా తగిన ఆదేశాలు ఇస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఎండీ హిదాయత్ మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే అభివృద్ధి దిశగా సాగుతుందని, ఈ దిశగా ప్రభుత్వాలు మీజిల్స్ రూబెల్లా నివారణకు ఎంఆర్ వ్యాక్సిన్ ప్రవేశపెట్టడం హర్షణీయమన్నారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని కోరారు. పిల్లల ఆరోగ్యంపై చేపట్టిన టీకాల కార్యక్రమంలో అందర భాగస్వాములను కావాలన్నారు. కార్యక్రమంలో డీఐవో డాక్టర్ ఎం.సుహాసిని, జెడ్పీ సీఈవో ఎస్.వెంకటసుబ్బయ్య, జిల్లా విద్యా శాఖాధికారి రఘుకుమార్, యూనిసెఫ్ ప్రతినిధి ముఖేష్‌కుమార్ ఝా, మీజిల్స్ ఎస్‌ఎంవో డాక్టర్ ఆర్ శ్రీధర్, లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సి.బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

### సందడి వాతావరణంలో టీకాలు షురూ...

సభ ముగిసిన తర్వాత ఎస్‌కేబీఎం పాఠశాలలో సుమారు 850మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాల కార్యక్రమం అధికారులు ప్రారంభించారు. బాలబాలికలకు వేర్వేరుగా వ్యాక్సిన్ కేంద్రాలు ఏర్పాటుచేశారు. వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ఆరు వైద్యబృందాలు ఈ కార్యక్రమం నిర్వహించాయి. టీకాలు వేసిన తర్వాత పిల్లల ఎడమ చేతి బొటన వేలిపై వయలెట్ జంక్షన్‌తో సిరా గుర్తుపెట్టారు. అదేవిధంగా వ్యాక్సిన్ వేయించుకున్న పిల్లలకు ధ్రువీకరణ పత్రం కూడా అందజేశారు. వ్యాక్సిన్ వేయడానికి ముందుకు విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీచేశారు. విద్యార్థులే కాకుండా సమీప ప్రాంతాలకు చెందిన చిన్నారులను కూడా ఈ పాఠశాలకు తెచ్చి ఎంఆర్ వ్యాక్సినేషన్ చేయించారు. పాఠశాలలో విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.



ధ్రువీకరణ పత్రాలు చూపుతున్న విద్యార్థినులు

● వానలు కురవాలని కప్పతల్లి ఉత్సవం



కరువుకాటకాల నుంచి కాపాడాలని కోరుతూ భట్రుపాలెంలో కప్పతల్లి ఉత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామస్థులు వేపమండలతో కర్రకు కప్పతల్లిని కట్టి, కనకతప్పెట్లతో ఊరేగింపుగా వెళ్లారు. మహిళలు నీళ్లబిందెలతో వారుపోసి పసుపుకుంకుమ చల్లి హారతులిచ్చారు. అనంతరం బొడ్రాయికి నీళ్లుపోసి పూజాకార్యక్రమాలు ముగించారు. గ్రామస్థులు ఐక్యంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. - భట్రుపాలెం (దాచేపల్లి)

● వినుకొండలో భారీవర్షం



వేసవిని తలపిస్తున్న పరిస్థితుల్లో వినుకొండలో మంగళవారం సుమారు రెండు గంటల సేపు ఉరుములతో కూడిన భారీవర్షం కురిసింది. పాఠశాలలు వదిలే సమయానికి వర్షం ప్రారంభమవడంతో వర్షపు నీటిలోనే విద్యార్థులు తమ ఇళ్లకు చేరుకున్నారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండి సైడ్ డ్రైన్స్‌లోని మురుగునీరు వర్షపునీటితో కలిసి రోడ్లపై పారడంతో పట్టణ ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. - వినుకొండ

# అల్పాహారం తీసుకున్నాకే ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలి

● డీఐవో డాక్టర్ సుహాసిని సూచన

**గుంటూరు (మెడికల్):** జిల్లాలో వివిధ పాఠశాలల్లో విద్యార్థులు ఉదయం అల్పాహారం తీసుకున్నట్లు నిర్ధారించిన తర్వాతే మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని తెలిపారు. ఈ మేరకు మంగళవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మంగళవారం నుంచి ఎంఆర్ టీకాల కార్యక్రమం ప్రారంభించారు. 9 నెలల వయసు నుంచి 15 ఏళ్ల బాలబాలికల వరకు అందరికీ ఈ వ్యాక్సిన్ వేయాలని ఆరోగ్యశాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో వ్యాక్సినేషన్ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలను డీఐవో డాక్టర్ సుహాసిని వివరించారు. పిల్లలు దగ్గు, జ్వరం, విరేచనాలు, ఫిట్స్ వంటి అనారోగ్యంతో బాధపడుతుంటే ఉపాధ్యాలు ఆ విషయం గమనించి ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని ఆమె కోరారు. ఇవి పూర్తిగా తగ్గిన తర్వాతే ఎంఆర్ వ్యాక్సిన్ ఇవ్వాలని, అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలకు వ్యాక్సినేషన్ చేయవద్దని సూచించారు. ఆరోగ్యవంతమైన పిల్లలకు వ్యాక్సిన్ వేసిన తర్వాత కనీసం 30నిమిషాల పాటు వైద్య సిబ్బంది తమ పర్యవేక్షణలో ఉంచుకోవాలని డాక్టర్ సుహాసిని సూచించారు.

# మిర్చియార్డుకు సాంకేతిక సహకారం

● నేడు జరిగే సదస్సుకు హాజరుకానున్న ఎన్‌ఆర్‌ఐల బృందం ● కాగితరహిత పరిపాలనే లక్ష్యంగా అడుగులు

**ఆంధ్రజ్యోతి, గుంటూరు:** మిర్చి యార్డును సాంకేతికపరంగా ముందుకు తీసుకెళ్లేందుకు పాలకవర్గం నిర్ణయించింది. ఇప్పటికే అమలులోకి తీసుకొచ్చిన ఈ-మార్కెటింగ్‌ని మరో ఎత్తుకు తీసుకెళ్లేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇటీవల విదేశాలకు వెళ్లిన మిర్చియార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు అక్కడి ఎన్‌ఆర్‌ఐల చర్చించి సాంకేతిక సహకారాన్ని కోరారు. ఆ మేరకు జిల్లా కేంద్రానికి వచ్చిన ఎన్‌ఆర్‌ఐలు ప్రాథమికంగా యార్డుని సందర్శించి ఇక్కడ అమలులో ఉన్న టెక్నాలజీని పరిశీలించారు. త్వరలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలుచేయనున్న ఈనామ్ గురించి తెలుసుకొన్నారు. మొత్తం కాగిత రహితం చేసేందుకు సాంకేతిక సహకారాన్ని ఇచ్చేందుకు వివిధ కంపెనీల సీఈవోలు వచ్చారు. వారు బుధవారం యార్డులో అధి కారులు, పాలకవర్గ సభ్యులు, ఎగుమతి, దిగుమతి వ్యాపారస్థులతో సమావేశమై చర్చించనున్నారు.



రెండేళ్ల క్రితమే గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (మిర్చి యార్డు)లో టెక్నాలజీ యుగం ప్రారంభమైంది. అప్పటివరకు సాధారణంగా ఉన్న పరిపాలనను ఈ-మార్కెటింగ్ విధానంతో కొత్తపుంతలు తొక్కించారు. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పర్సన్ ఇన్‌చార్జి హోదాలో అప్పటి జాయింట్ కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ప్రయత్నించారు. అయితే ఆ విధానాల అమలులో డేటా ఎంట్రీ అధికంగా ఉండటంతో కొన్నింటిని పక్కన పెట్టేశారు. గత మిర్చి సీజన్‌లో టెక్నాలజీపరంగా ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో సమస్యలు ఉత్పన్నం కాలేదు. అయితే ప్రస్తుతం అమలులో ఉన్న టెక్నాలజీలో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని మిర్చియార్డుతో పంచు కొనేందుకు ఎన్‌ఆర్‌ఐలు ముందుకొచ్చారు.

మంగళగిరిలో ఒక సాఫ్ట్‌వేర్ సంస్థని త్వరలోనే ప్రారంభించబోతున్న నందూతో పాటు శ్రీహరి మందాడి, శ్రీనివాస్ బీమినేని, ఎంఎం కృష్ణ తదితరులు బుధవారం యార్డుకు వచ్చి సదస్సులో పాల్గొననున్నారు. ప్రధానంగా యార్డులో అవినీతిని తగ్గించేందుకు టెక్నాలజీని విస్తృతపరచడం, కల్తీ విత్తనాలను గుర్తించేందుకు అందుబాటులో ఉన్న యంత్రాల గురించి వివరించడం, గేటులో మిరపకాయల టిక్కీలు లోపలికి వచ్చినప్పటి నుంచి ట్రేడింగ్ అయి బయటకు వెళ్లే దశ వరకు అంతా కాగితరహితం చేయడం ఎలాగో వివరిస్తారు. వచ్చే మిర్చి సీజన్ నాటికి యార్డుని సాంకేతికంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని యార్డు ఛైర్మన్ మన్నవ తెలిపారు. బుధవారం జరిగే సదస్సుకు వ్యాపారస్థులు హాజరై తమ సందేహాలను, ఎలాంటి అవుట్‌పుట్ కోరుకొంటున్నారో ఎన్‌ఆర్‌ఐల బృందానికి తెలియజేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

## చైర్మన్ 'పెండేల'కు సత్కారం



తెనాలి రూరల్: ఇటీవల మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన పెండేల వెంకట్రావును ఇంజనీర్స్ అండ్ లైసెన్స్‌డ్ సర్వేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో పలువురు ఇంజనీర్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు పాల్గొని చైర్మన్‌కు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలీఖాన్, సుబ్రహ్మణ్యం, రవీంద్ర, సాయి, ఠాగూర్ పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

తెనాలి రూరల్ : స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ తెనాలి ప్రాజెక్టు పరిధిలోని బాలాజీరావుపేట, చినరావూరు తదితర ప్రాంతాల్లో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించారు. అందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో సీడీపీవో శైలజ గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు శేషుకుమారి, సౌజన్యశ్రీ, కౌన్సిలర్ గుమ్మడి రాంబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు రాజకుమారి, ఇందిర, అరుణ పాల్గొన్నారు.

## నేడు స్వచ్ఛ తెనాలి

తెనాలి రూరల్ : పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెలా రెండో తేదీన నిర్వహిస్తున్న స్వచ్ఛ తెనాలి స్థానిక మార్కెట్ ఏరియా నుంచి ప్రారంభం అవుతుందని కమిషనర్ కె.శకుంతల మంగళవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నాలుగు వాహనాలు సీజ్

తెనాలి క్రైం : రికార్డులు సక్రమంగా లేని నాలుగు వాహనాలను సీజ్ చేసినట్లు తెనాలి ఎంవీఐ బి.సత్యనారాయణప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయంలో మాట్లాడారు. నారాకోడూరు-నందివెలుగు రహదారిలో నిర్వహించిన తనిఖీల్లో ఏడు వాహనాలకు రికార్డులు లేనట్లు గుర్తించామన్నారు. వీటిలో నాలుగు వాహనాలను సీజ్ చేసి డిపోకు తరలించగా, మిగిలిన వాటిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. రూ.30 వేలు అపరాధ రుసుం జమ అయినట్లు పేర్కొన్నారు.

# నారుమళ్లలో ఎలుకల బెడద





నారుమళ్లను కాపాడేందుకు బుట్టలు పెడుతున్న రైతులు, ఎలుకల రంధ్రాలను పూడ్చుతున్న రైతులు

కొల్లిపర : ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో పాటు వాతావరణం అనుకూలించటంతో రైతులు వరి నారుమళ్లు ముమ్మరంగా పోశారు. ముందస్తుగా పోసిన నారుమళ్లపై ఎలుకలు దాడి చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు వేలాది రూపాయలు నష్టపోతున్నారు. గత ఏడాది ఎలుకల దాడితో రైతులు భారీగా నష్టపోయారు. ఈ ఏడాది కూడా దాదాపు అదే పరిస్థితి నెలకొంది. సాగు ఖర్చుతో పాటు ఎలుకలు పట్టించే వ్యయం పెరగటంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎకరం నారుమడిలో ఎలుకలు పట్టినందుకు రూ. 1500 నుంచి రూ.రెండు వేల వరకు ఖర్చవుతోందని రైతులు వాపోతున్నారు. నారుమళ్ల ఖర్చు కూడా ఈ ఏడాది మరింత పెరిగిందని రైతులు చెబుతున్నారు.

### ఎలుక పట్టినందుకు రూ.15..

వరి సాగు వ్యయంతో పాటు ప్రస్తుతం ఎలుకలను పట్టించే ఖర్చు కూడా చేరిపోయింది. ఒక్కొక్క ఎలుకను పట్టినందుకు రూ.15 వరకు ఖర్చు అవుతుందని రైతు గుడిబండి వెంకటరెడ్డి తెలిపారు. ఎకరం నారుమడిలో రోజుకు 50 నుంచి 60 వరకు ఎలుకలు బుట్టలో పడుతున్నాయన్నారు.



గుడిబండి వెంకటరెడ్డి

### ఎలుకల మందు పంపిణీ చేయాలి..

వ్యవసాయ శాఖ ద్వారా ఈ సంవత్సరం ఎలుకల మందును పంపిణీ చేయకపోవడంతో రైతులు పలు ఇబ్బందులకు గురౌతున్నట్లు రైతు వుయ్యూరు వేమారెడ్డి తెలిపారు. ఎరువుల ధరలు, కూలీల ఖర్చులతో పాటు ఇతర ఖర్చులు పెరగటంతో వ్యవసాయం చేయాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



వుయ్యూరు వేమారెడ్డి

# పట్టణాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

## మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు

తెనాలి రూరల్ : పట్టణ అభివృద్ధి, సుందరీకరణలో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు కోరారు. స్థానిక 24వ వార్డులో మంగళవారం మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ పినపాటి రవీంద్ర తదితరులతో కలిసి ఆయన పర్యటించారు. పినపాడు, రెండు గేట్ల మధ్య, రెడ్లబజారు, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. బలిజేపల్లివారివీధిలో రైతుబజార్‌ను పరిశీలించారు. వార్డు ప్రజలు ఖాళీ స్థలాలలో మొక్కలు పెరగడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, కొన్ని ప్రాంతాలలో కాల్వలు నిర్మించాలంటూ కోరారు. చైర్మన్ వెంకట్రావు మాట్లాడుతూ హనుమాన్‌వీధి, నార్లవారివీధిలో కాల్వలు నిర్మించాల్సి ఉందని త్వరలో పనులు ప్రారంభించే ఏర్పాట్లు చేస్తామన్నారు. రైతుబజార్ వద్ద మరుగుదొడ్ల అంశంపై అధికారులతో చర్చిస్తామని తెలిపారు. పినపాడు వాటర్ ట్యాంకు వద్ద రోడ్డు విస్తరణ చేయనున్నట్లు తెలిపారు. శాంతినగర్ కాలనీలో ఇంటింటికి మంచినీటి కుళాయిలు ఇచ్చే పనులు జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆశీర్వాదం, రవీంద్ర, ప్రేమ్‌కుమార్, అసిస్టెంట్ కమిషనర్ విజయసారధి, టీపీబీవో శారద, ఏఈ కిషోర్, టీడీపీ నాయకులు యక్కల శ్రీమన్నారాయణ, సురేష్, అంకమ్మరావు, బుజ్జి, శివయ్య, శంకరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కాల్వలు పరిశీలిస్తున్న చైర్మన్ వెంకట్రావు

## 'మన వీరవనితలు' పుస్తక ఆవిష్కరణ




పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డీజీపీ సాంబశివరావు

తెనాలి కల్చరల్ : పట్టణానికి చెందిన బాలసాహితీవేత్త అబ్దుల్ హకీంజాని రచించిన మన వీర వనితలు పుస్తకాన్ని రాష్ట్ర డీజీపీ నండూరి సాంబశివరావు ఆవిష్కరించారు. విజయవాడలోని తన కార్యాలయంలో సోమవారం రాత్రి పుస్తకాన్ని ఆవిష్కరించారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. భారత స్వాతంత్రోద్యమంతో పాటు ఆంధ్రోద్యమం, తెలంగాణ విమోచనోద్యమంలో పాల్గొన్న సరోజినీనాయుడు, దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఐలమ్మ, భారతీ రంగా, దువ్వూరి సుబ్బమ్మ, మాసూమా బేగం, మొహిద్దీన్ ఖాతిన్, తెనాలి ప్రాంతానికి చెందిన కల్లూరి తులశమ్మ, కొల్లా కనకవల్లి తాయారమ్మల జీవిత చరిత్రలను ఇందులో పొందుపరిచారు.

## టీకాలు వేయిస్తే వ్యాధులకు దూరం

### - ఆర్డీవో నరసింహులు



వ్యాక్సిన్ పంపిణీలో ఆర్డీవో, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుబ్రహ్మణ్యం

తెనాలి రూరల్ : ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ సూచించిన ప్రకారం చిన్నారులకు సకాలంలో టీకాలు వేయిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఆర్డీవో జి.నరసింహులు పేర్కొన్నారు. స్థానిక మారీసుపేటలోని ఎన్‌టీఆర్ ప్రభుత్వ పాఠశాలలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ మంగళవారం ఆయన ప్రారంభించారు. ఆర్డీవో మాట్లాడుతూ తట్టు, రూబెల్లా వ్యాధులను సంపూర్ణంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. నిర్దేశించిన సమయంలో టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. చైర్మన్ పెండేల వెంకట్రావు మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో కలిపి 117 పాఠశాలల్లో 34 వేల మందిపైగా విద్యార్థులకు వ్యాక్సిన్ అందించనున్నట్లు తెలిపారు. డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తట్టు, రూబెల్లా వ్యాధులను పారదోలాలంటే ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలన్నారు. కమిషనర్ శకుంతల మాట్లాడుతూ పట్టణంలో పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలు, ఇంటింటికి తిరిగి అందరికీ టీకాలు అందేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంహెచ్‌వో డాక్టర్ రమణ, హెచ్ఎం ఎం.ఉమామహేశ్వరరావు, హెచ్‌వీ ప్రమీల, ఏఎన్ఎం విజయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెనాలి రైతు బజారులో

కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా- 42, వంకాయ- 44, బెండ- 20, మిర్చి- 38, కాకర-28, బీర-8, క్యాబేజీ- 17, క్యారెట్-54, దొండ-18, బంగాళదుంప-15, ఉల్లిపాయలు-20, గోరుచిక్కుడు-26, దోస-12, సొర-14, పొట్ల-10, అరటి(1)-5, చామ-28, పెద్దచిక్కుడు-30, ములక్కాయ-7, ఆకుకూర-కట్ట-3, బీట్ రూట్- 32, కీర-32, బీన్స్-62, క్యాప్సికం-48, నిమ్మకాయలు (డజను)-12



## వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం ఉదయం 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాల భోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

## తెనాలి సినిమా గైడ్

**పెమ్మసాని**- గౌతమ్‌నంద, **స్వరాజ్**- శమంతకమణి , **వీనస్**- దండుపాళ్యం 2, **గీయిటీ** - బాహుబలి, **ప్రియ**- ఫిదా, **శ్రీప్రియ** - దువ్వాడ జగన్నాథం, **అలంకార్** - విక్రమార్కుడు, **లక్ష్మీ**- నిన్ను కోరి, **శ్రీలక్ష్మీ** - వైశాఖం, **సంగమేశ్వర్**- గౌతమ్ నంద, **మినీ సంగమేశ్వర్**- వాసుకి

## హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

**సమయం :** ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

**ఫోన్ నెంబర్** : 08644-225900

## వివాహిత, బాలుడి అదృశ్యం



**తెనాలి క్రైం :** మండలంలోని కొలకలూరుకి చెందిన కమాదుల అనురాధ అనే వివాహిత కుమారుడితో సహా అదృశ్యమయ్యింది. రూరల్ ఎస్ఐ జయకుమార్ వివరాల ప్రకారం.. బీసీ కాలనీకి చెందిన అనురాధ ఊరూరా తిరుగుతూ వెంట్రుకలు సేకరిస్తుంటుందని తెలిపారు. ఈ నెల 25న ఉదయం ఏడు గంటలకు కుమారుడు భగత్‌తో కలిసి ఇంటి నుంచి వ్యాపార నిమిత్తం వెళ్లినట్లు చెప్పారు. నేటి వరకు తిరిగి రాలేదని, బంధువుల ఇళ్లకు వెళ్లకపోవడంతో తల్లి తెల మేకల ఆదిలక్ష్మి కుమార్తె, మనుమడి అదృశ్యంపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## హెల్మెట్ ధరించకుంటే జరిమానా



**తెనాలి క్రైం :** వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే జరిమానా తప్పదని రూరల్ ఎస్ఐ టి.అనీల్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన నందివెలుగు గ్రామ వంతెనపై తనిఖీలు నిర్వహించి హెల్మెట్ ధరించని 14 మంది వాహనదారులకు జరిమానా విధించారు. మేము హెల్మెట్ ధరించాం.. మీరు ధరించండి, ప్రమాదంలో ప్రాణరక్షణగా హెల్మెట్ ధారణ వినియోగపడుతుందని వాహనదారులకు సూచించారు.

## గ్యాస్ లీకై పూరిళ్లు దగ్ధం

**- రూ.లక్ష ఆస్తి నష్టం**

**తెనాలి క్రైం :** మండలంలోని కొలకలూరుకి చెందిన తాళ్లూరి సుధాకర్ ఇంటిలో వంట గ్యాస్ లీకై మంగళవారం అగ్నిప్రమాదం జరిగింది. తెనాలి ఫైర్ సిబ్బంది సమాచారం మేరకు కొలకలూరు మఠంబజారుకు చెందిన సుధాకర్ ఇంటిలో మహిళలు వంట చేస్తుండగా గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంటిలోని వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయినట్లు తెలిపారు. బాధితుల సమాచారంతో ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు అర్పినట్లు వివరించారు. దాదాపు రూ.లక్ష మేర ఆస్తి నష్టం సంభవించినట్లు వివరించారు.

## విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు



**కొల్లూరు :** జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. మంగళవారం బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ కోసూరి అప్పయ్య తట్టు నివారణ టీకాలు ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు రవిబాబు, హెచ్ఎంలు నాగపాప, ఉషాకుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్బారావు, సూపర్‌వైజర్ ఎంబీసీ రాజు, ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరవీరుల స్మారక దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను వెల్లడిస్తున్న చైర్మన్ వెంకట్రావు, కమిషనర్ శకుంతల

**తెనాలి రూరల్ :** స్థానిక పాత బస్టాండ్ ప్రాంతంలోని రణరంగ చౌక్‌లో ఈ నెల 12వ తేదీ అమర వీరుల స్మారక దినోత్సవ ఏర్పాట్లను మంగళవారం మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ కె.శకుంతల తదితరులు పరిశీలించారు. అనంతరం పురపాలక సంఘంలోని చైర్మన్ చాంబర్‌లో అధికారులు, పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. 12న జరిగే కార్య క్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సన్మానాలు, ఎన్‌సీసీ విద్యార్థుల కవాతు, వేదిక ఏర్పాట్ల వంటి వివిధ అంశాలపై చర్చించారు. చైర్మన్ వెంకట్రావు మాట్లాడుతూ, 12వ తేదీ ఉదయం 9 గంట లకు సభా కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్ర గిరిజన సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు నక్కా ఆనంద బాబు, ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో పాటు పలువురు వీఐపీలు, పట్టణంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. కమిషనర్ శకుంతల మాట్లాడుతూ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా గాంధీచౌక్ నుంచి రణరంగ చౌక్ వరకు ఎన్‌సీసీ విద్యార్థులతో కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ముందుగానే ఆయా పాఠశాలలో వక్తృత్వం, వ్యాసరచన వివిధ అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబ సభ్యులను సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, పట్టణంలో వివిధ రంగాలలో ప్రముఖులఘునన సత్కరించనున్నట్లు చెప్పారు. కార్యక్రమం అందరూ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ బి.విజయసారధి, ఎన్ఈసీ ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్, పట్టణ రంగస్థల కళాకారుల సంఘ కార్యదర్శి సత్యనారాయణశెట్టి, ఎస్.హరికృష్ణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం

**టీడీపీ మండల అధ్యక్షుడు చినకోటిరెడ్డి**



వాహనాలు పంపిణీ చేస్తున్న చినకోటిరెడ్డి

**కొల్లిపర :** పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రం కొల్లిపర టీడీపీ కార్యాలయం వద్ద 90 శాతం సబ్సిడీపై వచ్చిన టీవీఎస్ ఎక్స్‌ఎల్‌ల పంపిణీ లో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. చినకోటిరెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల సొసైటీలో ఎస్సీలు సభ్యులుగా ఉంటన ప్రభుత్వం వారికి 90 శాతం సబ్సిడీపై టీవీఎస్ ఎక్స్‌ఎల్‌లను ఇస్తున్నట్లు తెలిపారు. టీవీఎస్ ఖరీదు 43వేల 500 ఉంటే లబ్ధిదారులు కేవలం 4350 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం ఎస్సీలను ఆదుకోవడం కోసమే 90 శాతం సబ్సిడీపై వాహనాలను ఇస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం వల్లభాపురం మత్స్యకారుల సొసైటీ సభ్యులైన అంబటిపూడి రాజకుమార్, బెజ్జం ప్రవీణ్‌లకు 90 శాతం సబ్సిడీపై వచ్చిన టీవీఎస్ ఎక్స్‌ఎల్‌లను టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు భీమవరపు బసివిరెడ్డి, కంచర్ల అమృతరాజు, ఆరే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు టీకాలను వేయించాలి

**పీఆర్ డీఈఈ బాపిరెడ్డి**

**కొల్లిపర :** పిల్లలందరికీ మీజిల్స్ రూబెల్లా టీకాలను వేయించాలని పంచాయతీరాజ్ డీఈఈ తాడిపర్తి బాపిరెడ్డి అన్నారు. మంగళవారం జడ్పీ ఉన్నత పాఠశాలలో మీజిల్స్ రూబెల్లా టీకాలను తహసీల్దార్ వెంకటరమణమూర్తి, డీఈఈ బాపిరెడ్డి ప్రారంభించారు. బాపిరెడ్డి రూబెల్లా కార్యక్రమాన్ని ఆరోగ్య సిబ్బంది విజయవంతం చేయాలన్నారు. తహసీల్దార్ వెంకటరమణమూర్తి మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్‌తో ప్రాణాంతమైన వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో మం డల వైద్యాధికారి రమావత్ శ్రీలతాబాయ్, ఎంఈవో ఆరి మండ బసవకుటుంబరెడ్డి, హెచ్ఎం నాగముణేంద్రరావు, సీహెచ్‌వో సౌభాగ్యలత, ఆరోగ్య విస్తరణాధికారులు అందె బాలచంద్రమౌళి, ఎం.రాజయ్య, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడంలో విఫలం

**వైసీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త శివకుమార్**

**వల్లభాపురం( కొల్లిపర ):** డెల్టాలో రబీలో వేసిన మినుము పూర్తిగా దెబ్బతిందని పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైనట్లు వైసీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఎస్సీ కాలనీలో గడప గడపకు వైసీపీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంవీ శివరామకృష్ణారెడ్డి, ఎంపీపీ తోడేటి చంటి, జడ్పీటీసీ భట్టిప్రోలు వెంకటలక్ష్మి, సర్పంచ్‌లు కనపాలు సుశీల, కట్టా భారతి, మండల ఉపాధ్యక్షుడు కల్లం వెంకటప్పారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పచ్చవ రమేష్, పాముల సునీత, నలుకుర్తి రత్నకుమారి పాల్గొన్నారు.

## పర్యావరణకు మొక్కలు నాటాలి

**తెనాలి అర్బన్ :** పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మొక్కలు పెంచాలని చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ పూర్ణిమ చెప్పారు. దేవీచౌక్‌లోని స్కూల్‌లో మంగళవారం స్మార్ట్ లివింగ్ నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏఎస్ఎన్ విద్యార్థుల రక్తదానం

**తెనాలి కల్చరల్ :** పట్టణానికి చెందిన ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు స్థానిక వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాలలో మంగళవారం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపులో రక్తదానం చేశారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం జాతీయ సేవా విభాగం, రెడ్‌క్రాస్ సొసైటీ గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహిం చినట్లు ఫార్మసీ కళాశాల కో-ఆర్డినేటర్ తమ్మ జ్యోతిబసు, ప్రిన్సిపల్ డాక్టర్ కంచర్లపల్లి వెంకటరమణలు తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ పాలక అధికారి రఘు, సువర్ణకుమార్, ప్రభుత్వ వైద్యశాల బ్లడ్‌బ్యాంకు డాక్టర్లు మధుసూదన్, ప్రభావతి, ఎన్ఎస్ఎస్ విశ్వవిద్యాలయ కో ఆర్డినేటర్ డాక్టర్ పీపీఎస్ పాల్ కుమార్‌లు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థికి నగదు ప్రోత్సాహం

**తెనాలి కల్చరల్ :** వాకర్స్ క్లబ్ తెనాలి-2 సభ్యులు భల్లం శివపద్మరాజు స్థానిక ఎన్‌సీఆర్ఎం స్కూల్‌లో ఏడో తరగతిలో మెరిట్ సాధించిన తరుణ్‌రాజుకు రూ.వెయ్యి ప్రోత్సాహం అందించారు. క్లబ్ గౌరవ అధ్యక్షుడు వీడీఆర్ మనోహర్, వైఎల్ నారాయణ, అధ్యక్ష, కార్యదర్శులు పి.రాజారావు, జి.మురహరిరావు, డాక్టర్ టి.లక్ష్మీనారాయణ, ఆర్.ఆనందరావు, హెచ్ఎం వి.ఉమామహేశ్వరరావు, ఎం.దుర్గాప్రసాద్‌రాజు, ఎల్.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**తెనాలి క్రైం :** తెనాలి బాలాజీరావుపేటకు చెందిన వ్యక్తినంటూ ఓ యువకుడు గుంటూరు జనరల్ ఆసుపత్రిలో జూన్ నెల 28న అనారోగ్యంతో చేరాడు. త్రీ టౌన్ పోలీసులు వివరాల ప్రకారం.. ఎం.రమేష్ అనే వ్యక్తి తనది తెనాలి బాలాజీరావపేటగా తెలిపి గుంటూరు గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 14న మృతి చెందినట్లు వివరించారు. ఆసుపత్రికి మృతుడి కోసం ఎవరూ రాకపోవడంతో అనాథగా పరిగణించి తెనాలి త్రీ టౌన్ పోలీసులకు ఆసుపత్రి సిబ్బంది సమాచారమిచ్చారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు. వయసు 30, నల్లగా, బక్క పలుచగా ఉన్నాడని గుర్తులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించాలి

**తెనాలి టౌన్ :** ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఎస్సీ వర్గీకరణపై ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కి వినతిపత్రం సమర్పించేటప్పుడు ఆయన మాటతీరు ఉమ్మడి రాష్ట్రాల నాయకుల ఆత్మ గౌరవాన్ని భంగం కలిగించేలా ఉన్నాయని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఉన్నం ధర్మారావు మాదిగ అన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద 8వ రోజు నిరాహార దీక్షలో మాట్లాడారు. అవమానపరిచే మాటలు వెనక్కి తీసుకుని కృష్ణమాదిగకు క్షమాపణ చెప్పాలని, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై కేసులు ఎత్తివేయాలన్నారు. ఏబీసీడీ వర్గీకరణ బిల్లుకు చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే తమ వంతు బాధ్యత వహించాలని కోరారు. అలా కాని పక్షంలో ఈ దీక్ష ఆమరణ నిరాహార దీక్షగా మలుచుతామన్నారు. దీక్షలో తెనాలి పట్టణ అధ్యక్షుడు కె.బోసు, గొరికపూడి బాలరాజు, తెనాలి రాజేష్, భూషణం తదితరులు పాల్గొన్నారు.

## వరి పైరులో ఊద నివారించండి

**కొల్లూరు :** వెద పద్ధతి వరి సాగులో ఊద ఎక్కువగా ఉందని ఏవో జి.ప్రేమ్‌సాగర్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనంతవరం, క్రాప గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో వెద పద్ధతి వరి సాగును ఏవో పరిశీలించారు. పైరులో పుల్లవిరుపు, ఊద వంటి గడ్డి జాతి మొక్కల నివారణకు ఎకరాకు రైస్‌స్టార్ 400 మందు, క్లించర్ 400 ఎంఎం మందును 200 లీటర్ల నీటిలో కలుపుకుని పిచికారీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో మోహన్, ఎంపీఈవోలు బిందు, భార్గవి, పవన్, విజయ్, రైతులు పాల్గొన్నారు.

## ఎన్‌ఈసీ క్యాడెట్ల స్వచ్ఛభారత్




**తెనాలి కల్చరల్ :** స్థానిక వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాల 22వ బెటాలియన్ ఎన్‌సీసీ క్యాడెట్ల ఆధ్వర్యంలో మంగళవారం రెండవ వార్డు హయ్యర్‌పేటలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. క్యాడెట్లు మొక్కలు నాటి, ట్రీ గార్డులను ఏర్పాటు చేశారు. పరిసరాల పరిశుభ్రత అనే అంశంపై స్థానికులకు అవగాహన కల్పించారు. హయ్యర్‌పేటను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఎన్‌సీసీ అధికారి ఎస్.నిరంజనరావు తెలిపారు. వార్డు కౌన్సిలర్ చిన్నం దమయంతి పర్యవేక్షించారు. కళాశాలకు చెందిన 120 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## చైనా వస్తువుల బహిష్కరణపై ర్యాలీ

**తెనాలి రూరల్ :** చైనా వస్తువులను ప్రతి ఒక్కరూ బహిష్కరించాలని మంగళవారం స్వదేవీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చైర్మన్ పెండేల వెంకట్రావు చేతుల మీదుగా చైనా వస్తువుల బహిష్కరణ కరపత్రాలను విడుదల చేయించారు. ఈ సందర్భంగా స్వదేశీ జాగరణ్ మంచ్ పట్టణ ప్రచార కార్యదర్శి పవన్‌కుమార్ మాట్లాడుతూ చైనా వస్తువుల వలన దేశీయ పరిశ్రమలు, కార్మికులు ఏ విధంగా నష్టపోతున్నారో ప్రజలకు వివరించేందుకు ఈ నెల 15వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంబటి మారుతీరాం, పొత్తూరి నాగేంద్రం, పి.ఆదిశేషయ్య, కె.మల్లికార్జునరావు, అవ్వారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వరి నారుమళ్ల పరిశీలన

**వేమూరు :** మండలంలోని వేమూరు, బలిజే పల్లిల్లో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఏవో రాగాల విజయబాబు వరి నారుమళ్లు పరిశీలించారు. ఆయా గ్రామాల్లో రైతు సమావేశాలు నిర్వహించారు. నారుమడు ల్లో ఊద నివారణకు సెంటుకు 60 ఎంఎల్ టించర్‌లో 20ఎంఎల్ నీరు కలిపి పిచికారీ చేయాలని, తుంగ, కలుపు మొక్కలు, గరిక నివారణకు నామిని గోల్డ్‌ను 20 ఎంఎల్‌ను నీటిలో కలిపి పిచికారీ, పూచిక, పుల్లవిరుపు నివారణకు రైస్‌స్టార్‌ను 60 ఎంఎల్‌ను పిచికారీ చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు హాజరయ్యారు.

## తల్లి పాల వారోత్సవాలు



**వేమూరు:** ఐసీడీఎస్ అమృతలూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని చదలవాడలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించారు. సూపర్‌వైజర్ హిమబిందు పర్యవేక్షణలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ సామ్రాజ్యం, ఎంపీటీసీ లక్ష్మీశివనాగేంద్రం, చదలవాడ, కాకర్లమూడి, కుచ్చెళ్లపాడు, వెల్లబాడు గ్రామాల కార్యకర్తలు, కేంద్రాలలోని పిల్లలు, గ్రామస్తులు, తల్లిదండ్రులు హాజరయ్యారు. ర్యాలీ అనంతరం బాలింతలు, గర్భిణులకు సమావేశం ఏర్పాటు చేసి తల్లిపాల ప్రయోజనాన్ని హిమబిందు వివరించారు.

## ఆక్రమణ తొలగింపు

**యడవూరు (అమృతలూరు) :** గ్రామంలో ఆక్రమణలను తహసీల్దార్ మంగళవారం తొలగింపజేశారు. పీఆర్ ఏఈకి అంగన్‌వాడీ భవన నిర్మాణానికి స్థలం అప్పగించి మార్కింగ్ ఇచ్చారు. పోలీసుల సహకారంతో ఆక్రమణలు తొలగింపు కొనసాగించారు. స్థానిక ఆక్రమణల తొలగింపునకు పంచాయతీకి హక్కులు ఉంటాయని తహసీల్దార్ వివరించారు.

## చిన్నారి మృతి

**అమృతలూరు :** ప్రమాదవశాత్తు మంచంపై నుంచి పడి చిన్నారి మృతి చెందిన ఘటన స్థానికంగా చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాసు వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చోడవరపు శంకరరావు కుమారుడు కార్తీక్ శాయి(3) సోమవారం మంచంపై నుంచి పడడంతో తలకు గాయం అయ్యింది. చికిత్స నిమిత్తం గుంటూరు వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## వంట సామగ్రి అందజేత



**అమృతలూరు :** స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి మంగళవారం అందజేశారు. పంచాయతీ సాధారణ నిధులతో గ్రామంలోని 7 అంగన్‌వాడీ కేంద్రాలకు ఒక్కొక్క కేంద్రానికి రూ.5 వేల విలువైన సామగ్రిని సర్పంచ్ కూచిపూడి సతీష్‌కుమార్, సీడీపీవో అనూరాధ, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసులు అందించారు. అన్న అమృతహస్తంను గర్భవతులు, బాలింతలు సద్వినియోగపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మరియాదేవి, కార్యదర్శి విజయరామ, రత్నప్రసాద్, వార్డు సభ్యులు పర్వతాలు, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# పెరవలి డ్రెయిన్‌పై కాలిబాట

## విద్యార్థుల ఫిర్యాదుకు స్పందించిన అధికారులు

**వేమూరు :** మండలంలోని పెరవలి డ్రెయిన్‌పై కూలిపోయిన వంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణానికి పనులు ప్రారంభించారు. వరుస వర్షాలతో నిర్మాణం పనికి ఆటంకం ఏర్పడటంతో పాటు అప్రోచ్ రోడ్డు, అడ్డుకట్టలు పూర్తిగా నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి. కనీసం కాలిబాట లేనందున పెరవలిపాలెం, పెరవలి గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. పెరవలిపాలెం నుంచి పెరవలి హైస్కూల్‌కు వచ్చే 170 మంది విద్యార్థుల చదువుకు ఆటంకం ఏర్పడింది. 15 రోజులైనా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదు. విద్యార్థులు సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ అధికారులను గుంటూరులో కలిసి వినతి పత్రం సమర్పించారు. కాలిబాట ఏర్పాటును కోరారు. ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులు స్పందించి మంగళవారానికి నీటి ప్రవాహాన్ని మళ్లిస్తూ కాలి బాటను ఏర్పాటు చేశారు. విద్యార్థులు యథావిధిగా పెరవలి పాఠశాలకు వెళుతున్నారు.



పెరవలి డ్రెయిన్‌పై ఏర్పాటు చేసిన కాలిబాట

# తట్టు, పొంగుల నుంచి రక్షణకు ఎంఆర్ టీకా





వ్యాక్సిన్ వేయిస్తున్న ఏఎంసీ చైర్మన్ విజయబాబు, టీకా వేయిస్తున్న ఎంపీడీఓ వీరాంజనేయులు, ఎంఈఓ శీనివాసరావు

**వేమూరు :** ప్రాణాంతకమైన తట్టు, పొంగు వ్యాధుల నుంచి రక్షణకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను మండలంలోని 17 గ్రామాల పరిధిలో ఆరు వేల మంది పిల్లలకు అందించనున్నట్లు పెరవలి పీహెచ్‌సీ వైద్యుడు దుర్గారావు తెలిపారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ నెల 11వ తేదీ వరకు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో, 12వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక కేంద్రాల ద్వారా వ్యాక్సిన్ అందజేస్తారని దుర్గారావు వివరించారు. 47 పాఠశాలల్లో వైద్య సిబ్బంది ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ధూళిపాళ్ల లక్ష్మి, టీడీపీ నాయకులు అమిరినేని రవి, యన్నం నాగరాజు, వై.సురేంద్ర, రాజేష్, ఉపాధ్యాయులు హాజరయ్యారు.

**దుగ్గిరాల:** తట్టు, పొంగు వ్యాధుల నివారణకు మీజిల్స్, రూబెల్లా వ్యాక్సినేషన్ మంగళవారం ప్రారంభించారు. ఎంపీడీఓ జి. వీరాంజనేయులు, ఎంఈఓ కాజ శ్రీనివాసరావు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. స్థానిక వీబీఎం పాఠశాలలో తహశీల్దార్ ఎం.స్వర్ణలత ప్రారంభించారు. గ్రామంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 2005 మంది పిల్లలకు గానూ 1810 మంది పిల్లలకు టీకాలు వేశామని ఈమని పీహెచ్‌సీ డాక్టర్ ఎం.కృష్ణవేణి తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించాలని ఆమె కోరారు. మొత్తం 11 బృందాలతో పాటు సీహెచ్‌ఓ టి.వరలక్ష్మి, పీహెచ్‌ఎన్ బి.ప్రమీల, ఎంపీహెచ్‌ఓ టి.సాంబశివరావు, డి.రఘు నాథ్‌బాబు, సూపర్‌వైజర్‌లు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

**కూచిపూడి(అమృతలూరు):** చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని ఎంపీపీ బొంతా నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సేక్రేడ్ ఆర్ట్స్ స్కూల్‌లో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ ఆమె వేశారు. అమృతలూరులో 660, మోపర్రు 550, ఇంటూరు 273, మూల్పూరు 585 మంది చిన్నారులకు ఆయా పీహెచ్‌సీల సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఆయా కార్యక్రమాల్లో వైద్యాధికారులు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్క్‌ఫెడ్ కొనుగోళ్లలో అక్రమాలను విచారించండి

**దుగ్గిరాల:** మార్క్‌ఫెడ్ ద్వారా స్థానిక పసుపు మార్కెట్ యార్డులో జరిగిన కొనుగోళ్లలో చైర్మన్ అక్రమాలకు పాల్పడ్డారని, వాటిపై సీబీఐ లేదా ఏసీబీతో విచారణ జరిపించాలని మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు నూతులపాటి శేషగిరిరావు డిమాండ్ చేశారు. స్థానిక జంపాలవారి కల్యాణ మండపంలో విలేకరుల సమావేశాన్ని మంగళవారం ఆయన ఏర్పాటు చేశారు. యార్డులో రూ.24 కోట్ల మేర కొనుగోళ్లు జరిగాయని, అధికారులు, చైర్మన్‌తో కుమ్మకయ్యారని ఆరోపించారు. 1.60 లక్షల బస్తాలను కొనుగోలు చేయగా 80 వేల బస్తాలు బినామీల సరుకని అన్నారు. మార్క్‌ఫెడ్ గోదాములకు వెళ్లే ప్రతి వంద బస్తాలకు ఐదు బస్తాలను తగ్గించి, యార్డు నుంచి లోడు చేశారని, రూ.2 వేల చొప్పున బయట రైతుల వద్ద కొనుగోలు చేసి, బినామీలతో రైతుల పేరిట మార్క్‌ఫెడ్‌కి విక్రయించారని అన్నారు. కొల్లిపర, దుగ్గిరాల పరిసర మండలాల్లో మాగాణి భూమిని కూడా పసుపు పంట భూమిగా రాయించి వీఆర్‌ఓ సర్టిఫికేట్లు తీసుకువచ్చారని ఆరోపించారు. నిజమైన రైతులకు న్యాయం జరగలేదని యార్డు అధికారులు చోద్యం చూశారని, వారిపైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చైర్మన్‌గా జీఓ లేకుండా కొనసాగు తున్నారని, దీనిపై యార్డు కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మం త్రుల దృష్టికి తీసుకువెళితే పట్టించుకుంటారనే నమ్మకం లేదని, సీఎం దృష్టికి తీసుకువెళ్లాలంటే పుణ్యకాలం గడచిపోతుందనే ఉద్దేశంతో తాను నేరుగా మీడియా దృష్టికి తీసుకురావలసి వచ్చిందని వివరించారు.



శేషగిరిరావు

## ముగిసిన ఫిషరీస్ సొసైటీ ఎన్నికలు

### అధ్యక్షుడిగా వల్లభనేని రామకృష్ణ



వల్లభనేని రామకృష్ణ

**వేమూరు :** మండలంలోని పెరవలి ఫిషరీస్ సొసైటీ ఎన్నికలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. మంత్రి నక్కా ఆనంద బాబు సలహా మేరకు స్థానిక టీడీపీ నాయకులు సొసైటీ సభ్యుల మధ్య సఖ్యత కుదిర్చి ఎన్నిక ఏకగ్రీవం చేశారు. పంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు నామినేషన్ల స్వీకరించారు. సొసైటీలో 29 మంది సభ్యులుండగా, వారిలో ఒకరు మృతి చెందారు. మిగతా 28 మందిలో బొమ్మిడి శ్రీనివాసరావు హాజరుకాలేదు. 27 మంది ఎన్నికలో పాల్గొన్నారు. సొసైటీకి 9 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. ఎన్నికైన 9 మంది డైరెక్టర్ల నుంచి కమిటీ ఎన్నిక జరిపారు. అధ్యక్షుడిగా వల్లభనేని రామకృష్ణ, ఉపాధ్యక్షుడిగా సైకం హరిబాబు, కార్యదర్శిగా నడకుదురు నాగరాజు, డైరెక్టర్లుగా ఒడుగు శివాజీ, అవనిగడ్డ వెంకటేశ్వరరావు, లంకె వెంకట శ్రీనివాసరావు, బడుగు వెంకట చిరంజీవి, కత్తి సాంబయ్య, బొమ్మిడి అంకమ్మరావు ఎంపికయ్యారు. బాపట్ల కో ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్ వీరాంజనేయులు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. షేక్ ఖాసీం, కె.అంకమ్మరావులు సహాయకులుగా ఉన్నారు. ఎస్ఐ మన్మధరావు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చేశారు. ఎన్నిక సజావుగా జరిగేందుకు టీడీపీ నాయ కులు విష్ణుమొలకల ముసలయ్య, ఉక్కుర్తి నాగయ్య, దండే శ్రీనివాసరావు, రవీంద్రబాబు, గాజుల బోసు, బండారు సూర్యనారాయణ (సూరిబాబు) కృషి చేశారు.

## అసూయతోనే ఆరోపణలు

### దుగ్గిరాల యార్డు చైర్మన్ సాంబిరెడ్డి



**దుగ్గిరాల:** మార్క్‌ఫెడ్ పసుపు కొనుగోళ్లలో తన బినామీల పాత్ర ఉందనే ఆరోపణలు అసూయతో చేసినవేనని దుగ్గిరాల యార్డు చైర్మన్ వంగా సాంబిరెడ్డి పేర్కొన్నారు. మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు నూతులపాటి శేషగిరిరావు మార్క్‌ఫెడ్ ద్వారా ఇటీవల జరిగిన పసుపు కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడినట్లు చేసిన ఆరోపణలపై మీడియా ప్రతినిధులు వివరణ కోరారు. చైర్మన్ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే సంకల్పంతో తెనాలి ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో రాష్ట్రమంత్రులు సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, ఆదినారాయణరెడ్డి, ప్రత్తిపాటి పుల్లారావులను కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్క్‌ఫెడ్ కొనుగోళ్లు జరిపిందని అన్నారు. బినామీ రైతులంటూ ఆరోపణలు అవగాహనా రాహిత్యం, బాధ్యతారాహిత్యంతో పార్టీ, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బ తీసేందుకు చేస్తున్న కుట్రలో భాగమని విమర్శించారు. దుగ్గిరాల యార్డులో కొనుగోళ్లకు సమయం సరిపోదనే ఉద్దేశంతో వేమూరు, కంకిపాడులలో కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించాలని మంత్రి నక్కా ఆనందబాబు ద్వారా కోరామని తెలిపారు. చిత్తశుద్ధితో రైతులకు మేలు చేస్తున్న తమపై బురదచల్లే ప్రయత్నం దురదృష్టకరమన్నారు. రైతులందరూ సంతోషంగా ఉన్నారని, ముఖ్యమంత్రిని వేనోళ్ల పొగుడుతున్నారని తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణలకు విచారణకు సిద్ధమని చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు గూడూరు వెంకట్రావు మాట్లాడుతూ కొన్నేళ్లుగా పార్టీకి దూరంగా ఉంటూ ఆరోపణలు చేయడంలో దురుద్దేశం దాగి ఉందన్నారు. మండల పార్టీ కార్యదర్శి తాడిబోయిన రాజగోపాల్, జంపాల శివకృష్ణ, యార్డు డైరెక్టర్లు యేమినేని కోటేశ్వరరావు, కోలా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## డ్వాక్రా మహిళలకు చేయూత

**యడ్లపాడు :** ఊరూరా పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలకు చేయూతనందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ పిల్లి స్టీఫెన్ కరుణాకర్ పేర్కొన్నారు. మంగళవారం వెలుగు మండల సమాఖ్య, పశుసంవర్ధకశాఖల ఆధ్వర్యంలో పశుగ్రాస క్షేత్రాల సాగుదారులకు మండల పరిషత్ కార్యాలయంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఒక ఎకరం పొలం కలిగిన డ్వాక్రా మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అవకాశం ఉందన్నారు. కౌలు రూపంలో పశుసంవర్ధకశాఖ రూ.20వేలు, పశుగ్రాసం పెంచినందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి రూ.15వేలు, గడ్డిని అమ్ముకోవడం ద్వారా రూ.40వేలు ఆదాయాన్ని పొందేందుకు వీలుందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం చేపట్టిన పథకాలలో ఇది ఒకటని అన్నారు.

## 104 సమాచారం

చంద్రన్న సంచార వైద్యబృందం బుధవారం ఉదయం యడ్లపాడు పీహెచ్‌సీ పరిధిలోని తిమ్మాపురం, సాయంత్రం దింతెనపాడులో వైద్యసేవలు అందిస్తుంది.

## ముఖ్యమైన ఫోన్ నంబర్లు

**నాదెండ్ల మండలం**

| | |
|---|---|
| తహసీల్దార్ | 9949096532 |
| నాదెండ్ల ఎస్ఐ | 9440900881 |
| పోలీస్‌స్టేషన్ | 08647-274333 |
| ఎంపీడీవో | 7032983503 |
| ఎంఈవో | 9949510729 |
| ఐసీడీఎస్ సీడీపీవో | 9491051609 |
| ఏఈ, విద్యుత్ శాఖ | 9440812331 |
| ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్ | 9100121478 |
| వ్యవసాయాధికారి | 8886614173 |
| గణపవరం వైద్యాధికారి | 9493808653 |

## సినిమా గైడ్

| | |
|---|---|
| కృష్ణమహల్ | రారండోయ్ వేడుకచూద్దాం |
| విజయభాస్కర్ | గౌతమ్‌నంద |
| కేఆర్ మినీ | బాహుబలి-2 |
| భాస్కర్ | నిన్నుకోరి |
| మంగాడీలక్స్ | ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్ |
| శ్రీనివాసా | పటేల్‌సార్ |
| విజయలక్ష్మి | కదిలే బొమ్మలు |
| విశ్వనాథ్ | దేవుడు చేసిన మనుషులు |
| రామకృష్ణ | వైశాఖం |
| కళామందిర్ | దువ్వాడ జగన్నాథం |
| వెంకటేశ్వర | దండుపాళ్యం-2 |
| సిటి సెంటర్‌స్క్రీన్-1 | ఫిదా |
| సిటి సెంటర్‌స్క్రీన్-2 | వాసుకి |

**యడ్లపాడులో..**

| | |
|---|---|
| జయలక్ష్మి మూవీల్యాండ్ | గౌతమ్‌నంద |

## చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా - రూ.40, వంకాయ - రూ.46, బెండకాయలు - రూ.28, పచ్చిమిర్చి - రూ.40, కాకరకాయలు - రూ.36, బీరకాయలు - రూ.16, దొండకాయలు - రూ.28, గోరుచిక్కుళ్లు - రూ.30, దోసకాయలు - రూ.24, పొట్లకాయ - 1రూ.24, సొరకాయ - 1రూ.10, మునగకాయ - 1రూ.5, అరటి - 1రూ.8, బంగాళదుంప - రూ.18, క్యారెట్ - రూ.56, క్యాబేజి - రూ.20, క్యాలీఫ్లవర్ - రూ.32, బీట్‌రూట్ - రూ.34, చేమదుంప - రూ.36, ఉల్లిపాయలు - రూ.15

## లయన్స్‌క్లబ్ సాయం

**చిలకలూరిపేట :** చిలకలూరిపేట లయన్స్‌క్లబ్ సహకారంతో యడ్లపాడు మండలం జగ్గాపురం గ్రామానికి చెందిన అన్నలదాసు మాణిక్యాలరావు అనే వ్యక్తికి 8 వేల రూపాయల విలువైన చెవిటి మెషిన్‌ను మంగళవారం అందించారు. క్లబ్ గుంటూరు కోఆర్డినేటర్ కొర్రపాటి రామారావు ఆర్థికసాయంతో జరిగిన ఈ కార్యక్రమంలో 31వవార్డు కౌన్సిలర్ తోట సునీత, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు బూరుగపల్లి రామకృష్ణ, క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బండారు జయకుమార్, బొంతా భాగ్యారావు, కోశాధికారి సంకా రామారావు, నల్లమల్లి ప్రసాదరావు, తోట గాంధి తదితరులు పాల్గొన్నారు.

# మేము మారుతున్నాం.. మరి మీరూ..

**చట్టానికి ఎవరూ అతీతులు కాదని.. నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ఉన్నతాధికారులు ఒకవైపు హెచ్చరిస్తున్నారు. మరో వైపు పోలీసులే నిబంధనలు పాటించడంలేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు అందరూ రోడ్డుభద్రత నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టారు. నియమ నిబంధనలు ఉల్లంఘించే వారిపై పోలీసులు, రవాణాశాఖాధికారులు కొరడా ఝులిపించనున్నారు. అంచెలంచెలుగా నిబంధనలు కఠినతరం చేసి రహదారి భద్రత చట్టాన్ని పక్కాగా అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.**



హెల్మెట్‌ల వినియోగంపై అవగాహన కలిగిస్తున్న అర్బన్ పోలీసులు

**చిలకలూరిపేట టౌన్ :** అధికారుల సూచనల మేరకు చిలకలూరిపేట ప్రాంతంలోని పోలీసులు అందరూ రోడ్డుభద్రత, నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టారు. దీనితో ద్విచక్రవాహనం నడిపే పోలీసులు అందరూ సోమవారం నుంచి హెల్మెట్ ధరించడం ప్రారంభించి మేము మారుతున్నాం.. మరి మీరు.. అంటూ అవగాహన ప్రదర్శనలు నిర్వహించారు. ఇక నుంచి వాహనదారులు విధిగా నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో కేసులో ఇరుక్కోవడంతోపాటు జరిమానా తప్పదని అధికారులు హెచ్చరిస్తున్నారు.రహదారి నియమ నిబంధనలు ఉల్లంఘించే వారిపై పోలీసులు, రవాణా శాఖాధికారులు ఇక నుంచి కొరడా ఝులిపించనున్నారు. అంచెలంచెలుగా నియమ నిబంధనలు కఠినతరం చేసి రహదారి భద్రత చట్టాన్ని పక్కా గా అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

### చట్టం ఏం చెబుతోందంటే..

మద్యం తాగి వాహనం నడపరాదు. మోటారు వాహన చట్టం సెక్షన్ 185 ప్రకారం ఆరునెలల వరకు జైలుశిక్ష విధిస్తారు. వెయ్యిరూపాయల జరిమానా విధిస్తారు. మితిమీరిన వేగం, సిగ్నల్స్ వద్ద ఆపకుండా వాహనాన్ని నడపడం నేరంగా పరిగణిస్తారు. దీనికి ఆరునెలల జైలుశిక్ష లేదా వెయ్యి రూపాయల జరిమానా విధిస్తారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించుకుంటే మోటారు వాహన చట్టం సెక్షన్ 86 ప్రకారం జరిమానా, పర్మిట్‌పై చర్యలు తీసుకుంటారు. సీఎంవీ రూల్ 138(3) ప్రకారం విధిగా సీటు బెల్లు ధరించాలి లేకుంటే సెక్షన్ 177 ప్రకారం వంద రూపాయల జరిమానా విధిస్తారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం. ఈ నిబంధన అతిక్రమించిన వారికి వాహన చట్టం సెక్షన్ 184 ప్రకారం వెయ్యి రూపాయల జరిమానా లేదా సీఎంవీ రూల్ 21)6) ప్రకారం డ్రైవింగ్ లైసెన్సు తాత్కాలికంగా నిలిపివేస్తారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే వాహన చట్టం సెక్షన్ 129 ప్రకారం వంద రూపాయల జరిమానా విధిస్తారు. స్కూలు విద్యార్థులను తీసుకెళ్లే వాహనాలు ఏపీ మోటారు వాహన నియమావళి 1989 180/జీ ప్రకారం పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకున్నా 60 ఏళ్లు దాటిన వారు వాహనం నడిపినా, నిబంధనలు ఉల్లంఘించినా మోటారు వాహన చట్టం 86ప్రకారం జరిమానా లేదా పర్మిట్‌పై చర్యలు తీసుకుంటారు. రిజిష్ట్రేషన్ లేకపోతే వాహనటచట్టం సెక్షన్ 39, 192 ప్రకారం జరిమానా విధిస్తారు. కాలుష్య నివారణ ధ్రువపత్రం లేకపోతే సెక్షన్190(2) ప్రకారం వెయ్యి రూపాయల జరిమానా విధిస్తారు. బీమా ధ్రువపత్రం లేకపోతే సెక్షన్ 196(ఎ) ప్రకారం మూడు నెలల జైలుశిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుంటే సెక్షన్ 3, 4, 180, 181 ప్రకారం జరిమానా లేదా జైలుశిక్ష విధిస్తారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు**
**రవాణాశాఖాధికారులు**
**రోడ్డు భద్రత చట్టం పక్కాగా..**
**అమలు దిశగా యంత్రాంగం**

### పోలీసులు అతిక్రమించినా కేసు



రహదారి నియమ, నిబంధనలు అందరికీ వర్తిస్తాయి. వాహనాలు నడిపే వారందరూ తమవంతుగా నియమ నిబంధనలు పాటించాలి. లేకుంటే చట్ట ప్రకారం శిక్షార్హులవుతారు. పోలీసులు చట్టాన్ని ఉల్లంఘించినా కేసులు నమోదు చేస్తాం. ఎవరైనా వాహనం నడపాలంటే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్సు, పొల్యూషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్‌లు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలి. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్టు పెట్టుకోవాలి.

**- బండారు సురేష్‌బాబు, అర్బన్ సీఐ**

### నిబంధనలు తప్పనిసరి



నిబంధనలు తప్పని సరిగా పాటించాలి. వీటిని అతిక్రమిస్తే కేసులు తప్పవు. మారిన వాహన చట్టాలు కఠినంగా ఉన్నాయి. మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరం. వాహనాలు ఇచ్చిన వారితోపాటు మైనర్‌లపైనా కేసులు నమోదు చేస్తాం.

**- అమర్‌నాయక్, మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్**

# ముర్రుపాలతో పిల్లల్లో రోగనిరోధకశక్తి

## డాక్టర్ కందిమళ్ల జయమ్మ



బాలింతలకు పండ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ కందిమళ్ల జయమ్మ తదితరులు

**చిలకలూరిపేట :** పిల్లలకు తల్లి ముర్రుపాలు పట్టించడం వల్ల పిల్లల్లో రోగనిరోధకశక్తి పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ అన్నారు. చిలకలూరిపేట ఇన్నర్‌వీల్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పండరీపురంలో ఉన్న కేజే ఆస్పత్రిలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. డాక్టర్ జయమ్మ మాట్లాడుతూ తల్లిపాలకు ప్రత్యామ్నాయమైన పోషక విలువలతో కూడిన ఆహారం శిశువులకు మరెక్కడా దొరకదన్నారు. సహజసిద్ధంగా లభించే వ్యాధి నిరోధక ఔషదంగా తల్లిపాలను పరిగణించవచ్చునన్నారు. ఇన్నర్‌వీల్‌క్లబ్ అధ్యక్షురాలు శోభారాణి మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడంలోగల మూఢనమ్మకాలు, అపోహలను తొలగించుకోవాలని సూచించారు. ఈ సందర్భం గా తల్లులకు పండ్లు, రొట్టెలు, తల్లిపాల ప్రాముఖ్యాన్ని తెలియచేస్తూ రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమం లో ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యదర్శి ఉష, ఐఎస్‌వో దండా రమాదేవి, జి.సరోజిని, కుక్కపల్లి స్రవంతి, డిస్ట్రిక్ ఎడిటర్ విజయలక్ష్మి, సుశీల పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు పౌష్టికాహారం సిబ్బంది

### బాలింతలకు పౌష్టికాహారం

**చిలకలూరిపేట అర్బన్ :** పట్టణంలోని సంజీవనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. బావనారుషినగర్, సుగాలి కాలనీ, ఆదిఆంధ్రాకాలనీ, శాంతినగర్‌లకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు కార్యక్రమంలో పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యాన్ని బాలింతలకు వివరించారు. అనంతరం వారికి పౌష్టికాహారాన్ని అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎస్ సుజాత, కృష్ణవేణి, శ్రీలక్ష్మి, సీత, మణి తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీసర్స్ వాయిస్

### మండలంలో 12 డిజిటల్ క్లాస్‌రూంలు ప్రారంభం

**పిల్లి డేవిడ్‌రత్నం, ఎంఈవో**



**యడ్లపాడు :** మండలంలో నూతనంగా 12 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూంలు ప్రారంభిస్తున్నాం. లింగారావుపాలెం, సొలస, ఉన్నవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, చంఘీజ్‌ఖాన్‌పేట, కారుచోల, వంకాయలపాడు, యడ్లపాడు యూ పీ పాఠశాలలు, లింగారావుపాలెం, తిమ్మాపురం, ఉప్పరపాలెం ప్రాథమిక పాఠశాలల్లో ఈ డిజిటల్ క్లాస్‌రూంలను నూతనంగా ఏర్పాటు చేస్తున్నాం. ఎన్‌ఆర్‌ఐలు, స్థానిక దాతల సహకారంతో వీటిని ఏర్పా టు చేస్తాం. గతంలో మూడు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన డిజిటల్ క్లాస్‌రూంలతో కలుపుకుని మండలంలో 15 పాఠశాలల్లో డిజిటల్ బోధన అందుబాటులోకి రానుం ది. దాతలు ముందుకు వస్తే మిగిలిన 35 పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తాం.

## గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు : అర్బన్ సీఐ

**చిలకలూరిపేట టౌన్ :** ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ బండారు సురేష్‌బాబు హెచ్చరించారు. పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఉన్న పలు దుకాణాల్లో సీఐ మంగళవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. గుట్కాల వ్యాపారం చేసిన వారిని గతంలో పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రూరల్ ఎస్పీ ఆదేశాల మేరకు గుట్కా నిషేధాన్ని అమలు చేస్తున్నామన్నారు. దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి గుట్కాలు ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

# మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నిర్మూలనకు ప్రభుత్వాలు శ్రీకారం


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి

**చిలకలూరిపేట అర్బన్ :** ప్రపంచ వ్యాప్తంగా ఏడాదికి ప్రతి 15వేల చిన్న పిల్లల్లో మీజిల్స్, రుబెల్లా వ్యాధుల కారణంగా ఒకరు మృత్యువాత పడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయని, వీటి నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్‌లో ఏర్పాటు చేసిన ఎంఆర్ వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చెంచుకుమారి మాట్లాడుతూ ఒకే ఇంజక్షన్ ద్వారా మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నిర్మూలనకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా అవగాహనా సదస్సులు, ఉచిత వ్యాక్సినేషన్ ప్రక్రియను చేపట్టినట్లు చెప్పారు. మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు మాట్లాడుతూ చిన్నపిల్లల్లో అత్యంత సాధారణంగా కనిపించే ఈ వ్యాధి ప్రమాదకరమైందన్నారు. ఈ నేపథ్యంలో 9 నెలల పిల్ల ల నుంచి 15 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఈ వ్యాక్సిన్ వేస్తారన్నారు. వ్యాక్సినేషన్ ప్రక్రియ విజయవంతం చేయడానికి స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమన్నారు. ఏఎంజీ డైరెక్టర్ అరుణ్ కుమార్ మహంతి మాట్లాడుతూ తల్లిదండ్రులు చైతన్యవంతులై తప్పకుండా పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలన్నారు. వైద్యాధికారి కిషోర్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాలకు ఈ వ్యాధులు విస్తరించకుండా ఉండేందుకు టీకాలు వేస్తున్న పిల్లలకు ప్రభుత్వం ఓ ధ్రువపత్రం అందచేస్తున్నట్లు తెలిపారు. విదేశాలకు వెళ్లే సమయంలో పాస్‌పోర్టు, వీసాల తోపాటు ఈ ధ్రువపత్రం ఎంతో కీలకమన్నారు. అనంతరం పాఠశాలలోకి 2400 మంది విద్యార్థులకు 13 టీంల ద్వారా ఈ వ్యాక్సిన్ను అందించారు. కార్యక్రమంలో వైద్యులు గోపీనాయక్, వైద్య సిబ్బంది చంద్రశేఖర్, ఇన్నర్‌వీల్ సభ్యులు వలేటి శోభారాణి, నాయుడు ఉషా, రమాదేవి, మనోరమ, ఏఎంజీ ప్రతినిధులు విజయకుమార్, కృపారావు, హెచ్ఎంలు మేరి, కృపాదానం, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

### యడ్లపాడు మండలంలో..

**యడ్లపాడు :** మండలకేంద్రమైన యడ్లపాడులోని లూథరన్ ఉన్నత పాఠశాల, ఎంపీయూపీ, ఉర్దూ ప్రాథమిక, నారాయణ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్‌ల కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్యాధికారి లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది మొదటి రోజు మొత్తం 1,767మంది చిన్నారులకు ఎంఆర్ టీకాలను వేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

### నాదెండ్ల మండలంలో..

**నాదెండ్ల :** మండలంలోని నాదెండ్ల, గణపవరం పీహెచ్‌సీల పరిధిలో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్‌ల కార్యక్రమం నిర్వహించారు. గణపవరం, నాదెండ్ల జడ్పీ స్కూల్లో ప్రాథమిక వైద్యాధికారులు చంద్రమోహన్‌ప్రకాష్, గోపీనాయక్‌ల ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు వ్యాక్సిన్‌లను వేశారు. గణపవరం పీహెచ్‌సీ పరిధిలో 9నెలల-15 సంవత్సరాలలోపు పిల్లలు 5,900 మంది లక్ష్యంగా ఉండగా మొదటి రోజు 1,400 మందికి, నాదెండ్ల పీహెచ్‌సీలో 8,200 మంది పిల్లలక్ష్యానికి మొదటి రోజు 2వేలమందికి వ్యాక్సిన్‌లు వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ నెలాఖరు వరకు టీకాల కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ టీకా వేయించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


యడ్లపాడులో చిన్నారికి ఎంఆర్ టీకా వేస్తున్న వైద్యాధికారి లక్ష్మానాయక్


గణపవరం జడ్పీ స్కూల్లో ఎంఆర్ టీకా కార్యక్రమం నిర్వహిస్తున్న సిబ్బంది

## ఘనంగా ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ల


సీతారాముల కల్యాణ వేడుకలు నిర్వహిస్తున్న భక్తులు

**బోయపాలెం(యడ్లపాడు) :** మండలంలోని బోయపాలెం జాతీయరహదారి ప్రక్కనే ఉన్న శ్రీప్రసన్నాంజనేయస్వామి ఆలయం 25వ తిరునాళ్ల మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నాగవల్లీ దళాలతో స్వామివారికి అర్చన చేసి, ప్రత్యేక అలంకరణ చేశారు. మధ్యాహ్నం 12గంటలకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో కల్యాణ వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త ఆకి శివవెంకటేశ్వర్లు, బ్రహ్మాలు పర్యవేక్షించారు.

## రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది


పత్తిపొలాలను పరిశీలిస్తున్న ఏవో శాంతి

**యడ్లపాడు :** వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని దింతెనపాడు, తిమ్మాపురం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి శాంతి క్షేత్రస్థాయిలో పత్తి పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. పత్తి పైరులో రసం పీల్చు పురుగులు అధికంగా ఉన్నాయని వాటి నివారణకు మోనోక్రోటోపాస్ 1.6 మిల్లీ లీటర్లు లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పైరుపై పిచికారీ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఈవో అనిల్, రైతులు పాల్గొన్నారు.

## ఇళ్ల మధ్య మద్యం దుకాణాలు వద్దంటూ మహిళల వినతి

- ర్యాలీగా మంత్రి ప్రత్తిపాటి నివాసం వద్దకు సీఆర్ కాలనీ ప్రజలు
- మంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానన్న వెంకటకుమారి


ప్రత్తిపాటి వెంకటకుమారికి సమస్య వివరిస్తున్న మహిళలు

**చిలకలూరిపేట టౌన్ :** అగ్నిమాపక కార్యాలయం నుంచి సీఆర్ కాలనీ, కృష్ణమహల్ థియేటర్‌వైపు వెళ్లే కూడలిలో గృహవాసాల మధ్య మద్యం దుకాణం తొలగించాలంటూ సీఆర్ కాలనీ ప్రాంత ప్రజలు విన్నవించారు. మంగళవారం ఉదయం కాలనీ నుంచి మహిళలు ర్యాలీగా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నివాసం వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో మంత్రి ఇంట్లో లేకపోవడంతో ఆయన సతీమణి వెంకట కుమారికి సమస్యను విన్నవించారు. మద్యం దుకాణం కారణంగా సీఆర్ కాలనీ, సమీప ప్రాంతాలలో నివాసం ఉంటున్న తమకు ఇబ్బందిగా ఉన్నదని వాపోయారు. పట్టణంలోకి రాకపోకలు సాగించే ప్రధాన మార్గంలోని కూడలిలో ఈ మద్యం దుకాణం ఉండటంతో మందుబాబులు రోడ్లపైనే తిరుగుతున్నారన్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయంగా ఉంటోందని, ముఖ్యంగా మహిళలు, యువతులకు తీవ్ర అసౌకర్యంగా ఉన్నదని వివరించారు. ఆ ప్రాంతంలో మద్యం దుకాణం తొలగించి జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేసుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. మహిళల ఇబ్బందులను విన్న వెంకటకుమారి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రాంతాలలో ఉన్న మద్యం దుకాణాలను తొలగించాలని మంత్రి ప్రత్తిపాటి ఆదేశించారన్నారు. ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూస్తానని వారికి హామీ ఇవ్వడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్ సీఐ బి లత, అర్బన్ సీఐ బి సురేష్‌బాబులు మంత్రి నివాసం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు వారికి కూడా తమ సమస్యలను విన్నవించారు.

## కమ్యూనిస్టు ఆశయసాధనకు గోవింద్ కృషి : సీపీఐ

**వినుకొండరూరల్:** కమ్యూనిస్టు ఆశయ సాధనకు, పార్టీ అభివృద్ధికి అలుపెరగని కృషి చేసిన వ్యక్తి విప్పర్ల గోవింద్ అని సీపీఐ ఏరియా కార్యదర్శి మారుతివరప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో విప్పర్ల గోవింద్ సంస్మరణ సభను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బూదాల శ్రీను, పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, సుబ్బారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చైనా వస్తువులకు వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ ఉద్యమబాట

**వినుకొండ :** చైనా వస్తువులకు వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ ఉద్యమ బాట పట్టింది. మంగళవారం ఇంటింటికి తిరిగి చైనా వస్తువులు కొనవద్దంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైనా భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతూ రెచ్చగొడుతుందన్నారు. శత్రుదేశమైన పాకిస్తాన్‌కు ఆర్థికంగా తోడ్పాటును అందిస్తూ మన దేశంలోకి ఉగ్రవాదులను పంపుతుందన్నారు. ఐక్య రాజ్యసమితి, ఎన్ఎస్‌జీలో భారత సభ్యత్వానికి అడ్డుపడుతున్న చైనాకు బుద్ధి చెప్పాలంటే భారత్‌ద్వారా వెళ్తున్న ఆదాయాన్ని నిలవరించాలని, ఆ దేశ వస్తువులను కొనుగోలు చేయకుండా మన దేశాన్ని శత్రుదేశాల నుంచి కాపాడుకుందామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వ్యాపారులు సహకరించాలి


వ్యాపారులు, లారీ యజమానులతో మాట్లాడుతున్న అర్బన్ సీఐ బండారు సురేష్‌బాబు

**చిలకలూరిపేట :** మార్కెట్ సెంటర్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి వ్యాపారులు, యజమానులు సహకరించాలని అర్బన్ సీఐ బండారు సురేష్‌బాబు అన్నారు. స్థానిక టెక్స్‌టైల్స్ డీలర్స్ అసోసియేషన్ హాలులో మార్కెట్ ప్రాంతంలోని వివిధ వ్యాపారులు, లారీ యజమానులతో సీఐ మంగళవారం సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో వ్యాపార దుకాణ సముదాయాలు ఉన్న వీధుల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందన్నారు. ప్రజల నుంచి కూడా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. వ్యాపార దుకాణాలకు సరుకు దిగుమతి లారీలను నిర్దేశిత వేళల్లో మాత్రమే వచ్చేలా చూడాలన్నారు. ఉదయం 9 గంటలలోపు, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు, రాత్రి 8 గంటల తర్వాత మాత్రమే సరుకు దిగుమతులకు లారీలను అనుమతిస్తామన్నారు. దుకాణదారులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్ ఎస్ఐ బి.రాధాకృష్ణ, ఎస్ఐ కోటయ్య, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## ఉచితంగా మాతా శిశుపోషకాహారం అందిస్తున్నాం

**అచ్చంపేట** : మాతా శిశుపోషకాహారం గర్భిణులకు, బాలింతలకు అందిస్తున్నామని తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామ సర్పంచి పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4సార్లు రాష్ట్ర ఉత్తమ సర్పంచిగా ఎన్నికయ్యానని, ఈనేపథ్యంలో సంపదసృష్టి కేంద్రాల స్టేట్ రీసోర్స్‌పర్సన్‌గా ఎంపికయ్యానన్నారు. బూరుగుపూడిలో 6 వేల జనాభా ఉండగా 100శాతం స్వచ్ఛభారత్ అమలవుతుందని, ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయని ఆయన అన్నారు.

# వంతెనలు.. ప్రమాదభరితం..



పెదకూరపాడులోని శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జి

**శిథిలావస్థలో రెండు బ్రిడ్జీలు**
**దశాబ్దాల క్రితం నిర్మాణం**
**విరిగిన సపోర్టు పైపులు**
**ఆందోళనలో స్థానికులు**

**పెదకూరపాడు** : స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న రెండు బ్రిడ్జీలు ప్రమాదభరితంగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ రెండు బ్రిడ్జీలు సపోర్టుగా ఏర్పాటుచేసిన పైపులు తుప్పుపట్టి విరిగిపోయాయి. గోడకు కూడా వాహనాలు తగిలి పగిలిన పరిస్థితి ఉంది. ఈ బ్రిడ్జీలపై నిత్యం అనేక వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సులు, లారీలు కూడా తిరుగుతుంటాయి. ఒక్కొక్కసారి ఎదురెదురుగా వాహనాలు వచ్చే సమయంలో ఈ బ్రిడ్జీలపై బరువు ఎక్కువ పడడంతో కూలిపోతాయేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బ్రిడ్జి కూడా రెండు వాహనాలు పోయేందుకు వీలు లేకపోవడంతో తరచూ ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు ఈ బ్రిడ్జీలపై దృష్టిసారించి అవసరమైన మరమ్మతులు చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఉంది.



సైడువాల్ సపోర్టుగా వేసిన పైపులు తుప్పుపట్టి విరిగిన దృశ్యం

**అధికలోడు కారణంగా..**



అధికలోడు వాహనాలతో లారీలు, ట్రాక్టర్లు కూడా ఈ రోడ్డుమీదే వస్తున్నాయి. అధికలోడు కారణంగా వంతెనలు కూడా ఇరుకుగా ఉన్నాయి. ఈ వంతెనలకు మరమ్మతులైన చేయించాల్సిన అవసరం ఉంది.

- పి.నాగేశ్వరరావు

**వంతెనలపై శ్రద్ధ పెట్టాలి**



ఈ వంతెనలు ప్రమాదకరంగా ఉన్నాయి. దశాబ్దాలక్రితం నిర్మించిన ఈ వంతెనలపై ట్రాఫిక్ కూడా ఎక్కువగా పెరిగింది. ఈ వంతెనలపై అధికారులు శ్రద్ధ పెట్టాలి.

- జీ కామేశ్వరరావు

**ప్రధానమైన వంతెనలు**



గ్రామంలో ప్రధానమైన వంతెనలు శిథిలావస్థకు చేరి పెచ్చులూడిపోతున్నాయి. ఈ రోడ్డులో వాహనాలు ప్రయాణించే సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. దీనివల్ల ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన అవసరం ఉంది.

- టి.రోశయ్య

## పింఛన్ల పంపిణీని తనిఖీ చేసిన ఎంపీడీవో

**క్రోసూరు** : క్రోసూరు ఎంపీడీవో అనురాధ మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. పెన్షన్ల పంపిణీ బాధ్యతలను నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు, వీఆర్వోలకు పలు సూచనలు చేశారు. పెన్షన్లను తీసుకోవటానికి వచ్చేవారిపట్ల సేవాభావంతోనూ, సహృదయంతోనూ వ్యవహరించాలని ఆమె చెప్పారు. విప్పర్ల ఎస్సీ కాలనీలో పర్యటించిన ఆమె అందరికీ సక్రమంగా పెన్షన్లు అందుతున్నాయా? లేదా? అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వేలిముద్రల సమస్య అధికంగా ఉండని కొంతమంది వృద్ధులు ఎంపీడీవో దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం అనాధలైన వృద్ధులు, ఏ ఆసరా లేనివారి కోసం కోట్లాది రూపాయల పెన్షన్లను పంపిణీ చేస్తోందని, లబ్ధిదారులు సద్వినియోగించుకోవాలని కోరారు.



విప్పర్లలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీడీవో అనురాధ

## స్నేహహస్తాల ఆధ్వర్యంలో డ్రాయింగ్ బల్లలు

**అచ్చంపేట** : మండలంలోని చెరుకుంపాలెంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్నేహహస్తాల ఆధ్వర్యంలో నాలుగు డ్రాయింగ్ బల్లలను మంగళవారం ఉపాధ్యాయులకు అందజేశారు. 10వేల రూపాయల విలువైన బల్లలను అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసీ చైర్మన్ మేడా నాగేశ్వరరావు, మల్లెల సీతారామయ్య, చింతగుంట్ల సత్యనారాయణరెడ్డి, స్నేహహస్తాల ప్రతినిధి కరిముల్లా బాబు, పాఠశాల హెచ్ఎం విజయకుమారి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్నేహహస్తాల ఆధ్వర్యంలో డ్రాయింగ్ బల్లలు ఉపాధ్యాయులకు అందజేత

## ప్రతి ఇంటిలోనూ మరుగుదొడ్డి తప్పనిసరి

### ఎంపీపీ వల్లాల సుభాషిణి

**క్రోసూరు** : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గృహంలోనూ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీపీ వల్లాల సుభాషిణి అన్నారు. మంగళవారం మండలంలోని నాగవరం, హసానాబాద్ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ఆమె మాట్లాడారు. లబ్ధిదారులకు మంజూరు చేసేందుకు స్వచ్ఛభారత్ పథకం కింద 3 వేల మరుగుదొడ్లకు నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఒక్కొక్క మరుగుదొడ్డికి 12వేల రూపాయల చొప్పున అందజేయున్నట్లు ఎంపీపీ చెప్పారు. గ్రామాల్లో అందరికీ పనికల్పించే ఉద్దేశంతో ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అన్ని సీజన్లలోనూ ఉపాధిపనులు అందరికీ కల్పించటమే పథకం ముఖ్యఉద్దేశం అన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగేశ్వరరావు, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



నాగవరంలో జరిగిన గ్రామసభలో ప్రసంగిస్తున్న ఎంపీపీ వల్లాల సుభాషిణి

## నేటి నుంచి గృహ లబ్ధిదారుల గుర్తింపు సభలు

**మాచవరం:** మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం నుంచి ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఏఈ రాము మంగళవారం తెలిపారు. 2న మల్లవోలు, పిల్లుట్ల, 3న మోర్జంపాడు, 4న కొత్తపాలెం, చొరకపాలెం, 5న మాచవరం, 7న గంగిరెడ్డిపాలెం, 8న చెన్నాయపాలెం, వేమవరం, 9న కొత్తగణేశునిపాడు, ఎస్సీ తండా, 10న పిన్నెల్లి, ఎన్‌పీ తండాల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు. ఈ గ్రామసభల్లో తహసీల్దారు, ఎంపీడీవో, హౌసింగ్ అధికారులతో పాటు ఆయా గ్రామాల జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొని, లబ్ధిదారులను గుర్తిస్తారని తెలిపారు.

## హెల్మెట్‌లు ధరించి ప్రాణాలు కాపాడుకోండి





హెల్మెట్‌ల వాడకం గురించి వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**క్రోసూరు** : ద్విచక్ర వాహన దారులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్‌లు ధరించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్ఐ ప్రత్తిపాటి సురేష్ అన్నారు. మంగళవారం పోలీసు సిబ్బందితో కలిసి క్రోసూరు రోడ్లపై హెల్మెట్‌లు ధరించి ప్రదర్శన నిర్వహించారు. హెల్మెట్ ధరించటం వల్ల ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ఎక్కువశాతం ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయే వారందరూ తలలకు దెబ్బలు తగలటం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. హెల్మెట్‌లు ధరించటం ఎవరికి వారు బాధ్యతగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

### ముఖ్యమైన ఫోన్ నంబర్లు

**పెదకూరపాడు మండలం**

| | |
|---|---|
| తహసీల్దార్ | 9949098618 |
| ఎస్ఐ | 9440796269 |
| ఎంపీడీవో | 7032983509 |
| ఎంఈవో | 9110331798 |
| వ్యవసాయాధికారి | 8886614096 |
| వైద్యాధికారి | 8121943623 |

**క్రోసూరు మండలం**

| | |
|---|---|
| ఎంపీడీవో | 7032983498 |
| ఎంఈవో | 9502423782 |
| ఎస్ఐ | 9440796235 |
| ఏడీఏ | 8886614114 |
| ఏఈ (ఎలక్ట్రికల్) | 9440812336 |

**అచ్చంపేట మండలం**

| | |
|---|---|
| తహసీల్దార్ | 9949098611 |
| ఎస్ఐ | 9440796234 |
| ఎంపీడీవో | 7032983482 |
| ఎంఈవో | 9949510703 |

## కేజీబీవీకి పండ్ల మొక్కల పంపిణీ

**ముప్పాళ్ళ** : మండలంలోని గోళ్ళపాడులో ఉన్న కస్తూర్బాగాంధీ విద్యాలయానికి సేఫ్ ఫ్యాక్టరీ ఎండీ డాక్టర్ పూనాటి విజయలక్ష్మి మంగళవారం పూలు, పండ్ల మొక్కలను అందజేసినట్లు పాఠశాల ప్రత్యేక అధికారి ఉషారాణి తెలిపారు. వివిధ రకాల పూలమొక్కలు, యాపిల్, బత్తాయి, నారింజ, సీతాఫలం వంటి పండ్ల మొక్కలను పంపించినట్లు ఆమె చెప్పారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు బ్యాగుల పంపిణీ

**పెదకూరపాడు** : విద్యార్థులకు సహకారాన్ని అందిస్తానని పెదకూరపాడు జిల్లా పరిషత్ సభ్యుడు షేక్ మస్తాన్ పరీఫ్ అన్నారు. పెదకూరపాడులోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మండలంలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ హైస్కూల్లోని విద్యార్థులకు బ్యాగులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు పేద పిల్లలకు తన సహకారం అందించడంలో ముందుంటామన్నారు. ఎలాంటి సహాయమైన చేయడంలో వెనుకాడనని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం శాంతాభూలక్ష్మీ, గ్రామ ఉప సర్పంచి షేక్ మస్తాన్ పరీఫ్, ఎంపీటీసీ షేక్ ముంతాజ్ పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ మస్తాన్ పరీఫ్

తట్టు రూబెల్లా వ్యాక్సిన్‌ను వేస్తున్న దృశ్యం, పక్కన ఎంపీపీ శివమ్మ, చంద్రశేఖర రెడ్డి, వెంకటరెడ్డి, అంబేద్కర్



# ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాలు ప్రారంభం

**పెదకూరపాడు** : మండలంలోని 75 తాళ్ళూరు శ్రీవివేకానంద విద్యానికేతన్‌లో మంగళవారం తట్టు రూబెల్లా (ఎంఆర్ వ్యాక్సిన్) 1815 మందికి వేసినట్లు 75 తాళ్ళూరు పిహెచ్‌సీ వైద్యులు డాక్టర్ మేడికొండ అంబేద్కర్ తెలిపారు. గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ శ్రీవివేకానంద స్కూల్లో 9 నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు చిన్నారులు 1889 మంది ఉండగా 1815 మందికి వ్యాక్సిన్‌ను వేసినట్లు ఆయన వివరించారు. వివేకానంద విద్యానికేతన్‌లో 7 టీంలు జిల్లాపరిషత్ హైస్కూల్లో, 3 టీంల శిక్షణ మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఎంఆర్ వ్యాక్సిన్ ఇంజక్షన్లు చేశారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షురాలు పాటిబండ్ల శివమ్మ, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం చైర్మన్ కొల్లి వెంకటరెడ్డి, శ్రీ విద్యానికేతన్ డైరెక్టర్ కొల్లి చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ అంబేద్కర్, క్రోసూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ గుత్తికొండ ఆంజనేయరెడ్డి, సూపర్‌వైజర్ బేబిలత, సయ్యద్ బేగం, ఎంపీహెచ్‌ఈవో సారెకుక్క విజయకుమార్ల పర్యవేక్షణలో చిన్నారులకు వ్యాక్సిన్ వేయించారు. ఒక్కొక్క చిన్నారికి వేసే ఎంఆర్ వ్యాక్సిన్ సూమారు రూ. 2వేలు ఖర్చు అవుతున్న ప్రభుత్వం తట్టు రూబెల్లా బారిన పడకుండా ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం బాలల ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీపీ శివమ్మ అన్నారు. చిన్నారులను చిదిమి వేస్తున్న ప్రాణాంతక వ్యాధులపై ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ను ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారించేందుకు ఈ వ్యాక్సిన్‌ను వేసి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వివేకానంద విద్యానికేతన్ హైస్కూల్ డైరెక్టర్ కొల్లి చంద్రశేఖరరెడ్డి అన్నారు. ఇలాంటి కార్యక్రమానికి తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కొల్లి వెంకటరెడ్డి అన్నారు.



అచ్చంపేట రిసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్



క్రోసూరులో విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

### పెదకూరపాడు మండలంలో..

మండలంలోని 75 తాళ్ళూరులో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకున్న చిన్నారులకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కొల్లి వెంకటరెడ్డి, శ్రీవివేకానంద విద్యా నికేతన్ డైరెక్టర్ కొల్లి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మండలంలోని 75 తాళ్ళూరులో జరిగిన తట్టు రూబెల్లా ఎంఆర్ వ్యాక్సిన్‌ను డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ అధికారి డాక్టర్ ఎం. పద్మావతి పరిశీలించారు. పది టీంలు ఆయా సెంటర్లలో చిన్నారులకు వేస్తున్న ఇంజక్షన్లు పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ వ్యాక్సిన్‌ను వేసినన్ని రోజులు వైద్యబృందం కూడా అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. తల్లిదండ్రులకు కూడా సహకరించి 9 నెలల నుంచి 15 సంవత్సరాల్లో చిన్నారులందరికి వ్యాక్సిన్లు వేయించే విధంగా సహకరించాలని ఆమె కోరారు.



ఎంఆర్ వ్యాక్సిన్ వేసిన చిన్నారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న ఎంపీపీ శివమ్మ, చంద్రశేఖరరెడ్డి

### అచ్చంపేట మండలంలో..

**అచ్చంపేట:** మండల కేంద్రమైన అచ్చంపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు బాల, బాలికలకు తట్టు, రూబెల్లా వ్యాధులు రాకుండా మీజిల్ రూబెల్లా వ్యాక్సిన్‌ను వేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ డాక్టర్ ఎం.రవిబాబు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె రవీంద్ర బాబు, గ్రామ సర్పంచ్ సందెపోగు వెంకయ్య, జడ్పీటీసీ నల్లమేకల వెంకటేశ్వర్లు, ఉప ఎంపీపీ పొన్నెకంటి రామారావు, హెల్త్ ఎడ్యుకేటర్ కెపి.చంద్రశేఖర్, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

### క్రోసూరు మండలంలో..

**క్రోసూరు** : మండలంలోని పలు పాఠశాలల్లో మీజిల్స్, రూబెల్లా టీకాల కార్యక్రమం మంగళవారం జరిగింది. గతంలో వ్యాక్సిన్ వేసిన పిల్లలకు కూడా మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేయాల్సి ఉంటుందని వారు చెప్పారు. వివిధ పాఠశాలల్లో జరుగుతున్న ఈ కార్యక్రమంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు ఉన్న బయట పిల్లలను కూడా తీసుకెళ్లి వ్యాక్సిన్ వేయవచ్చున్నారు. క్రోసూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్, జయభాతర్ టెక్నో స్కూళ్లలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కొమ్మినేని సతీష్ ప్రారంభించారు. సెప్టెంబర్ 8వరకు వ్యాక్సిన్ వేస్తారు. ప్రైవేట్ ఆస్పత్రులలో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం ఉండదని చెప్పారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం నర్రావుల గంగారావు, జయభారత్ డైరెక్టర్ జయనందారెడ్డి, ఆరోగ్య, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## రోడ్లు వేశారు.. స్పీడు బ్రేకర్లు మరిచారు



అచ్చంపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద ప్రమాదకరమైన మూల మలుపు

**అచ్చంపేట** : మండలంలో వేల్పూరు నుంచి మాదిపాడు వరకు ఉన్న మలుపులో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. డబుల్ రోడ్డు అయినప్పటికీ ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనటం, అతి వేగంతో వాహనాలు నడపటం, రోడ్డు నిబంధనలు పాటించకపోవటం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వద్ద ప్రమాదకరమైన మలుపు ఉంది. ఈ ప్రాంతంలో ఆర్అండ్‌బీ అధికారులు స్పీడ్ బ్రేకర్లు వేయకపోవటం వల్ల మరింత ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అనేకమంది ద్విచక్ర వాహనదారులు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ప్రమాదాల భారిన పడుతున్నారు.

రెసిడెన్షియల్ పాఠశాలలో 600 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. పాఠశాలకు రోడ్డు అవతల ఆట స్థలం ఉండటంతో విద్యార్థులు రోజూ రోడ్డు దాటుతుంటారు. స్పీడ్ బ్రేకర్లు వేయమని ఆర్అండ్‌బీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పెడచెవిన పెడుతున్నారు. మూలమలుపు వద్ద గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగి పలువురు మృతిచెందారు కూడా. సంబంధిత అధికారులు స్పీడ్‌బ్రేకర్లు వేయాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## సంపద సృష్టి కేంద్రంలో క్లీన్ అంబాసిడర్లతో సమీక్ష

**అచ్చంపేట** : గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీ ఉన్నంతమాత్రన గ్రామం అభివృద్ధి చెందినట్లు కాదని సంపదసృష్టి కేంద్రాల స్టేట్ రీసోర్స్ పర్సన్ పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు. మంగళవారం స్థానిక సంపదసృష్టి కేంద్రంలో గ్రామంలోని క్లీన్ అంబాసిడర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరిలో మాఇల్లు, మా పరిసరాలు అనే మార్పు రావాలన్నారు. పారిశుధ్య చర్యలతో పాటు రోడ్లు, డ్రైనేజీలతో కలిపి గ్రామంలో ఎక్కడా చెత్త ఉండకూడదన్నారు. గ్రామస్థులు ఎక్కువ చెత్త వేస్తే చెత్తంతా డంపింగ్‌యార్డుకు తరలించి దానిని సంపదగా మారుస్తామన్నారు. మట్టిలో కుళ్ళని వస్తువులు పొడిచెత్తగానూ, కుళ్లే వస్తువులు తడిచెత్తగా గుర్తించాలని చెప్పారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛ అచ్చంపేటగా మారాలంటే దీన్ని మహాయజ్ఞంగా తీసుకోవలన్నార. చెత్తను రోడ్లపై ఉండటం వల్ల డ్రైనేజీకి అడ్డంపడుతూ నీటి పారుదలను ఆపివేస్తుందని తెలిపారు. గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటరన్నారు. తడిచెత్త వల్ల సేంద్రియ ఎరువులు తయారవుతాయని, ప్రతిఒక్కరూ సైనికుల్లా పనిచేసి సంపదసృష్టి కేంద్రాన్ని అభివృద్ది చే యాలన్నారు. 15 వేల మంది ప్రజలు ఉంటే 15 రిక్షాలు చెత్తను తరలించేందుకు అవసరం అవుతాయని తెలిపారు. అచ్చంపేట సంపదసృష్టి కేంద్రాల రీసోర్స్ సెంటర్‌గా ఎంపికైందని, జిల్లాలో మూడు రీసోర్స్ పర్సన్‌లలో అచ్చంపేట ఒకటని ఆయన తెలియజేశారు. సంపదసృష్టి కేంద్రాన్ని మరింతగా తీర్చి దిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులకు పలు సూచనలు చేస్తూ దీనివల్ల ఉద్యోగత పెరుగుతుందన్నారు. సమీక్షలో సర్పంచి సందెపోగు వెంకయ్య, అచ్చంపేట పీఏసీఎస్ అధ్యక్షుడు రాయిడి విశ్వేశ్వరరావు, ఎంపీడీవో డిజి నాయక్, ఉప ఎంపీపీ పొన్నెకంటి రామారావు, ఏవో ఏవి సుబ్బారావు, కస్తల సర్పంచ్ యంపరాల మదుసూధనరావు, చెన్నకేశవులు తదితర వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



అచ్చంపేటలోని సంపదసృష్టి కేంద్రంలో మాట్లాడుతున్న సూర్యచంద్ర

## కంభంపాడులో తల్లిపాల వారోత్సవాలు

**పెదకూరపాడు** : అమ్మపాలు అమృతమని కంభంపాడు సర్పంచ్ అత్తోట బాలశౌరీ అన్నారు. మండలంలోని కంభంపాడులో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అర్తిమళ్ళ కృష్ణ మాట్లాడుతూ డబ్బా, పౌడర్ పాలతో శిశువులకు అనారోగ్యమని తల్లిపాలల్లో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నెక్కంటి శ్రీనివాసరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్త సుశీల పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వైన్‌ఫ్లూ నివారణ మందు పంపిణీ

**మాచవరం:** మండలంలోని వేమవరం ప్రాథమిక, పీడబ్ల్యూ పాఠశాలల్లో మంగళవారం స్వైన్‌ఫ్లూ నివారణకు మందులు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలోని హోమియో వైద్యుడు పి. రత్నరాజు విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జూదరుల అరెస్టు

**పిడుగురాళ్లరూరల్:** మండలంలో పేకాట ఆడుతున్న 8 మందిని మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తుమ్మల చెరువుచెట్టు వద్ద ఉన్న ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న 8మందిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.13,870లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్ఐ హరిబాబు తెలిపారు.

# అర్హులందరికీ గృహాలు



సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు (అంతర చిత్రంలో) మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, పక్కన చైర్‌పర్సన్ మల్లేశ్వరి

### కమిషనర్ రమేష్‌బాబు

**బాపట్ల :** పట్టణంలోని 34వార్డుల పరిధిలో ఎంపికచేసిన లబ్ధిదారులకు హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమం ద్వారా గృహ నిర్మాణాలు చేపట్టనున్నట్లు కమిషనర్ ఎం.రమేష్‌బాబు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం కౌన్సిలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి చైర్‌పర్సన్ తోట మల్లేశ్వరి అధ్యక్షత వహించారు. రమేష్‌బాబు మాట్లాడుతూ, పట్టణంలో 2,231 గృహాలు మంజూరైనట్లు తెలిపారు. ప్రైవేటు సర్వేయర్లు ఒక్కొక్క ఇంటికి రూ.500లు చొప్పున తీసుకొని ప్లాన్ గీసి, ఆన్‌లైన్‌లో పెట్టాలన్నారు. లబ్ధిదారుడు 600చదరపు గజాలకు మించి ఇల్లు నిర్మించరాదన్నారు. పురపాలక సంఘంలో ఏ విధంగా దరఖాస్తు చేసుకొని ఇంటి నిర్మాణానికి అనుమతి పొందుతారో అదేవిధంగా హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమం కూడా చేయాలన్నారు. లబ్ధిదారుడు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు ఆధార్‌తో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్, స్థలం హక్కుపత్రం సమర్పించాల్సి ఉంటుందన్నారు. వార్డులకు సంబంధిత సర్వేయర్ వచ్చినప్పుడు వాటిని ఇచ్చి, ఆగస్టు 15వ తేదీలోపు పూర్తిచేయాలన్నారు. ఈ విధంగా పూర్తిచేసిన ప్రతి దరఖాస్తుకు అనుమతి వచ్చిన వెంటనే ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించబడుతుందన్నారు. సమావేశంలో టీపీవో ఐ.వి.రమణమూర్తి, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు, ప్రైవేటు సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ బోర్డు తొలగించాలని వినతి

**బాపట్ల టౌన్:** పట్టణంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహం వద్ద ఆటో యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన బోర్డును వెంటనే తొలిగించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఐక్యవేదిక నాయకులు అన్నారు. ఆ మేరకు వారు మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు పఠాన్‌రాజేష్, భాస్కర్‌గౌడ్, దాసరి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



జమ్ములపాలెం ఆర్‌వోబీ వద్ద పారిశుధ్య కార్మికులతో కలిసి మానవహారం ఏర్పాటు చేసిన సీఐటీయూ నాయకులు

## పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ సహాయ కార్యదర్శి ఉయ్యూరు శ్రీనివాసరావు

**బాపట్ల :** పారిశుధ్య కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వం జారీచేసిన 279 జీవోను రద్దుచేయాలని సీఐటీయూ సహాయ కార్యదర్శి ఉయ్యూరు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. జీవో రద్దు కోరుతూ పారిశుధ్య కార్మికులతో కలిసి మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. తదుపరి జమ్ములపాలెం ఆర్‌వోబీ వద్ద మానవహారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులకు సమ్మె సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం 279జీవోను దొడ్డిదారిన అమలు చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే దానిని రద్దుచేసి 151జీవో ప్రకారం కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పాదరక్షలు, గ్లౌజులు, మాస్క్‌లు, సబ్బులు ప్రతి నెలా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పారిశుధ్యకార్మిక నాయకులు రాజు, దేవసహాయం, భువనకుమార్ తదితరులు పాల్గొన్నారు.




బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలనే పట్టించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గూడపాటి అన్నపూర్ణ తెలిపారు. మండలంలోని అలకాపురం, మన్నెవారిపాలెం గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తామన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధకశక్తి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎంపీడీవో కాళీవరప్రసాద్, ఈవోపీఆర్డీ సుజాత, పంచాయతీ కార్యదర్శి పద్మజ, వీఆర్వో జ్యోతి తదితరులు పాల్గొన్నారు. **- అలకాపురం (పిట్టలవానిపాలెం)**

## తల్లిపాలతో వ్యాధి నిరోధకశక్తి పెంపు



సమావేశంలో మాట్లాడుతున్న అంగన్‌వాడీ సీడీపీవో గీతాంజలి

**బాపట్ల టౌన్ :** తల్లిపాలతో పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతందని సీడీపీవో గీతాంజలి అన్నారు. మంగళవారం మున్నవారిపాలెం 22, 23వార్డుల్లో జరిగిన తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బిడ్డపుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టడం వలన వానిలో ఆరోగ్యం, ఎదుగదల ఉంటుందనారు. బిడ్డకు తల్లి ఎక్కువసార్లు పాలు ఇస్తే వానికి తెలివితేటలు ఎక్కువగా వస్తాయన్నారు. పిల్లలకు ఆరు నెలలు వచ్చేవరకు తల్లి పాలు ఇస్తుండాలన్నారు. డబ్బా పాలు పిల్లలకు అనారోగ్యం కలిగిస్తాయన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకాయమ్మ, బి.ఆదిలక్ష్మీ, పి.సీతామహాలక్ష్మీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

### బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 45, బీర: 20, బెండ: 30, టమోట: 40, దొండ: 24, దోస: 20, కాకర: 30, క్యారెట్: 60, క్యాబేజి: 20, పచ్చిమిర్చి: 40, బీట్‌రూట్: 35, చేమ: 25, బంగాళదుంప: 16, ములక్కాయ: 05, సొరకాయ: 20, కీరదోస: 35, గోరుచిక్కుడు: 25.

## హెల్మెట్‌తో సురక్షిత ప్రయాణం



రోడ్డు ప్రమాదాల సమయంలో ద్విచక్రవాహనదారులకు రక్షణ కవచంగా హెల్మెట్ ఉపయోగపడుతుందని చందోలు ఏఎస్ఐలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తెలిపారు. పోలీస్‌స్టేషన్‌కు చెందిన సిబ్బంది స్వయంగా హెల్మెట్ ధరించి వాహనదారులతో కలిసి వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ప్రాణాపాయం నుంచి సురక్షితంగా బయట పడాలంటే హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. **- చందోలు (పిట్టలవానిపాలెం)**

## వెలవెలబోయిన ఉపాధి హామీ గ్రామసభ



మండలంలోని అలకాపురం పంచాయతీ మండేవారిపాలెం కమ్యూనిటీ హాలులో మంగళవారం నిర్వహించిన ఉపాధిహామీ గ్రామసభ వెలవెలబోయింది. ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కాళీవరప్రసాద్, ఈవోపీఆర్డీ సుజాత, పంచాయతీ కార్యదర్శి పద్మజ హాజరయ్యారు. మిగిలిన శాఖల అధికారులు, గ్రామస్థులు కానరాలేదు. **- అలకాపురం (పిట్టలవానిపాలెం)**

## బాధితురాలికి వేగేశన ఫౌండేషన్ సాయం



అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ వైద్య ఖర్చులకు వేగేశన ఫౌండేషన్ ద్వారా సాయమందించింది. బాపట్ల మండలం బేతపూడికి చెందిన కోట నాగారమ్మకు నరాల్లో రక్తప్రసరణ సరిగ్గా లేకపోవడంతో అనారోగ్యంతో బాధపడుతున్నది. మంగళవారం ఆ కుటుంబాన్ని వేగేశన ఫౌండేషన్ చైర్మన్ నరేంద్రవర్మ పరామర్శించి, వైద్యఖర్చుల నిమిత్తం రూ.20వేలు అందజేశారు. **- బేతపూడి (బాపట్ల)**

### సినిమా గైడ్

అన్నపూర్ణ - ఫిదా
శ్రీనివాస - గౌతమ్‌నంద్
అలంకార్ - దండుపాళ్యం-2
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం) - డిజె దువ్వాడ జగన్నాథమ్
విజయలక్ష్మి(ఖాజీపాలెం) - గౌతమ్‌నంద్
వెంకటరమణ ఫిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం) - ఫిదా

### హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

**సమయం :** ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
**ఫోన్ నెంబర్ :** 9985411240

# పేదల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గోపీకృష్ణ తదితరులు

**జిల్లా అధికార ప్రతినిధి అల్లం గోపీకృష్ణ**

**బాపట్ల టౌన్ :** పేదల సంక్షేమం, అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమౌతుందని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అల్లం గోపీకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం వృద్ధులకు 1000 రూపాయల పెన్షన్, నిరుపేదలకు పక్కా గృహ నిర్మాణం, రైతులకు రుణమాఫీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, కాపులకు సబ్సిడీపై రుణ సదుపాయం కల్పిస్తున్నదన్నారు. రాష్ట్రంలో వైసీపీ కులాలను రెచ్చగొడుతూ, విధ్వంసాలు సృష్టిస్తున్నదని మండిపడ్డారు. కాపులను అడ్డుపెట్టుకొని ముద్రగడ రాష్ట్రంలో రెచ్చగొట్టే చర్యలు చేపట్టడం సరికాదన్నారు. పట్టిసీమ ప్రాజెక్ట్ ద్వారా రైతాంగానికి జూన్‌లో వరినారుమళ్లకు నీళ్లివ్వడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమైందన్నారు. సీనియర్ నాయకుడైన గాదెవెంకటరెడ్డికి పార్టీలోగాని, ప్రభుత్వంలోగాని సముచితమైన పదవిని కల్పించాలని కోరారు. మహిళా విభాగం జిల్లా మెంబర్ జిట్టా ప్రమీలారాణి మాట్లాడుతూ, 2019 సాధారణ ఎన్నికల్లో అభ్యర్థి ఎవరైనా టీడీపీ గెలుపునకు కృషి చేస్తామన్నారు. తనను పార్టీ మహిళా విభాగం జిల్లా మెంబర్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, గాదె వెంకటరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యోహాను, జిట్టా శ్రీనివాసరావు, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ వైద్య ఖర్చులకు సీఎం సహాయనిధి నుంచి రూ. 4లక్షలు మంజూరు

**బాపట్ల :** కర్లపాలెం మండల కేంద్రంలోని దాస్‌నగర్‌కు చెందిన మేకల సుధారాణి అనారోగ్యంతో బాధపడుతున్నది. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 4లక్షల రూపాయలు మంజూరు చేశారు. ప్రతి పేద కుటుంబానికి ఖరీదైన వైద్యం ఉచితంగా అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఈ సహకారం అందిస్తున్నట్లు ఎమ్మెల్సీ సతీష్ ప్రభాకర్ తెలిపారు.

## ఘనంగా నరాలశెట్టి జన్మదిన వేడుకలు

**బాపట్ల :** వైసీపీ పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాష్‌రావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పార్టీ శ్రేణులతో కలిసి ప్రకాష్ కేక్ కట్ చేశారు. నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు కేక్ తినిపించి, మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మానం రామకోటేశ్వరరావు, ఆట్ల ప్రసాదరెడ్డి, పిల్లి శేఖర్, గొర్రెముచ్చు పుష్పరాజ్యం, వెంకటప్పయ్య, రాజా, అన్నవరపు మారుతీప్రసాద్, కృష్ణప్రసాద్, ఆదిలక్ష్మి, జాలమ్మ, గొర్రెముచ్చు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులపై అవగాహన ఉండాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్**


టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ మల్లేశ్వరి, కమిషనర్ రమేష్‌బాబు

**బాపట్ల :** తట్టు, రుబెల్లా వ్యాధులపట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తోటమల్లేశ్వరి తెలిపారు. మంగళవారం లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్‌లో తట్టు, రుబెల్లా టీకాల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి, మాట్లాడుతూ తట్టు, రుబెల్లా నివారణ చర్యల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఉచితంగా ఈ టీకాలను అందిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా వైద్యశాల వైద్యులు డాక్టర్ భాస్కరరావు, పాఠశాల డైరెక్టర్‌లు పద్మజ, ప్రభావతి, సునీత, వాణిశ్రీ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## 2,055 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

**డాక్టర్ అబ్రహాంలింకన్**

**కర్లపాలెం :** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 2,055మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్టు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అబ్రహాం లింకన్ తెలిపారు. కర్లపాలెంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, చింతాయపాలెం, పేరలిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్‌ను మా సిబ్బంది వ్యాక్సిన్ వేయించారు.

ఈ కార్యక్రమంలో ఎంఈవో మనోరంజని, సీహెచ్‌వో ఏలీషా, ఆరోగ్య సిబ్బంది రమాదేవి, జయ, జాషువా, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయాధికారి షేక్ సిరాజుద్దీన్**

**బాపట్ల :** రైతు సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి షేక్ సిరాజుద్దీన్ కోరారు. మండలంలోని అడవి గ్రామ పంచాయతీ పాండురంగాపురం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ విస్తరణాధికారులతో కలిసి వ్యవసాయాధికారి సిరాజుద్దీన్ గ్రామంలోని పొలాలను పరిశీలించి, రైతులకు సూచనలు చేశారు. ముఖ్యంగా అడవి గ్రామ పంచాయతీ పరిసర ప్రాంతాల్లో ఎన్‌ఎల్‌ఆర్ రకం సాగు చేయాలని రైతులకు తెలిపారు. ఎన్‌ఎల్‌ఆర్ రకం విత్తనాలు మార్కెట్ యార్డ్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే ఇన్సూరెన్స్ పథకం గురించి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు కంది విత్తనాలు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు సుబ్బారెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి కె.శారదా, ఎంపీఈవోలు పి.తిరుమలేశ్వరరావు, ఎం.స్తుతిగీతి తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్టఎరువుతో అధిక దిగుబడి

**వ్యవసాయాధికారి వాసంతి**

**కర్లపాలెం :** పచ్చిరొట్ట ఎరువు పంటలను భూమిలో కలియదున్నడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయాధికారి జె.వాసంతి అన్నారు. మండలంలోని చింతాయపాలెం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ, మండలంలో వరినాట్లు మొదలయ్యాయన్నారు. చదరపు మీటర్‌కు ఖరీఫ్‌లో 33 కుదుళ్లు ఉండేలా నారు నాటాలని సూచించారు. కుదుళ్ల సంఖ్య 18 నుంచి 20 వరకే ఉంటుందని, అలా ఉంటే దిగుబడి తగ్గుతుందన్నారు. పొలాల గట్లమీద కంది సాగు చేయడం వలన అదనపు ఆదాయాన్ని పొందవచ్చునన్నారు. కొంతమంది రైతులకు కంది విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాటువేయడానికి సిద్ధంగా ఉన్న వరినారును పరిశీలించారు. పచ్చిరొట్ట ఎరువైన జీలుగ పైరును ట్రాక్టర్‌తో పొలంలో కలియదున్నించారు. ఈ కార్యక్రమంలో రైతు చింతలపాటి రంగరాజు, బుల్లియ్య ,అధికారులు షేక్.షబీనా, సాయికిరణ్, జి.వి.శేషమ్మ, పృధ్వీరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.


చింతాయపాలెంలో నాటు వేయడానికి సిద్ధంగా ఉన్న వరి నారును పరిశీలిస్తున్న ఏవో వాసంతి


విద్యార్థినులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై అవగాహన కలిగిస్తున్న అనుపమానందస్వామి

# ఎంత ప్రయత్నిస్తే అంత ఫలితం

**తిరుపతి రామకృష్ణమిషన్‌కు చెందిన అనుపమానందస్వామి**

**బాపట్లరూరల్ :** ప్రయత్నాన్ని బట్టే ఫలితం లభిస్తుంది కనుక ప్రతి ఒక్కరు ఏ పనినైనా ప్రయత్న లోపం లేకుండా చేయాలని తిరుపతి రామకృష్ణమిషన్‌కు చెందిన అనుపమానందస్వామి అన్నారు. సెయింట్ ఆన్స్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజిలో బీటెక్ విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై గెస్ట్‌లెక్చర్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి గెస్ట్‌లెక్చరర్‌గా విచ్చేసిన అనుపమానందస్వామి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని పెట్టుకుని, దానిని సాధించుకోవటానికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. విద్యార్థులకు ఏ విషయంపైనైనా ఆసక్తి ఉంటే ఏకాగ్రత అదే వస్తుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత కోసమే చదివితే సబ్జెక్ట్‌లపై సంపూర్ణ అవగాహన ఉండదన్నారు. చేసే పనిమీద ఏకాగ్రత ఉంటే అది సఫలం అవుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి పాజిటివ్ దృక్పథం కలిగి ఉంటే జీవితంలో ఉన్నతస్థాయిలో స్థిరపడతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ జగదీష్‌బాబు, చీరాల రామకృష్ణ సేవాసమితి సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా, ఎస్.సాయి సందీప్, కన్వీనర్‌గా వ్యవహరించారు.

## పెట్రోల్ బంకు పునఃప్రారంభం

**కర్లపాలెం :** మండలంలోని కొత్త నందాయపాలెంలో జాతీయ రహదారి వెంట ఉన్న పెట్రోల్ బంకును మంగళవారం నిర్వాహకులు పునఃప్రారంభించారు. 20రోజుల నుంచి క్రితం ఈ పెట్రోల్ బంకును మూసివేయటంతో మండలంలోని 20పంచాయతీల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. పెట్రోల్ బంకును మంగళవారం ఉదయం తీసి, పెట్రోల్, డీజీల్ విక్రయించారు. పెట్రోల్ బంకు తీయడంతో బాపట్ల, చందోలు, రెడ్డిపాలెం వెళ్ళే బాధ తప్పిందని ప్రజలు అంటున్నారు.

## ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| మున్సిపల్ కమిషనర్ | 9849905833 |
| మున్సిపల్ డీఈ | 9849906589 |
| టీపీవో | 7093996303 |
| మున్సిపల్ మేనేజర్ | 9849907944 |
| ఆర్వో | 9849907287 |
| శానిటరీ ఇన్‌స్పెక్టర్(ఉత్తరం వైపు) | 9849907943 |
| శానిటరీ ఇన్‌స్పెక్టర్ (దక్షిణం వైపు) | 9849908208 |
| తహసీల్దార్ | 9849904020 |
| ఎంపీడీవో | 9849903361 |
| పట్టణ సీఐ | 9440796171 |

# మండలాలకు మినీ ల్యాబ్‌లు



ఏడీఏ కార్యాలయానికి చేరిన భూసార పరీక్ష కిట్‌లు

● రైతులకు అందుబాటులో భూసార పరీక్షలు

**బాపట్ల:** ఆరోగ్యవంతమైన భూమితోనే అధిక ఫల సాయం లభిస్తుంది. భూమి ఆరోగ్యంగా ఉంటేనే మొక్కలు ఏపుగా పెరిగి మంచి దిగుబడులు సాధించటానికి అవకాశం ఉంటుంది. వివిధ రకాల భూముల్లో లోపించిన న్యూట్రియన్స్‌ను గుర్తించేందుకు రైతులు కొంత ఇబ్బంది పడాల్సి వచ్చేది. భూమిలోని సారాన్ని గుర్తించకుండానే ఎరువులు, పురుగుమందులు వినియోగించి రైతులు సాగుచేస్తున్నారు. దీంతో నాణ్యమైన ఉత్పత్తులు సాధించ లేకపోతున్నారు. ఇలాంటి సమస్యలను అధిగమించాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా వినూత్న కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. ప్రతి మండలానికి రెండు మినీ ల్యాబ్‌లు ఇచ్చి రైతులు కోరిన వెంటనే భూసార పరీక్ష చేసి ఫలితాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే మండల వ్యవసాయాధికారులకు మినీ ల్యాబ్‌లు పనిచేసేవిధానంపై శిక్షణ కూడా ఇచ్చారు. శిక్షణ పొందిన వ్యవసాయాధికారులు మినీ ల్యాబ్ ఉపయోగించే విధానంపై ఏఈవోలు, ఎంపీఈవోలకు తెలియజేయనున్నారు. మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో ప్రతిరోజూ రైతులకు అందుబాటులో భూసార పరీక్ష చేసే అవకాశం ఉంది. బాపట్ల వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్‌లోని ఏడీఏ కార్యాలయానికి సబ్‌డివిజన్ పరిధిలోని బాపట్ల, కర్లపాలెం, పిట్లవానిపాలెం, కాకుమాను మండలాలకు చెందిన మినీల్యాబ్‌లు వచ్చాయి. ఒక్కొక్క మండలానికి రెండు వంతున వచ్చిన ఈ మినీల్యాబ్‌లను ఆయా మండలాల వ్యవసాయాధికారుల ఆధీనంలో ఉంటాయి.

**ఎప్పుడు అవసరమైతే అప్పుడే పరీక్షలు**

రైతు పంట విత్తుకునే ముందు భూసార పరీక్ష చేయించుకొని ఎరువులు వినియోగిస్తే మంచి దిగుబడులు వస్తాయి. ఎప్పుడు అవసరమైతే అప్పుడు భూసార పరీక్ష చేసేందుకు మినీల్యాబ్‌లు ఉపయోగపడుతాయి. ఒక్కొక్క ల్యాబ్‌లో రోజుకు 20 శాంపిల్స్ చేయవచ్చు. ఈ మినీ ల్యాబ్‌లో లవణ సాంద్రత, ఎలక్ట్రికల్ కండక్టివ్, సేంద్రియ కర్బనం, నత్రజని, భాస్వరం, పొటాష్, జింకు, సల్ఫర్, బోరాను, ఐరన్, కాపర్, మాంగనీస్, కాల్షియం పరీక్షలు చేయవచ్చు.


భూసార పరీక్ష చేస్తున్న ఏవో షేక్ సిరాజుద్దీన్

**పరీక్ష చేసిన వెంటనే పత్రం అందజేస్తాం**

భూసార పరీక్ష చేసిన వెంటనే భూమిలో ఉన్న లోపాలను తెలియజేసే పత్రాన్ని రైతులకు అందజేస్తాం. మినీ యంత్రానికి నెట్ సౌకర్యం ఉంది కాబట్టి రైతు సెల్‌ఫోన్‌కు కూడా మెసేజ్ వెళుతుంది. భవిష్యత్తులో దీని ద్వారా వచ్చే డేటాను ఆధారంగా చేసుకొని ప్రభుత్వం రైతులకు న్యూట్రియన్స్ ఇచ్చే అవకాశం ఉంది. భూసార పరీక్షకు సంబంధించిన మినీ ల్యాబ్‌లో 27 రకాల కెమికల్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.

**- షేక్ సిరాజుద్దీన్, వ్యవసాయాధికారి**

# అభివృద్ధి పనులపై ఆరా

● లింగారావుపాలేన్ని సందర్శించిన పంచాయతీరాజ్ జేసీ

**లింగారావుపాలెం(యడ్లపాడు):** మండలంలోని లింగారావుపాలెం గ్రామాన్ని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ వరప్రసాదరావు మంగళవారం సందర్శించారు. గ్రామంలో ఇప్పటివరకు జరిగిన పలు అభివృద్ధి పనుల గురించి స్థానిక గ్రామస్థులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీసీరోడ్లు, డ్రెయిన్లు, పంచాయతీ కార్యాలయం, శ్మశానవాటికలను ఆయన పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న డిజిటల్ క్లాస్‌రూంను పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ మాట్లాడుతూ మోడల్ గ్రామంగా లింగారావుపాలేన్ని తీర్చిదిద్దేదుకు గల అవకాశాలను, చేపట్టాల్సిన పనులను పరిశీలించడం జరిగిందన్నారు. ఆయన వెంట ఎంపీడీవో సీహెచ్ సువార్త, స్థానిక టీడీపీ నాయకులు ఆలోకం సత్యన్నారాయణ, వీరనారాయణ, కట్టా కోటేశ్వరరావు, నంబూరి కృష్ణారావు, ఎంపీటీసీ నంబూరి రాజేశ్వరి, సర్పంచ్ ఆలోకం మల్లేశ్వరి, ఎస్ఎంసీ ఛైర్మన్ తోకల రాజేష్ తదితరులు ఉన్నారు.


జడ్పీహెచ్ స్కూల్ భవనాలను పరిశీలిస్తున్న జాయింట్ కమిషనర్ వరప్రసాదరావు

# నేటి నుంచి గ్రామసభలు

● గృహనిర్మాణ శాఖ ఈఈ బసవయ్య



**తెనాలి రూరల్:** గ్రామాల్లో గృహనిర్మాణశాఖ ద్వారా ప్రభుత్వం మంజూరుచేసే ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో సమస్యలు, కొత్త ఇళ్ల మంజూరు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై చర్చించేందుకు బుధవారం నుంచి డివిజన్‌లో అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.బసవయ్య తెలిపారు. తెనాలి పట్టణ కొత్తపేటలోని గృహ నిర్మాణశాఖ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. తహసీల్దార్, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, గృహ నిర్మాణ సిబ్బందితో కలిసి బృందాలను ఏర్పాటు చేసినట్లు వారు ఈ నెల 2వ తేదీ నుంచి 10వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహిస్తారని తెలిపారు. గతంలో చేసిన పల్స్‌సర్వే ఆధారంగా డివిజన్‌లో ఇళ్లులేని వారి జాబితా తయారుచేసినట్లు, ఈ విషయాన్ని గ్రామసభల్లో పెట్టి గ్రామస్థుల అభిప్రాయం తీసుకుని నిజమైన లబ్ధిదారుని ఎంపిక చేస్తామన్నారు. ఆ నివేదికను రాష్ట్రప్రభుత్వం ద్వారా కేంద్రానికి పంపనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా పీఎంఏవై, ఎన్టీఆర్ గ్రామీణ యోజన పథకం ద్వారా ఇళ్లు మంజూరైన వారికి అర్హత పత్రాలు అందించడంతో పాటు గ్రౌండింగ్ మేళాలో భాగంగా ఇళ్లకు మార్కింగ్ చేస్తామన్నారు. ఇప్పటికే ఇళ్లు కట్టుకున్నవారికి నిర్మాణ దశను బట్టి బిల్లులు మంజూరుచేయనున్నట్లు తెలిపారు. ఇళ్లనిర్మాణం కోసం దరఖాస్తుచేసుకున్న వారికి కొంతమంది ఆధార్ బ్యాంకు ఖాతాకు అనుసంధానం కాలేదని, కొందరివి బ్యాంకు ఖాతా నెంబర్లు సరిగా లేవని గ్రామసభల్లో వాటిని సేకరిస్తామన్నారు. ఆధార్, ఖాతానెంబర్లు సరిగాలేని వారికి ఎన్‌పిసిఐ వారు బిల్లులు మంజూరు నిలుపుదల చేస్తారన్నారు. 2017-18 సంవత్సరానికి పీఎంఏవై, ఎన్టీఆర్ గ్రామీణ యోజన పథకం ద్వారా గృహాలకు దరఖాస్తు చేసుకునేవారు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, అకౌంట్ నెంబర్, ఫోన్ నెంబర్, ఉపాధి హామీ జాబుకార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. బ్యాంకు ఖాతాలో సరైన మొత్తం లేకపోవడం వల్ల కొందరి బ్యాంకు ఖాతాలు పనిచేయడం లేదని, అటువంటి వారు కూడా వాటిని సరిచేయించుకోవాలని కోరారు. గ్రామ సభల్లో గృహనిర్మాణశాఖ ద్వారా రావాల్సిన పెండింగ్ బిల్లుల సమస్యలను కూడా పరిష్కరించనున్నట్లు తెలిపారు.

# తెలుగువారి సత్తాచాటిన రామ్మూర్తి

**ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి.సి.సాయిబాబు**

**బాపట్ల:** బ్రిటీష్ హయాంలో బొంబాయి గవర్నర్‌గా, మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన తొలి భారతీయుడు శొంఠి రామ్మూర్తి అని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి.సి.సాయిబాబు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో రామ్మూర్తి 130వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ సాయిబాబు మాట్లాడుతూ తెలుగువారి ప్రతిభాపాటవాలకు అద్దంపట్టిన మేధాసంపన్నుడు శొంఠి రామ్మూర్తి అన్నారు. 1912లోనే ఉమ్మడి ఐసీఎస్ పరీక్షలలో ద్వితీయస్థానాన్ని సాధించి దేశకీర్తి ప్రతిష్టలకు పతాకమెత్తిన ఘనుడని అన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం శొంఠి రామ్మూర్తికి నైట్ కమాండర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ అనే బిరుదునిచ్చి సత్కరించిందన్నారు. ఈ సందర్భంగా రామ్మూర్తి పటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో తహసీల్దార్ తిరుమలశెట్టి వల్లయ్య, ఆర్ అండ్ బీ ఏఈ అంకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



రామ్మూర్తి పటానికి పుష్పాంజలి ఘటిస్తున్న తహసీల్దార్ తిరుమలశెట్టి వల్లయ్య, ఫోరం కార్యదర్శి డాక్టర్ సాయిబాబు


పండ్ల తోటలను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ దినకర్

# వెల్దుర్తిలో ట్రైనీ కలెక్టర్ దినకర్ పర్యటన

**వెల్దుర్తి:** వెల్దుర్తి మండలంలో ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మంగళవారం పర్యటించారు. శిరిగిరిపాడు పంచాయతీ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమావేశమై మండలంలో జరుగుతున్న పనుల వివరాలపై అధ్యయనం చేశారు. గ్రామంలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండడాన్ని ఆయన గమనించారు. గ్రామ పంచాయతీలో జరుగుతున్న పనుల వివరాలపై పంచాయతీ కార్యదర్శిని మాచర్లయ్యను ప్రశ్నించారు. మంజూరైన నిధులు, వాటి ఖర్చుల వివరాల రికార్డులను అడగగా అవి మాచర్ల పట్టణంలో ఉన్నాయని సమాధానమిచ్చారు. గ్రామంలో జరుగుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులపై ఏపీవో పద్మజను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండ్ల తోటలను పరిశీలించారు. చెరువులు, కుంటలలో జరిగిన పనులు, వాటికి ఏ విధంగా చెల్లింపులు జరుగుతాయో వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెల్దుర్తి రెవెన్యూ కార్యాలయానికి వెళ్లిన ఆయన రెవెన్యూ సేవలపై తహసీల్దారు ముప్పా వెంకటేశ్వరరావు నుంచి వివరాలు సేకరించారు. ఆయన వెంట ఏఈలు శ్రీనివాసరెడ్డి, నాగశ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఈసీ నాయక్, ఎంపీటీసీ దిర్శినాల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ వీరయ్య ఉన్నారు.

## వెంకటరెడ్డి జడ్పీ హెచ్‌ఎంగా రంగాదేవి

**నకరికల్లు:** నకరికల్లు వంగా వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా కంజుల రంగాదేవి బదిలీపై వచ్చారు. దుర్గి మండలం ఓబులేసునిపల్లె నుంచి మంగళవారం జరిగిన సాధారణ బదిలీలో ఆమె నకరికల్లుకు బదిలీ అయ్యారు. మండలంలోని కుంకలగుంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న కట్టా కోటేశ్వరరావు కండ్లగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్లారు.

## తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

**ఫిరంగిపురం :** స్థానిక ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంపీడీవో బీ శ్యామలాదేవి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో తల్లిపాలు అమృతం, ముర్రుపాలు ముద్దు, తల్లిపాలే ఆరోగ్యం, వ్యాధి నిరోదకం అంటూ నినాదాలు చేశారు. ర్యాలీలో సర్పంచ్ పీ వసుంధరాదేవి, సూపర్‌వైజర్ ఎంవీ రత్నం పాల్గొన్నారు.

## మండలంలో ఊసేలేని తల్లిపాల వారోత్సవాలు

**రొంపిచర్ల :** వైద్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తుంటే మండలంలోని మూడు సెక్టార్ల పరిధిలో మంగళవారం ప్రారంభం కావాల్సిన తల్లిపాల వారోత్సవాల ఊసే లేదు. మూడు సెక్టార్ల పరిధిలో 77 అంగన్ వాడీ కేంద్రాలున్నాయి. ప్రతి సెక్టార్‌కూ సూపర్ వైజర్ ఉన్నారు. గర్భిణులు, బాలింతలు, తల్లులకు ముర్రుపాల విశిష్టతను వివరించటానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాల్సి బాధ్యత వారిపై ఉంది. ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరగనున్న నేపథ్యంలో మండలంలో జరగకపోవడం చర్చనీయాంశమైంది.

## తల్లిపాలు బిడ్డకు మంచిది


మాట్లాడుతున్న ఎంపీపీ కొర్రా లక్ష్మీబాయి

**నకరికల్లు:** తల్లిపాలు బిడ్డకు మంచిదని ఎంపీపీ కొర్రా లక్ష్మీబాయి అన్నారు. మంగళవారం మండలంలోని చల్లగుండ్లలో తల్లిపాలపై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నిర్మల కృష్ణమాల మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఎస్ రామసీత, మాజీ ఎంపీపీ ఎస్ కోటేశ్వరరావు, బుజ్జి, దావులూరి హనుమంతరావు, ఎంసీవో పుల్లారావు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## శిశువుకు ముర్రు పాలు పట్టించాలి

**నరసరావుపేట టౌన్ :** బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలను తల్లి పట్టించాలని సీడీపీవో సీపీజీ ప్రసూన అన్నారు. మంగళవారం బరంపేటలోని బీసీ, యానాది కాలనీల్లో అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో పసూన మాట్లాడారు. తల్లిపాలకు మించిన పోషక విలువలు ఏ ఇతర పానీయాల్లో ఉండవన్నారు. సూపర్‌వైజర్ జయలక్ష్మి కుమారి, అంగన్ వాడీ కేంద్రాల నిర్వాహకులు నాగమల్లేశ్వరి, ఎన్ ఉషారా ణి, ఆయాలు పీ పార్వతి, ఎన్ రాజేశ్వరి పాల్గొన్నారు.


శిథిలావస్థలో జడ్పీ భవనం


చెట్ల కింద విద్యార్థులు


శ్లాబు పెచ్చులూడిన చిత్రం

# శిథిలావస్థలో కుంకలగుంట జడ్పీ

**కుంకలగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరేళ్లుగా టెన్త్‌లో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధిస్తుంది. ఉపకార వేతనాల ఎంపికలోనూ, త్రిపుల్‌ఐటీ అర్హత పొందడంలోనూ విద్యార్థులు ప్రత్యేకతను చాటుకుంటున్నారు. అలాంటి పేరున్న పాఠశాల నేడు శిథిలావస్థకు చేరి, అందరి నోట విన్పిస్తోంది. వర్షం కురిస్తే తరగతి గదిలో ఉండలేని పరిస్థితి. అదనపు తరగతి గదుల నిర్మాణం నిలిచిపోయింది. శ్లాబు కూలి విద్యార్థి గాయపడిన సంఘటన అందుకు నిదర్శనం. ఆ వివరాలు..**

- శ్లాబు పెచ్చులూడి విద్యార్థికి గాయం
- వర్షం కురిస్తే తరగతి గదిలోకి నీరు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందుల్లో విద్యార్థులు

**నకరికల్లు:** మండలంలో 25 ఏళ్ల క్రితం నిర్మాణమైన కుంకలగుంట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరింది. మొత్తంగా 10 తరగతి గదులున్నాయి. అందులో 6 గదులు శిథిలావస్థకు చేరాయి. శ్లాబు పెచ్చులూడుతున్నాయి. దీంతో విద్యార్థులు గాయపడిన ఘటనలున్నాయి. వర్షం కురిస్తే తరగతి గదుల్లోకి వర్షం నీరు చేరుతోంది. సాధారణ సమయాల్లో పాఠశాల ఆవరణలోని సీసీరోడ్డుపై విద్యార్థులను కూర్చోబెట్టి బోధనలు చేస్తున్నారు. అదనపు గదులు మంజూరు కాగా అవి నిర్మాణ దశలోనే ఆగిపోయాయి. ఈ పాఠశాలలో మొత్తం 360 మంది విద్యార్థులున్నారు.

### ప్రత్యేకతలున్నా...

- జడ్పీ విద్యార్థులు ఆరేళ్లుగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణతను సాధిస్తున్నారు. 10కి 10 జీపీఏను సాధిస్తున్నారు. జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికవుతున్నారు. త్రిపుల్‌ఐటీ సీట్ల సాధనలోనూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.

### నివేదన

- అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ పాఠశాలను పునర్నిర్మించాలని, అదనపు తరగతి గదులను త్వరితగతిన నిర్మించి, అందుబాటులోకి తీసుకొని రావాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



**తలకు గాయం : వీరశేఖర్ , విద్యార్థి**

తరగతి గది శ్లాబ్ పెచ్చులూడి తలకు గాయమై నాలుగు కుట్లు పడ్డాయి. తల్లిదండ్రులు మరో బడికి వెళ్లమన్నారు. మా స్కూల్లో చదువు బాగా చెబుతారని తల్లిదండ్రులకు నచ్చచెప్పి బడికి వస్తున్నా.



**వర్షం పడితే చెట్ల కిందే.. : రేవంత్, విద్యార్థి**

వర్షం ఏకధాటిగా కురిస్తే చెట్ల కిందే మాకు చదువు చెబుతున్నారు. తరగతి గది వర్షం కురిప్తే జలమయమవుతోంది. వాతావరణం మామూలుగా ఉన్న రోజుల్లో శ్లాబ్ పెచ్చులు పడుతుంటాయి.

**భయంభయంగా.. : బ్రహ్మం**

తరగతి గదిలో శ్లాబ్ పెచ్చులు పడతాయోమోననే భయం ఉంటోంది. తప్పని సరై ఈ బడిలో చదువుకుంటున్నాం. ప్రమాదమని తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదు.

## రైతులను ఆదుకున్నారు

**ఫిరంగిపురం :** ఖరీఫ్ సీజన్‌లో రైతులకు రుణాలిచ్చి ఆంధ్రా బ్యాంక్ అధికారులు ఆదుకున్నారని లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దివి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఫిరంగిపురంలో ఆంధ్రా బ్యాంక్ అధికారుల బదిలీ సందర్భంగా జరిగిన సన్మాన సభలో ఆయన మాట్లాడారు. బదిలీపై వెళుతున్న బ్యాంక్ మేనేజర్ శ్రీ విద్య, అధికారులు షేక్ మీరావలి, ఆనందరావు, నూతన మేనేజర్ కేదారి లక్ష్మీనారాయణలను ఫిరంగిపురం లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో పాలపాటి రఘు, మండవ నరసింహారావు, నల్లజర్ల రవి కుమార్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు బడేటి సుబ్బారావు, కోటా సీతారామయ్య, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉచిత క్యాన్సర్ నిర్ధారణా శిబిరం

**నకరికల్లు:** డాక్టర్ కోడెల సత్యనారాయణ మెమొరియల్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నకరికల్లు పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి ఉచిత క్యాన్సర్ నిర్ధారణా శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చింతా రాము సోమవారం తెలిపారు. బసవ తారకం ఇండో అమెరికన్ కాన్సర్ హాస్పిటల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ సహకారంతో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఐదో రోజుకు ఎమ్మార్పీఎస్ దీక్ష

నకరికల్లులో ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి ఐదోరోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆ శాఖ మండల అధ్యక్షుడు గంటా అగస్టీన్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ వెంటనే ప్రభుత్వం ప్రారంభించాలని కోరారు. పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ వాగ్దానాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు నిర్మల

## పరిశుభ్రతతో ఆరోగ్యం

**నకరికల్లు:** పరిశుభ్రతతో ఆరోగ్యం సాధ్యమని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆదిఆంధ్ర ప్రధానోపాధ్యాయురాలు నిర్మల అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏయే ప్రాథమిక పాఠశాలలో నీరు, పరిశుభ్రత, ఆరోగ్యం గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్ నాగేశ్వరరావు, మార్క్, కే నాగమణి, ఎంసీవో కే నిర్మల పాల్గొన్నారు.

### ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| శాసన సభ్యుడు | : 9440993399 |
| మునిసిపల్ చైర్మన్ | : 9848157403 |
| ఆర్డీవో | : 9849150077 |
| ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ | : 9885334747 |
| బ్లడ్ బ్యాంక్ | : 08647- 224455 |
| మునిసిపల్ కమిషనర్ | : 9849905831 |
| డీఎస్పీ | : 9440796209 |
| నరసరావుపేట తహసీల్దార్ | : 9849904024 |
| నరసరావుపేట ఎంపీడీవో | :9849903369 |
| ఆర్టీసీ డీఎం | : 9959225428 |
| వ్యవసాయ అధికారి | : 8886614117 |
| నీటి పారుదల శాఖ ఎస్ఈ | : 9490757900 |
| పబ్లిక్ హెల్త్ ఈఈ | : 9849906229 |
| పౌర సరఫరాల అధికారి | : 9701027286 |

### హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

**సమయం:** ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

### సినిమా గైడ్

| | |
|---|---|
| ఈశ్వరమహల్ | దండు పాళ్యం - 2 |
| విజేత | మాయమాల్ |
| చిత్రాలయ | ఏజెంట్ భైరవ |
| శారదాంబ | నిన్నుకోరి |
| రవికళామందిర్ | ఫిదా |
| లక్ష్మీనరసింహ | గౌతమ్‌నంద |

### నరసరావుపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:60, బెండ:30, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:40, బీర:25, పచ్చిమిర్చి:60, క్యారెట్:80, బంగాళదుంప:25, దోస:20, దొండ:25, క్యాబేజి:30, కాకర:50, బీట్‌రూట్:50, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:50, కీరదోస:40, సొరకాయ:15, ములక్కాయ:ఒక్కటి రూ.8

# చిన్నారుల రక్షకు ఎంఆర్



రొంపిచర్ల.. జడ్పీ పాఠశాలలో వ్యాక్సిన్ కార్యక్రమంలో సర్పంచ్ చిన కోటిరెడ్డి



నకరికల్లు :టీకా వేస్తున్న ఏఎన్ఎం ప్రవీణ, వైద్యాధికారి మురళీకృష్ణ, సాంబశివరావు, బాలజ్యోతి

**రొంపిచర్ల :** చిన్నారులకు సోకే ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపడటానికి ఎంఆర్ వ్యాక్సిన్ దోహద పడుతోందని సర్పంచ్ గెల్లి చిన కోటిరెడ్డి తెలిపారు. స్థానిక జడ్పీ పాఠశాలలో వైద్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రొంపిచర్ల, మర్రిచెట్టుపాలెం పీహెచ్‌సీ పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాలు, జడ్పీ పాఠశాలలు, ఎలిమెంటరీ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాలలో ఈ వ్యాక్సిన్ కార్యక్రమం జరిగింది. తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారులకు ఈ వ్యాక్సిన్ వేయించాలని వైద్యాధికారులు వెంకటేశ్వర్లు, గీతాంజలి తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్పీ మొహిద్దీన్ సాహెబ్, కమ్యూనిటీ హెల్త్ అధికారి శ్రీనివాసరావు, ఏఎన్ఎం సుశీల, హెల్త్ అసిస్టెంట్ రాము, హెల్త్ సూపర్ వైజర్ కరిముల్లా పాల్గొన్నారు.

**నకరికల్లు:** ప్రభుత్వం విస్తృత ప్రచారం, వైద్యఆరోగ్య శాఖ అధికారుల అవగాహనతో మంగళవారం తట్టు -రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమానికి స్పందన లభించింది. కుంకలగుంట పీహెచ్‌సీ పరిధిలో కుంకలగుంట, దేచవరం గ్రామాల్లో ఏడు బృందాలను ఏర్పాటు చేసి, పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో కుంకలగుంట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కే మురళీకృష్ణ, సూపర్‌వైజర్ ఈ బాలజ్యోతి, ఏఎన్ఎంలు ప్రవీణ, ఆదెమ్మ, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కనుమూరి సాంబశివరావు, ఆశ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

**నకరికల్లు ...** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తొమ్మిది బృందాలను ఏర్పాటు చేశారు. వైద్యాధికారి జీ.శివప్రకాష్, సీహెచ్‌వో కే మల్లయ్య, హెచ్ఈ ఎం సరోజిని, సూపర్‌వైజర్లు ఎస్ఎండీ హుస్సేన్, పి గోవిందమ్మ, ఏఎన్ఎంలు, ఆశ, అంగన్‌వాడీలుపాల్గొన్నారు.

**ఫిరంగిపురం :** స్థానికంగా మంగళవారం మీజిల్స్ రూబెల్లా టీకా కార్యక్రమం జరిగింది. స్థానిక సెయింట్ పాల్స్ హైస్కూల్, సెయింట్ ఆన్స్ బాలికోన్నత పాఠశాల, సెయింట్ జోసెఫ్ స్కూల్, సెయింట్ ఆన్స్ సెయింటనరీ స్కూల్, మునగపాడు, అమీనాబాద్ జడ్పీ హైస్కూళ్లలో ఈ కార్యక్రమం జరిగింది. నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో 11,378 మంది విద్యార్థులకు ఈ టీకాలు వేసినట్లు వైద్యాధికారి ఏ రాజేష్ తెలిపారు.

**నరసరావుపేట లీగల్ :** ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరాన్ని పట్టణ మునిసిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడారు. మంగళవారం నుంచి సెప్టెంబరు 8 వ తేదీ వరకు ఈ శిబిరం ఉంటుందన్నారు. డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో శ్యామలాదేవి మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌తో తట్టు, రూబెల్లా రెండు వ్యాధులను నివారించ వచ్చన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ టీ మోహన్ శేషు ప్రసాదు, వైద్యులు నాగ పద్మజ, డాక్టర్ లక్ష్మణరావు, నర్సింగ్ సిబ్బంది సువార్త, ఐసీడీఎస్ సిబ్బంది శాంత కుమారి, జయలక్ష్మి, రామకృష్ణ, మునిసిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టీ రవి కాంత్, ఎంఈవో జీ జయ కుమార్, ఉపాధ్యాయులు టీ భాస్కర్, సురేష్ కుమార్, సలోమి, నాగరత్నం పాల్గొన్నారు.



నరసరావుపేట లీగల్ : తట్టు, రూబెల్లా టీకా కార్యక్రమాన్ని మునిసిపల్ హైస్కూల్‌లో ప్రారంభిస్తున్న ఛైర్మన్ సుబ్బరాయ గుప్తా



ఫిరంగిపురం : సెయింట్ ఆన్స్ సెంటినరీ స్కూల్‌లో టీకాలు వేస్తున్న డాక్టర్ ఏ రాజేష్

## 19వ వార్డులో ప్రగతి పనులు చేపట్టాలి

**నరసరావుపేట :** పట్టణంలోని 19వ వార్డులో ప్రగతి పనులు చేపట్టాలని వైసీపీ కౌన్సిలర్లు కోరారు. మంగళవారం కమిషనర్ ఏ భాను ప్రతాప్‌కు ఆ వార్డు కౌన్సిలర్ బత్తుల లక్ష్మీ పద్మలత, వైసీపీ కౌన్సిలర్లు వినతి పత్రం అందించారు. కౌన్సిల్‌లో తీర్మానాలు చేసినా మూడున్నరేళ్ళుగా ఏ అభివృద్ధి కార్యక్రమమూ వార్డులో చేపట్టలేదని తెలిపారు. శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు రూ. 5 లక్షలతో మురుగు కాలువ పనులకు శంకుస్థాపన చేశారని, ఈ కార్యక్రమమూ నేటికీ ప్రారంభం కాలేదని వివరించారు. వైసీపీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించిన ఈశ్వర్ కళాశాల విద్యార్థులు

**నరసరావుపేట రూరల్ :** పరిశ్రమల సందర్శనలో భాగంగా ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శ్రీశైలం జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించారని ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.మూర్తిరావు ఖోకలే మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ జెన్‌కో అసిస్టెంట్ ఇంజనీరు చెన్నయ్య పవర్ యూనిట్‌లో వున్న జనరేటర్లు, టర్బైన్‌లు, పెన్ స్టాక్, డ్రాఫ్ట్ చాంబర్, కూలింగ్ వాటర్ చాంబర్, మెయిన్ కంట్రోల్ రూమ్, ఆపరేటింగ్ సిస్టమ్, ట్రాన్స్‌ఫార్మర్లు, స్విచ్ యార్డుల గురించి వివరించారు. పవర్ జనరేషన్ రంగం పై అవగాహన కలగటానికి పారిశ్రామిక సందర్శన దోహద పడుతోందని ఎండీ షేక్ మస్తాన్ షరీఫ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఇఇ విభాగాధిపతి వీ నాగమల్లేశ్వరి, కే అశోక్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణమంతా సీసీ రోడ్ల నిర్మాణం

**నరసరావుపేట :** పట్టణ మంతా సిమెంట్ రోడ్లు నిర్మించనున్నట్టు శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. మంగళవారం 31, 32, 33, 34వ వార్డులలో రూ 50 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఆరు సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శంకు స్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలతో ఆయన మాట్లాడారు. సరస్వతి శిశు మందిర్ ప్రాంతంలో మహిళలు వివిధ సమస్యలను కోడెల దృష్టికి తీసుకొచ్చారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని వారికి హామినిచ్చారు. మునిసిపల్ ఛైర్మన్ సుబ్బరాయ గుప్తా, కమిషనర్ ఏ భాను ప్రతాప్ పాల్గొన్నారు.



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ కోడెల

## 'కులమతాలకు అతీతంగా స్థాపించారు'

**నరసరావుపేట టౌన్ :** కుల, మతాలకతీతంగా సంస్కృతాన్ని అభ్యసించేందుకు ఎన్నో వ్యయ ప్రయాశలకోర్చి 1961లో రామకృష్ణాచార్యులు ఓరియంటల్ పాఠశాలను, కళాశాలను స్థాపించారని మునిసిపల్ ఛైర్మన్ సుబ్బరాయ గుప్తా అన్నారు. మంగళవారం స్థానిక రామకృష్ణ ఓరియంటల్ హైస్కూల్ వ్యవస్థాపకుడు వేదాన్తం రామకృష్ణమాచార్యులు 94వ జయంతిని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఎస్‌కే ఆయేషా బేగంను ఛైర్మన్ అభినందించి, బహుమతిని ప్రదానం చేశారు. డాక్టర్ వేదాన్తం సత్య శ్రీనివాస అయ్యంగార్, పాలక వర్గ అధ్యక్ష పూనాటి లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

## సబ్సిడీపై కంది విత్తనాలు

**నరసరావుపేట రూరల్ :** కంది వేసుకోవాలనుకునే రైతులకు పూర్తి సబ్సిడీపై హెక్టార్‌కు రెండు కేజీల కంది విత్తనాలు అందజేస్తామని ఏవో బీ.సుబ్బా రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కేసానుపల్లి, పెదతురక పాలెంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. గ్రామాలలో రైతులు అధికంగా పత్తి సాగు చేశారన్నారు.



మాట్లాడుతున్న మునిసిపల్ ఛైర్మన్ సుబ్బరాయ గుప్తా

## పగల గొట్టిన రోడ్లను పునరుద్ధరించాలి

**నరసరావుపేట :** భూగర్భ డ్రెయినేజీ పైపులైన్‌ల కోసం పగుల గొట్టిన సిమెంట్ రోడ్లను వెంటనే పునరుద్ధరించాలని పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులను మునిసిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ఆదేశించారు. ప్రజల నుంచి ఈ రహదారుల అంశంలో ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొన్నారు. మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విద్యుత్, మునిసిపల్, పబ్లిక్ హెల్త్ శాఖల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్ల పునరుద్ధరణ పనుల్లో నాణ్యత లోపించ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ డ్రెయినేజీ పథకం కింద గృహాలకు ఇచ్చే కనెక్షన్‌ల విషయంలో ప్రజలను చైతన్య పరచాల్సిన అవసరం ఉందని, ఇంటింటికీ కర పత్రాలను పంచాలని సూచించారు. పబ్లిక్ హెల్త్ ఈఈ కే నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ 5,500 మురుగు నీటి కనెక్షన్‌లను ఇచ్చామని చెప్పారు. పగల గొట్టిన రోడ్లలో 80 శాతం పునరుద్ధరించామని, మిగిలిన రోడ్లలలోనూ వెను వెంటనే పనులు పూర్తి చేస్తామన్నారు. కమిషనర్ ఏ భాను ప్రతాప్ మాట్లాడుతూ సొంత స్థలాలు ఉండి గృహాల నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్న వారిలో 380 మంది లబ్ధి దారులకు గృహాలు మంజూరు చేశామని తెలిపారు. మరో 200 గృహాలూ మంజూరు కాబోతున్నాయని స్పష్టం చేశారు. స్థలాలు లేని వారి కోసం 1504 గృహాలు మంజూరయ్యాయని, వాటి నిర్మాణం టెండర్ దశలో ఉందన్నారు. విద్యుత్ శాఖ ఏడీఈ రాంబొట్లు మాట్లాడుతూ అవసరమైన చోట విద్యుత్ స్తంభాల నిర్మాణానికి మునిసిపాలిటీ ఫీజు చెల్లిస్తే వెంటనే పనులు చేపడతామన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు మాగులూరి రమణారెడ్డి, షేక్ మస్తాన్‌వలి, షేక్ మహబ్బీ, చంద్రశేఖర్ మాట్లాడుతూ భూగర్భ డ్రెయినేజీ సమస్యను ప్రస్తావించారు. సమావేశంలో మునిసిపల్ ఇంజనీర్ జీ వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ షేక్ మీరావలి పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తా సమాచారం

- **నరసరావుపేట టౌన్ :** రాష్ట్ర వ్యాప్త జేఏసీ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులు మునిసిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మానవహారం ఏర్పాటు చేశారు. 279 జీవోను రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.
- స్థానికకోట సెంటర్‌లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో మంగళవారం మ్యాథ్స్ క్లబ్ ఆవిష్కరణ జరిగింది. ఎస్ఎస్ఎన్ కళాశాల అధ్యాపకుడు పీ సాయి, ఎంపీ పీఎస్ ఉపాధ్యాయుడు ఎస్ ఉమా పాల్గొని గ ణితం ప్రాముఖ్యతను, మెలకువలను తెలిపారు.
- ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని నియోజక వర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి బూదాల బాబూరావు డిమాండ్ చేశారు. మంగళ వారం ఏంజల్ టాకీస్ సెంటర్‌లో మూడో రోజూ ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహార దీక్షను కొనసాగించారు.
- స్థానిక కాసు రాఘవమ్మ, బ్రహ్మ నందరెడ్డి కళాశాల ఎన్‌సీసీ వాలంటీర్లు మంగళవారం స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సెమినార్ హాల్‌లో విద్యార్థులు ప్రమాణం చేశారు.
- స్థానిక పెద చెరువులో మద్యం దుకాణానికి అనుమతివ్వొద్దని మహిళలు విజ్ఞప్తి చేశారు. మంగళ వారం స్పీకర్‌కు, కమిషనర్‌కు, మునిసిపల్ ఛైర్మన్‌కు, ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం అందించారు.
- **నరసరావుపేట రూరల్ :** క్రమశిక్షణతో కూడిన విద్యతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఎన్ఐటీ కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు అన్నారు. నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మంగళవారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు.
- మండలంలోని కోటప్పకొండ సబ్ స్టేషన్ వద్ద కొండకావూరు గ్రామస్తులు మంగళవారం రాత్రి ఆందోళన చేశారు. రోజు రాత్రి విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్ స్టేషన్ వద్ద రోడ్డుపై బైటాయించారు.

## డబ్బా పాలు శిశువుకు అనారోగ్యం

**చేబ్రోలు:** శిశువు డబ్బా పాలు, పౌడర్ పాలతో అ నారోగ్యానికి గురవుతారని అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్ సాయిలీల అన్నారు. మండలంలోని నారాకోడూరు, చేబ్రోలు, కొత్తరెడ్డిపాలెం గ్రామాల్లో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సాయిలీల మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే వ్యాధి నిరోధక శక్తి కోసం తల్లి ముర్రుపాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వారోత్సవాలపై గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు గిరిజవోలు ఉమ, చేబ్రోలు సర్పంచి తోట నాగమల్లీశ్వరి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, ఆయాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బహిరంగ రహిత మల, మూత్ర విసర్జనకు సహకరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ టీవీ రంగారావు

**పొన్నూరు:** పట్టణంలోని మున్సిపల్ పాఠశాల విద్యార్థులు బహిరంగ ప్రదేశాలలో మల, మూత్ర విసర్జన చేయకుండా కమిషనర్ టి.వి.రంగారావు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం పట్టణంలోని మున్సిపల్ ఉపాధ్యాయులు, సిబ్బంది సమీక్షా సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. మరుగుదొడ్ల వసతి లేని పాఠశాలల ఉపాధ్యాయులు వెంటనే సమాచారం అందించాలన్నారు. మరుగుదొడ్లలో పగిలిన, దెబ్బతిన్న తలుపులు, కుళాయిల మరమ్మతుల పనులు, లైటింగ్ ఏర్పాట్ల గురించి తమకు తెలియచేయాలన్నారు. పుర సేవ యాప్‌ను ఉపాధ్యాయులు డౌన్‌లోడ్ చేసి విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పట్టణంలోని సమస్యలను నివేదించాలని చైతన్యవంతుల్ని చేయాలన్నారు. తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌లను పాఠశాలలోని పిల్లలకు అందరికీ వేసే విధంగా ఉపాధ్యాయులు సహకరించాలన్నారు. పవర్ ప్రజంటేషన్ ద్వారా ఓడీఎఫ్‌పై కమిషనర్ తెలియచేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ డీఈఈ పాములపాటి సాంబశివరావుచౌదరి, మున్సిపల్ కార్యాలయ మేనేజర్ పి.వీరాంజనేయులు, రెవెన్యూ ఆఫీసర్ డి.సోమశేఖరయాదవ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు, మున్సిపల్ ఆర్‌ఐ సాంబశివరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు టీకాలు వేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్, చైర్‌పర్సన్ డాక్టర్ హేమలత


ఎంఆర్ వాక్సిన్‌లను పరిశీలిస్తున్న జడ్పీటీసీ బత్తిని శారద

## టీకాలతో వ్యాధుల నుంచి రక్షణ : ఎమ్మెల్యే నరేంద్ర

**పొన్నూరుటౌన్:** ప్రభుత్వం చిన్నారులను ప్రాణాంతక తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి కాపాడేందుకు ఎంఆర్ టీకాలను ఉచితంగా అందజేస్తుందని ఎమ్మెల్యే, సంగండెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని నిడుబ్రోలు 9వ వార్డు ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఎంఆర్ టీకాలను విద్యార్థులకు వేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత విద్యార్థులకు స్వయంగా ఇంజక్షన్‌ల ద్వారా టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ మీజిల్స్, రూబెల్లా వ్యాధులు అంటువ్యాధులైన ప్రాణాంతకవ్యాధులన్నారు. వ్యాధులను నివారించి చిన్నారులను రక్షించటానికి ఎంఆర్ టీకాలను వేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చైర్‌పర్సన్ డాక్టర్ హేమలత మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి చిన్నారికి టీకాలు వేసేలా ఆరోగ్య శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ఎస్‌పిహెచ్‌వో డాక్టర్ రత్నరాజు మాట్లాడుతూ పట్టణంలో 9 నెలల నుంచి 15 ఏళ్ళు వయసు ఉన్న 11 వేల మంది పిల్లలను టీకాలు వేయటానికి గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆరె వరప్రసాద్‌రావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ అహ్మద్‌ఖాన్, కౌన్సిలర్ దాసరి శ్రీనివాసరావు, షేక్ బాజీసాహెబ్, పొన్నగంటి సుబ్బారావు, పాములపాటి సాయికృష్ణ పాల్గొన్నారు.

### నాగులపాడులో...

**పెదనందిపాడు:** మిథిన్స్ రూబెల్లా వాక్సిన్‌తో చిన్నారులకు వ్యాధులు దరిచేరవని ఎంపీపీ ముద్దన నగరాజకుమారి అన్నారు. స్థానిక మండల పరిధిలోని నాగులపాడు శ్రీనివాసా పాఠశాలలో మంగళవారం ఎంఆర్ వాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎంఆర్ వాక్సిన్‌ను చిన్నారులు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. మండలంలో 8,750 మంది చిన్నారులు ఉన్నారని సామాజిక ఆరోగ్య అధికారి రమణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముద్దన రాఘవయ్య, పాఠశాల గౌరవ అధ్యక్షుడు దాసరి శేషగిరిరావు, హెచ్‌ఎం శాంతకుమారి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయరాణి, ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


కాకుమానులో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేస్తున్న దృశ్యం


ఎంఆర్ వాక్సిన్ వేస్తున్న ఎంపీపీ ముద్దన నగరాజకుమారి

### కొప్పర్రులో...

చిన్నారులు అందరూ ఎంఆర్ వాక్సిన్ వేయించుకోవాలని జడ్పీటీసీ బత్తిని శారద అన్నారు. మండల పరిధిలోని కొప్పర్రు జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం ఎంఆర్ వాక్సిన్‌ను ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం అంటువ్యాధులు ప్రభలకుండా వైద్య, ఆరోగ్య ఆధ్వర్యంలో ఎన్నో పథకాలను ప్రవేశపెడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కాకుమానులో...

**కాకుమాను:** చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ నక్కల శైలజ అన్నారు. మంగళవారం స్థానిక ఇండియన్ జెమ్స్ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్లు పాఠశాలలో చదువుతున్న 15 సంవత్సరాలోపు విద్యార్థులకు వేశారు. ఆమె మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాధులైన తట్టు, రూబెల్లా నియంత్రణకు ఈ టీకాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు మోహన్, రాజ్యం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఝాన్సీరాణి, చిలకమ్మ, ఆశా వర్కర్లు, జ్యోతి, సంధ్య, మరియమ్మ, నగరాజ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. రేటూరులో ఎంపీపీ, జడ్పీ హైస్కూల్‌లో తట్టు, పొడ వ్యాక్సిన్లు వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జె.శ్రీనివాస్, అంగన్‌వాడీ కార్యకర్తలు సత్యవేదం పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ పథక లబ్ధిదారులు 15లోగా డీడీలు చెల్లించాలి


సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత

**పొన్నూరుటౌన్:** పట్టణంలోని నిడుబ్రోలులో త్వరలో నిర్మించబోయే అందరికీ ఇళ్ళు పథకంలోని లబ్ధిదారులు ఈ నెల 15వ తేదీలోగా నిర్దేశిత రుసుంను డీడీల రూపంలో చెల్లించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత కోరారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక షాదీఖానాలో మంగళవారం 3, 4 వార్డులకు చెందిన అందరికీ ఇళ్ళు పథకం లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు హాజరైన చైర్‌పర్సన్ డాక్టర్ హేమలత మాట్లాడుతూ పారదర్శకంగా గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపిక చేపట్టినట్లు తెలిపారు. లబ్ధిదారులు నిర్ణీత వాటాను కమిషనర్ పొన్నూరు పురపాలక సంఘం పేరుతో చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు పఠాన్ అహ్మద్‌ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణచౌదరి, కౌన్సిలర్లు అనిశెట్టి వీరబాబు, షేక్ కరిముల్లా, టీడీపీ నాయకులు షేక్ బాజీసాహెబ్, పఠాన్ ఫైరోజ్‌ఖాన్, గౌసియా బేగం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పరాశరం రంగవల్లీ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**పొన్నూరు:** వర్షాకాలంలో అంటువ్యాధులు, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజారోగ్యంపై శానిటరీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత కోరారు. పట్టణంలోని 1, 3 వార్డుల్లో మంగళవారం చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య పనులను ఆమె పరిశీలించారు. మురుగుకాల్వల్లో కొంతమంది ప్లాస్టిక్ సంచులు, గాజుపెంకులు పడవేయటం వల్ల పారిశుధ్య కార్మికులు సిల్టు తొలగించటంలో పలు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## పొన్నూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ తరలింపు తగదు

**పొన్నూరు:** పట్టణంలో ఎనిమిదేళ్ళ క్రితం ఏర్పాటుచేసిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామానికి తరలించటం తగదని, ఈ ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని వైసీపీ నాయకులు కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం సూపరింటెండెంట్ షేక్ మహబూబ్‌సుభానీకి ఈ మేరకు వినతిపత్రం అందచేశారు. ప్రస్తుతం వెనిగండ్ల గ్రామం పొన్నూరు నియోజకవర్గంలో ఉన్నప్పటికీ రానున్న రోజుల్లో అసెంబ్లీల పునర్విభజన జరిగితే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వేరే అసెంబ్లీ నియోజకవర్గానికి తరలిపోయే అవకాశం ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు షేక్ షఫాయితుల్లా, వైసీపీ నాయకులు బొద్దులూరి రంగారావు, ఎం.డి.నాజర్, ఎన్.ప్రతాప్, డి.నవీన్‌కృష్ణ, ప్రగడ వీరభద్రబాలాజీ, ఎం.జాకబ్‌పాల్, లక్ష్మీకాంత్, సాంబయ్య, నామా డేవిడ్, గేరా సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ చేసే వరకు పోరాడుతాం : ఎమ్మార్పీఎస్

**పెదనందిపాడు:** వర్గీకరణ చేసే వరకు పోరాడుతామని మండల ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి కె.వీరయ్య అన్నారు. స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించే రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో కె.ఆదియ్య, జాకబ్, పాపారావు, మీరయ్య, రమేష్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో భర్త అరెస్టు

**పొన్నూరు:** అధిక కట్నం తీసుకురాలేదని భార్యపై హత్యాయత్నం చేసిన కేసులో పాత పొన్నూరుకు చెందిన ఎం.కిరణ్‌కుమార్‌ను మంగళవారం స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులో అర్బన్ పోలీస్‌స్టేషన్ సీఐ కోదాటి కోటేశ్వరరావు అరెస్ట్ చేశారు. స్థానిక కోర్టులో నిందితుడిని హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు సీఐ తెలియచేశారు. కేసులోని ముద్దాయి తప్పించుకుని తిరుగుతుండగా అరెస్ట్ చేశామని ఆయన వివరించారు. 2016 డిసెంబరు 13వ తేదీన సుష్మ అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై ఎం.నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

## 17 మంది జూదరుల అరెస్టు

**పొన్నూరు:** పట్టణంలోని వేర్వేరు ప్రదేశాల్లో పేకాట ఆడుతున్న స్థావరాలపై మంగళవారం అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ కె.కోటేశ్వరావు తమ సిబ్బందితో దాడులు నిర్వహించి 17 మంది జూదరులను అరెస్టు చేశారు. పాతపొన్నూరులోని ప్రభుత్వ పశువైద్యశాలలో పేకాట ఆడుతున్న అయిదుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1,830లు స్వాధీనం చేసుకున్నారు. వడ్డిముక్కల రోడ్డులో ఐదుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న రూ.2,405లు స్వాధీనపరచుకున్నారు. పాతపొన్నూరు శివాలయం వద్ద పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.9,310లు స్వాధీనం చేసుకున్నామని సీఐ కోటేశ్వరరావు తెలిపారు. వారిని స్థానిక కోర్టులో హాజరుపరచనున్నామని ఆయన తెలిపారు. దాడుల్లో అర్బన్ స్టేషన్ ఎస్సై డి.కిషోర్‌బాబు, హెచ్‌సి బొర్రా చంద్రశేఖర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

### సినిమా గైడ్

| | |
|---|---|
| శ్రీలక్ష్మి | గౌతమనంద |
| పీవీఎస్ | శమంతకమణి |
| శ్రీనివాస | బాహుబలి-2 |
| సుబ్బరాయ | నిన్నుకోరి |

# ప్రత్తిపాడు వార్తలు

## నిబద్ధతే విధి నిర్వహణకు సోపానం : డీఆర్వో



శ్రీనివాసరావు దంపతులను సత్కరిస్తున్న డీఆర్వో నాగబాబు తదితరులు

వట్టిచెరుకూరు : విధి నిర్వహణలో నిబద్ధత, విన మ్రతే ఉద్యోగ విజయానికి సోపానంగా మారుతాయని డీఆర్వో కె.నాగబాబు అన్నారు. మంగళవారం గుంటూరు రెవెన్యూ కల్యాణ మండపంలో వట్టిచెరుకూరు తహసీల్దార్‌గా పని చేసి పదవి విరమణ పొందిన చింతా శ్రీనివాసరావు, భార్య కోటేశ్వరిలను దుశ్శాలువలతో డీఆర్వో నాగబాబు సత్కరించారు. నాగబాబు మాట్లాడుతూ రెవెన్యూలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం అంటే సమాజానికి ఎంతో సహకారం అందించే బాధ్యతగా ప్రతి ఒక్క ఉద్యోగి గుర్తించాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు వీసీహెచ్ వెంకయ్య, జిల్లా రెవెన్యూ సెక్రటరి బత్తుల శ్రీనివాసరావు, జిల్లా సంఘం అసోసియేట్ అధ్యక్షుడు బిబిఎస్ ప్రసాద్, సిటి యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ట్రెజరర్ ఎ.సాంబశివరావు, ఏపీఆర్ఎస్ఎ ట్రెజరర్ గుంటూరు ఎ.శ్రీనివాసరావు, నరసరావుపేట డివిజన్ అధ్యక్షుడు డానియేల్, వీఆర్‌వో సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డిఆర్‌వో జోషిబాబులు చింతా శ్రీనివాసరావు సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వట్టిచెరుకూరు డిప్యూటీ తహసీల్దార్ రమేష్ బాబు, ఎన్ఎవో వెంకటరామయ్య, సివిల్ సప్లయ్ డీటి సీతామహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని ప్రగతి పథంలో నిలిపేందుకు కృషి : ఎంపీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సీతమ్మ తదితరులు

పొన్నూరుటౌన్: మండలంలోని అన్ని గ్రామాలను ప్రగతి పథాన నిలిపేందుకు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సహకారంతో కృషి చేస్తున్నట్లు ఎంపీపీ బొర్రు సీతమ్మ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షురాలు సీతమ్మ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధిని చేపడుతున్నట్లు తెలిపారు. పేదల సొంత ఇంటి కలలు నిజం చేసేందుకు ఎన్టీఆర్ గృహ నిర్మాణం పథకం ద్వారా ఇప్పటివరకు 1476 గృహాలు మంజూరు చేయించామన్నారు. వివిధ నిధుల నుంచి రూ.18 కోట్లతో 300 పనులు మంజూరు చేయించామన్నారు. ఇప్పటివరకు 167 పనులు పూర్తిచేశామన్నారు. 13, 14 ఆర్థిక సంఘాల ద్వారా రూ.4.74 కోట్లు, ఎన్‌డిఏఫ్ ద్వారా రూ.1.20 కోట్లు, గ్యాప్ ఫిల్లింగ్ ఫండ్స్ ద్వారా రూ.1.70 కోట్లు, మార్కెట్ యార్డు ద్వారా రూ.98 లక్షలు, సిడిపి ద్వారా రూ.5 లక్షలు, గ్రామ పంచాయతీల జనరల్ ఫండ్ నుంచి రూ.13.20 లక్షలు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ద్వారా రూ.7.70 కోట్లు, ఎంపీపీ సాధారణ నిధుల నుంచి రూ.16.45 లక్షలు, ఎంపీ లాడ్స్ ద్వారా రూ.24 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. అయిదు అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.35 లక్షలు, ఐదు గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.75 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ సమావేశంలో సంగండెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ రామచంద్రరావు, ఏపీఎం జోయబాబు తదితరులు పాల్గొన్నారు.

# పశుగ్రాస క్షేత్రాలపై ఆసక్తి చూపాలి

ప్రత్తిపాడు: రైతులు పశుగ్రాస క్షేత్రాలపై ఆశక్తి చూపాలని వెలుగు ఏపీఎం షాలెమ్ రాజు అన్నారు. రైతులు పశుగ్రాస కొలతను అధిగమించేందుకు ప్రభుత్వం రైతులకు శిక్షణా కార్యక్రమాలను గ్రామాలలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రత్తిపాడు, గొట్టిపాడు గ్రామాల్లో డీఆర్‌డీఏ, పశుసంవర్ధకశాఖ, ఎన్ఆర్ఈజీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిక్షణను నిర్వహించారు. షాలెమ్‌రాజు మాట్లాడుతూ నీటి సౌకర్యం ఉన్న గ్రామాల్లో పశుగ్రాసాన్ని పెంచాలన్నారు. గ్రామాల్లో గేదెలు పెంపకందారులకు ఇబ్బందులు లేకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఉపాధిహామీ పథకం కింద ఏడాదికి రూ.15,177, గ్రాసం దిగుబడికి రూ.40 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఏడీ శ్రీనివాసరావు, డాక్టర్లు శ్రీనివాస్, శ్రీధర్ పాల్గొన్నారు.



పశుగ్రాస క్షేత్రాన్ని పరిశీలిస్తున్న అధికారుల బృందం

### వట్టిచెరుకూరు తహసీల్దార్‌గా రాములు

వట్టిచెరుకూరు :తహసీల్దార్‌గా రాములు నాయక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గురజాల మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాములు నాయక్‌కు ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

### అర్బన్ ఎస్పీ ఆకస్మిక తనిఖీ

వట్టిచెరుకూరు : మండలంలోని పోలీస్ స్టేషన్‌ను మంగళవారం అర్బన్ ఎస్పీ విజయరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఫిర్యాదుదారుతో స్నేహభావంతో వెలగితే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల నుంచి సహకారం ఉంటుందన్నారు. స్టేషన్ వివరాలను ఎస్ఐ అశోక్‌ను అడిగి తెలుసుకున్నారు.

### వంట సామగ్రి పంపిణీ

వట్టిచెరుకూరు : మండలంలోని అనంతవరప్పాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి ఎంపీడీవో సుధాకర్ పంపిణీ చేశారు. పంచాయతీ నిధుల నుంచి సుమారు రూ.45వేలతో సామాన్లు కొనుగోలు చేసి అందించినట్లు ఆయన తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ చిన్న పిల్లలకు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పా మోహన మురళి, శరత్ పాల్గొన్నారు.

### మన్నవకు అభినందనలు

పెదనందిపాడు: అమెరికా పర్యటన ముగించుకుని గుంటూరు విచ్చేసిన మిర్చి యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావును టీడీపీ జిల్లా కార్య నిర్వాహణ కార్యదర్శి కొలసాని శ్రీనివాసరావు మంగళవారం యార్డులో కలిసి అభినందనలు తెలిపారు. కొలసాని మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఎన్ఆర్‌ఐలతో మాట్లాడారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## వ్యాధులు రాకుండా ఉండాలంటే టీకాలు వేయించాలి



చిన్నారులకు టీకాలు వేస్తున్న ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు

ప్రత్తిపాడు: వ్యాధులు రాకుండా వుండాలంటే తప్పనిసరిగా టీకాలు వేయించాలని ఎంఈవో రమాదేవి అన్నారు. ప్రత్తిపాడులో మంగళవారం తట్టు-రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు ప్రాణాంతక వ్యాధులు రాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకునేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు టీకాలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సర్పంచ్ సుదురుపాటి సుశీల, సూపర్‌వైజర్లు లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కాపులకు న్యాయం జరిగే వరకు పోరాటం



ముద్రగడ పాదయాత్రకు మద్దతు తెలుపుతున్న చేబ్రోలు కాపు నాయకులు

చేబ్రోలు: కాపులకు బీసీ హోదా కల్పించి తగిన న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని రాష్ట్ర కాపు సంఘం కోశాధికారి, పొన్నూరు జడ్పీటీసీ కోట శ్రీనివాసరావు అన్నారు. చేబ్రోలు పాత పోలీస్‌స్టేషన్ రోడ్డులో మంగళవారం ముద్రగడకు సంఘీభావంగా కాపు నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ కాపులను తెలుగుదేశం ప్రభుత్వం కేవలం ఓటుబ్యాంక్‌గా మాత్రమే ఉపయోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్టీల్ పల్లాలు మోగించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ కాపు సంఘం అధ్యక్షుడు గోవాడ మోహన్‌రావు, చేబ్రోలు మండల కాపు సంఘం అధ్యక్షులు చేబ్రోలు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, నాంచారయ్య, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


### ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కాకుమాను: అంకితభావంతో పనిచేసి పాఠశాల, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసి గ్రామ ప్రజల మన్ననలను పొందిన ఉపాధ్యాయులు మోహన్‌రావు, కిషోర్‌బాబులు అభినందనీయులని మండల విద్యాశాఖాధికారి కె.ఎఫ్.కెన్నడీ అన్నారు. కొమ్మూరు ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న గేరా మోహన్‌రావు సాధారణ బదిలీపై అప్పాపురం వెళుతున్న సందర్భంగా, ఎస్‌జీటీగా పనిచేస్తున్న కిషోర్‌బాబు పాలపర్రు బదిలీపై వెళ్తున్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ, గ్రామప్రజలు ఉపాధ్యాయులను దుశ్శాలువా, పూలమాలలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్‌పర్సన్ మాకిరి జ్యోతి, ఎస్ఎంసి సభ్యులు పర్హానా, జ్యోతి, రమాదేవి, దిల్‌షాద్, దుర్గ, విజయవర్ధనరావు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

చేబ్రోలు: గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో శివనారాయణ అన్నారు. మండలంలోని వడ్లమూడి గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ఉపాధి నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ ఖాదర్‌బాషా, ఏపీవో సుభాషిణి, గ్రామసర్పంచి విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మాకినేని రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### సొపాడు టీడీపీ సీనియర్ నాయకుడు కన్నెగంటి మృతి



వెంకటేశ్వర్లు (పాతచిత్రం)

వట్టిచెరుకూరు : మండలంలోని సొపాడు గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకుడు కన్నెగంటి వెంకటేశ్వర్లు మంగళవారం తెల్లవారు జామున మృతి చెందారు. కన్నెగంటి గతంలో సొపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా, సాగునీటి సంఘం అధ్యక్షుడిగా ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మాజీ మంత్రులు డాక్టర్ మాకినేని పెదరత్తయ్య, రావెల కిషోర్ బాబు, ఎంపీపీ గోవిదేశి శ్రీదేవి, మాజీ ఎంపీపీ పూనాటి రమేష్, మాజీ సర్పంచ్ మన్నవ చంద్రమౌళి, చింపిరయ్య సుబ్బారావు, కొర్రపాటి సాంబశివరావు, హుస్సన్ మాస్టరు, యర్రగుంట్ల వీర భద్రరావుతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు కన్నెగంటి మృతదేహానికి నివాళులర్పించారు.

# వెద వరిసాగులో కలుపు నివారణ చర్యలు చేపట్టాలి

పొన్నూరుటౌన్: వెద వరిసాగులో ప్రధాన సమస్య అయిన కలుపును నివారించుకుంటే పైరు ఏపుగా పెరుగుతుందని ఇన్‌చార్జి వ్యవసాయశాఖ అధికారిణి జె.శిరీష అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు, మామిడవరం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన తర్వాత జరిగిన సభలో ఇన్‌చార్జి ఏవో శిరీష మాట్లాడుతూ ములుకుదురు గ్రామంలో 60 ఎకరాల్లో వెద వరిసాగు చేపట్టినట్లు చెప్పారు. వరిపంటను ఎలుకల బారి నుంచి రక్షించేందుకు ఈనెల 9న సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు.

ఏబిపాలెం, జీజీపాలెంలో...

పెదనందిపాడు: పత్తి వేసిన పంట రైతు పంట నమోదు చేయించుకోవాలని ఏవో గౌతమ్‌ప్రసన్న అన్నారు. మండల పరిధిలోని ఏబీపాలెం, జీజీపాలెంలో పొలం మంగళవారం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రంలో పత్తి పంట అధిక మోతాదులో విస్తీర్ణం చేశారని, పంట నమోదు చేసుకోవటం వలన సీసీఐ ద్వారా కొనుగోలు చేయటం జరుగుతుందని తెలిపారు. ఏబీపాలెంలో చంద్రన్న రైతు క్షేత్రం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నజీరా, రైతులు పాల్గొన్నారు.

చిన్నలింగాయపాలెం, పాండ్రపాడులలో...

కాకుమాను: వరి వెద పద్ధతిలో అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి ధనరాజ్ అన్నారు. మండల పరిధి చిన్నలింగాయపాలెం, పాండ్రపాడులలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్‌లు జూపూడి యేసోబు, కట్టా రమాదేవి, ఎంఎఈఓ శివనాగమణి, రైతులు పాల్గొన్నారు.

మంచాల, కొత్తరెడ్డిపాలెం గ్రామాల్లో...

చేబ్రోలు: ఖరీఫ్‌లో పంటలు సాగుచేస్తున్న రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలు పాటించి పంటలను సేద్యం చేయాలని ఏవో పి.సంధ్యారాణి అన్నారు. మండలంలోని మంచాల, కొత్తరెడ్డిపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వెదసాగు పంట పొలాలు, వరినారుమళ్ళు పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు అందచేశారు. కార్యక్రమంలో ఏఈవోలు సునీత, నాగశ్రీనివాస్, ఎంపీఈవోలు మాణిక్యారావు, వెంకటరెడ్డి, సాల్మన్, అల్లాభక్షు, రమ్య, భావన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యంపై రైతులు మొగ్గు చూపాలి

**చెరుకుపల్లి :** ప్రకృతి సేద్యంపై రైతులు మొగ్గు చూపాలని ఏవో వేణుగోపాల్ అన్నారు. పొన్నపల్లి, నడింపల్లి గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సేంద్రియ ఎరువుల వాడకం వల్ల దిగుబడి, భూసారమూ పెరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో నడింపలి సర్పంచి గోగినేని వసుధ, ఉప్పల సురేష్, గోగినేని సురేష్, మల్లాది శ్రీను, కె.సీతారామయ్య, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## వరినారు కొసలు తుంచి నాటాలి



సూచనలు ఇస్తున్న ఇన్‌చార్జి ఏవో వాలోగు బుష్

**నగరం :** వరి నారు కొసలను తుంచి నాటడం ద్వారా పురుగులు, తెగుళ్ల బెడదను నివారించొచ్చని ఇన్‌చార్జి ఏవో వాగోలు బుష్ అన్నారు, మీసాలవారిపాలెం, ఈదుపల్లిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వరినారు కొసలకు కాండం తొలిచే పురుగు, గుడ్డు అంటుకొని ఉంటాయన్నారు. చదరపు మీటరులో 33 కుదుళ్ల చొప్పున నాటి రెండు మీటర్లకొక బాటను ఏర్పాటు చేయాలన్నారు. వరి మొక్కలకు గాలి, వెలుతురు లభించి పైరు బాగా పెరిగేందుకు దారులు దోహదపడతాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది అమరేంద్ర, కవిత, భవాని, విజయశ్రీ, రైతులు పాల్గొన్నారు.

## పంట వివరాలు ఆన్‌లైన్లో నమోదు చేయించుకోవాలి

**తెనాలి రూరల్ :** ఏఈవో, ఏంపీఈవోల ద్వారా పంట వివరాలను ఆన్‌లైన్‌లో పొందు పరచుకోవాలని రైతులకు ఏవో పి.వెంకటనరసయ్య సూచించారు. మండలంలోని నందివెలుగులో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడారు. ఆన్‌లైన్‌లో తమ పంట వివరాలు నమోదు చేసుకోవడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల సమయంలో పంటకు నష్టం వాటిల్లితే పరిహారం పొందే అవకాశం ఉంటోందన్నారు. జింక్ ధాతులోపం ఉన్న పొలాలలో ముందస్తుగా ఎకరాకు 20 కిలోల చొప్పున జింక్‌ను దుక్కిలోనే వేసుకోవాలని సూచించారు. వెద పద్ధతిలో వరి నాట్లు వేసిన వారు భూమిలో తేమ లేని పక్షంలో తేలికపాటి నీటిని తడి పెట్టినట్లయితే విత్తనం అంత మొలకెత్తుతోందన్నారు. తొలుత గ్రామంలోని పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అయినంపూడి శేషలత, పి.అప్పారావు, ఏఈవోసిహెచ్ అనిల్‌కుమార్, అభ్యుదయ రైతు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మీజిల్స్-రుబెల్లా నివారణకే ఎంఆర్



రేపల్లె: విద్యార్థికి వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది, పక్కనే ఛైర్మన్

**రేపల్లె:** ప్రాణాంతకమైన మీజెల్స్-రుబెల్లా వ్యాధులను నివారించటానికి ఈ వ్యాక్సిన్ దోహదపడుతోందని ఛైర్మన్ తాడివాక శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల లోపు విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ టీకాలను చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులో ఉన్నాయని అన్నారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల చిన్నారులందరికీ ఈ టీకాను వేయించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ వేజళ్ల పూర్ణానంద్, ఎంపీపీ కారుమూరి జ్యోతి, జడ్పీటీసీ సభ్యుడు కాగితాల సుబ్బారావు, వైద్యులు వసంతం వీరరాఘవయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

**నగరం :** చిన్నారులను వెంటాడుతున్న తట్టు, రుబెల్లా వ్యాధుల నిర్మూలనకు ప్రభుత్వం ఈ టీకాను ప్రవేశపెట్టిందని జడ్పీటీసీ సభ్యుడు మేకా వెంకట శివరామకృష్ణ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పిల్లల టీకా విషయమై ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశ, సామాజిక కార్యకర్తలు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. సెప్టెంబరు 30వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని పాఠశాలల వద్ద, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల వద్ద, ఉపకేంద్రాల వద్ద వేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బెజ్జం పద్మారావు, అన్నం రజనికుమారి, సునీత, రెహెనా పాల్గొన్నారు.

**నిజాంపట్నం :** ప్రభుత్వం చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్‌పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని కూచినపూడి పీహెచ్‌సీ వైద్యురాలు జి.ఉషారాణి అన్నారు. మంగళవారం కూచినపూడిలో ఎయిడెడ్ పాఠశాలలో వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. నిజాంపట్నం పీహెచ్‌సీ పరిధిలోనూ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు అంకమ్మ, గౌరి పాల్గొన్నారు.

# జీవో 279ను రద్దు చేయాలి



మెడకు ఉరితాడు వేసుకొని నిరసన వ్యక్తం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

**తెనాలి రూరల్ :** పారిశుధ్య కార్మికులను ఇబ్బంది పెట్టే జీవో 279ను వెంటనే రద్దు చేయాలని పారిశుధ్య కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయం వద్ద మెడకు ఉరి తాడులు వేసుకొని వినూత్న నిరసన వ్యక్తంజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడారు. బడా పారిశ్రామిక వేత్తలు, కాంట్రాక్టర్ల కోసం 50 వేల మంది కార్మికుల జీవితాలను పణంగా పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధపడుతోందని విమర్శించారు. 279 జీవోను ముందుకు పురపాలక సంఘాలలో అమలు చేసి, ఆ తర్వాత ఇతర రంగాలలోనూ ఈ విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. ఈ జీవోతో పారిశుధ్య కార్మికులతో పాటు ప్రజలపైనా యూజర్ చార్జీల పేరుతో విపరీతంగా భారం పడుతుందని ఆరోపించారు. కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి మంగళగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 25 ఏళ్లగా పురపాలక సంఘానికి సేవలందిస్తున్న కార్మికుల పొట్టగొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. కార్యక్రమంలో మంద్రు మరియమ్మ, జయలక్ష్మి, రాచూరి వెంకటేశ్వర్లు, ఉన్నం సుధాకర్, ఎ.రాఘవులు, నర్మదాకుమారి, దార్ల పద్మ, కోనేటి వెంకటేశ్వర్లు, బండి నరేష్, నాగయ్య, పృధ్వీతేజ పాల్గొన్నారు.

## మూడేళ్ల చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

**తెనాలి క్రైం :** మూడేళ్ల చిన్నారులను అంగన్‌వాడీలకు పంపాలని ఇన్‌చార్జి ఎంపీడీవో డి.వీరయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జగ్గడిగుంటపాలెం పరిధిలోని నాలుగు కేంద్రాలకు పంచాయతీ కార్యాలయం వద్ద ఇన్‌చార్జి ఎంపీడీవో, ఈవోపీఆర్‌డీ విజయలక్ష్మి, ఐసీడీఎస్ సీడీపీవో శైలజ వంట సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడారు. పంచాయతీ నిధులలో ఒక్కో అంగన్‌వాడీకి రూ.5 వేల విలువ గల పరికరాలు సమకూర్చినట్లు చెప్పారు. ఈవోపీఆర్డీ విజయలక్ష్మి మాట్లాడుతూ పిల్లలను సక్రమంగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీడీపీవో శైలజ మాట్లాడుతూ గ్రామంలో నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని, వాటిలో రెండింటిని ఒకే చోటికి చేర్చినట్లు వివరించారు. రెండు శాశ్వత భవనాలు ఉండగా, మరొక భవనం ఏర్పాటు కావాల్సి ఉందన్నారు. అన్న అమృత హస్తం పథకం ద్వారా వీరికి పౌష్టికాహారం ఇవ్వబోతున్నట్లు తెలిపారు. అనంతరం జాతీయ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ దాసరి సుధీర్, కార్యదర్శి కె.రామసుబ్బారావు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే పిల్లలకు ఆరోగ్యం



రేపల్లె : తల్లిపాల వారోత్సవాల్లో మాట్లాడుతున్న ఎంపీపీ కారుమూరు జ్యోతి

**రేపల్లె:** తల్లిపాలు తాగిన పిల్లలు రోగాల బారిన పడకుండా ఆరోగ్యవంతంగా ఉంటారని ఎంపీపీ కారుమూరు జ్యోతి అన్నారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాలను జేఎల్‌బీ రోడ్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. తల్లిపాలతోనే పిల్లలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గర్భిణులకు, బాలింతలకు అన్న అమృత హస్తం పథకం ద్వారా పౌష్టికాహారం అందజేస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇటీవల అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరి, ఎల్‌కేజీ, యూకేజీ విద్యాబోధన ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు రమణకుమారి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, బాలింతలు పాల్గొన్నారు.

**భట్టిప్రోలు :** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని ఐలవరంలో వారోత్సవాలు మంగళవారం ప్రారంభించారు. స్థానిక పద్మశాలీయ కల్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎనిమిది అంగన్‌వాడీల్లోని తల్లులకు ముర్రు పాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సీడీపీవో రాధాకృష్ణ మాట్లాడారు. తల్లిపాలు తాగిన పిల్లలు రోగాల బారిన పడకుండా ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. బిడ్డ పెరుగుదలకు, పోషకాలకు, రోగనిరోధక శక్తిని పెంచేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి చల్లపల్లి మాణిక్యం, ఎంపీపీ వాకా సుధ, జడ్పీటీసీ బండారు కుమారి, సూపర్‌వైజరు త్రివేణి, ఆయాలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల్లో మౌలిక సదుపాయాలు

**భట్టిప్రోలు:** అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని ఎంపీపీ వాకా సుధ అన్నారు. మండలంంలోని ఓలేరు పంచాయతీ ఆవరణలో మంగళవారం ఐదు అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలను, కూర్చీలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ కుమారి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి వేములపల్లి చెంచయ్య, ఎండీవో గుమ్మడి సాంబశివరావు, సీడీపీవో రాధాకృష్ణ, సెక్రటరీ ప్రసాదు, నాయకులు వాకా శేషు, పి.భాస్కరరావు, కె.అంజయ్య, పరుచూరి రమేష్, డి.మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఛైర్మన్ శ్రీనివాసరావు, కమిషనర్ మారుతీదివాకర్

**రేపల్లె:** దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని ఛైర్మన్ తాడివాక శ్రీనివాసరావు అన్నారు. తోటివారికి సహాయపడాలనే సద్గుణంతో కార్మికులు నిధులు సమీకరించి, పేదలకు అన్నదానం చేయడం శుభపరిణామమని మంగళవారం పట్టణంలోని లైటింగ్ సాంబయ్య ఇంటివద్ద డెకరేషన్, వంట, షామియానా సంఘాలు ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని ఛైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం 200 మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ మారుతీదివాకర్, ఆయా సంఘాల నాయకులు ఎం.అంకాలు, దుర్గారావు, ఆంజనేయులు, నాగరాజు, వై.సాంబయ్య, షామియానా నాంచారయ్య, కౌన్సిలర్లు గోగినేని పట్టాభిరామారావు, షేక్ ఖాదర్ బాషా, మార్కెట్ యార్డు డైరెక్టర్ నల్లూరి అజయ్ కుమార్, టీడీపీ నాయకులు బండారు విల్సన్ పాల్గొన్నారు.

# నేడు రాజుపాలెంలో స్పీకర్ పర్యటన

**సత్తెనపల్లి:** స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఈనెల 2వతేదీ రాజుపాలెంలో పర్యటిస్తారని స్పీకర్ ఓఎస్‌డీ టీవీ సతీష్ మంగళవారం తెలిపారు. రాజుపాలెంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద 9 గంటలకు లబ్ధిదారులకు కార్పొరేషన్ రుణాల చెక్కులు, కౌలు రైతుల కార్డులు, గేదెలను పంపిణీ చేస్తారన్నారు. ఎస్టీ కాలనీలో సీసీ రోడ్లు, పక్కా గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారన్నారు.

అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు వంటసామాన్లు పంపిణీ చేస్తారని ఆయన చెప్పారు.

# మేదర వస్తువులకు కరువైన ఆదరణ



తాను తయారీ చేసిన బుట్టలు, తట్టల వద్ద కృష్ణస్వామి

- ప్లాస్టిక్ వస్తువులు రాకతో కోల్పోతున్న ఉపాధి
- రుణాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

**సత్తెనపల్లి:** ప్లాస్టిక్ వస్తువులు రావటంతో తమకు ఆదరణ కరువైందని పట్టణంలోని మేదర వృత్తిదారులు వాపోతున్నారు. పట్టణంలోని మున్సిపల్ రోడ్డులో 80 దాకా మేదర కుటుంబాలు ఉన్నాయి. వారిలో 40 కుటుంబాల దాకా కొంతకాలం వరకు మేదర వృత్తినే నమ్ముకొని జీవనం సాగించాయి. అప్పట్లో మేదర బుట్టలు, చాటలు, తడికెలు, విసెనకర్రలు ఇతర వస్తువులను మేదర్లు విక్రయించేవారు. కాలక్రమేణా వస్తున్న మార్పులలో భాగంగా ప్లాస్టిక్ వస్తువులు రావటంతో మేదర్ల వృత్తికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ప్లాస్టిక్ వస్తువులు తక్కువ ఖర్చుతో లభించటంతో ప్రజలు కూడా వాటివైపు మొగ్గు చూపుతూ వస్తున్నారు. కొన్ని కుటుంబాలు ఇతర వృత్తులు చేసుకుంటూ జీవిస్తున్నాయి. ప్రస్తుతం కొన్ని కుటుంబాలు మాత్రమే మేదర వృత్తిలో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ప్లాస్టిక్ వస్తువుల విక్రయంతో తమ ఉపాధికి గండి పడిందని పలువురు మేదర్లు వాపోతున్నారు.

### తమ వస్తువులకు గిరాకీ తగ్గింది



18 సంవత్సరాల నుంచి మేదర వృత్తిని నమ్ముకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నా. వెదురు బొంగుల ధరలు కూడా పెరిగాయి. తయారుచేసే వస్తువుల ధరలు కూడా పెరిగాయి. ప్లాస్టిక్ రావటంతో తమ వస్తువులకు గిరాకీ తగ్గింది. దీని వల్ల రోజు సంపాదన కూడా తగ్గింది. వెదురు వస్తువులతో పాటు కొన్ని ప్లాస్టిక్ సంచులను కూడా తప్పనిసరి పరిస్థితుల్లో విక్రయించుకోవాల్సి వస్తుంది. ప్రభుత్వ పరంగా రుణాలు ఇచ్చి తమను ఆదుకోవాలి. **- చందా కృష్ణస్వామి.**

### ప్రభుత్వం రుణాలు అందజేయాలి



20 సంవ్సరాలుగా మేదర వృత్తిలో ఉన్నా. గతంలో ప్రజలు ఎక్కువగా విసనకర్రలు, బుట్టలు, చాటలు, వెదురుతో తయారుచేసిన వాటినే కొనుగోలు చేసేవారు. తడికెలు కూడా అల్లేవాళ్ళం. ఉపాధి బాగుండేది. ప్లాస్టిక్ రావటంతో తమకు ఉపాధి తగ్గింది. రోజూ సంపాదన రూ.300 నుంచి రూ.500లోపు మాత్రమే ఉంటుంది. ప్రభుత్వం రుణాలు అందజేసి తమలాంటి వారిని ఆదుకోవాలి. **- చందా సోమయ్య.**



తడికె అల్లుతున్న చందా ఏడుకొండలు

# తల్లిపాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువ : మున్సిపల్ చైర్మన్



ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి తదితరులు

**సత్తెనపల్లి:** తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి అన్నారు. పట్టణంలోని 9వ వార్డు ప్రి స్కూల్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాన్ని చైర్మన్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి గర్భిణీలు, బాలింతలకు వివరించేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి వారం రోజుల పాటు ప్రభుత్వం తల్లిపాల వారోత్సవాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తుందన్నారు. ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు కూడా దీనిపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో న్యూరాని, సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీలు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఆఫీసర్స్ వాయిస్

### సబ్సిడీపై షుగర్‌గ్రేజ్ రకం గడ్డి విత్తనాలు

**పశువైద్యుడు వి.గోపాల్‌నాయక్**



గోపాల్‌నాయక్

**ముప్పాళ్ళ:** పశు పోషకులకు సబ్సిడీపై షుగర్‌గ్రేజ్ రకం గడ్డి విత్తనాలు ఇస్తున్నాం. కిలో విత్తనాలు రూ.337 రూపాయల అసలు ధరకాగా, సబ్సిడీ రూ.253 పోను రూ.85 రైతులు చెల్లించాల్సి ఉంటుంది. ఎకరాకు వెదపెడితే 6 కిలోల విత్తనాలు సరిపోతాయి.

# 2,340 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్

**సత్తెనపల్లిరూరల్:** ఫణిదం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని రామకృష్ణాపురం బాలికల గురుకుల పాఠశాల, కంటెపూడి, కొమెరపూడి, భృగుబండ, కందులవారిపాలెం గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఆరోగ్య సిబ్బంది తట్టు, రూబెల్లా రాకుండా ఉండేందుకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఆయా గ్రామాల్లోని 2వేల 340 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసినట్లు పీహెచ్‌సీ డాక్టర్ ప్రసాద్‌నాయక్ చెప్పారు. సెప్టెంబర్ 8వ తేదీ వరకు కార్యక్రమం కొనసాగుతుందని డాక్టర్ చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

**ముప్పాళ్లలో...**

**ముప్పాళ్ళ:** ముప్పాళ్ళలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు డాక్టర్ శ్రీజ్యోతి మంగళవారం తెలిపారు. ఎంఆర్ వ్యాక్సిన్ వేయటం వల్ల పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాధులు దరిచేరవన్నారు. గ్రామంలోని హైస్కూల్, ఉర్దూ పాఠశాల, ఆర్‌సీఎం పాఠశాలలతో పాటు లీడ్ ఇండియా కాన్సెప్ట్ స్కూల్ పిల్లలకు వ్యాక్సిన్ వేశామన్నారు. 1623 మందికి గానూ 1430 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేశామన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు పీటర్ డానియేల్, సిబ్బంది పాల్గొన్నారు.



రామృష్ణాపురం బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినికి ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న ఏఎన్ఎం



పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ శ్రీజ్యోతి

# పరివర్తనలో టీడీపీ నాయకుడు బొర్రా జన్మదిన వేడుకలు



విద్యార్థులకు అన్నదానం చేస్తున్న ఎంపీపీ కోటేశ్వరరావు, టీడీపీ నేతలు

**సత్తెనపల్లి రూరల్:** మండలంలోని ధూళిపాళ్ళకు చెందిన విజన్స్ గ్రూపు సంస్థల అధినేత, టీడీపీ నాయకుడు బొర్రా వెంకట అప్పారావు జన్మదిన వేడుకలు రేషన్ డీలర్ చిలకా కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పరివర్తన చెవిటి, మూగ, మానసిక వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు జన్మదిన కేక్‌ను కట్‌చేసి పిల్లలకు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, పార్టీ నేతలు ఆళ్ళ సాంబయ్య, చిలకా కోటేసు, బండారుపల్లి నరసింహారావు, చిలకా రమేష్ పాల్గొన్నారు. అన్నదాన నిర్వాహకులను పాఠశాల నిర్వాహకుడు కొరబండి కిశోర్, సిబ్బంది అభినందించారు. హైదరాబాద్‌లో ఉన్న బొర్రా వెంకటప్పారావును సర్పంచ్ చిలకా సత్యం, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు కోయ లక్ష్మయ్య, చిల కా పూర్ణ, మాజీ ఎంపీటీసీ భట్లూరి కోటేశ్వరరావు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నారు. పలువురు మండల టీడీపీ నేతలు కూడా ఫోన్‌లో బొర్రాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# చైనా వస్తువులను నిషేధించాలని ఉద్యమం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు

**సత్తెనపల్లి :** చైనా వస్తువులను నిషేధించాలని కోరుతూ చైనా వస్తువులు వ్యతిరేక ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యదర్శి జి.ప్రతాప సింహశాస్త్రి అన్నారు. స్థానిక సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చైనా వస్తువుల వ్యతిరేక ఉద్యమ కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో భావసింగ్‌నాయక్, శ్రీనివాసరెడ్డి, దేవరశెట్టి రవి, సత్యన్నారాయణ, వెంకటేశ్వరరావు, సుబ్బారెడ్డి, దివ్వెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చెరువు నీరు మాకొద్దు బాబోయ్...

● పైప్‌లైన్ నీటిని పట్టుకోలేం... బోర్ నీటిని తాగలేం ● పాచిరంగులో ఉన్న ఉప్పునీరే దిక్కు ● తాగునీటి సమస్యతో అల్లాడుతున్న లక్కరాజుగార్లపాడు ప్రజలు


నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ బెడ్

**లక్కరాజుగార్లపాడు(సత్తెనపల్లిరూరల్):** మండలంలోని లక్కరాజుగార్లపాడు ప్రజలను మంచినీటి సమస్య పట్టి పీడిస్తోంది. గ్రామంలో 4 వేల వరకు జనాభా ఉండగా 90శాతం మందికి నీటికష్టాలే. ముఖ్యంగా ఎస్సీ, బీసీ కాలనీల్లో సమస్య అధికంగా ఉంది. మంచినీరు సంగతి దేవుడెరుగు కనీసం వాడుకునే నీరు కూడా కలుషితంగా ఉండటంతో ఏంచేయాలో పాలుపోని స్థితిలో ప్రజలు ఉన్నారు. గ్రామంలో రక్షిత మంచినీటి పథకం ఉండి, పైప్ లైన్ ఉన్నా నిరుపయోగమే. చెరువులో నీటిని పాచి చుట్టేయగా, జమ్ము పేరుకుపోయింది. దీంతో నీరు పచ్చగా మారి దుర్వాసన వెదజల్లుతుంది. ఫిల్టర్ బెడ్లు ఉన్నా పని చేయకపోవటంతో చెరువునీటిని నేరుగా సంపుకు వదుతున్నారు. అక్కడి నుంచి ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు ఎక్కించి ఆనీటిని పైప్‌లైన్ ద్వారా నేరుగా సరఫరా చేస్తున్నారు. ఫిల్టర్ కాని నీరు సరఫరా చేయటం వల్ల అవి పచ్చగా ఉండి దుర్గంధం వెదజల్లుతున్నాయి. ఈనీటిని క్యాన్‌లలో నింపితే క్యాన్లు కూడా పచ్చరంగులో దర్శనమిస్తున్నాయి. ఈ నీటితో వంటపాత్రలు కడగలేని పరిస్థితి, పశువులు వాసన చూసి తాగకుండా వెళ్ళిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఈ నీటిని వాడుకుంటే చర్మవ్యాధులు వస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఫ్లోరిన్‌శాతం ఎక్కువగా ఉండటంతో ఎక్కడ బోరువేసినా ఉప్పునీరు పడుతుంది. దీంతో మంచినీటి సమస్య నుంచి ఎలా బయటపడాలో ప్రజలకు పాలుపోవటంలేదు. పేదలకు పైప్‌లైన్ నీరే దిక్కవటంతో చేసేది లేక ఆ నీటిని వడకట్టి వాడుకుంటున్నారు. గతిలేక ఈ నీటిని తాగితే వ్యాధులభారిన పడినట్లే అని ప్రజలు అంటున్నారు. ఆర్థికస్థోమత కలవారు మినరల్ వాటర్ కొనుగోలు చేస్తుండగా పేదలు ఉప్పునీటిని తాగుతూ కాలం వెళ్ళదీస్తున్నారు. ఇలా ఉప్పునీరు తాగుతూ మోకాళ్ళ నొప్పులతో అల్లాడుతున్న ప్రజలు పదుల సంఖ్యలో ఉన్నారని చెప్పవచ్చు.


మంచినీటి చెరువులో పేరుకుపోయిన పాచి, జమ్ము


పాచిరంగులో ఉన్న పైప్‌లైన్ ద్వారా సరఫరా అవుతున్న నీరు

### వాడుకోవటానికి కూడా పనికిరావు



వాడుకోవటానికి కూడా పనికిరాని నీటిని మాకు ఎలా సరఫరా చేస్తారు. ఈ నీటిని ఎవరైనా తాగుతారా. పేదలు అంటే అంత చులకనా. ఎన్నో ఏళ్ళుగా ఉన్న నీటి సమస్యను పరిష్కరించరా. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం తగదు.

**- సపరి రత్నజ, ఎస్సీ కాలనీ.**


### జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తాం



నీటి సమస్యను ఎన్నోమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళాం. అయినా సమస్య పరిష్కారం కాలేదు. పాచి రంగు, ఉప్పునీటితో ఆల్లాడుతున్నాం. సమస్యను పరిష్కరించకపోతే జిల్లా ఉన్నతాధికారులను కలిసి సమస్యను వివరిస్తాం.

**- జంగాల శ్రీనివాసరావు, ఎస్సీ కాలనీ.**

### మోకాళ్ళ నొప్పులు వచ్చాయి



చెరువునీరు ఎందుకూ పనికిరావు. మినరల్ వాటర్ కొనుక్కుని తాగే ఆర్థిక స్థోమత లేదు. బోర్లలోని ఉప్పునీటిని తాగుతూ కాలం వెళ్ళదీస్తున్నా. ఈ నీరు తాగటం వల్ల మోకాళ్ళ నొప్పులు వచ్చాయి. తాగునీటి సమస్యను పరిష్కరించాలి.

**- చొప్పరపు కోటేశ్వరరావు, బీసీ కాలనీ.**

## నేడు గోరంట్ల, కట్టమూరులో స్పీకర్ కోడెల పర్యటన

**సత్తెనపల్లిరూరల్:** మండలంలోని గోరంట్ల, కట్టమూరు గ్రామాల్లో ఈనెల 2వతేదీ సాయంత్రం 4గంటలకు శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పర్యటిస్తారని మండల టిడిపి అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు మంగళవారం తెలిపారు. గోరంట్లలో పూర్తయిన సిసి రోడ్లను స్పీకర్ ప్రారంభిస్తారని, కట్టమూరు అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తారన్నారు. రెండు గ్రామాల్లో ఎన్‌టిఆర్ హౌసింగ్, గ్రామీణ హౌసింగ్‌కు భూమిపూజ చేస్తారన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తారన్నారు.

### సత్తెనపల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు (కిలో. రూ.)

| | |
|---|---|
| టమాటా | - 42 |
| వంకాయ | - 38 |
| బెండకాయ | - 22 |
| బీరకాయ | - 14 |
| కాకర | - 38, 44 |
| మిర్చి | - 34, 39 |
| క్యాబేజి | - 18 |
| దొండకాయ | - 24 |
| దోసకాయ | - 22 |
| గోరుచిక్కుడు | - 33 |
| పొట్లకాయ | - 26 |
| క్యారెట్ | - 60 |
| క్యాలిఫ్లవర్ | - 30 |
| బీట్‌రూట్ | - 34 |
| కీరదోస | - 32 |
| క్యాప్సికం | - 49 |
| బీన్స్ | - 64 |
| చిక్కుడుకాయలు | - 43 |
| బంగాళదుంప | - 16 |
| అరటికాయ | - 5, 6 |
| మునగకాయ | - 6, 7 |
| ఆకుకూరలు కట్ట | - 5 |

## కౌలు రైతులు సాగు ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలి


చాగంటివారిపాలెంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ రవికుమార్, ఏవో సుజాత

**ముప్పాళ్ళ:** కౌలు రైతులు సాగు ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని సత్తెనపల్లి ఏడీఏ సీహెచ్ రవికుమార్ అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ, చాగంటివారిపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏడీఏ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ప్రతి రైతు తమ పంటను ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. వ్యవసాయశాఖ సిబ్బంది ద్వారా గానీ, వెలుగు ప్రాజెక్టులో ఎంపిక చేసిన వీడీఏల ద్వారా గానీ తమ పంటలను నమోదు చేసుకోవాలన్నారు. రైతులు తమ భూములను ఖాళీగా ఉంచకుండా పరిస్థితులను బట్టి పంటలు సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏవో సుజాత, ఏఈవో శేషుబాబు, ఎంపీఈవో ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.

### కట్టమూరులో...

**కట్టమూరు(సత్తెనపల్లిరూరల్):** మండలంలోని కట్టమూరులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఏవో నరేంద్రబాబు క్షేత్రస్థాయిలో పత్తి పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. పంటను ఆశించిన రసం పీల్చే పురుగులైన పేనుబంక, పచ్చదోమ, తామర పురుగులను ఏవో గుర్తించారు. వీటి నివారణకు లీటరు నీటికి ఇమిడాక్లోప్రిడ్ 1.6 ఎంఎల్, ఇమిడాక్లోప్రిడ్ 200 ఎంఎల్, థయోమిథాక్సమ్ 0.5 ఎంఎల్, ఎసిఫేట్ 1.5ఎంఎల్‌లలో ఏదో ఒకదానిని పంటపై పిచికారి చేయాలన్నారు. కౌలు రైతులు తాము సాగు చేసిన పంటలకు సంబంధించి సాగు ధ్రువీకరణ పత్రాలు పొందాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

### సినిమా గైడ్

| | |
|---|---|
| శ్రీలక్ష్మి టాకీస్ | గౌతమ్‌నంద |
| ఈశ్వరసాయి | నిన్నుకోరి |
| సాయికృష్ణ | ఫిదా |
| నాజ్(పేరేచర్ల) | గౌతమ్‌నంద |


మండలంలోని మాదలలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని పంచాయతీరాజ్ ఏఈ అజయ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ప్రస్తుతం పిల్లర్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఏఈ వెంట ఉప ఎంపిపి రావిపాటి మధుబాబు, మాదల ఎంపిటీసి సభ్యుడు ఉగ్గం యలమందరావు తదితరులు ఉన్నారు. **- ముప్పాళ్ల.**


పట్టణంలోని 6వవార్డులో మురుగు కాల్వలను కమీషనర్ వి శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావులు మంగళవారం పారిశుధ్య సిబ్బందిచేత శుభ్రం చేయించారు. కాల్వల్లో వ్యర్థ పదార్థాలు వేయరాదని ప్రజలకు సూచించారు.
**- సత్తెనపల్లి.**

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు


ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అమరావతి బస్టాండ్ సెంటర్‌లో గల ఎమ్మార్పీఎస్ కార్యాలయం వద్ద మంగళవారం కూడా రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. దీక్షల్లో నాయకులు ఎం.వెంకటరత్నం, ఆర్.సంసోన్, పి.రామచంద్రరావు, శేఖర్, అశోక్, బాబురావు, ప్రసన్న, స్టాలిన్ పాల్గొన్నారు. **- సత్తెనపల్లి.**

## గోళ్ళపాడులో గ్రామసభ


గోళ్ళపాడులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభ మంగళవారం జరిగింది. గ్రామసభలో ఎంపీడీవో ఉషారాణి ఉపాధిహామీ కూలీలకు పట్టలను, గడ్డ పొలుగులను పంపిణీ చేశారు. 35 గ్రూపులకు వీటిని పంపిణీ చేసినట్లు ఆమె చెప్పారు. సభలో టీడీపీ నాయకులు గుర్రం నరేంద్ర, ఎన్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. **- ముప్పాళ్ళ.**

## సంక్షేమ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం : ఎస్‌ఎఫ్‌ఐ

**సత్తెనపల్లి:** సంక్షేమరంగాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్షుడు బి.రవి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తుందని, విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. సమావేశంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకురాలు ఎస్‌కె కరిష్మా, అనుములు కృష్ణచైతన్య, గుంటుపల్లి ఈశ్వరప్రదీప్, కిరణ్‌కుమార్, రమేష్, జ్యోతి, రమాదేవి పాల్గొన్నారు.

# వినుకొండలో భారీ వర్షం




అరుణ థియేటర్ ఎదుట నిలిచిన వర్షపునీరు, బస్టాండ్ ఎదుట నిలిచిన వర్షపు నీరు

**వినుకొండ:** వినుకొండలో మంగళవారం ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు రెండు గంటల సేపు ఆగకుండా పడటంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో కాలువల్లో ప్రవహించాల్సిన నీరు రోడ్లపైనే ప్రవహించింది. శివారు ప్రాంతాలైన ముట్ల కుంటకాలనీ, అంబేద్కర్‌నగర్, వెన్నపూసకాలనీ, సుందరయ్యనగర్, వడ్డెరకాలనీ, శృంగారవనం కాలనీ, రాజీవ్‌రజక కాలనీల్లో ఇళ్ల మధ్యలోకి నీరు చేరింది. శివయ్యస్థూపం సెంటర్‌లో రోడ్డుపై పిల్ల కాలువ మాదిరిగా వర్షపునీరు ప్రవహించింది. ఇదే సమయంలో పాఠశాలలు కూడా వదలడంతో విద్యార్థులు ఇళ్లకు చేరేందుకు అవస్థలు పడ్డారు. సైడ్‌డ్రైన్స్ నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ప్రజలు ఇక్కట్లను ఎదుర్కొన్నారు. ఇసుకవాగుబజారు, శృంగారపు వనం కాలనీలు, మెయిన్ రోడ్‌లోని వీధులన్నీ జలమయమయ్యాయి. ఆర్టీసీ డిపో ఎదుట, అరుణ సినిమా థియేటర్ ఎదుట పోలీస్‌స్టేషన్, జూనియర్ కాలేజీలో వర్షపునీరు నిలబడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## పౌష్టికాహారం అందిస్తున్నారా?

### అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ:** సక్రమంగా పౌష్టికాహారం, గుడ్డు, పాలు ఇస్తున్నారా అంటూ అంగన్‌వాడీ పిల్లలను ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అడిగి తెలుసుకున్నారు. స్థానిక హనుమాన్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలతో కాసేపు ఆయన ముచ్చటించారు. కార్పొరేట్ పాఠశాలలాగా ఉందంటూ కితాబుఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సయ్యద్ జఫ్రుల్లా, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.ఎన్. ప్రసాద్, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ సనిశెట్టి లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు షమీమ్‌ఖాన్, అజీజ్, గుంటకల నాగేశ్వరరావు, సౌదాగర్ జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

### పార్టీలో చేరిక

నూజెండ్ల మండలం కంభంపాడు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు మంగళవారం టీడీపీలో చేరాయి. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తన స్వగృహంలో మంగళవారం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

### చంద్రన్నబీమా చెక్కు అందజేత

**నూజెండ్ల :** మండలంలోని జడ్డవారిపాలెం గ్రామానికి చెందిన బి.వెంకటస్వామి భార్య చెన్నమ్మకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మంగళవారం చంద్రన్నబీమా రూ.5లక్షల చెక్కును అందజేశారు. సుమారు మూడు నెలల క్రితం ఆటో ప్రమాదంలో వెంకటస్వామి ప్రమాదవశాత్తు మరణించాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.దేవరాజ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు లగడపాటి హనుమంతరావు, వెంకటనాగయ్య, టీడీపీ నాయకులు నంబుల గుర్నాథరావు, ఏపీఎం జి.సత్యానందం, జడ్డవారిపాలెం జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




అంగన్‌వాడి సెంటర్‌లో పిల్లలతో ముచ్చటిస్తున్న, చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

## కమ్యూనిస్టు ఆశయసాధనకు గోవింద్ కృషి: సీపీఐ

**వినుకొండరూరల్:** కమ్యూనిస్టు ఆశయ సాధనకు, పార్టీ అభివృద్ధికి అలుపెరగని కృషి చేసిన వ్యక్తి విపర్ల గోవింద్ అని సీపీఐ ఏరియా కార్యదర్శి మారుతివరప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో విపర్ల గోవింద్ సంస్మరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గ సీపీఐ పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొని క్రమశిక్షణ కలిగిన నేతగా గోవింద్ పార్టీ పటిష్టతకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూదాల శ్రీను, పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, సుబ్బారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చుక్కల భూములపై దరఖాస్తు చేసుకోవాలి

**వినుకొండరూరల్:** చుక్కల భూములపై మీసేవలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ శివనాగిరెడ్డి అన్నారు. మండలంలోని నీలగంగవరం పంచాయతీ కార్యాలయంలో మంగళవారం చుక్కల భూములపై గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివనాగిరెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఆర్‌లో చుక్కలు ఉన్న భూములకు 12 సంవత్సరాల పాటు సంబంధిత రైతు ఆధీనంలో ఉండి, రిజిస్ట్రేషన్ పత్రాలు ఉండి, రికార్డు ఆఫ్ హోల్డింగ్, ఈసీ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తీసుకొని ఫారం-3లో తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నివేదికను కలెక్టర్‌కు పంపడం జరుగుతుందని, ఆ తరువాత ఆరు నెలల్లోపు సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీహెచ్. మురళీధర్‌రావు, రైతులు ఉన్నారు.



గ్రామసభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ కోటేశ్వరరావు

### వేల్పూరులో..

**శావల్యాపురం:** మండలంలోని వేల్పూరు గ్రామంలో మంగళవారం రెవెన్యూ సిబ్బంది చుక్కల భూములపై గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లా బ్రహ్మానందం, పారా హైమారావు, డీటీ పుల్లారావు, ఆర్ఐ శంకరరావు, వీఆర్వో శ్రీనివాసరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి

**● ఏవో వరలక్ష్మి**

**వినుకొండరూరల్ :** రైతులు తేలికపాటి నేలల్లో పత్తికి బదులు అపరాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు సాగు చేయాలని ఏవో జి. వరలక్ష్మి సూచించారు. మండలంలోని ఉప్పరపాలెం, తిమ్మాపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో వరలక్ష్మి మాట్లాడుతూ అపరాల పంటలకు కావాల్సిన విత్తనాలను ప్రభుత్వం 75శాతం రాయితీతో అందజేస్తుందని, హెక్టారుకు 50శాతం రాయితీతో కలుపు నివారణ మందులు, పురుగు మందులు, లింగాకర్షక బుట్టలను అందజేస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజననుఉపయోగించుకొని ప్రకృతి వైపరీత్యాల్లో ఉపశమనం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు పాల్గొన్నారు.

## గ్యాస్ లీక్.. తప్పిన ముప్పు

**నూజెండ్ల:** సమయ స్ఫూర్తితో పెనుప్రమాదం తప్పింది. మండలంలోని వి.అప్పాపురం గ్రామంలో మంగళవారం ఉదయం నాగ చిన్నవెంకటశేషిరెడ్డి గృహంలో తల్లి అంకమ్మ వంట చేసేందుకు గ్యాస్ వెలిగించగా రెగ్యులేటర్ వద్ద లీక్ అయి మంటలు వ్యాపించాయి. దీంతో ఇంట్లో సభ్యులంతా పెద్దఎత్తున సాయం కోసం కేకలు వేశారు. పక్కవీధిలో ఉన్న తియ్యగుర బ్రహ్మారెడ్డి అనే యువకుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి గోనెపట్టలతో మంటలను అదుపుచేసి రెగ్యులేటర్‌ను ఆపి సిలెండర్‌ను బయటకు తీసుకొచ్చాడు. అప్పటికే తీవ్ర వేడిగా ఉన్న గ్యాస్ సిలెండర్‌ను చూసిన గ్రామస్థులు హడలిపోయారు. గ్యాస్ ప్రమాదాన్ని నివారించిన బ్రహ్మారెడ్డికి అభినందనలు తెలిపారు.

## చైనా వస్తువులకు వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ ఉద్యమబాట

**వినుకొండ:** చైనా వస్తువులకు వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ ఉద్యమ బాట పట్టింది. మంగళవారం ఇంటింటికి తిరిగి చైనా వస్తువులు కొనవద్దంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైనా భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతూ రెచ్చగొడుతుందన్నారు. శత్రుదేశమైన పాకిస్తాన్‌కు ఆర్థికంగా తోడ్పాటును అందిస్తూ మన దేశంలోకి ఉగ్రవాదులను పంపుతుందన్నారు. ఐక్యరాజ్యసమితి, ఎన్ఎస్‌జీలో భారత సభ్యత్వానికి అడ్డుపడుతున్న చైనాకు బుద్ధి చెప్పాలంటే భారత్ ద్వారా వెళ్తున్న ఆదాయాన్ని నిలవరించాలని, ఆ దేశ వస్తువులను కొనుగోలు చేయకుండా మన దేశాన్ని శత్రుదేశాల నుంచి కాపాడుకుందామన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు



లీకైన గ్యాస్ సిలెండర్‌ను పరిశీలిస్తున్న గ్రామస్థులు

## పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు : ఈవోపీఆర్‌డీ

**వినుకొండరూరల్ :** గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈవోపీఆర్‌డీ లిల్లీపుష్పం అన్నారు. మండలంలోని చాట్రగడ్డపాడు గ్రామంలో మంగళవారం పారిశుధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, ఎంసీవో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ పనికి వెళ్లండి : ఏపీవో

**కొండ్రముట్ల(ఈపూరు):** ఉపాధి హామీ పథకం పనికి జాబ్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరూ వెళ్లాలని ఏపీవో ప్రసాద్ కోరారు. మండలంలోని కొండ్రముట్ల గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పథకం గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ఏపీవో మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి భారీగా నిధులు మంజూరు కావాలంటే ఉపాధి కూలీల సంఖ్య అధికంగా పెరగాలన్నారు. అలాగే ఉపాధి పనులకు వెళ్లకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కొందరు పనులకు వెళ్లినప్పటికీ కూలీ చెల్లింపు జరగలేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. మరుగుదొడ్లు, ఇంకుడుగుంతల నిధులు ఇవ్వలేదని తెలిపారు. మరుగుదొడ్ల బిల్లు, కూలీ డబ్బులు ఆగడానికి గల కారణాలు బ్యాంక్ ఖాతాకు ఆధార్ అనుసంధానం జరగకపోవడమేనని తెలియజేశారు. అదేసమయంలో సభలో పాల్గొన్న కొందరు ఫీల్డ్ అసిస్టెంట్‌పై వాగ్వాదానికి దిగారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కటారు రామారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి

**ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**

**వినుకొండ:** ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని హనుమాన్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్(మీజిల్స్, రూబెల్లా టీకా) అందించే కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 నెలల పిల్లల దగ్గర నుంచి 15 సంవత్సరాల వయసు గల పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు.


వ్యాక్సిన్‌ను వేయిస్తున్న ఎమ్మెల్యే జీవీ

### తప్పనిసరిగా వేయించుకోవాలి..

**వినుకొండరూరల్:** ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా వేయించుకోవాలని వైద్యాధికారి సునీల్‌నాయక్ అన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి సమీపంలో గల లయోలా ఉన్నత పాఠశాల, నిర్మలాబాలికోన్నత పాఠశాలలో 1600మంది విద్యార్థులకు మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌ను సెప్టెంబరు 8 వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడి కేంద్రాల్లో వేయనున్నారని, దీన్ని ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పున్నయ్య, సీహెచ్‌వో బేబీప్రమీల, ఏఎన్‌ఎం అమల, ప్రతాప్‌రెడ్డి, ఆరోగ్య, ఆశ సిబ్బంది, లయోలా, నిర్మలా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


బొల్లాపల్లి: వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

- **శావల్యాపురం:** 15 సంవత్సరాల లోపు చిన్నారులు మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను వేయించుకోవాలని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోరంట్ల హనుమంతరావు అన్నారు. మండలంలోని శావల్యాపురం, వేల్పూరు అంగన్‌వాడి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వైద్యసిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యరమాసు అనంతమ్మ కోటేశ్వరరావు, హెచ్‌ఎం కోటేశ్వరరావు, సీహెచ్‌వో ఆంజనేయులు, హెల్త్‌సూపర్‌వైజర్ చలపతిరావు, సుజాత, రావమ్మ,పారా హైమారావు, బొల్లా బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.
- **నూజెండ్ల:** పాఠశాలల్లో వైద్యసిబ్బంది మంగళవారం తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు వ్యాక్సిన్‌ను పంపిణీ చేశారు. మండల వైద్యాధికారి కల్యాణచక్రవర్తి ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ, మోడల్ పాఠశాల, జెడ్పీ పాఠశాలతో పాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వైద్యసిబ్బంది ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గంగినేని బ్రహ్మానాయుడు, టీడీపీ నాయకులు గంగినేని ఆంజనేయులు, ఆవుల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 1300 విద్యార్థులకు..

**బొల్లాపల్లి:** బొల్లాపల్లి జెడ్పీ హైస్కూల్, మోడల్ పాఠశాల, కస్తూర్బా పాఠశాలల, తదితర పాఠశాల్లోని 1300మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు సీహెచ్‌వో రవి మంగళవారం తెలిపారు. నెల రోజుల పాటు ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**శావల్యాపురం:** స్థానిక ఎస్టీ కాలనీలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి బాలింతలకు, గర్భిణులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం సునీతాబేబి, అంగన్‌వాడి కార్యకర్త గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామసభలు

**నూజెండ్ల:** మండలంలోని మృత్యుంజయపురం గ్రామంలో రెవెన్యూ అధికారులు మంగళవారం చుక్కల భూముల సమస్యలపై సభ నిర్వహించారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 25 దరఖాస్తులు అందినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పి. నాసరయ్య, మాజీ ఎంపీపీ ఫణిదపు వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ సుబ్బారావు, వీఆర్వో భుజంగరావు తదితరులు న్నారు.

## రిక్షా కార్మికుడి మృతి

**వినుకొండ:** రిక్షా కార్మికుడు ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందిన సంఘటన పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో మంగళవారం జరిగింది. మాస్టిన్ కాలనీకి చెందిన సాగనబోయిన మస్తాన్‌రావు(60) పల్నాడ్ రోడ్డులోని ఒక షాపులో ఉన్న ఇనుప చువ్వలను నరసరావుపేట రోడ్డులోని మరో షాపులోకి తరలించేందుకు రిక్షాలో వేసుకొని వెళ్లాడు. ఇనుపచువ్వలను దించుతుండటంతో హఠాత్తుగా కుప్పకూలిపోయాడు. స్థానికులు హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిశీలించి మృతిచెందినట్లు డాక్టర్లు తెలిపారు.

## నేటి నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**వినుకొండ:** పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో గల వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 108 కలశాలతో స్వామికి అభిషేకం, గరుడ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాలు 5 తేదీవరకు జరగనున్నాయని తెలిపారు.

## నమూనాల సేకరణ

**నూజెండ్ల:** మండలంలో ప్రపంచ బ్యాంక్ నిధులతో జరిగిన నాగార్జున సాగర్ కాలువల అభివృద్ధి పనుల్లో నాణ్యతా పరిశీలన కోసం మంగళవారం అధికారులు నమూనాలను సేకరించారు. వి.అప్పాపురం, వేముల మైనర్ కాలువలకు నిర్మించిన కాంక్రీట్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించేందుకు డ్రిల్లింగ్ చేసి సిమెంటు దిమ్మెలను సేకరించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఏఈ నారాయణస్వామి, ఎన్‌ఎస్‌పీ జేఈ సాంబశివరావు, ఎన్‌ఎస్‌పీ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరికి పుష్పాభిషేకం

**ముప్పాళ్ల(ఈపూరు):** మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో శ్రీవాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారిని శ్రావణ మంగళవారం పురస్కరించుకొని ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. లలితాసహస్రనామం, కుంకుమపూజ, పుష్పాభిషేకం చేశారు. మంగళగౌరీవ్రతాలు జరిపించారు. అమ్మవారిని ఐదు రకాల పుష్పాలతో అలంకరించారు.

## పింఛన్లు త్వరితగతిన పంపిణీ చేయాలి

**నూజెండ్ల:** పింఛన్ల పంపిణీని త్వరితగతిన చేయాలని ఎంపీడీవో రవికుమార్ అన్నారు. మండలంలోని వి.అప్పాపురం, పాత చెరుకుంపాలెం గ్రామాల్లో ఉపాధి, స్వచ్ఛభారత్ గ్రామసభలు నిర్వహించారు. అనంతరం పాత చెరుకుంపాలెంలో అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ఉప్పలపాడు గ్రామంలో జరుగుతున్న పెన్షన్ పంపిణీని పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ ఎస్‌కె. రమ్య, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శులు బాలకోటేశ్వరరావు, ఏపీవో కె.రామారావు, టీఏ బేబిరోజా తదితరులు పాల్గొన్నారు.

## తండావాసులకు న్యాయం చేయాలి

**ఈపూరు:** మండలంలోని నాగార్జున తండా గిరిజనులకు న్యాయం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ సందర్భంగా వారు పునరావాసం కింద ఇచ్చిన ఇళ్ల స్థలాలను, సొసైటీగా ఏర్పాటు చేసి ఇచ్చిన భూములను వారికే చెందేటట్లు చూడాలన్నారు. ఆక్రమణలను తొలగించి తండావాసులకు అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు వై.వెంకటేశ్వరరావు, తదితరులున్నారు.

# జడ్పీ స్థలాల్లో షాపుల నిర్మాణం

**ఎంపీడీవో రాధాకృష్ణ**

**వినుకొండరూరల్:** జడ్పీ స్థలాల్లో నూతనంగా షాపులను నిర్మింపజేసి అద్దెలకు ఇస్తామని ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ అన్నారు. స్థానిక జూనియర్ కాలేజీ ప్రాంగణంలోని కమ్యూనిటీ హాల్లో షాపుల యజమానులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో జడ్పీ ఆస్తులను పరిరక్షించి ఎప్పటినుంచో ఉంటున్న వారికి ఇబ్బంది లేకుండా షాపులను నిర్మింపజేస్తామన్నారు. అదేవిధంగా మార్కాపురం రోడ్డులో 11.3 ఎకరాల్లో ఆటో వర్కర్ల సంక్షేమం కోసం ఆటోనగర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. షాపుల యజమానులకు సులభతరంగా ఉండేందుకు నామమాత్రపు అద్దెను నిర్ణయించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ అభివృద్ధికి సహకరించి జెడ్పీ ఆస్తుల పరిరక్షణలో సహాయసహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ జేఈ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు సౌదాగర్ జానీబాషా, పత్తి పూర్ణ, షమీమ్‌ఖాన్, కౌన్సిలర్ గీతాంజలి, తదితరులు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎంపీడీవో రాధాకృష్ణ

## సినిమా గైడ్

| | |
|---|---|
| అరుణా | దండుపాళ్యం-2 |
| వెంకటేశ్వర | ఫిదా |
| సురేష్ | శమంతకమణి |
| కీర్తి | గౌతమ్‌నంద |

## ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

| | |
|---|---|
| శాసనసభ్యుడు | 984950111 |
| వ్యవసాయ శాఖాధికారి | 8886614124 |
| మున్సిపల్ కమీషనర్ | 9849905835 |
| సర్కిల్ ఇన్‌స్పెక్టర్ | 9440796248 |
| వినుకొండ తహసీల్దార్ | 9849904030 |
| వినుకొండ ఎంపీడీవో | 9849903368 |
| వినుకొండ ఎంఈవో | 9704440568 |
| ఆర్టీసీ డీఎం | 9959225431 |
| మున్సిపల్ చైర్మన్ | 9440449361 |
| పౌరసరఫరాల అధికారి | 8897509585 |
| ఆర్ అండ్‌బీ డీఈ | 9440818328 |
| ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ | 9100121416 |

## వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్ :రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

## హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

**సమయం :** ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
**ఫోన్ నెంబర్** : 9985411238